అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
ఆదివారం 23-02-2025
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 11 | సంచిక : 53 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు + వెబ్‌లో (సోపతి) | వెల : 8.00

దేశంలో కొత్త ఫాసిజం ఉద్భవిస్తోంది

లౌకిక శక్తుల ఐక్యత చాలా అవసరం
వామపక్షాల బలోపేతం కీలకం
సీపీఐ(ఎం) పశ్చిమ బెంగాల్ రాష్ట్ర మహాసభలో ప్రకాశ్ కరత్



వివరాలు 3లో

కుప్పకూలిన టన్నెల్

ఎనిమిది మంది కార్మికులు గల్లంతు | ముగ్గురికి గాయాలు..ఆస్పత్రికి తరలింపు

- ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ఘటన
- 3 మీటర్ల మేర పడిపోయిన పైకప్పు
- 14వ కిలోమీటర్ దగ్గర ప్రమాదం
- పోలీసుల సహాయక చర్యలు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి
- సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న మంత్రులు ఉత్తమ్, జూపల్లి
- కార్మికులను ఆదుకుంటాం..
- రంగంలోకి ఆర్మీ



ఐదేండ్ల తర్వాత సొరంగం పనులు ప్రారంభం



నవతెలంగాణ-అచ్చంపేట/మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట వద్ద ఎస్ఎల్‌బీసీ సొరంగం పనుల్లో శనివారం ఉదయం భారీ ప్రమాదం జరిగింది. ఒక్కసారిగా టన్నెల్ కూలడంతో 8 మంది కార్మికులు గల్లంతయ్యారు. టన్నెల్ పైకప్పు 3 మీటర్ల మేర పడిపోయింది. ముగ్గురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని రక్షించిన తోటి కార్మికులు హుటాహుటిన జెన్‌కో ఆస్పత్రికి తరలించారు. పోలీసుల సహాయంతో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సొరంగంలోని రింగ్‌లు కిందపడటంతో ప్రమాదం జరిగినట్టు తెలుస్తోంది. ప్రమాదం జరిగిన వెంటనే విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఉదయం షిఫ్ట్‌లో 40 మంది కార్మికులు కార్మికులు పనిలోకి వెళ్లారు. ప్రమాదం అనంతరం సొరంగం నుంచి ఒక్కొక్కరిగా బయటకు రాగా.. ఎనిమిది మంది గల్లంతయ్యారు. ఘటనా స్థలం వద్ద నీటిపారుదల శాఖ అధికారులు, పోలీసులు సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. సొరంగమంతా చీకటిగా ఉండటంతో సహాయక చర్యలకు ఆటంకంగా మారింది. నల్లగొండ జిల్లాకు తాగునీరు, సాగునీరు ఇచ్చేందుకు ఐదేండ్ల విరామం తర్వాత శ్రీశైలం ప్రాజెక్టు ఎడమగట్టు కెనాల్ నుంచి అమ్రాబాద్ మండలం దోమలపెంట ఎస్ఎల్‌బీసీ నుంచి నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం మన్నెవారిపల్లి వరకు 43 కిలోమీటర్లు సొరంగం పనులు ఈ నెల 18న మళ్లీ ప్రారంభమయ్యాయి. ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్ సొరంగంలో రోజు మాదిరిగానే శనివారం ఉదయం 50 మంది కార్మికులు పనిలో ఉన్నారు. ఈ క్రమంలో ఒక్కసారిగా 14వ కిలోమీటర్ వద్ద సొరంగంలోని పై మట్టి దిమ్మెలు కూలిపడ్డాయి. నీరు లోనికి ప్రవేశించింది. ఈ ప్రమాదంలో 8మంది కార్మికులు గల్లంతయ్యారు. విషయం తెలిసిన వెంటనే మంత్రులు జూపల్లి కృష్ణారావు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి, నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. సొరంగ మార్గంలో చిక్కుకున్న వారిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు సహాయక చర్యలు చేపట్టారు. ఆక్సిజన్ అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. అగ్నిమాపక సిబ్బంది, రెస్క్యూ టీమ్‌లు రంగంలోకి దిగాయి.

గల్లంతైంది వీరే..

1.మనోజ్ కుమార్ (ఉత్తరప్రదేశ్) 2.శ్రీనివాస్ (ఉత్తరప్రదేశ్) 3.సందీప్ సాహు (జార్ఖండ్) 4.జటాక్స్ (జార్ఖండ్) 5.సంతోష్ సాహు (జార్ఖండ్) 6.అనూజ్ సాహు (జార్ఖండ్) 7. సన్నీసింగ్ (జమ్మూ కాశ్మీర్) 8.గురుప్రీత్ సింగ్ (పంజాబ్) ...6లో

మంత్రి ఉత్తమ్‌తో రేవంత్ సమీక్ష

సీఎంకు మోడీ ఫోన్

13లో.

సొరంగ ప్రమాద ఘటనపై విచారించాలి

బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

13లో.

ప్రమాదానికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే..

కాంగ్రెస్ సర్కారు వైఫల్యానికి నిదర్శనం : కేటీఆర్

13లో.

కులగణన ఇష్టంలేకే
బీజేపీ తప్పుడు ప్రచారం

బీసీల లెక్క తేలితే వాటా అడుగుతారని వారి భయం

ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో రిజర్వేషన్ల అమలుకు కృషి

దీన్ని పట్టాలెక్కించి గమ్యం చేర్చేవరకు ముందుకు తీసుకెళ్లే బాధ్యత మీదే
బీసీ నేతల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

దేశంలో కులగణన చేయడం ఇష్టం లేకనే బీజేపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో బీసీ నేతలతో ఆయన సమావేశమై రిజర్వేషన్ల అమలుపై తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. అన్ని రంగాల్లో బీసీలకు సామాజిక న్యాయం జరగాలంటే కులగణన చేయాల్సిందేనని రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో ఇచ్చిన మాట మేరకు చేసి చూపించామని అన్నారు. "సమగ్ర కుటుంబ సర్వే తప్పుల తడకగా ఉందనే.. ఆనాటి ప్రభుత్వం లెక్కలను బయటపెట్టలేదు. అందుకే ఆ వివరాలను ఎన్నికల కోసం వాడుకున్నారే తప్ప..ప్రజల కోసం వినియోగించలేదు.. కానీ మేం చిత్తశుద్ధితో కులగణనపై మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేశాం. చట్టపరంగా ఇబ్బందులు కలగకుండా ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌కు అప్పగించి కులగణనను పకడ్బందీగా నిర్వహించాం. ఏ బ్లాక్‌లో ఏ ఇంట్లో తప్పు జరిగిందో నిరూపించాలని కేసీఆర్, బండి సంజయ్, కిషన్ రెడ్డికి సవాల్ విసురుతున్నా. ప్రక్రియను తప్పుబట్టడం ద్వారా మొత్తం వ్యవస్థను కుప్పకూల్చేందుకు కుట్రలు చేస్తున్నారు. ఇది బీసీ సోదరులు గమనించాలి. స్వతంత్ర భారత దేశంలో ఎవ్వరూ ఇప్పటివరకు కులగణన చేపట్టలేదు. ఒక్కసారి బీసీల లెక్క తేలితే వాటా అడుగుతారనే భయంతో దీనిపై కొందరు కుట్ర చేస్తున్నారు. బీజేపీలో ఉన్న ఒకటి రెండు ఆధిపత్య సామాజిక వర్గాలకు నష్టం ...13లో



ఉపాధ్యాయ అధ్యాపక గొంతుకగా
అవకాశమివ్వండి

ఎమ్మెల్సీ అభ్యర్థి నర్సిరెడ్డి 13లో.

రేపు పీఎం కిసాన్ 19వ విడత నగదు విడుదల

నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం కిసాన్) పథకం కింద 19వ విడత నగదును రేపు (సోమవారం) విడుదల చేయనున్నారు. రేపు బీహార్‌లోని భాగల్పూర్ నుంచి రైతుల ఖాతాల్లోకి ...13లో



బీజేపీ వర్సెస్ కాంగ్రెస్

రాజకీయంగా చిచ్చురేపుతున్న ట్రంప్ వ్యాఖ్యలు

భారత్‌కు అమెరికా నిధుల తరలింపుపై మాటల యుద్ధం
ఇరుపార్టీల మధ్య కొనసాగుతున్న ఆరోపణల పర్వం

ట్రంప్, ఎలన్ మస్క్ మాటలను నమ్మొద్దు
వాస్తవాలను తనిఖీ చేయాలి : సీపీఐ(ఎం)

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలు భారత్‌లో రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. కేంద్రంలో ప్రభుత్వానికి నేతృత్వం వహిస్తున్న బీజేపీకి, ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్‌కు మధ్య మాటల యుద్ధం కొనసాగుతున్నది. భారత్‌కు 2022లో అమెరికా సుమారు 21 మిలియన్ డాలర్ల యూఎస్ఎయిడ్ ఫండ్‌ను మళ్లించినట్టు అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇటీవల ఓ మీడియా సమావేశంలో తెలిపిన విషయం విదితమే. ఇప్పుడు ఆయన వ్యాఖ్యల పైనే భారత రాజకీయాల్లో తీవ్ర చర్చ నడుస్తున్నది. కాంగ్రెస్, బీజేపీలు పరస్పరం ...3లో

అంగన్‌వాడీ పోస్టుల
భర్తీకి గ్రీన్‌సిగ్నల్



14,236 టీచర్లు, హెల్పర్ల ఖాళీలకు ఆమోదం
ఎమ్మెల్సీ ఎన్నికల తర్వాత నోటిఫికేషన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల పోస్టుల భర్తీకి రాష్ట్ర సర్కారు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. మొత్తం 14,236 పోస్టులకు ఆమోదం తెలిపింది. దానికి సంబంధించిన ఫైలుపైనా ఇప్పటికే మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ(సీతక్క) సంతకం చేసినట్టు తెలిసింది. ఎన్నికల కోడ్ ఉన్న నేపథ్యంలో ...13లో

స్కూల్ భవనంపై నుంచి దూకిన విద్యార్థి



టీచర్ మందలించాడని ఆత్మహత్య
యాజమాన్యం బాధ్యత వహించాలి : ఎస్ఎఫ్ఐ
స్కూల్‌ను సీజ్ చేసిన అధికారులు

వివరాలు 6లో

తాగొచ్చి వేధిస్తున్నాడని
తండ్రిని చంపిన కొడుకు

నవతెలంగాణ-కాప్రా

ప్రతిరోజూ తాగొచ్చి ఇంట్లో అందరినీ వేధింపులకు గురిచేస్తున్నాడని ఓ వ్యక్తి తండ్రిని నడిరోడ్డుపై దారుణంగా హత్యచేశాడు. ఈ ఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుషాయిగూడా పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం సంచలనం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. లాలాపేట్, ఇందిరానగర్‌కు చెందిన మొగిలి మద్యానికి బానిసై రోజూ ఇంట్లో కొడుకు ఆరెల్లి సాయికుమార్‌తోపాటు అందరినీ వేధించేవాడు. ఎన్నిసార్లు మందలించినా ఫలితం లేకుండా పోయింది. ఈ క్రమంలో శనివారం మధ్యాహ్నం తన ...13లో

ఉద్యోగుల 'మనోవేదన'

పెండింగ్‌లో సమస్యలు పట్టించుకోని సర్కారు

- ఈ-కుబేర్‌లో రూ.10 వేల కోట్ల వరకు బిల్లులు పెండింగ్
- 4 డీఏలు కూడా పెండింగ్‌లోనే
- 19 నెలలు గడిచినా పీఆర్సీ నివేదిక అతీగతి లేదు
- సీపీఎస్ రద్దుపై స్పష్టత కరువు

- స్థానికత కోల్పోయిన 317 జీవో బాధితులకు న్యాయం జరిగేనా?
- సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూపులు
- ఆర్థికేతర అంశాలపైనా దృష్టిసారించని వైనం
- ప్రభుత్వ తీరుపై ఆగ్రహం

బొల్లె జగదీశ్వర్

'నేను జనరల్ ప్రావిడెంట్ ఫండ్ (జీపీఎఫ్) కావాలని ప్రభుత్వాన్ని కోరాను. నేను దాచుకున్న సొమ్మును ప్రభుత్వం ఇవ్వడం లేదు. రూ.20 లక్షల కోసం రెండేండ్ల నుంచి ఎదురుచూస్తున్నాను. ఇప్పటి వరకు చెల్లించలేదు.'అని ఓ ఉద్యోగ సంఘ నాయకుడు ఆవేదన వ్యక్తం చేశారు.

'25 ఏండ్లపాటు కానిస్టేబుల్‌గా సేవలందించారు. అనారోగ్యంతో 2021లో మరణించారు. ఆ ఉద్యోగి కుటుంబ సభ్యులు ఎర్న్‌డ్ లీవ్స్ (ఈఎల్స్) డబ్బుల కోసం దరఖాస్తు చేశారు. మూడేండ్ల నుంచి రూ.ఎనిమిది లక్షల కోసం నిరీక్షిస్తున్నారు. అయినా ప్రభుత్వం మంజూరు చేయడం లేదు.'అని ఆ ఉద్యోగ కుటుంబ సభ్యులు వాపోయారు.

వివరాలు 3లో



'ఆర్థిక శాఖ అధికారులను కలిస్తే ప్రభుత్వాన్ని కలవాలంటారు. ప్రభుత్వమంటే ఎవరు. అధికారులు ప్రభుత్వంలో భాగం కాదా?. నాకు రావాల్సిన బిల్లులు రాకపోతే ఏం చేయాలి. ఎవరిని అడగాలి. నాకు చావే దిక్కు'అని ఓ ఉద్యోగి సచివాలయంలో ఆందోళన వ్యక్తం చేశారు.

సమ సమాజ స్థాపనకు యువత పాటుపడాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

దేశంలో అసమానతలు లేని సమ సమాజ స్థాపనకు ముందు భాగాన నడవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ యువతకు పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ గోల్కొండ చౌరస్తాలోని పార్టీ నగర కార్యాలయంలో యువ కార్యకర్తల రెండ్రోజుల శిక్షణా తరగతులను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశంలో ప్రజలను విభజించి పాలించే విధానం, మతపరమైన రాజకీయాలు కొనసాగుతున్నాయని, వాటిని అడ్డుకోవడానికి యువత ముందుకు రావాలని అన్నారు. దేశం అభివృద్ధి వైపు నడవాలంటే యువత భగత్‌సింగ్ లాంటి వీరులను ఆదర్శంగా తీసుకొని పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. కుల, మత, ప్రాంత, ఆర్థిక అసమానతలు లేని సోషలిస్టు సమాజం కోసం భగత్‌సింగ్ పోరాడుతూ.. తాను నమ్మిన సిద్ధాంతం, సమ సమాజం కోసం తన 23వ ఏటనే ఉరికంబాన్ని ఎక్కారని గుర్తు చేశారు. కేంద్రంలో ప్రస్తుతం ఉన్న బీజేపీ ప్రభుత్వం తన రాజకీయ లబ్ది కోసం మతతత్వాన్ని పెంచి పోషిస్తూ ప్రజల మధ్య విభజన తెస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ పరిపాలనలో అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ శక్తుల ఆస్తులు భారీగా పెరిగాయని, శతకోటీశ్వరులు 200 మందికి చేరుకున్నారని వివరించారు. పేదలు మరింత పేదరికంలోకి నెట్టబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో నిరుద్యోగం పెరిగిందన్నారు.

సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామన్న బీజేపీ వాగ్దానం నీటి మూటలైందని విమర్శించారు. ప్రభుత్వ రంగాన్ని ప్రయివేటుపరం చేయడం వల్ల వెనుకబడిన సామాజిక తరగతుల ప్రజలకు విద్య ఉపాధి రంగాల్లో రిజర్వేషన్లు లేకుండా పోతున్నాయన్నారు. దేశంలో మతోన్మాద దాడులు, కులోన్మాద దాడులు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ పన్నుతున్న విష వలయంలో యువత చిక్కుకోవద్దని, షహీద్ భగత్‌సింగ్‌ను స్ఫూర్తిగా తీసుకుని సమసమాజం కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి ఎం.వెంకటేష్ మాట్లాడుతూ.. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్, సంఘ్ పరివార్ శక్తుల విభజన, మతోన్మాద రాజకీయాల నుంచి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉన్నదన్నారు. భారతదేశం ఐక్యంగా ఉండాలంటే లౌకికవాదమే సరైనదన్నారు. రాజ్యాంగాన్ని, లౌకికవాదాన్ని రక్షించుకోవడానికి యువత కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ శిక్షణా తరగతులకు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కె.అశోక్‌రెడ్డి ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు. సీపీఐ(ఎం) నగర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.శ్రీనివాస్, ఎం శ్రీనివాసరావు, ఎం.మహేందర్, నగర కమిటీ సభ్యులు జె.కుమారస్వామి, జి.నరేష్, ఎస్.మారన్న, జి.కిరణ్, జావెద్ తదితరులు పాల్గొన్నారు.

గ్యారెంటీలతో ప్రజలకు కాంగ్రెస్ సర్కారు మోసం

- చిత్తశుద్ధి ఉంటే కులగణన సర్వేను పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలి
- రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గ్యారెంటీల పేరుతో తెలంగాణ, కర్నాటక, హిమాచల్ ప్రదేశ్ ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని రాజ్యసభ సభ్యులు, ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్ విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బీసీ కులగణన సర్వేను పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఢిల్లీలో కాంగ్రెస్ మూడు సార్లు డకౌట్ అయిందనీ, క్రికెట్‌లో అలాగైతే పక్కనపెట్టేస్తారని అన్నారు. పాలన విషయంలో చేతకాక వాళ్ళలోనే ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అడ్రస్ గల్లంతయ్యిందనీ, కనీసం అభ్యర్థుల ను కూడా పెట్టే పరిస్థితి లేదని దెప్పిపొడిచారు. కాంగ్రెస్ పార్టీ దిక్కులేక అరువుతెచ్చుకుని అభ్యర్థుల ను బరిలోకి దింపిందని విమర్శించా రు. కేసీఆర్ పంథాలోనే రేవంత్ వెళ్తున్నారన్నారు. ఉద్యోగులకు ఐదు డీఏలను రేవంత్ బాకీపడ్డారని తెలిపారు. ఉద్యోగ విరమణ చేసిన టీచర్లు రిటైర్డ్ బెనిఫిట్స్ కోసం కోర్టు మెట్లెక్కాల్సిన దుస్థితి రాష్ట్రంలో నెలకొందని విమర్శించారు. బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే రేవంత్ ను ప్రశ్నించి సమస్యలు పరిష్కరిస్తారన్నా రు. స్థానిక సంస్థలను ఎదుర్కోవడం చేతగాక సర్వే పేరిట వాయిదా వేయా లని రాష్ట్ర సర్కారు చూస్తున్నదని విమర్శించారు. గుజరాత్‌లో కాంగ్రెస్ హయాంలోనే ముస్లింలను బీసీ జాబితాలో చేర్చారని తెలిపారు. 10 శాతం రిజర్వేషన్లు ముస్లింలకు ఇచ్చి బీసీలకు 32 శాతం మాత్రమే ఇస్తారా? అని ప్రశ్నించారు. మైనార్టీ పేరిట అన్ని సీట్లు ముస్లింలే తీసుకుం టున్నారు కదా? వాళ్లకు మళ్లీ బీసీ కోటా ఎందుకు అని అడిగారు. అశోక్‌నగం 'కు రాహుల్‌గాంధీ వచ్చి ముక్కునేలకు రాసి ఓట్లు అడగాలన్నా రు. లక్షల మంది గ్రాడ్యుయేట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పట్టదా? అని ప్రశ్నించారు.

వేసవిలో తాగునీటిపై అప్రమత్తంగా ఉండాలి

ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలి | అధికారులతో మంత్రి సీతక్క సమీక్ష



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్యపై రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సమీక్ష చేశారు. శనివారం సచివాలయంలో అధికారులతో భేటీ అయ్యారు. గ్రామాల్లో సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని అధికారులు మంత్రికి వివరించారు. ప్రతిరోజూ ఉదయం 8 గంటలకు జిల్లా అధికారులతో సమీక్షలు నిర్వహించి తాగునీటి సమస్యలు లేకుండా చూస్తున్నామని అధికారులు మంత్రికి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వేసవిలో ఎలాంటి తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. విద్యుత్ శాఖతో సమన్వయం చేసుకుంటూ, సరఫరాలో లోపాలు తలెత్తకుండా చూడాలని చెప్పారు. పంప్‌హౌస్ మోటార్లలో సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. ఈఎన్సీ నుంచి గ్రామ స్థాయి వరకు మిషన్ భగీరథ సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఎక్కడైనా సాంకేతిక సమస్యలు తలెత్తినా తక్షణం పరిష్కరించాలని ఆదేశించారు. ఒకవేళ ఏవైనా ఇబ్బందులు వస్తే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. రిజర్వాయర్లలో తగినంత నీటి నిల్వలున్నాయని అడిగారు. తాగునీటి అవసరాలు తీర్చేందుకు అవసరమైతే జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక ఫండ్ కేటాయించే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. ఈ సమీక్షలో మిషన్ భగీరథ ఇంజినీర్ ఇన్ చీఫ్ కృపాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర బడ్జెట్.. కార్పొరేట్ అనుకూల బడ్జెట్

సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య

'కేంద్ర బడ్జెట్ - కార్మికులపై ప్రభావం'పై సెమినార్

నవతెలంగాణ-సిటీబ్యూరో

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మికులకు వ్యతిరేకంగా, కార్పొరేట్లకు అనుకూలంగా ఉందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాప్రా సర్కిల్‌లోని సౌత్ కమలానగర్ సీఐటీయూ కార్యాలయంలో శనివారం 'కేంద్ర బడ్జెట్-కార్మికులపై ప్రభావం' అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో పెట్టుబడిదారులను మరింత పెంచేలా కేంద్ర బడ్జెట్ ఉందని, కార్మికుల గురించి బడ్జెట్‌లో ఎలాంటి ప్రస్తావనా లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన ధరలను దృష్టిలో ఉంచుకుని కార్మికుల కనీస వేతనం రోజుకు రూ.600 కేటాయింపులు చేయాలని సీఐటీయూగా పోరాటాలు చేస్తుంటే, కనీస వేతనం రోజుకు రూ.172 చాలని కేంద్ర ప్రభుత్వం చట్టం చేసిందంటే వారికి కార్మికుల మీద ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందన్నారు. కార్మికులకు కొనుగోలు శక్తి ఉంటేనే దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటుందని చెప్పారు. ఉచిత విద్య, వైద్యం తప్పనిసరి అన్నారు.

కార్పొరేట్ విద్య, వైద్యం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సెమినార్‌కు సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ.అశోక్ అధ్యక్షత వహించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి జె.చంద్రశేఖర్, సహాయ కార్యదర్శి జి.శ్రీనివాసు లు, జె.వెంకన్న, ఐ.రాజశేఖర్, పి.గణేష్, బి.లింగస్వామి, బి.నర్సింగ్‌రావు, శ్రీనివాస్, మణికంఠ, బాలరాజ్, నసింహ, సంతోష్, శ్రీనివాస్ నాయక్, ఆర్.శ్రీనివాస్, వివిధ పరిశ్రమల కార్మికులు పాల్గొన్నారు.

పాలమూరుకు ఏం చేశారని రేవంత్ రెడ్డిని కాపాడాలి

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పాలమూరు బిడ్డ గనుక తనను కాపాడుకోవాలని ఆ జిల్లా ప్రజలను సీఎం రేవంత్ రెడ్డి కోరడాన్ని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ నేత సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తప్పుపట్టారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. పాలమూరు బిడ్డలకు రైతుబంధు, రైతు భరోసా ఇవ్వనందుకా?, రూ.1,200 కోట్లతో పూర్తి చేసే అవకాశమున్న పాలమూరు - రంగారెడ్డి పథకాన్ని 10 నెలలుగా పట్టించుకోనందుకా? కండ్ల ముందు ప్రాజెక్టు కనిపిస్తున్నా కేసీఆర్ ఏమీ చేయలేదని అంటున్నందుకా? అని ప్రశ్నించారు. కేసీఆర్‌పై దూషణలతో మహబూబ్‌నగర్ ప్రజలకు ఏమైనా ప్రయోజనం కలుగుతుందా? అని ఆయన ప్రశ్నించారు. పోతిరెడ్డిపాడును వ్యతిరేకిస్తూ ఆరుగురు టీఆర్‌ఎస్ మంత్రులు మంత్రివర్గం నుంచి బయటికి వస్తే కాంగ్రెస్ మంత్రులు నీళ్ల తరలింపునకు హారతి పట్టారని నిరంజన్ రెడ్డి గుర్తుచేశారు. జగన్ కడుతున్న అక్రమ ప్రాజెక్టులపై గ్రీన్ ట్రిబ్యునల్‌లో స్టే తెచ్చింది కేసీఆర్ కాదా? ప్రాజెక్టులు ఆపాలని పీఎం మోడీకి కేసీఆర్ లేఖ రాసింది నిజం కాదా? అని నిలదీశారు. సీఎంగా వచ్చిన అవకాశాన్ని రేవంత్ రెడ్డి దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు.

కేసీఆర్ వల్లే రివర్స్ మైగ్రేషన్

డాక్టర్ మెతుకు ఆనంద్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మాజీ సీఎం కేసీఆర్ వల్లే మహబూబ్‌నగర్ జిల్లాలో రివర్స్ మైగ్రేషన్ సాధ్యమైందని మాజీ ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ నేత డాక్టర్ మెతుకు ఆనంద్ తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ నేతలు శుభప్రద్ పటేల్, పల్లె రవికుమార్, కిషోర్ గౌడ్‌తో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. మహబూబ్‌నగర్ వలసలకు కాంగ్రెస్ ప్రభుత్వాలే కారణమని విమర్శించారు. ఉద్యోగాల కల్పనపై రేవంత్ రెడ్డి అబద్ధాలాడుతున్నారని ఆరోపించారు. పెన్షన్లు రూ.4 వేలకు పెంచిన చోట, రుణమాఫీ వంద శాతం అయిన గ్రామాల్లో, కళ్యాణలక్ష్మికి అదనంగా తులం బంగారం ఇచ్చిన చోట, రైతు భరోసా ఇచ్చిన గ్రామాల్లోనే కాంగ్రెస్ పోటీ చేయాలని ఆనంద్ సవాల్ విసిరారు. ఐదేండ్లు సమయముందని చెబుతున్న సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ఎందుకు చెప్పారని ప్రశ్నించారు.

దళితుడిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

సంగారెడ్డి జిల్లాలో చింతకాయలు తెంపాడనే కారణంతో దళితుడిని దూషించి, దాడి చేసిన పెత్తందారులను కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్‌బాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం పిప్పడపల్లి గ్రామంలో ఎస్సీ కులానికి చెందిన మామిడ్గి సుమన్ చింత చెట్టు ఎక్కి చింతకాయ తెంపాడనే కారణంతో కులం పేరుతో దూషిస్తూ దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

భారత జాలర్లకు ఉపశమనం

- పాక్ జైలు నుంచి 22 మంది విడుదల

న్యూఢిల్లీ : పాకిస్థాన్ కరాచీలోని మాలిర్ జైలులో ఉన్న 22 మంది భారతీయ జాలర్లకు ఉపశమనం లభించింది. వారు జైలు నుంచి విడుదలయ్యారు. మత్స్యకారుల విడుదలపై మాలిర్ జైలు సూపరింటెండెంట్ అర్షద్ షా మీడియాకు సమాచారం ఇచ్చారు. ఈదీ ఫౌండేషన్ అధ్యక్షుడు ఫైసల్ ఈదీ జాలర్లు లాహోర్‌కు చేరుకునేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రయాణ ఖర్చులను భరించటం, వారికి పలు కానుకలతో పాటు ఆర్థిక సహాయాన్ని సైతం అందించారు. జాలర్లు లాహోర్ నుంచి భారత్‌కు తిరిగి చేరుకోనున్నారు. జాలర్లు సుదీర్ఘంగా జైలు శిక్ష అనుభవించారనీ, ఆయా కుటుంబాల వేదనను ఎత్తి చూపుతూ.. శిక్షాకాలం పూర్తయిన వెంటనే వారిని విడుదల చేసి స్వదేశానికి తిరిగి పంపేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. జాలర్లను పాక్ అధికారులు వాఘా సరిహద్దుకు తీసుకువచ్చి.. అక్కడ భారత అధికారులకు అప్పగించే ప్రక్రియను పూర్తి చేస్తారు. ఆ తర్వాత భారత అధికారులు వారిని సొంత ఊర్లకు పంపేందుకు ఏర్పాట్లు చేయనున్నారు.



వాస్తవానికి ఒక దేశం జాలర్లు.. మరో దేశం జలాల్లోకి ప్రవేశించిన సమయంలో అరెస్టు చేస్తుంటారు. ఈ ఏడాది జనవరి 1న ఇరు దేశాలు ఖైదీల జాబితాను మార్పుడి చేసుకు న్నాయి. ఈ జాబితా మేరకు.. పాకిస్థాన్‌లో 266 మంది భారతీయ ఖైదీలు ఉండగా.. ఇందులో 217 మంది జాలర్లు ఉన్నారు. ఇక భారత్‌లో 81 మంది జాలర్లు సహా 462 మంది పాక్ ఖైదీలు ఉన్నారు. శ్రీలంక జైళ్లలో మగ్గుతున్న జాలర్లను విడిపించేందుకు చర్యలు తీసుకోవాలని తమిళ నాడు సీఎం స్టాలిన్ కేంద్రాన్ని కోరారు. శ్రీలంక నావికాదళం జాలర్లను భారీగా అరెస్టు చేస్తుందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. జాలర్లు, వారి పడవలను తక్షణమే విడుదల చేసేలా దౌత్యపరంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

దేశంలో కొత్త ఫాసిజం ఉద్భవిస్తోంది

లౌకిక శక్తుల ఐక్యత చాలా అవసరం

వామపక్షాల బలోపేతం కీలకం : సీపీఐ(ఎం) పశ్చిమ బెంగాల్ రాష్ట్ర మహాసభలో ప్రకాశ్ కరత్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలో కొత్త ఫాసిజం ఉద్భవిస్తోందని, మనం అప్రమత్తంగా ఉండి ఇప్పుడే దాన్ని ఆపాలని సీపీఐ(ఎం) సమన్వయ కర్త ప్రకాశ్ కరత్ స్పష్టం చేశారు. దేశంలో లౌకిక శక్తుల ఐక్యత చాలా అవసరమన్నారు. అలాగే సీపీఐ(ఎం) స్వతంత్ర బలాన్ని పెంచడం, వామపక్షాలను బలోపేతం చేయడం కీలకమని పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ మతతత్వ భావజాల వ్యతిరేక పోరాటానికి వామపక్షాలను బలోపేతం చేయడం అవసరమన్నారు. సీపీఐ(ఎం) 27వ పశ్చిమ బెంగాల్ రాష్ట్ర మహాసభ శనివారం హుగ్లీలోని దంకునిలో బుద్ధదేవ్‌నగర్, ఏచూరి వేదిక నుంచి ప్రారంభమైంది. సీపీఐ(ఎం) సీనియర్ నేత బిమన్ బసు పార్టీ జెండాను ఎగురవేశారు. ఆ తరువాత పార్టీ కేంద్ర కమిటీ సమన్వయకర్త ప్రకాశ్‌కరత్, రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ సలీం, ఇతర నాయ కులు అమరవీరుల స్థూపానికి పుష్పగుచ్ఛాలతో నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ప్రకాశ్‌కరత్ మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ మళ్లీ బాధ్యతలు స్వీకరించిన తరువాత అంతర్జాతీయ సంబంధాలను అల్లకల్లోలం చేసే నిర్ణయాలను ప్రకటించడం ప్రారంభించారని అన్నారు. ఇది ప్రపంచంలో కొత్త ఉద్రిక్తతలను సృష్టిస్తోందని తెలిపారు. అదే సమయంలో సామ్రాజ్యవాదం, అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య సంఘర్షణ, సామ్రాజ్యవాదం, సోషలిజం మధ్య సంఘర్షణ తీవ్రమవుతున్నాయని పేర్కొన్నారు. గాజాను ఆక్రమించడం, శ్వేత జాతీయులకు మద్దతుగా దక్షిణాఫ్రికాకు అన్ని సహాయాలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించడం సామ్రాజ్య వాదం, అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య సంఘర్షణను స్పష్టం చేస్తున్నాయని అన్నారు. మరోవైపు, చైనాపై సుంకాలు, వాణిజ్య యుద్ధాలతో బెదిరింపులు సోషలిజంతో సంఘర్షణను స్పష్టం చేస్తోందని పేర్కొన్నారు. ఇది ప్రపంచ రాజకీయాల్లో 'ట్రంపిజం' ప్రభావమని ఎద్దేవా చేశారు. యూరప్‌లోని వివిధ దేశాల్లో కొత్త ఫాసిజం పెరుగుతోందని, కొన్ని చోట్ల 1930 నాటి ఫాసిజం వారసులుగా, మరికొన్ని చోట్ల వేరే రూపంలో పెరుగుతోందని ఆయన అన్నారు. మరోవైపు కొలంబియా, ఉరుగ్వే, మెక్సికో, మన పొరుగు దేశమైన శ్రీలంకలో వామపక్షవాదులు ప్రభుత్వాలను ఏర్పాటు చేశారని తెలిపారు. అయితే, బంగ్లాదేశ్‌లో సామ్రాజ్యవాద మద్దతుతో హసీనా ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన ప్రజా నిరసనలను ఉపయోగించుకుని మితవాద ఇస్లామిక్ ఛాందసవాదులు అధికారాన్ని చేజిక్కించుకున్నారని, లౌకిక ప్రజాస్వామ్య భావనపై దాడి చేస్తున్నారని అన్నారు. బంగ్లాదేశ్ సంఘటన చుట్టూ బీజేపీ, ఆర్ఎస్ఎస్ చేస్తున్న ప్రచారం బంగ్లాదేశ్‌లోని మైనారిటీ హిందువులను కాపాడటానికి కాదని, భారతదేశంలోని మైనారిటీ ముస్లింలపై దాడి చేయడానికే అని కరత్ అన్నారు.

దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ, మతతత్వ హిందుత్వ రాజ్యాన్ని స్థాపించడానికి ప్రయత్నిస్తున్నారని ప్రకాష్‌కరత్ విమర్శించారు. ఈ ఏడాది బడ్జెట్‌లో కూడా నయా ఉదారవాద విధానాలను అమలు చేయడంలో చురుగ్గా ముందుకు సాగాలని కోరుకుంటున్నారని స్పష్టంగా తెలుస్తోందన్నారు. అమెరికాలో ట్రంప్ ఎలోన్ మస్క్‌ను ప్రభుత్వ అధికారంలో భాగస్వామిగా చేసినట్లే, మోడీ కూడా తన సన్నిహిత పారిశ్రామికవేత్తల దోపిడీకి బహిరంగంగా ఏర్పాట్లు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అంతేకాకుండా నిరంకుశత్వంగా వ్యవహరిస్తోన్నారని, ప్రజాస్వామ్య సంస్థలను స్వాధీనం చేసుకున్నారని విమర్శించారు. ప్రత్యర్థులను జైలులో పెడుతున్నారని, డబ్బు వినియోగం, మీడియాను, ఎన్నికల సంఘాన్ని నియంత్రించడంతో ఎన్నికలలో గెలుస్తున్నారని పేర్కొన్నారు. పార్లమెంటరీ వ్యవస్థను పేపర్లలో సజీవంగా ఉంచుతూ నయా ఫాసిస్టు ధోరణులతో అధికారాన్ని చేజిక్కించుకున్న విధానం ఇదేనని అన్నారు.

పశ్చిమ బెంగాల్‌లో కమ్యూనిస్ట్, వామపక్ష ఉద్యమాలకు అద్భుతమైన చరిత్ర ఉందని, అది దేశవ్యాప్తంగా ఎల్లప్పుడూ ముఖ్య పాత్ర పోషించిందని కరత్ అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అవినీతి, నేరపూరిత పాలన నడుస్తోందని పేర్కొన్నారు. వామపక్ష కార్యకర్తలు హింసాత్మక దాడులను ఎదుర్కొంటూ రాష్ట్రంలో బీజేపీ, టీఎంసీలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. గత మూడేండ్లలో రాష్ట్రంలో వర్గ, ప్రజా పోరాటాలను నిర్వహించడంలో సీపీఐ(ఎం) పురోగతి సాధించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి ఎండి సలీం, పొలిట్‌బ్యూరో సభ్యులు మాణిక్ సర్కార్, బృందాకరత్, సూర్య కాంత్ మిశ్రా, ఎం.ఎ బేబీ, తపన్ సేన్, అశోక్ ధావలే, నీలోత్పల్ బసు, రామచంద్ర డోమ్, సీనియర్ నేత హన్నన్ మొల్లా తదితరులు పాల్గొన్నారు.



ప్రధాని ప్రిన్సిపల్ సెక్రెటరీగా శక్తికాంత దాస్

కేంద్ర క్యాబినెట్ అపాయింట్‌మెంట్స్ కమిటీ నోటిఫికేషన్

ఆర్బీఐ మాజీ గవర్నర్‌కు మరో కీలక పదవి

న్యూఢిల్లీ : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మాజీ గవర్నర్ శక్తికాంత దాస్‌కు మరో కీలక పదవి దక్కింది. ప్రధాని మోడీకి ప్రిన్సిపల్ సెక్రెటరీగా ఆయన నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర క్యాబినెట్ అపాయింట్‌మెంట్స్ కమిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. శక్తికాంత దాస్ పదవీ కాలం.. మోడీ ప్రధానిగా ఉన్నంత వరకు లేదంటే తదుపరి ఉత్తర్వులు ఇచ్చేవరకు.. ఏది ముందైతే అప్పటిదాకా ఉంటుందని కమిటీ తన నోటిఫికేషన్‌లో పేర్కొన్నది. ప్రధాని ప్రిన్సిపల్ సెక్రెటరీగా శక్తికాంత దాస్ త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు.

పికె మిశ్రా 2019 సెప్టెంబర్ 11 నుంచి ప్రధానికి పర్సనల్ సెక్రెటరీగా ఉన్నారు. ఆరేండ్ల పాటు ఆర్‌బీఐ గవర్నర్‌గా పనిచేసిన శక్తికాంత దాస్ గతేడాది డిసెంబర్‌లో పదవీ విరమణ చేశారు. దీంతో ఆర్బీఐ 26వ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతలు స్వీకరించారు. 67 ఏండ్ల శక్తికాంత దాస్ 2018లో ఉర్జిత్ పటేల్ అకస్మాత్తుగా రాజీనామా చేయడంతో ఆర్బీఐ గవర్నర్ బాధ్యతలు చేపట్టారు. 1980 తమిళనాడు ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన శక్తికాంత దాస్ ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్ కాలేజీలో మాస్టర్ డిగ్రీ చేశారు. బర్మింగ్‌హామ్ యూనివర్శిటీలో పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేశారు. 2016 నవంబర్‌లో పెద్దనోట్లను రద్దు చేసినప్పుడు ఆర్థిక వ్యవహారాల కార్యదర్శిగా శక్తికాంత దాస్ ఉన్నారు. 2017 జులై 1 నుంచి పలు ప్రత్యక్ష పన్నులను జీఎస్టీలో విలీనం చేయడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు. 2021లో ఆర్బీఐ గవర్నర్‌గా ఆయన పదవికాలం ముగియాల్సి ఉండగా మరో మూడేండ్లు పదవీకాలాన్ని పొడిగించారు.

దాస్ నియామకంతోపాటు నిటి ఆయోగ్ సీఈఓ బి.వి.ఆర్ సుబ్రమణ్యం పదవీకాలాన్ని కూడా ఒక ఏడాది పాటు పొడిగించారు. ఆయన ప్రస్తుత పదవీకాలం ఈనెల 24తో ముగియనుంది. తాజా పొడగింపుతో ఆయన 2026 ఫిబ్రవరి 24 వరకు పదవిలో కొనసాగనున్నారు. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అయిన సుబ్రమణ్యం 1987 బ్యాచ్‌కు చెందిన వారు. రెండేండ్ల పదవీకాలానికి ఆయనను 2023 ఫిబ్రవరిలో నిటి ఆయోగ్ సీఈవోగా నియమించారు. సోమవారంతో ఆ గడువు ముగియనుండటంతో మరో ఏడాదిపాటు పొడిగించారు.

వక్ఫ్, దేవాదాయ భూముల్ని పేదలకు పంచాలి

రాజ్యాంగ పరిరక్షణ కోసం ఐక్య పోరాటాలు

కేంద్ర వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలి: తెలంగాణ ముస్లిం ఆర్గనైజేషన్స్ జేఏసీ రౌండ్‌టేబుల్‌లో ఎమ్‌డీ అబ్బాస్, స్కైలాబ్‌బాబు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

వక్ఫ్, దేవాదాయ భూముల్ని పేదలకు పంచాలనే ప్రతిపాదనతో, రాజ్యాంగ పరిరక్షణ కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎమ్‌డీ అబ్బాస్, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం చేసిన వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరారు. తెలంగాణ ముస్లిం ఆర్గనైజేషన్స్ జేఏసీ ఆధ్వర్యంలో శనివారంనాడిక్కడి మదీనా ఎడ్యుకేషన్ సెంటర్‌లో 'వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిద్దాం. మతపరమైన రాజ్యాంగ హక్కుల్ని కాపాడుకుందాం' అంశంపై జరిగిన మేధావుల రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. వక్ఫ్, దేవాదాయ భూముల్ని అదానీ, అంబానీలకు కట్టబెట్టేందుకు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగ హక్కుల్ని కాల రాస్తున్నదని విమర్శించారు. వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా మతప్రాతిపదికగా పోరాడితే ఒంటరిగా మిగిలిపోతారనీ, రాజ్యాంగ హక్కుల హననాన్ని ప్రశ్నిస్తూ, ఐక్య ఉద్యమాలు నిర్మిస్తే కేంద్రం దిగిరాక తప్పదని స్పష్టం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ స్టీరింగ్ ఆర్ఎస్ఎస్ చేతుల్లో ఉన్నదనీ, మనిషి కేంద్రంగా కాకుండా, మతం కేంద్రంగా వారి ఆలోచనలు ఉంటున్నాయని విమర్శించారు. తినే తిండి, కట్టే బట్టపై కూడా ఆంక్షలు విధిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగ రద్దు కుట్రలో భాగంగానే వక్ఫ్ బోర్డుల రద్దును చూడాలన్నారు. ఇప్పటికే 70 శాతం వక్ఫ్ భూములు కబ్జాల్లోకి వెళ్లాయని చెప్పారు. వక్ఫ్ భూముల్లోని శ్మశానవాటికలు ప్రయివేటు ఆస్తులుగా మారి ఖననానికి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నాయనీ, వాటిని కాపాడేందుకు, పోరాటాల్లోకి వచ్చేందుకు ప్రజలు ఆసక్తి చూపట్లేదన్నారు. ఎవరు మరణించినా, డబ్బు చెల్లించక తప్పనప్పుడు, వాటి పరిరక్షణ కోసం ఎందుకు రావాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో మార్పు రావల్సిన అవసరం ఉందన్నారు. 2006లో సచార్ కమిషన్ ప్రతిపాదనల్ని అప్పటి కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధం చేయడంలో నిర్లక్ష్యం వహించిందని విమర్శించారు. సమావేశంలో టీపీసీసీ రాష్ట్ర నాయకులు ఉస్మాన్ మహ్మద్ ఖాన్, షేక్ అక్బర్, ఉస్మాన్ అల్ హజారీ, సీనియర్ న్యాయవాది మహ్మద్ జమీలుద్దీన్, గిరిజన శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు వెంకటేశ్ చౌహాన్, పీఓడబ్ల్యూ కన్వీనర్ సంధ్య, సామాజిక కార్యకర్తలు కాకర్ల సజయ, మారియా తబస్సుమ్, సారా మాథ్యూస్ తదితరులు మాట్లాడుతూ ఎస్సీలకంటే ముస్లింలు ఇంకా పేదరికంలో ఉన్నారని చెప్పారు. వక్ఫ్ భూముల్లో ముస్లింలు రకరకాల వృత్తులు చేసుకొని జీవిస్తున్నారన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లింల సంస్కృతి, సంప్రదాయాలు, ఆస్తిత్వంపై దాడిని తీవ్రం చేస్తూ, ఆర్థిక మూలాల విధ్వంసానికి పాల్పడుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని తిప్పికొట్టేందుకు బలమైన కార్యాచరణకు రూపకల్పన జరగాలని ఆకాంక్షించారు. ముస్లింలకు మద్దతు పలికే హిందువులపై దేశద్రోహులు, హిందూ వ్యతిరేకులు అని ముద్రవేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ముస్లిం ప్రజాప్రతినిధులు మౌనంగా ఉండటం సరికాదని అభిప్రాయపడ్డారు. కార్యక్రమానికి తెలంగాణ ముస్లిం ఆర్గనైజేషన్స్ జేఏసీ అధ్యక్షులు సలీమ్ పాషా, కన్వీనర్ స్కైబాబా అధ్యక్షత వహించారు. అనంతరం వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ సమావేశం తీర్మానాన్ని ఆమోదించింది.

ఢిల్లీ అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు

రేపటి నుంచి 27 వరకు నిర్వహణ

ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారం, స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌ల ఎన్నిక

గవర్నర్ ప్రసంగం పైనా చర్చ

న్యూఢిల్లీ : ఢిల్లీలో కొత్త ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత నూతన అసెంబ్లీ తొలిసారి సమావేశం కాబోతున్నది. ఈనెల 24న అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు మొదలుకానున్నాయి. సమావేశాలు మొదలవగానే ముందుగా ప్రొటెం స్పీకర్ ఎన్నిక ఉంటుంది. ఆ తర్వాత ఉదయం 11 గంటల నుంచి కొత్త ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారాలు జరుగుతాయి. ఆ తర్వాత లంచ్ విరామం ఉంటుంది. లంచ్ తర్వాత మధ్యాహ్నం 2 గంటలకు సభ మొదలవగానే స్పీకర్‌ను ఎన్నుకుంటారు.

ఇక సమావేశాల రెండో రోజైన ఫిబ్రవరి 25న అసెంబ్లీలో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్(ఎల్జీ) వి.కె సక్సేనా ప్రసంగిస్తారు. ఎల్జీ ప్రసంగం ముగియగానే ప్రభుత్వం కాగ్ నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెడుతుంది. మూడో రోజైన ఫిబ్రవరి 27న ఉదయం నుంచి ఎల్జీ ప్రసంగంపై చర్చ జరుగుతుంది. చర్చ ముగిసిన తర్వాత డిప్యూటీ స్పీకర్‌ను ఎన్నుకుంటారు. ఆ తర్వాత అసెంబ్లీ సమావేశాలను నిరవధికంగా వాయిదా వేస్తారు.

ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్‌ను ఓడించి బీజేపీ అధికారం సాధించిన విషయం విదితమే. మొత్తం 70 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ 48 స్థానాలు గెలుచుకున్నది. సొంత మెజారిటీతో అధికారం దక్కించుకున్నది. అధికార ఆప్ కేవలం 22 స్థానాలు మాత్రమే నెగ్గి ప్రతిపక్షంలో కూర్చున్నది. కాంగ్రెస్ ఖాతా తెరవలేదు.

మిర్చి క్వింటా రూ.11,781

కొనుగోలుకు కేంద్రం అంగీకారం

25 శాతం ఉత్పత్తి కొనుగోలు : కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

మిర్చి క్వింటా ధర రూ.11,781కు కొనుగోలు చేసేందుకు కేంద్రం అంగీకరించిందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. శనివారం ఆయన ట్విట్టర్ (ఎక్స్)లో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, ముఖ్యంగా గుంటూరు మిరప రైతులకు పెద్ద ఉపశమనం లభించిందని వివరించారు. కేంద్రం మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ (ఎంఐఎస్) కింద క్వింటాలుకు రూ.11,781 మద్దతు ధరకు సేకరణకు ఆమోదం తెలిపిందనీ, ధరలు తగ్గుతున్నప్పటికీ స్థిరత్వాన్ని నిర్ధారిస్తుందని పేర్కొన్నారు. ప్రారంభంలో, 25 శాతం మిర్చి ఉత్పత్తిని కొనుగోలు చేస్తారనీ, అవసరమైన విధంగా సేకరణను పెంచడానికి నిబంధనలు ఉంటాయని వివరించారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో కృషి చేసినందుకు కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం రైతు సమాజానికి చాలా అవసరమైన మద్దతును ఇస్తుందని వివరించారు.

ఏ భాష అవసరమో తమిళులకు తెలుసు

- దానిపై ఆటలొద్దు
- 'హిందీ' వివాదంపై

కమల్ హాసన్ హెచ్చరిక



న్యూఢిల్లీ : హిందీ భాష విషయంలో కేంద్రం, తమిళనాడు ప్రభుత్వం మధ్య వివాదం కొనసాగుతోంది. ఈ వివాదంపై ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యమ్(ఎంఎన్ఎం) పార్టీ అధ్యక్షుడు కమల్ హాసన్ తాజాగా స్పందించారు. ఇది చాలా సున్నితమైన విషయమనీ, తేలికగా తీసుకోవద్దని హెచ్చరించారు. ఎంఎన్ఎం పార్టీ స్థాపించి ఎనిమిదేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా చెన్నైలోని పార్టీ ఆఫీస్‌లో కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమల్ హాసన్ మాట్లాడుతూ.. 'తమిళులు భాష కోసం ప్రాణాలు అర్పించారు. అందుకే ఇలాంటి వాటితో ఆటలొద్దు. తమకు ఏ భాష అవసరమో తమిళులకు తెలుసు. ముఖ్యంగా పిల్లలు.. ఏ భాష కావాలో ఎంచుకునే జ్ఞానం వారికి ఉంది" అని కమల్ హాసన్ అన్నారు.

ఉద్యోగుల 'మనోవేదన'



(ఫైల్)

(మొదటి పేజీ తరువాయి)

ఇది వారిద్దరి సమస్యనే కాదు. రాష్ట్రంలో ఏ ఉద్యోగిని కదిలించినా ఇలాంటి బాధలే ఉన్నాయి. ఈ-కుబేర్‌లో జీపీఎఫ్, పార్ట్ ఫైనల్ బిల్లులు, సరెండర్ బిల్లులు, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు, జీఎల్ఐ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. కొత్త ఇంటి నిర్మాణం కోసం ఒకరు జీపీఎఫ్, కూతురు లేదా కొడుకు పెండ్లి చేయాలని మరొకరు పార్ట్ ఫైనల్ బిల్లుల కోసం, వైద్య ఖర్చుల కోసం ఇంకొకరు మెడికల్ రీయింబర్స్‌మెంట్, పిల్లల చదువుల కోసం మరొకరు జీఎల్ఐ వంటి బిల్లుల కోసం ఎదురు చూస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సంబంధించిన వివిధ రకాల బిల్లులు ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉండడంతో తీవ్ర మనోవేదన చెందుతున్నారు. దీంతో వారి బాధ వర్ణనాతీతం. సుమారు మూడేండ్ల నుంచి వివిధ రకాల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్న వారి బిల్లులను చెల్లించడం లేదు. ఉద్యోగ విరమణ పొందిన వారి రిటైర్మెంట్ బెనిఫిట్స్‌తోపాటు ఇతర బిల్లులను చెల్లించడం లేదు. చివరికి చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలకు చెందిన బిల్లులను చెల్లించడంలో కూడా ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తున్నది. బీఆర్ఎస్ హయాం నుంచి ఉద్యోగుల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఉద్యోగుల సమస్యలు పరిష్కారమవుతాయని ఉద్యోగులంతా ఆశించారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా సమస్యలన్నీ పెండింగ్‌లో ఉన్నాయి. పాలకులు మారినా సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు. ఈ-కుబేర్‌లో ఏకంగా రూ.ఎనిమిది వేల కోట్ల ఉద్యోగులకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. సీపీఎస్ ఉద్యోగులకు సంబంధించి మరో రూ.రెండు వేల కోట్లు చెల్లించాల్సి ఉన్నది. మొత్తంగా రూ.పది వేల కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. ఉద్యోగుల పెండింగ్ బిల్లుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తున్నది.

మంత్రివర్గ ఉపసంఘం నామమాత్రమే

రాష్ట్రంలో 3.69 లక్షల మంది ఉద్యోగులు, 2.87 లక్షల మంది పెన్షనర్లున్నారు. ప్రతినెలా ఒకటో తేదీన మాత్రం ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు, పెన్షనర్లకు పెన్షన్‌ను చెల్లిస్తున్నది. ఇతర విషయాలను పట్టించుకోవడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. ఇక ఉద్యోగులకు నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ ఏడాది జనవరితో కలిపితే ఐదు డీఏలు అవుతాయి. డీఏల మంజూరులో కూడా తీవ్ర అలసత్వాన్ని ప్రభుత్వం ప్రదర్శిస్తున్నది. బీఆర్ఎస్ హయాంలోనే రెండో పీఆర్సీ కమిటీ ఏర్పడింది. 2023, జులై ఒకటి నుంచి కొత్త పీఆర్సీ అమలు కావాల్సి ఉన్నది. 19 నెలలు గడిచిపోయింది. అయినా పీఆర్సీ నివేదికను ఇప్పటి వరకు ప్రభుత్వానికి సమర్పించలేదు. 2025-26 బడ్జెట్‌లో డీఏలు, పీఆర్సీ అమలు గురించి ఏమైనా ప్రస్తావన ఉంటుందేమోనని ఉద్యోగులు ఎదురుచూస్తున్నారు. ఇంకోవైపు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇందులో డి శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా, ప్రభుత్వ సలహాదారులు కె కేశవరావు కూడా ఉన్నారు. అయితే ఆ కమిటీ నామమాత్రంగానే ఉన్నది. అటు ఆర్థికపరమైనవి, ఇటు ఆర్థికేతర సమస్యల పరిష్కారంపై ఆ మంత్రివర్గ ఉపసంఘం దృష్టి కేంద్రీకరించ లేదు. కనీసం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలను కూడా సంప్రదించలేదు. ఆర్థికేతర సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చినా అది కార్యరూపం దాల్చలేదు. సీపీఎస్‌ను రద్దు చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చింది. దానిపై ఇప్పటి వరకు స్పష్టత కరువైంది. కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేస్తామని ప్రకటించింది. తెలంగాణలో సీపీఎస్‌ను రద్దు చేయాలన్న డిమాండ్ ఉన్నది. 317 జీవో బాధితులకు న్యాయం చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. అందులో భాగంగా స్పౌజ్, మ్యూచువల్, హెల్త్ సమస్యలున్న వారికి బదిలీలు చేపట్టింది. కానీ స్థానికత కోల్పోయిన 317 జీవో బాధిత ఉద్యోగులకు మాత్రం న్యాయం జరగడం లేదు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు రాష్ట్రంలో జరుగుతున్న ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా చర్చనీయాంశంగా మారాయి. ఉపాధ్యాయులు, నిరుద్యోగులను ఆకర్షించేందుకు అభ్యర్థులు సమస్యల పరిష్కారం హామీలిస్తున్నారు. ఏడాది దాటినా సమస్యలను పరిష్కరించకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపట్ల ఉద్యోగులు గుర్రుగా ఉన్నారు.

మార్చి 12న ఉద్యోగ జేఏసీ సమావేశం

వచ్చేనెల 12న ఉద్యోగ జేఏసీ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నది. క్షేత్రస్థాయిలో ఉద్యోగుల మనోభావాలకు అనుగుణంగా సమస్యల పరిష్కారం దిశగా చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించే అవకాశమున్నది. బీఆర్ఎస్ హయాంలో నష్టపోయాం. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా న్యాయం జరగడం లేదన్న అభిప్రాయంలో ఉద్యోగులున్నారు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కార్యాచరణ చేపట్టాలన్న అభిప్రాయం వినిపిస్తున్నది. అందుకు అనుగుణంగానే ఉద్యోగ జేఏసీ నిర్ణయాన్ని తీసుకునే అవకాశమున్నది

బీజేపీ వర్సెస్ కాంగ్రెస్



(మొదటి పేజీ తరువాయి)

ఆరోపణలు చేసుకుంటున్నాయి. భారత్‌లో జరిగిన 2024 లోక్‌సభ ఎన్నికలను ప్రభావితం చేసేందుకు అమెరికా డెవలప్మెంట్ ఏజెన్సీ ద్వారా ఆ డబ్బును తరలించినట్టు ఆరోపణలు ఉన్నాయి.

కేంద్రంలో మోడీ ప్రభుత్వం రాకుండా కాంగ్రెస్ చేసిన ప్రయత్నంలో భాగమే యూఎస్ఎయిడ్ ఫండ్ అని బీజేపీ ఆరోపిస్తుండగా.. తమను ఓడించేందుకే కాషాయపార్టీ ఆ డబ్బును తీసుకున్నట్టు హస్తం పార్టీ అంటున్నది. భారత్‌లోని ఎన్నికల్లో ఓటర్ల సంఖ్యను పెంచటానికి కేటాయించబడినట్టుగా చెప్తున్న ఈ 21 మిలియన్ల డాలర్ల నిధుల్ని బంగ్లాదేశ్‌కు తరలించారనీ, భారత్‌కు కాదని బీజేపీ అంటున్నది.భారత వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగించేందుకు ఆ నిధులు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎన్జీవోలకు దక్కినట్టు బీజేపీ ఆరోపిస్తున్నది.

బీజేపీ క్షమాపణలు చెప్పాలి : కాంగ్రెస్

బీజేపీ చేస్తున్న ఆరోపణలకు కాంగ్రెస్ పార్టీ కౌంటర్ ఇచ్చింది. అధికార పార్టీ చేసిన ఆరోపణలను కొట్టిపారేసింది. బీజేపీ తమకు క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. బీజేపీయే అమెరికా నిధుల్ని వాడుకున్నదని వివరించింది. ఆ అంశం నుంచి దృష్టిని మరల్చేందుకే బీజేపీ ఈ ఆరోపణలు చేస్తున్నదని తెలిపింది. 21 మిలియన్ డాలర్ల నిధుల గురించి ట్రంప్ ఇప్పటికే అనేకసార్లు మాట్లాడారు. భారత్ వంటి దేశానికి తరలించటంపై ఆయన ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశారు కూడా. అదో కిక్‌బ్యాక్ స్కీమ్ అనీ, మన దగ్గరే సమస్యలుంటే.. ఇండియా ఎన్నికల గురించి ఎందుకు ఆ నిధుల్ని ఇస్తున్నారని ట్రంప్.. అమెరికాలో బైడెన్ యంత్రాంగం తీసుకున్న నిర్ణయాన్ని ప్రశ్నించారు.

ఈ అంశంపై బీజేపీ ప్రతినిధి గౌరవ్ భాటియా మాట్లాడారు. భారత్ వ్యక్తిగత సార్వభౌమ దేశమనీ, మన అంతర్గత వ్యవహారాల్లో విదేశాలు ఎందుకు జోక్యం చేసుకోవాలని ప్రశ్నించారు. ప్రధాని మోడీని తప్పించేందుకు రాహుల్ గాంధీ విదేశీ సాయం కోరారని ఆయన ఆరోపించారు. వారు(కాంగ్రెస్) తమ స్వంత శక్తితో మోడీని ఓడించలేరనీ, అందుకే విదేశీ శక్తుల్ని ఆశ్రయిస్తున్నారని అన్నారు. దేశాన్ని కాంగ్రెస్ పార్టీ నిర్వీర్యం చేస్తున్నదని ఆరోపించారు.

భారత్‌కు నిధులు వస్తే.. దోవల్, ఐబీ, రా ఎక్కడ? : కాంగ్రెస్ నేత పవన్ ఖేరా

కాంగ్రెస్ నేత పవన్ ఖేరా ఈ విషయంలో బీజేపీని తప్పుబట్టారు. కాంగ్రెస్ పార్టీని సమర్థించుకున్నారు. అమెరికా డెవలప్మెంట్ ఏజెన్సీతో గతంలో బీజేపీ నేత స్మృతి ఇరానీకి సంబంధాలు ఉండేవని తెలిపారు. యూఎస్ఎయిడ్ బ్రాండ్ అంబాసిడర్‌గా స్మృతి ఇరానీ ఉన్నారనీ, ఆమె చేతిలో గ్యాస్ సిలిండర్‌తో నిరసన ప్రదర్శనల్లో పాల్గొన్నారనీ, దీని వెనక యూఎస్ఎయిడ్ ఉన్నదా? అని ఖేరా ప్రశ్నించారు. 21 మిలియన్ డాలర్లు ఇండియాకు వస్తే, అప్పుడు అజిత్ దోవల్, ఐబీ, రా ఎక్కడ ఉన్నాయని అన్నారు. ఈ విషయంలో ఏకపక్ష వాదనలు వినిపిస్తున్న బీజేపీ.. కాంగ్రెస్‌పై దాడికి దిగుతున్నదని ఆరోపించారు.

వాస్తవాలను తనిఖీ చేయాలి.. ట్రంప్‌ను నమ్మొద్దు : సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బృందా కరత్

బీజేపీ, కాంగ్రెస్‌లు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటున్న సమయంలో సీపీఐ(ఎం) స్పందించింది. వాస్తవాలను తనిఖీ చేయటం మొదటి పాఠమని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బృందా కరత్ సూచించారు. ట్రంప్‌ను, ఎలన్ మస్క్‌ను నమ్మొద్దని చెప్పారు. వారు వాస్తవ ఆధారాలు లేకుండా ప్రకటనలు చేస్తారనీ, నోరు పారేసుకుంటారని ఆమె తెలిపారు.

నిరాశ నిస్పృహలకు లోనుకాకుండా ప్రయత్నం సాగిస్తే విజయం తథ్యం - విలియం షేక్స్‌పియర్



నీరు, నీరు!

'నీటి పేరు వింటేనే జలజలలాడిపోతాం, నీటితనంతో ప్రాణులం, నిత్య జీవన తేజో విరాజితుల మౌతాం' అంటారు కవి ఎస్.గోపిగారు. నీటితోనే కదా జీవకోటి సజీవంగా కొనసాగుతున్నది. నీరు ప్రాణాధారం. స్వచ్ఛమైన నీటి కోసం, ఈ భూ ప్రపంచం మీది జనం ఎన్ని కన్నీళ్లు విడుస్తున్నారో కదా! నీరే మన తొంభై శాతం ఆరోగ్యాన్ని శాసించేది. నీరు కలుషితమైతే వ్యాధుల వెతలెన్నో మూగుతాయి. ఇంత ముఖ్యమైన, ప్రధానమైన విషయంపట్ల, అవసరంపట్ల మనం చూపిస్తున్న శ్రద్ధ మాత్రం వరుసలో చివరిది. ఈ భూమిపై ఉన్న మొత్తం నీటిలో 97శాతం సముద్రపు నీరే. మరో రెండు శాతం మంచు రూపంలోని నీరు. మిగిలిన ఒక్క శాతం కన్నా తక్కువగా ఉన్న మంచినీరు జీవ కోటికి పనికివొచ్చే నీరు. ఇట్లాంటి నీటిని ఎంత జాగ్రత్తగా వాడాలి. ఎంత స్వచ్ఛంగా చూసుకోవాలి! నీటిని నీటిలానే ఉంచుతున్నామా! ప్రకృతి సిద్ధమైన నీరును కాపాడుకొనే ఆలోచన మనకేమయినా ఉందా! లేదు గాక లేదు. కొంతకాలమయ్యాక చివరికి రేషను మాదిరిగా నీటిని కొలతలేసి పంచాల్సిన పరిస్థితి వస్తదేమో! ఇప్పటికే ప్రపంచంలో 31శాతం ప్రజలు నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నారు. 2030 నాటికి మన భారతదేశంలో 40శాతం ప్రజలు తాగునీటి కొరతతో, నీరు అందుబాటులో లేక జీవిస్తారని అంచనా వేస్తున్నారు. అందుకే ఈ నీటి వ్యాపారంలోకి బహుళజాతి సంస్థలు అడుగుపెట్టేసాయి. వేల కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్నాయి. ప్రజలందరికి రక్షిత మంచినీటిని అందించాల్సిన ప్రభుత్వాలు చేతులెత్తేస్తున్నాయి.

అదొక అంతర్జాతీయ సమస్య. అదలా ఉంచితే, మన దేశంలో ప్రాణాధారమైన నీరు అందిస్తున్న నదులు, చెరువులు, సెలయేరులు ఎంతో కలుషితమైపోతున్నాయి. ప్రకృతిని మన అవసరాలకు వాడుకోవాల్సిందే, కానీ పరిశుభ్రంగా ఉంచడం బాధ్యత. తీసుకున్నంత ఇవ్వాలి. ఇచ్చినంత తీసుకోవాలి. అంతేకాని అరాచకంగా వాడితే అనర్థమే మిగులుతుంది. పారే నదుల నీటిలోనూ ప్లాస్టిక్ మొదలైన కాలుష్యాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. మన దేశంలో నదులను పవిత్రంగా భావిస్తాము. నదిలో మునిగి పుణ్యస్నాన మాచరిస్తే పవిత్రులమైపోతామనే విశ్వాసాలు మెండు. కానీ మల మూత్రాలతో, మట్టితో, బూడిదతో, శవాలతో, బాటిళ్లతో, పాన్‌పరాకులతో, ప్యాకెట్లతో, మురికితో నింపిపోతాము. గంగా నది అంటే గొప్ప గౌరవం మనకు. కాలుష్య గంగగా మారిందెందుకు? ప్రక్షాళన జరిగేదెప్పుడు! ఏ నదీపూజలు చేయని చైనాలో నదులెంత శుభ్రంగా ఉన్నాయో చూడండి!

> మన దేశంలో నదులను పవిత్రంగా భావిస్తాము. నదిలో మునిగి పుణ్యస్నాన మాచరిస్తే పవిత్రులమై పోతామనే విశ్వాసాలు మెండు. కానీ మల మూత్రాలతో, మట్టితో, బూడిదతో, శవాలతో, బాటిళ్లతో, పాన్‌పరాకులతో, ప్యాకెట్లతో, మురికితో నింపిపోతాము. గంగా నది అంటే గొప్ప గౌరవం మనకు. కాలుష్య గంగగా మారిందెందుకు? ప్రక్షాళన జరిగేదెప్పుడు! ఏ నదీపూజలు చేయని చైనాలో నదులెంత శుభ్రంగా ఉన్నాయో చూడండి!

సంపాదకీయం

కుంభమేళాల పేరుతో నది నీటిని విపరీతంగా కలుషితం చేస్తున్న తీరును మనం గమనిస్తూనే ఉన్నాము. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ లోని త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాల కోసం కోట్లాది మంది ప్రజలు విరుచుకుపడుతున్నారు. ఈ కుంభమేళా సందర్భంగా స్నానాలు చేస్తే పొందే పుణ్యం గురించి, ప్రయోజనాల గురించీ ప్రభుత్వం విపరీతంగా ప్రచారం చేసింది. తొక్కిసలాటలో ముప్పయి మందికిపైగా ప్రాణాలు కూడా పోయాయి. ఇప్పటికే యాభై కోట్ల మంది జనం నదిలో మునిగిపోయారు. దీంతో నది నీటిలో స్థాయికి మించిన ఫీకల్ కొలీఫామ్ బ్యాక్టీరియా పెరిగిందని, స్నానానికి ఈ నీరు పనికిరాదని సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నివేదికనిచ్చింది. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఎన్జీటీ కూడా కాలుష్యంపై ఆందోళన వ్యక్తం చేసింది. కానీ మన పేరుగాంచిన సనాతన ధర్మకుడు యోగీగారు, స్నానానికే కాదు, తాగడానికి కూడా అనుకూలమేనని దబాయిస్తున్నారు. "మిష్టర్ యోగి.. మీ మంత్రివర్గం మొత్తం కుంభమేళాలో స్నానం చేసిన నీటిని ఓ గ్లాస్ తాగి చూపించండ"ని ప్రముఖ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ సవాలు విసిరారు. కుంభమేళా ప్రారంభానికి ముందు త్రివేణి సంగమ నీటిని పరీక్షించి ఇచ్చిన నివేదికను చూపి, నీటిని తాగవచ్చని ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడు తున్నారు. యోగుల స్వచ్ఛ కాలుష్య ప్రచారాలు ఇలా ఉన్నాయి. దేశ ప్రజలకు మంచినీటిని అన్ని గ్రామాలకు అందించలేని నాయకులు, ప్రజల విశ్వాసాలను రాజకీయాలకు ఉపయోగించుకోవటానికి ఏ మాత్రం సంకోచించటంలేదు. అసత్య ప్రచారానికీ పూనుకొంటున్నారు.

ఇప్పటికి కుంభమేళా నిర్వహణకు ఏడు వేల కోట్ల రూపాయిల్ని కేటాయించి ఖర్చు చేస్తున్నది ప్రభుత్వం. దీని చుట్టూతా పెద్ద ఆర్థిక వ్యాపారమూ సాగుతున్నది. ప్రయాగ్‌రాజ్‌లో మూడు లక్షల కోట్ల వ్యాపారం జరుగుతోందని తెలిసింది. వ్యాపారులకు లాభాలు, ప్రభుత్వ సొమ్ము అంటే ప్రజల సొమ్ము నదుల పాలు, నదులు కాలుష్యం పాలు, ఇదీ మేళా జనసందోహపు సమీకరణం! ఇంకోవైపు చూడండి. ఎండాకాలం కుండలూ, బిందెలూ పట్టుకుని మైళ్లకు మైళ్ల మంచినీటి కోసం జనం బారులు తీరుతుంటారు. ఇదీ మన దేశ పురోభివృద్ధి దశ. ఇప్పటికైనా మేల్కోవాలి!

> చంద్రబాబు కుటుంబాన్నే శాశ్వతంగా మోయలేము గనక తమ విస్తరణ చూసుకోవాలనేది జనసేన వ్యూహం.ఆ అశలను వాడుకుని తను ఎదగాలనేది బీజేపీ పథకం. పవన్ చాటున బీజేపీ అల్లుకుపోతే ఎలా అనే ప్రశ్న టీడీపీ నేతలది. పాలక పార్టీల ప్రయోజనాల ఘర్షణ, దాంతోపాటే సామా జిక సమీకరణాల సంఘర్షణ వీటి వెనక ఉందనేది కాదనలేని నిజం. బీజేపీ మత రాజకీయాలు తెలిసినవే గానీ తమ మనుగడ కోసం దాన్ని అంటకాగడానికి సిద్ధమైన టీడీపీ, ఈ కలయికతో తనకోస్థానం పొందిన జనసేన ఈ వ్యూహాల ఉచ్చులో రాష్ట్రాన్ని చిక్కిస్తున్న తీరే ఆందోళనకరం.

> భాగ్యలక్ష్మి ఆలయ వివాదం,భగవద్గీతపై దాడి వంటి దుశ్చర్యలు చూసిన తెలంగాణలో ఏకంగా చిలుకూరు బాలాజీ ఆలయ పూజారులైన రంగరాజన్ కుటుంబంపై 'రామరాజ్యం' పేరిట దాడి జరిగే విపరీత పరిస్థితి.ఆలస్యంగా అర్ధమనస్కంగా ఖండించడం తప్ప దీనిపైనా పెద్ద స్పందించిందేమీ లేదు బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ షరామామూలుగా రామరాజ్యం దౌర్జన్యాన్ని సమర్థించడమే గాక తమ పార్టీపైనే విరుచుకు పడుతున్నారు.మత విద్వేషం ప్రబలితే స్వమతంపైనే దాడికి వెనుకాడదని చెప్పేందుకు ఇది మరో ఉదాహరణ, విజయవాడలో హైందవశంఖారావం విద్వేష ప్రసంగాలు గుర్తుచేసుకుంటే ఈ పరిణామాల మధ్యలో లింకేమిటో తెలుస్తుంది.

సనాతనం చాటున బీజేపీ చొరబాటు



తెలకపల్లి రవి

ఢిల్లీ ముఖ్యమంత్రిగా రేఖాగుప్తా ప్రమాణస్వీకారానికి హాజరైన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌తో ప్రధాని మోడీ ముచ్చట్లను దేశమంతా చూసింది. పవన్ విలాసంగా వినోదంగా స్పందించగా, చంద్రబాబు వినమ్రంగా ప్రత్యేక గౌరవంతో ప్రతిస్పందిం చడం కూడా కనిపించింది. ఈ ఘట్టానికి ముందు పవన్ మూడడుగులు గుర్తు చేసుకోవాలి.దక్షిణాది తీర్థయాత్ర, మహాకుంభలో స్నానం, బీజేపీ వ్యతిరేక నేతలపై దాడి, వెంటనే ఢిల్లీలో ప్రత్యక్షం కావడం ఒక వరసలోవే. ఆ వేదికపై మోడీ ఆయన్ను అడిగిన ప్రశ్న కూడా మతానికి, యాత్రలకు సంబంధించిందే. అచ్చంగా ఇలాగే మోడీ కూడా కేదారనాథ్ గుహలోనో, అమరనాథ్‌లోనో ప్రత్యక్షం కావడం, ఢిల్లీ ఎన్నికల రోజే కుంభమేళాలో స్నానం చేసిన దృశ్యాలు ఇక్కడ గుర్తు చేసుకోవాలి. హిమాలయాలకు వెళతావా? అని ప్రధాని అడగడం నిజానికి వెళ్లమని చెప్పడమే కావచ్చు. ఆ విధంగా చూస్తే ఇది కేవలం ఆంధ్రప్రదేశ్‌కే మాత్రమే పరిమితమైన సమస్య కాదు.

కాస్త వెనక్కు వెళ్తే తిరుపతి లడ్డూ సమస్యపై ప్రాయశ్చిత్తదీక్ష, తొక్కిసలాట ఘటనపై క్షమాపణలతో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సనాతన రాజకీయాల ప్రతినిధిగా ముందుకు రావడమే గాక ప్రభుత్వ పరంగా తన మాట ప్రత్యేకంగా వినిపించారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌లతో సహా మిగిలిన వారు వ్యవహరించిన, మాట్లాడిన తీరుకు ఇది కొంత భిన్నం, (తాజాగా శ్రీవారి ఆలయంలోనే ఉద్యోగిని దుర్భాషలాడిన కర్నాటక బీజేపీకి చెందిన టీటీడీ సభ్యుడిపై మాత్రం ఇంకా స్పందించలేదు) చంద్ర బాబు అనుభవంపై అపారగౌరవం ప్రకటిస్తూనే తన స్వంత ముద్రకోసం పవన్ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని టీడీపీ నేతలు గట్టిగా చెబుతున్నారు. కనీసం మూడునాలుగు సందర్భాల్లో హోంశాఖ పనితీరుపై వ్యాఖ్యానాలు, విసుర్లు సాగించడం కూడా యాదృచ్ఛికం కాదు. లోకేశ్ పాత్రపై పదేపదే చర్చ రావడం, ఆయన అనుయాయుల ప్రతిస్పందన కూడా ఇందులో భాగం కావచ్చు. ఆఖరుకు సీనియర్ మంత్రి అచ్చెం నాయుడు కూడా లోకేశ్ మా తదుపరి నాయకుడని ప్రకటించేశారు. 'టీడీపీ నేతలు మావల్ల మళ్లీ అధికారంలోకి వచ్చి మమ్మల్నే నిర్లక్ష్యం చేస్తున్నారని' కొందరు జనసేన నాయకులు అంటుంటే, 'మీ పదకొండు శాతం ఓటింగు మించిన పదవులు, వనరులు, ఫోకస్ ఇచ్చామని' టీడీపీ వర్గాలు కొన్ని అదే స్థాయిలో సమాధానమిస్తున్నాయి. పవన్ కల్యాణ్ ప్రతి సందర్భంలోనూ మిగిలిన వారందరికీ అతీతుడుగా ఉన్నట్టు ఫోకస్‌లో ఉండే ప్రయత్నం చేస్తున్నారని టీడీపీలో కీలక స్థానాల్లో ఉన్నవారే వ్యాఖ్యానిస్తున్నారు.

వ్యక్తుల మధ్య వైరుధ్యమేనా?

చంద్రబాబునాయుడు అనేక కారణాల వల్ల పవన్‌కు అధిక ప్రాధాన్యత కల్పించడంతో జాతీయ కార్యదర్శి లోకేశ్ ప్రచారం తగ్గుతుందనే భావం టీడీపీలో నెలకొంది. లోకేశ్ స్థానానికీ పవన్‌పై ఫోకస్‌కూ వైరుధ్యం వల్లనే భిన్న సంకేతాలు వస్తున్నాయని అనేకమంది అంటున్నా అదే ఏకైక సమస్య కాదు. ఎందుకంటే ఆ వారసత్వ వాస్తవం పవన్ కల్యాణ్‌కే గాక దేశమంతటికీ తెలుసు. లోకేశ్ కన్నా ముందు నారా భువనేశ్వరిని రెండోస్థానంలోకి తేవాలనే బలమైన ఆలోచన కూడా టీడీపీకి వుంది. ఇటీవల ఆ సంకేతాలు కనిపిస్తున్నాయి కూడా. అందువల్ల ఇది పవన్ రేపటి స్థానానికి సంబంధించిన సమస్య మాత్రమే కాదు. లోతైన రాజకీయ వ్యూ హాత్మక కారణాలే దీనివెనక వున్నాయి. తన రాజకీయ భవిష్యత్తును బీజేపీతో ముడిపెట్టుకున్న పవన్ సనాతన మంత్రాన్ని తీసుకోవడం, మోడీతో సహా బీజేపీ నాయకత్వం ఆయనపై ప్రత్యేక దృష్టి పెట్టడం ఒక పథకం ప్రకారమే జరుగుతున్నది.

టీడీపీకి టెండర్

తన హిందూత్వ ఎజెండాతో బీజేపీ ఇక్కడే ప్రవేశిస్తుంది. కేంద్రంలో మోడీ ప్రభుత్వానికి పెద్ద మద్దతుదారు టీడీపీ అయినా ఏపీకి పెద్దగా ఒరగబెడుతున్నదేమీ లేదు.పైపెచ్చు కష్టకాలంలో జగన్ నుంచి కాపాడి చంద్ర బాబును మళ్లీ గద్దెక్కించినందుకు తమను మోయవలసిందేనన్న ఆలోచన బీజేపీది. పురంధేశ్వరి హయాంలో చంద్రబాబు తమ పార్టీని అదుపు చేస్తున్నారనే ఆగ్రహం బీజేపీ నేతలది. కేంద్రంలో నడ్డా తర్వాత అధ్యక్షుడు నిర్ణయమై ఆ తదుపరి ఏపీ, తెలంగాణ బీజేపీ అధ్యక్షుల ఎన్నిక కూడా జరిగితే గానీ ఈ విషయంలో స్పష్టత రాదు. ఎక్కడైనా సరే పొత్తు పెట్టుకున్న పార్టీలను నెమ్మదిగా చప్పరించడం బీజేపీ వ్యూహంగా ఉంటోంది. ఇక్కడ వారికి పవన్ కల్యాణ్ ఆకర్షణీయమైన తోడుగా ఉన్నారు. రజనీకాంత్, చిరంజీవి, జూనియర్ ఎన్టీఆర్‌ల కోసం ప్రయత్నించి విఫలమైన బీజేపీకి ఇది చాలా ఇష్టమైన పరిణామం. నిజానికి చిరంజీవి కూడా తాను రాజకీయాల్లోకి రాదలుచుకోలేదంటూనే పవన్ తన ఆశలు నెరవేరుస్తాడని ప్రకటించారు, రాజకీయాల్లోకి రాకున్నా తను తలపెట్టిన పనుల కోసం పెద్దపెద్దవారిని కలుస్తూనే ఉంటానని కూడా స్పష్టం చేశారు.ఈ వ్యాఖ్యలకు ముందు ఆయన సంక్రాంతి సంబరాల పేరిట ఢిల్లీలో మోడీతో కలసి ఉండటం, మరో తమ్ముడు నాగబాబుకు మంత్రి పదవి హామీ గుర్తు చేసుకుంటే మొత్తం ఆకుటుంబం మోడీతో బంధం వేసుకున్న తీరు తెలుస్తుంది.

తనతో పొత్తు పెట్టుకున్న పార్టీలను బీజేపీ చప్పరించిన తీరు రాజకీయ పరిణామాలు గమనించే వారందరికీ తెలుసు. అయినా దానికి రాయబారిగా పవన్ కల్యాణ్ సిద్ధమైపోయారు.చంద్రబాబును మాజీ ముఖ్యమంత్రి జగన్ జైలుకు పంపించిన సమయంలోనే బీజేపీ ఏపీ అధ్యక్షురాలైన పురంధేశ్వరితో వెళ్లి లోకేశ్ అమిత్‌షాను కలసి ఒప్పందం కుదుర్చుకున్నారనే అభిప్రాయం ఉంది. బీజేపీతో కలిసినా ముస్లిం ఓట్లు కాపాడుకోవాలని చంద్రబాబు ద్వంద్వవ్యూహం. కాగా చంద్రబాబు కుటుంబాన్నే శాశ్వతంగా మోయలేము గనక తమ విస్తరణ చూసుకోవాలనేది జనసేన వ్యూహం.ఆ అశలను వాడుకుని తను ఎదగాలనేది బీజేపీ పథకం. పవన్ చాటున బీజేపీ అల్లుకుపోతే ఎలా అనే ప్రశ్న టీడీపీ నేతలది. పాలక పార్టీల ప్రయోజనాల ఘర్షణ, దాంతోపాటే సామా జిక సమీకరణాల సంఘర్షణ వీటి వెనక ఉందనేది కాదనలేని నిజం. బీజేపీ మత రాజకీయాలు తెలిసినవే గానీ తమ మనుగడ కోసం దాన్ని అంటకాగడానికి సిద్ధమైన టీడీపీ, ఈ కలయికతో తనకోస్థానం పొందిన జనసేన ఈ వ్యూహాల ఉచ్చులో రాష్ట్రాన్ని చిక్కిస్తున్న తీరే ఆందోళనకరం. మరీ ముఖ్యంగా పవన్ అయితే ఎన్నికల తర్వాత సనాతన ధర్మం తప్ప రాష్ట్రం గురించి మాట్లాడింది చాలా తక్కువ.విశాఖ ఉక్కు వంటి అంశాలపైన అరకొర ప్యాకేజీలకు ప్రశంసలు తప్ప పూర్తిగా ఒత్తిడి పెట్టింది లేదు.

దక్షిణాది పాచిక

ఉపముఖ్యమంత్రి దక్షిణభారత తీర్థయాత్ర కూడా వామపక్షాలకు నిలయమైన కేరళతోనూ, ఎన్డీయే మరీ అధ్వానంగా ఉన్న తమిళనాడుతోనూ మొదలెట్టారు. అంటే బీజేపీ దక్షిణాది విస్తరణ వ్యూహానికి,పవన్ కదలికలకు స్పష్టమైన సంబంధం కనిపిస్తుంది. ఆయన తదుపరి చిత్రం 'హరిహర వీరమల్లు' కూడా కాషాయ పరంపరలో ఔరంగజేబ్‌పై పోరాటం వంటి కథనంతో వస్తుందట. వ్యక్తిగతంగా, సనాతన వ్యూహాల పరంగా పవన్ బీజేపీ నేతలతో పూర్తిగా కలసి వ్యవహరిస్తున్న తీరు చూశాక ఆయన మోడీ బృందానికి ప్రియతమ ప్రచార తార అవుతారనే భావిస్తున్నారు. తమిళనాడులో సనాతనత్వంపై విమర్శ చేసిన ఉదయనిధి స్టాలిన్‌ను ఖండించడం ద్వారానే పవన్ ఈ మార్గంలో ప్రవేశించారు. దక్షిణాదిన కమల్‌హాసన్, ప్రకాశ్‌రాజ్ వంటివారు మోడీ మత రాజకీయాలపై, నిరంకుశత్వ దాడులపై నిశిత విమర్శలతో పోరాటం చేస్తుంటే చేగువేరా బొమ్మతో బయలుదేరిన పవన్, మోడీకి అధికారిక రాయబారిగా మారిపోవడం దురదృష్టకర పరిణామం.ఉత్తరాదిన కూడా సేవలందించేందుకు తాను సిద్ధమని మహాకుంభ స్నానంతో ప్రకటించుకుని మరీ ఆయన ఢిల్లీ వెళ్లారు.పవన్ అత్యుత్సాహం ఎలా ఉన్నా బీజేపీ ఆయన్ను పావుగా వాడుకోవడం తథ్యం.

కేసీఆర్, జగన్ దోహదం

దక్షిణ భారతంలో తెలంగాణపై బీజేపీ నేతలకు చాలా ఆశ ఉంది. అధికారంలోకి వచ్చినా రాకున్నా కీలక శక్తిగా అవతరించగలమని ఆశపడుతున్నారు. తెలుగు హీరోగా పవన్ ఇందుకు ఉపయోగపడగలడు గానీ ఆంధ్రా, తెలంగాణ కోణాలు కూడా ఆలోచనకు వస్తున్నాయంటారు. బీజేపీ విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో సహా అస్పష్టంగా, అనుమానాస్పదంగా మాట్లాడు తున్నారు. తాజాగా కృష్ణా జలాల పంపిణీ విషయంలో ఏపీ, తెలంగాణ ప్రభుత్వాల భిన్నాభిప్రాయాలను కూడా చంద్రబాబు ట్రాప్‌గా చెబుతున్నారే గానీ కేంద్ర బీజేపీని అనడం లేదు. ఏపీలో ఎన్డీయే సర్కారు వచ్చాక విభజన సమస్యలు వేగంగా పరిష్కరించేస్తామని హడావుడి చేసిన కేంద్రం ఎందుకు మౌనంగా ఉందని ఉభయులూ అడగడం లేదు. తెలంగాణలో శాసనమండలి ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌ను ఓడించాలని తప్ప బీజేపీని ఓడించడం గురించి మాట్లాడటం లేదు.దాదాపు ఆరుమాసాల తర్వాత తెలంగాణ భవన్‌ను సందర్శించిన కేసీఆర్ ప్రసంగంలో టార్గెట్ మొత్తం కాంగ్రెస్ తప్ప బీజేపీ మాట లేదు. బీఆర్ఎస్ స్థాపనకు ముందు మోడీపై నిప్పులు కక్కిన కేసీఆర్ ఈయనేనా అని సందేహం కలిగే పరిస్థితి. కేంద్ర మంత్రులైన కిషన్ రెడ్డి, బండి సంజయ్ వంటివారు విశృంఖల విమర్శలు చేస్తున్నా స్పందన లేదు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా మత రాజకీయాలపై, కేంద్ర నిరంకుశత్వంపై పోరాటంలో ఇతరులను కలుపుకుని పెద్దగా పోరాడుతున్నదేమీ లేదు.వైసీపీ అధినేత జగన్ ఎన్నడూ బీజేపీ జోలికే పోరు.

> బీజేపీ విషయంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో సహా అస్పష్టంగా, అనుమానాస్పదంగా మాట్లాడుతున్నారు. తాజాగా కృష్ణా జలాల పంపిణీ విషయంలో ఏపీ, తెలంగాణ ప్రభుత్వాల భిన్నాభిప్రాయాలను కూడా చంద్రబాబు ట్రాప్‌గా చెబుతున్నారే గానీ కేంద్ర బీజేపీని అనడం లేదు. ఏపీలో ఎన్డీయే సర్కారు వచ్చాక విభజన సమస్యలు వేగంగా పరిష్కరించేస్తామని హడావుడి చేసిన కేంద్రం ఎందుకు మౌనంగా ఉందని ఉభయులూ అడగడం లేదు. తెలంగాణలో శాసనమండలి ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌ను ఓడించాలని తప్ప బీజేపీని ఓడించడం గురించి మాట్లాడటం లేదు.దాదాపు ఆరుమాసాల తర్వాత తెలంగాణ భవన్‌ను సందర్శించిన కేసీఆర్ ప్రసంగంలో టార్గెట్ మొత్తం కాంగ్రెస్ తప్ప బీజేపీ మాట లేదు.



భాగ్యలక్ష్మి ఆలయ వివాదం,భగవద్గీతపై దాడి వంటి దుశ్చర్యలు చూసిన తెలంగాణలో ఏకంగా చిలుకూరు బాలాజీ ఆలయ పూజారులైన రంగరాజన్ కుటుంబంపై 'రామరాజ్యం' పేరిట దాడి జరిగే విపరీత పరిస్థితి.ఆలస్యంగా అర్ధమనస్కంగా ఖండించడం తప్ప దీనిపైనా పెద్ద స్పందించిందేమీ లేదు బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ షరామామూలుగా రామరాజ్యం దౌర్జన్యాన్ని సమర్థించడమే గాక తమ పార్టీపైనే విరుచుకు పడుతున్నారు.మత విద్వేషం ప్రబలితే స్వమతంపైనే దాడికి వెనుకాడదని చెప్పేందుకు ఇది మరో ఉదాహరణ, విజయవాడలో హైందవశంఖారావం విద్వేష ప్రసంగాలు గుర్తుచేసుకుంటే ఈ పరిణామాల మధ్యలో లింకేమిటో తెలుస్తుంది.

రామాయణంలో సీత పట్ల కరుణ చూపడం, భారతంలో కర్ణుడి ప్రత్యేకత చెప్పడం కూడా తప్పయినట్టు అక్కడ ప్రసంగాలు సాగాయి. శంఖారావం ప్రసంగంలోనూ రామరాజ్యం దాడుల్లోనూ ఉమ్మడి లక్షణం ఏమంటే కుల వివక్షత. ఆ విధంగా చూస్తే సనాతన వ్యూహాల విమర్శకుల హెచ్చరికలు ఎంత నిజమో అర్థమవుతుంది. చాపకింద నీరులాగా బీజేపీ-ఆరెస్సెస్ చొరబడుతున్న తీరు నిజానికి దక్షిణాదిపై దండయాత్ర లాంటిదేనని గుర్తించి అప్రమత్తం కావడం లౌకికవాదుల బాధ్యత. ■

రావో(కో)యి..రానోయి...



జంధ్యాల రఘుబాబు
9849753298

రాకోయి చందమామ. మేమే వస్తున్నాం అన్నది ట్యాగ్ లైన్. ఆమధ్య ఈ ట్యాగులైన్లు లేనిది సినిమాలు కాని, సీరియళ్లు కాని మసాలా లేని కూరలా ఉండేవి. ఇంతకీ రాకోయి చందమామ అని ఎందుకు చెప్పవలసి వస్తోంది. ఎటూ యుగయుగాలుగా చందమామ రావే అని ఎందరు పాడినా తాను రానే లేదు. అలా రానందుకు ఓ అమ్మాయో అబ్బాయో కోపమొచ్చి నీవు నాకు అస్సలు కనబడొద్దు అని శాపమిస్తే దానికి పశ్చాత్తాపంతో చంద్రుడు త్రిమూర్తుల్లో ఎవరో ఒకరి దగ్గరికి పోయి ఈ శాపానికి విముక్తి లేదా? అంటే అప్పుడు అమావాస్య రోజు మాత్రం పూర్తిగా కనబడవు అని ఆ శాపానికి కాస్త ఉపశమనం కలిగించారని చందమామ కథలు రాయొచ్చు మనం. చందమామ అంటే గుర్తొచ్చింది అది కూడా ఆగిపోయింది లేకుంటే ఎన్ని కథలో మనకు. దాన్ని కూడా రాకోయి అన్నారు మరి. ఇక ఎంతరమన్నా రానోయి అని ఆ చందమామే చెబితే మాత్రం కాస్త బాధే కలుగుతుంది. వస్తే తనకు కలుగుతుంది అది వేరే విషయం.

సరే, చందమామను రావద్దన్నాం కాని మేము నీమీదికి రాము అనలేదు కదా. అందుకే 1969లోనే నీల్ ఆరంస్ట్రాంగ్, ఆల్డ్రిన్ ఏకంగా చంద్రుడి మీదే దిగారు. ఆ తరువాత పీట్ కొన్‌రాడ్ కూడా దిగాడు. తర్వాత ఇంకొంతమంది. అదంతా కూడా పోటీతో జరిగింది. అప్పటి సమైక్య రష్యా మొదట శూన్యంలోకి నౌకను పంపితే తరువాత అమెరికా ఏకంగా చంద్రుడి మీదే మనుషుల్ని దింపింది. చంద్రుడు మనకు ఉపగ్రహం, మన చుట్టూతా తిరుగుతూ ఉంటాడు. కాబట్టి దగ్గరగా ఉంటాడు. అందులోనూ చల్లగా ఉంటాడు. చందమామ పైన ఉన్న కవిత్వం ఏ ఇతర గ్రహాలపైన, ఉపగ్రహాలపైన లేదు. ఏ వినాయకచవితికో తప్ప చంద్రుడిని రోజూ చూస్తారు. ఆరోజు చందమామను చూస్తే నీలాపనిందలు వస్తాయని కథ ఉంది. దానికీ ఓ సవరణ ఉంది. మనదంతా సవరణల దేశం మరి.

మా నాయకుడి పేరులోనే చందమామ ఉన్నాడు, అందుకే ఆయన పది కాలాలు "చల్లగా" ఉండాలి అని తమ నాయకుడి గురించి గొప్పగా చెప్పుకోవచ్చు. చల్లగా ఉండడమంటే అధికారంలో ఉండడమా లేక ప్రజలకు సేవ చేయడమా, అసలు మా నాయకుడి పేరులోనే సూర్యుడున్నాడు. ఆ సూర్యుడే లేకపోతే మీ చందమామకి వెన్నెల అనేదే ఉండదు అని భూగోళశాస్త్రాన్ని, సైన్సును కలగలిపి ఎదురుదాడి చేయొచ్చు. ఏదేమైనా ప్రజలు చల్లగా ఉండాలన్నది ముఖ్యం కాని వారికే అర్థం కాకుండా నిత్యం ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ, విమర్శలు చేసుకుంటూ, సవాళ్లు విసురుకుంటూ రేపే ఎన్నికలు ఉన్నట్లు మాట్లాడడం ఇక్కడే కాదు అన్ని రాష్ట్రాల్లోనూ జరుగుతున్నదే. అంత చల్లటివాడైతే మీ చంద్రుడిని సభకు రమ్మని చెప్పండి, మా సూర్యకాంతిని ఎదుర్కొనే శక్తి లేదా ఆయనకు అని రెచ్చగొట్టేలా మాట్లాడినా ఆయన రాడు. కొద్దిగా అటు జరిగి పక్క రాష్ట్రానికి పోతే అక్కడా చంద్రుడే. అయితే పవరున్న చందమామ. అందుకే రోజూ సభకొస్తాడు. జగమంటే విశ్వం అందులోకే ఈ సూర్యుళ్లు, చంద్రుడు, ఇతర గ్రహాలు వస్తాయని జగమంత కుటుంబం తనదని అయినా సభకు మాత్రం రానని ఇంకో నాయకుడు లోపల అనుకున్నాడో ఏమో కాని సభకు మాత్రం రాడు. అసలు కవిత్రయంలోని తిక్కన ఉండి ఉంటే ఈ సభా పర్వాలపై ఎన్ని మంచి పద్యాల్ వచ్చేవో కదా అనిపిస్తుంది మనకు. చెల్లియో చెల్లకో అనుకుంటూ పాడేవాళ్లు.

> అసలైన చల్లనయ్య పుచ్చలపల్లి సుందరయ్య అన్న విషయం అందరికీ తెలుసు. అక్కడ లోక్‌సభలో కాని, ఇక్కడ శాసన సభలో కాని వస్తున్నాడంటే ప్రజలందరికీ పండగే. సభా నాయకులు ఒళ్లు కాస్త దగ్గరపెట్టుకొని ఏ విషయం గురించి ఆయన ప్రశ్నవేస్తాడో అని బాగా తయారై అంటే హోంవర్క్ బాగా చేసుకొని వచ్చేవాళ్లు. వచ్చేది సైకిల్ పైనే అయినా అధికార పక్ష సభ్యుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించేవారు సుందరయ్యగారు. అలాంటి నాయకులు మళ్లీ వస్తే కాని ఈదేశం బాగు పడదని కొద్ది మంది పెద్దవాళ్లు చాలా బాధతో చెబుతుంటారు తమ అనుభవాలను గుర్తు చేసుకుంటూ.

సురుకు

సభకు వస్తారా లేదా అని ప్రశ్నించినోళ్లకు సమాధానం ఉండదు. ఎందరో నటులు, కళాకారులు, క్రికెట్ క్రీడాకారులు



రాజ్యసభ సభ్యులుగా ఉండి జీతం తీసుకుంటూ ఒక్కరోజూ పెద్దల సభకు రాలేదు. అలాంటి పెద్దలనూ చూశాం మనం. అదే చిన్నపాటి ఉద్యోగం వచ్చినోళ్లు కూడా కాండక్ట్ రూల్స్ అంటూ ఎన్నో నియమాలను అంగీకరిస్తూ సంతకం పెడితే కాని ఉద్యోగం రాదు. వచ్చినా తర్వాత ఎన్నో కష్టాలు. కొన్ని సంస్థల్ని మూసేస్తుంటారు, ఉద్యోగులను ఇంటికి పంపుతుంటారు. ఏమంటే సరళీకృత ఆర్థిక విధానాల మాటున తియ్యటి కబుర్లు చెబుతారు. దేశంలో పెన్షన్ లేని ఉద్యోగులు ఎందరో ఇప్పుడు, చట్టసభల్లోని సభ్యులకు మాత్రం మంచి పెన్షన్ దొరుకుతుంది. జీతాలు పెంచాలని ఉద్యోగ సంఘాలు అడగాలి కాని గౌరవ సభ్యులకు అవంతట అవే పెరుగుతుంటాయి.

అసలైన చల్లనయ్య పుచ్చలపల్లి సుందరయ్య అన్న విషయం అందరికీ తెలుసు. అక్కడ లోక్‌సభలో కాని, ఇక్కడ శాసన సభలో కాని వస్తున్నాడంటే ప్రజలందరికీ పండగే. సభా నాయకులు ఒళ్లు కాస్త దగ్గరపెట్టుకొని ఏ విషయం గురించి ఆయన ప్రశ్నవేస్తాడో అని బాగా తయారై అంటే హోంవర్క్ బాగా చేసుకొని వచ్చేవాళ్లు. వచ్చేది సైకిల్ పైనే అయినా అధికార పక్ష సభ్యుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించేవారు సుందరయ్యగారు. అలాంటి నాయకులు మళ్లీ వస్తే కాని ఈదేశం బాగు పడదని కొద్ది మంది పెద్దవాళ్లు చాలా బాధతో చెబుతుంటారు తమ అనుభవాలను గుర్తు చేసుకుంటూ. దేవులపల్లి కృష్ణశాస్త్రిని గుర్తు చేసుకుంటూ కృష్ణపక్షం పోయి శుక్లపక్షం వస్తుందని కోరుకోవాలంతే. ■

అరవాలి.. మెరవాలి...

సరిగ్గా రెండేండ్ల క్రితం జరిగిన మునుగోడు ఉప ఎన్నిక మనందరికీ గుర్తే ఉంది. ఆ ఎలక్షన్‌లో గెలవటం ద్వారా తెలంగాణలో తన సత్తా చాటాలనీ, తద్వారా ఇక్కడ బలీయమైన శక్తిగా ఎదగాలని కమలం పార్టీ శతవిధాలా ప్రయత్నించింది. కానీ వామపక్షాల దెబ్బకు దాని కలలు కల్లలుగానే మిగిలిపోయాయి. లెఫ్ట్ పార్టీలకున్న ఓట్లతో గులాబీ పార్టీ గెలిచి, పరువు నిలుపుకుంది. ఆ పార్టీలకున్న ఓట్లే 'కారు'కు మెజారిటీగా మిగిలింది. అప్పుడు బీఆర్ఎస్‌లోని అగ్రనేతలంతా వామపక్షాల నేతలకు అభినందనలు తెలిపారు. కమ్యూనిస్టుల సహకారంతో బీజేపీ కుయుక్తులను దెబ్బకొట్టామని కితాబిచ్చారు. ఇది జరిగిన మరుసటి ఏడాదే రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరగ్గా... వామపక్షాలతో పొత్తుల్లేవ్, గిత్తుల్లేవ్ అంటూ కారు సారు ఒక్కమాటతో కొట్టిపారేశారు. పైగా లెఫ్ట్ పార్టీలతో ఎలాంటి సంప్రదింపులు లేకుండానే తొలి విడతలో 105 సీట్లకు అభ్యర్థులను ప్రకటించి, ఆశ్చర్యానికి గురి చేశారు. ఇదేంటని పాత్రికేయులు అడిగితే...'105 సీట్లను ప్రకటించిన తర్వాత ఇంకా పొత్తులేంది...?' అంటూ యమ సీరియస్ అయ్యారు గులాబీ దళపతి. తెలంగాణ వచ్చిన కొత్తలో ఇదే బీఆర్ఎస్ బాస్...'సూదులు, దబ్బణాలు...' అంటూ లెఫ్ట్ పార్టీలను అసెంబ్లీలో తిట్టిపోశారు. ఇప్పుడేమో...'వామపక్షాలు, కాంగ్రెస్‌కు తొత్తులుగా మారాయి...' అంటూ విమర్శలు గుప్పిస్తున్నారాయన. అంటే స్వతంత్ర బలాన్ని పెంచుకోవటంలో భాగంగా కమ్యూనిస్టులు సొంతంగా పోరాటాలు చేసినా, బీజేపీపై వైఖరి ప్రకటించాలంటూ బీఆర్ఎస్‌ను నిలదీసినా కేసీఆర్ సార్‌కు నచ్చదన్నమాట. అంటే 'ప్రజల్లో విశ్వసనీయత ఉన్న వామపక్షాలు ధర్నా చౌక్‌లో అరవాలి.. దాని ఆధారంగా భవిష్యత్‌లో తాము అధికారం సంపాదించుకుని మెరవాలి...' అన్నది ఆ మాజీ ముఖ్యమంత్రి తీరన్నమాట.

-బి.వి.యన్.పద్మరాజు

అరుపులు... పెడబొబ్బలు!

మనం ఉన్న ప్రదేశంలోనో, వెళ్తున్న దారిలోనో అరుపులు, పెడబొబ్బలు మన చెవినపడగానే మనదృష్టి అటువైపు మరలుతుంది. ఆరా తీయడం మొదలు పెడతాం. ఏమైంది, ఎలా జరిగింది, కారణాలేంటి? అలా అనేక ప్రశ్నలొస్తాయి. వాటిని నివృత్తి చేసుకుంటాం. కొన్ని ఊహించని ఘటనలు జరిగినప్పుడు ఆ ఇంట్లోనో, ఆ ఊరిలోనో ఏడ్పులు వినిపిస్తాయి. అందుకు రివర్స్‌గా ప్రస్తుతం 'గులాబీ' కారులో ఇలాంటి అరుపులే వినిపిస్తున్నాయి. ఏమైంది? అంటూ ఓ ముసలాయన ఆరా తీశారట! ఎవరైనా చనిపోయారా? ప్రమాదం జరిగిందా? కాలు, చేయి ఏమైనా విరిగాయా? అని తేరిపార చూశాడట. ఏమీ కాలేదు, అయినా ఒక్కటే గోల. అది ఏడుపే కాదు. నటన అని ముసలాయనకు అర్థమైంది. 'సారు' కారుకు బ్రేక్‌లు ఫెయిలై కదలడం లేదు. అందుకు ఏడుస్తున్నారట. కారుకు ఏదైనా సమస్య వస్తే ఎవరైనా రిపేర్ చేయించుకుంటారు. రంగు వెలసిపోతే పెయింటింగ్ వేయించుకుంటారు. డెంటింగ్‌కు కూడా ఇస్తారు. కానీ అదేందో బ్రేక్‌లు ఫెయిలైతే పక్కోడి మీద ఏడుస్తున్నారు. ఒకరు కాదు, ఇద్దరు కాదు... ఒకేసారి నలుగురు పడీపడీ ఏడుస్తున్నారు. ఆ ఏడుపుల్లో కూడా ఎంతో ఆనందం పొందుతున్నారు. టీవీలు, సోషల్ మీడియాలోనూ అరుస్తున్నారు. మైకులు కిరాయికి తీసుకుని, అందులోనూ ఏడుస్తున్నారు. చెప్పిన అబద్ధాలు చెప్ప కుండా ఒక్కటే అబద్ధం. పదేండ్లు కారులో ఏసీ ఏసుకుని తిరిగారు. వారే అద్దాలు మూసుకోవడంతో ఏమీ కనిపించ లేదు. మనుషులైతే అస్సలే కనిపించలేదు. ఇప్పుడు కారును షెడ్డుకు పంపే స్థితిలో కారు అద్దాలను కిందకు దింపారు. అయినా ఎవ్వరూ ఆ కారు దగ్గరికి రావడం లేదు! దీంతో ఒకటే అరుపులు..పెడబొబ్బలు. ఇప్పటికే ఈ కథ ఎవరిదో మీకు అర్థమయ్యే ఉంటది.ఉంట మరి, ఎందుకీ లొల్లి నాకు!

- గుడిగ రఘు



అనిల్ ఫార్మసీపై డీసీఏ దాడి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నల్లగొండ జిల్లా లీలావతి ఆస్పత్రి వద్ద ఉన్న అనిల్ ఫార్మసీపై విశ్వసనీయ సమాచారం మేరకు డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఎల్రక్ట్రాల్‌ను నిర్దేశించిన ధర కన్నా ఎక్కువగా విక్రయిస్తున్నట్టు గుర్తించారు. కేసు నమోదు చేసిన అధికారులు, అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. భద్రాచలం జిల్లాలో డయాబెటిక్ చికిత్సకంటూ తప్పుడు ప్రకటనతో విక్రయిస్తున్న ఆయుర్వేదిక్ మెడిసిన్ కిరతతిక్త పౌడర్‌ను, నిర్మల్ జిల్లాలో క్రానిక్ ఫీవర్ చికిత్సకంటూ తప్పుడు ప్రకటనలతో విక్రయిస్తున్న ఆయుర్వేదిక్ మెడిసిన్ జ్వర్ నాశిక్ తదితర వాటిని స్వాధీనం చేసుకున్నారు. పౌడర్‌ను ఆంధ్రప్రదేశ్ గొల్లపూడికి చెందిన ఆంజనేయ ఆయుర్వేద తయారు చేస్తుండగా, జ్వర్ నాశిక్ వంటి వాటిని ఉత్తరాఖండ్‌కు చెందిన దివ్య ఫార్మసీ తయారు చేస్తున్నది. ప్రస్తుతం విచారణ కొనసాగుతున్నది.

గురుకుల ప్రవేశాలకు 1,69,171 దరఖాస్తులు

- దరఖాస్తు చేసుకున్న విద్యార్థులంతా పరీక్షకు హాజరుకావాలి
- ఆల్ ది బెస్ట్ చెప్పిన మంత్రి పొన్నం

గతేడాది కంటే 15 వేలు అధికం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గురుకుల ప్రవేశాలకు 1,69,171 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని గురుకుల విద్యాలయాల్లో ఐదు నుంచి తొమ్మిదో తరగతి ప్రవేశాల కోసం ఆదివారం నుంచి ప్రవేశపరీక్ష నిర్వహించడానికి అన్నీ ఏర్పాట్లు పూర్తి చేశారని తెలిపారు. ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులందరూ హాజరు కావాలని సూచించారు. ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే లక్ష్యంతో పని చేస్తోందన్నారు. గతేడాది కంటే ఈసారి 15వేల మంది విద్యార్థులు అధికంగా ప్రవేశపరీక్షకు దరఖాస్తు చేసున్నారని తెలిపారు. ప్రభుత్వం డైట్, కాస్మోటిక్ చార్జీలు పెంచి నాణ్యమైన విద్యను అందించడమే ఇందుకు కారణమన్నారు. గురుకుల విద్యాసంస్థల్లో తమ పిల్లలను చేర్పేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారనీ, దీంతో దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య పెరిగిందన్నారు. ఐదో తరగతిలో 51,880 సీట్లుండగా 89,246 మంది విద్యార్థులు, ఆరో తరగతిలో 2,271 సీట్లుండగా 20,088 మంది, ఏడో తరగతిలో 1,034 సీట్లుండగా 19,108 మంది, ఎనిమిదో తరగతిలో 1,006 సీట్లుండగా 15,746 మంది. తొమ్మిదో తరగతిలో 1,150 సీట్లుండగా 11,983 మంది దరఖాస్తు చేసుకున్నారని మంత్రి వివరిం చారు. కార్పొరేట్ పాఠశాలల కంటే మెరుగైన సౌకర్యాలు, సిబ్బంది ఉన్నందున చేరే వారి సంఖ్య పెరుగుతోందనీ, అన్నీ పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తామని అన్నారు. ప్రవేశ పరీక్ష రాస్తున్న విద్యార్థులందరికీ మంత్రి పొన్నం ఆల్ ది బెస్ట్ చెప్పారు.

డీసీపీ విజయ్ కుమార్, ఏసీపీ మోహన్ కుమార్‌పై చర్యలు

డీజీపీకి బీఆర్ఎస్ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మాజీ మంత్రి ,ఎమ్మెల్యే హరీశ్ రావుకు సంబంధించిన కేసులో చట్ట వ్యతిరేకంగా ప్రవర్తించిన డీసీపీ విజయ్ కుమార్, ఏసీపీ మోహన్ కుమార్‌లపై చర్యలు తీసుకోవాలని డీజీపీని బీఆర్ఎస్ కోరింది. ఈ మేరకు శనివారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ తదితరులు డీజీపీని కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ ఏడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన మాజీ మంత్రి హరీశ్‌రావుపై క్రిమినల్ రికార్డు ఉన్న వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇరికించాలని కుట్రపూరితంగా ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డికి కీలుబొమ్మలుగా, ప్రయివేట్ ఆర్మీగా వ్యవహరిస్తూ కొంత మంది పోలీసులు ప్రతిపక్షం గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. పోలీసులు రాజ్యాంగ వ్యతిరేకంగా ఇదే విధంగా వ్యవహరిస్తే గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తామనీ, డీఓపీటీనీ, మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయిస్తామని తెలిపారు. అలాంటి పోలీసుల ఉద్యోగాలు ఊడుతాయని హెచ్చరించారు. హైకోర్టు తప్పుడు కేసు అని చెప్పిన తర్వాత కూడా సీఎం రేవంత్ రెడ్డి తొత్తులుగా వ్యవహరిస్తూ చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరించడం నేరమని గుర్తుచేశారు. డీజీపీని కలిసిన వారిలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్, దేవీ ప్రసాద్, ఎర్రోళ్ల శ్రీనివాస్, రాజీవ్ సాగర్, పల్లె రవికుమార్, బీఆర్ఎస్ లీగల్ సెల్ ప్రతినిధులు కళ్యాణ్ రావు, లలితా రెడ్డి తదితరులు ఉన్నారు.

పేద నర్సింగ్ విద్యార్థినులకు న్యాయం చేయండి

- సామాజిక కార్యకర్త లుబ్నా సారస్వత్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నైటింగేల్ నర్సింగ్ కాలేజ్ గత 8 సంవత్సరాల నుంచి నర్సింగ్ విద్య పేరుతో పేద విద్యార్థినీలను మోసం చేస్తున్నదని సామాజిక కార్యకర్త, కాంగ్రెస్ పార్టీ సభ్యురాలు లుబ్నా సారస్వత్ ఆరోపించారు. ఈ మేరకు శనివారం ఆమె వైద్యారోగ్యశాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టీనా జెడ్ చొంగ్తూకు లేఖ రాశారు. ఆ కాలేజీలో తరగతులు నిర్వహించడం లేదనీ, ల్యాబ్ సౌకర్యం లేదని ఆరోపించారు. దీంతో 38 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థినీలు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఇదే విషయంపై తగిన చర్యలు తీసుకోవాలని ఈ నెల 15న తెలంగాణ విద్య కమిషనర్ ఆకునూరి మురళీ వైద్యారోగ్యశాఖకు లేఖ రాశారు.

అన్నపూర్ణ కేంద్రాల పునరుద్ధరణకు చర్యలు

ప్రత్యేకంగా నిపుణుల కమిటీ ఏర్పాటు



నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ఉన్న రూ.5కే అన్నపూర్ణ భోజనం.. పేదలకు వర ప్రసాదంగా మారిందని భావించిన రాష్ట్ర ప్రభుత్వం ఆ కేంద్రాల ఆధునీకరణకు చర్యలు చేపట్టింది. కనీస వసతులతో పాటు పౌష్టికాహారం అందించేందుకు జీహెచ్ఎంసీ ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు కనీస వసతుల పరిశీలన, భోజన పరిస్థితి పరిశీలించేందుకు జీహెచ్ఎంసీ కమిషనర్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో జీహెచ్ఎంసీ చీఫ్ ఇంజినీర్ భాస్కర్‌రెడ్డి హెడ్‌గా, అడిషనల్ కమిషనర్లు పంకజ (హెల్త్), వేణుగోపాల్‌రెడ్డి (అడ్వర్టైజ్‌మెంట్) సభ్యులుగా నియమించారు. ఈ కమిటీ శనివారం సెక్రటేరియట్ వెనుక భాగంలో మింట్ కాంపౌండ్, లక్డీకాపూల్ వద్ద అన్నపూర్ణ కేంద్రాలను సందర్శించి అక్కడి వసతులు, భోజన పరిమాణం, నాణ్యత పరిశీలించారు. లక్డీకాపూల్ వద్ద అన్నపూర్ణ క్యాంటీన్‌లో భోజనం చేసి నాణ్యత బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చీఫ్ ఇంజినీర్ భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. కమిషనర్ ఆదేశాల మేరకు తాను, కమిటీ సభ్యులు అన్నపూర్ణ క్యాంటీన్ల స్థితి, ఆహార నాణ్యతను తెలుసుకోవడానికి తనిఖీలు నిర్వహించామని తెలిపారు. క్యాంటీన్ల పరిస్థితిని పరిశీలించి, రెండు ప్రదేశాల్లో మరమ్మతులు చేపట్టాలని కమిటీ నిర్ణయించినట్టు చెప్పారు. జీహెచ్ఎంసీ ప్రాంతంలోని వివిధ ప్రదేశాల్లో క్యాంటీన్ల స్థితిపై నివేదించడానికి కమిటీ ఇంజినీర్ల బృందాన్ని నియమిస్తున్నట్టు వివరించారు.

ఫాల్కన్ కేసులో రంగంలోకి ఈడీ

- రూ.1700 కోట్ల మోసంపై క్షుణ్ణంగా దర్యాప్తు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి



అధిక వడ్డీ పేరుతో డిపాజిటర్లకు కోట్లాది రూపాయల కుచ్చుటోపీ తొడిగిన ఫాల్కన్ స్కీంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తును చేపట్టారు. హైదరాబాద్‌లోని మాదాపూర్ కేంద్రంగా కార్యాలయాన్ని తెరిచిన క్యాప్టెన్ ప్రొటెక్షన్ ఫోర్స్(సీపీఎఫ్) సంస్థ చిన్న మొత్తాలు మొదలుకొని పెద్ద మొత్తాల వరకు ప్రజల నుంచి భారీ మొత్తంలో డబ్బులను డిపాజిట్లుగా సేకరించి వాటికి ఐదు నుంచి 11 శాతం వరకు అధిక మొత్తంలో తిరిగి చెల్లింపులు జరుపుతామని హామీ ఇచ్చింది. ఈ స్కీంకు ఫాల్కన్ అని పేరు పెట్టి తెలంగాణ, ఆంధ్రతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా డిపాజిటర్లను ఆకర్షించి భారీ మొత్తంలో కూడబెట్టింది. మొదట్లో కొంత మంది డిపాజిటర్లకు తానిచ్చిన హామీ మేరకు చెల్లింపులు జరిపిన ఈ సంస్థ యాజమాన్యం.. తర్వాత చెల్లింపులు మానేసింది. దాంతో స్వల్ప వ్యవధిలో వడ్డీలను చెల్లిస్తామన్న సంస్థ.. తర్వాత నోరు మెదపకపోవటం, అందుకు తగిన చర్యలు చేపట్టకపోవటంతో వేల రూపాయల డబ్బులను డిపాజిట్ చేసిన బాధితులు ఆందోళనకు గురయ్యారు. వారు సైబరాబాద్ పోలీసులను ఆశ్రయించారు. దీంతో రంగంలోకి దిగిన సైబరాబాద్ పోలీసులు ఇటీవలన మాదాపూర్‌లోని కార్యాలయాన్ని శోధించటమేగాక ఈ సంస్థ యాజమాన్యం అధిక వడ్డీ పేరిట డిపాజిటర్ల నెత్తిన కోట్లాది రూపాయల మేరకు కుచ్చు టోపీ తొడిగినట్టు తేల్చింది.

దాదాపు రూ.1700 కోట్ల మేరకు డిపాజిట్లను సేకరించి బోర్డు తిప్పేసిన సీపీఎఫ్ సంస్థ.. తాను సేకరించిన డబ్బులను విదేశాల్లో 12కు పైగా షెల్ కంపెనీలను ఏర్పాటు చేసి అందులోకి ఈ నిధులను బదిలీ చేసినట్టుగా కూడా సైబరాబాద్ పోలీసులు తేల్చారు. ముఖ్యంగా, దుబాయ్, మారిషస్, సింగపూర్ దేశాలలో ఈ షెల్ కంపెనీలను తెరిచి భారీ మొత్తంలో నగదు బదిలీ చేసినట్టు దర్యాప్తు అధికారుల దృష్టికి వచ్చింది. దీంతో ఈ సంస్థ చైర్మెన్ అమర్‌దీప్ కుమార్‌తో పాటు ఇతర డైరెక్టర్ల కోసం అధికారులు గాలింపు చర్యలు చేపట్టారు. అప్పటికే వీరు దేశం విడిచి పారిపోయినట్టుగా దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ దశలో మనీలాండరింగ్‌కు పాల్పడినట్టుగా గుర్తించిన ఈడీ అధికారులు సైబరాబాద్ పోలీసుల నుంచి ఈ కేసు పూర్తి వివరాలను తెప్పించుకొని తాము కూడా కేసును నమోదు చేసి దర్యాప్తు కోసం రంగంలోకి దిగారు. ఈ సంస్థ చైర్మెన్ అమర్‌దీప్ కుమార్‌తో పాటు ఇతర డైరెక్టర్ల కోసం లుకౌట్ నోటీసులను కూడా అధికారులు జారీ చేశారు.

శ్రీపాద శ్రీనివాస్ రచనా వ్యాసంగాన్ని కొనసాగించాలి

- 'అంతరంగం' సంకలనం ఆవిష్కరణలో మాజీ ఎంపీ ఉండవల్లి, మంత్రి దుర్గేష్
- అందరినీ చైతన్య పరిచే నిజాయితీపరుడు శ్రీపాద శ్రీనివాస్: ఎమ్మెల్యే వంశీకృష్ణ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

అందరితో స్నేహతత్వం కొనసాగిస్తూ, సామాజిక స్పృహతో రచనలు చేస్తున్న శ్రీపాద శ్రీనివాస్ తన రచనా వ్యాసంగాన్ని కొనసాగిం చాలని పలువురు వక్తలు సూచించారు. ఆప్యాయత అనురాగాలు పంచుతూ అందరితో కలివిడిగా ఉండడం, అందరి శ్రేయస్సు, అభివృద్ధి కాంక్షించడం అభినందనీయమన్నారు. తాజాగా శ్రీనివాస్ రాసిన 'విభిన్న అంశాల సమాహారంగా 'అంతరంగం' పుస్తకాన్ని రూపొందించారు. శనివారం ఆంధ్రప్రదేశ్ లోని రాజమహేంద్ర వరంలో పుస్తవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ కుమార్, ఏపీ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ సాంస్కృతిక నగరం రాజమండ్రిలో శ్రీపాద పుస్తకావిష్కరణ ఇంత మంది ఆత్మీయుల నడుమ సాగడం ఆనందంగా ఉందన్నారు. తల్లి మరణంతో వచ్చిన ఆవేదన, ఆవేశం నేపథ్యంలో ఆయన రచనలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. అందుకే ఈయన రచనల్లో ఆర్ధ్రత ఉంటుందని పేర్కొన్నారు. మూడు పుస్తకాలను తీసుకొచ్చి, ఇప్పుడు నాల్గవ పుస్తకం తీసుకురావడం అభినందనీయమని అన్నారు. రచనలు కొనసాగించాలని, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులు కూడా అందుకోవాలని ఆకాంక్షించారు. ఉండవల్లి మాట్లాడుతూ ఇంతమంది మిత్రులను సంపాదించుకోవడం మామూలు విషయం కాదని అన్నారు. మంచితనం కారణంగానే ఇంతమంది ఆదరణ పొందగలిగాడని పేర్కొంటూ ఆయన ధన్యజీవి అని కొనియాడారు. మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మాలాంటి ఎందరినో చైతన్య పరిచి, అవగాహన కల్పించిన వ్యక్తి శ్రీపాద శ్రీనివాస అని కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే, రుడా మాజీ చైర్మెన్ రౌతు సూర్యప్రకాశరావు, ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, సీసీసీ ఛానల్ ఎమ్‌డీ పంతం కొండలరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టికె విశ్వేశ్వర రెడ్డి, ఆర్యాపురం బ్యాంకు డైరెక్టరు బుడ్డిగ రవి కొండలరావు, వక్కలంక నాగేంద్ర తదితరులు మాట్లాడుతూ శ్రీనివాస్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. సీనియర్ పాత్రికేయులు వీఎస్ఎస్ కష్ణకుమార్ అధ్యక్షత వహించారు. ప్రముఖ న్యాయవాది చింతపెంట ప్రభాకర్ పుస్తక సమీక్ష చేశారు. అనంతరం శ్రీపాద శ్రీనివాస్‌ను మంత్రి దుర్గేష్, ఉండవల్లి దుశ్శాలువాతో సత్కరించారు. గురువులు, ఆత్మీయ మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు.

టీచర్లు అన్ని సబ్జెక్టుల్లో పట్టు సాధించాలి

- డీఆర్పీలకు విద్యాశాఖ సంచాలకులు నరసింహారెడ్డి సూచన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయులు అన్ని సబ్జెక్టుల్లో పట్టు సాధించాలని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు ఈవి నరసింహారెడ్డి చెప్పారు. విద్యార్థులు కూడా ఉపాధ్యాయులకు అన్ని సబ్జెక్టులపైనా అవగాహన ఉంటుందన్న అభిప్రాయంలో ఉంటారని వివరించారు. శనివారం హైదరాబాద్‌లో ఇటీవల నూతనంగా నియామకమైన ప్రాథమిక ఉపాధ్యాయులకు శిక్షణా ఇచ్చేందుకు డీఆర్పీలకు రెండురోజులపాటు రాష్ట్ర స్థాయిలో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి నరసింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిస్థితులు ఎలా ఉన్నా కూడా విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేలా ఉపాధ్యాయులు ఉండాలని చెప్పారు. ఎఫ్ఎల్ఎన్‌లో భాగంగా విద్యార్థులను ఒక నిమిషంలో ఎన్ని పదాలు చదవగలుగుతారో పరీక్షిస్తున్నారనీ, ఉపాధ్యాయులు అలా ఎప్పుడైనా పరీక్షించుకున్నారా?అని ఆర్పీలను ప్రశ్నించారు. పిల్లలకు ఇచ్చిన పాఠ్యపుస్తకాలు అభ్యాసనానికి అనుగుణంగా ఉన్నాయని అన్నారు. పాఠ్యపుస్తకంలోనే అభ్యాసాల సాధనకు వీలుగా ఉన్నాయని వివరించారు. అదనంగా వర్క్‌బుక్స్ అంటే అభ్యాస పత్రాలు సాధన చేద్దాం పేరుతో ఇచ్చామని చెప్పారు. ఉపాధ్యాయులకు హ్యాండ్ బుక్స్ కూడా ఇచ్చామన్నారు. ఈ మూడింటినీ సమన్వయం చేసుకుంటూ బోధిస్తే పిల్లలు తప్పకుండా చదవడం, రాయడం నేర్చుకుంటారని వివరించారు. ఎండ్ల తరబడి పిల్లలు పాఠశాలలకు వెళ్తున్నా చదవడం రాయడంలో వెనుకబడి ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యని అధిగమించాలంటే పాఠ్యపుస్తకాలని వర్క్ బుక్కును, హ్యాండ్ బుక్‌లను సమన్వయం పరుచుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. సాంకేతికను కూడా ఉపయోగించి బోధన సాగించాలని కోరారు. ఉపాధ్యాయులంతా కష్టం అనుకోకుండా ఇష్టపడి పని చేస్తే మెరుగైన ఫలితాలు వస్తాయనీ, విద్యాశాఖ విజయం సాధించినట్టే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్ జి రమేష్, కరిక్యులమ్ విభాగం హెచ్‌వోడీ తహసీన్ తదితరులు పాల్గొన్నారు.

28 నుంచి కొత్త టీచర్లకు శిక్షణ

డీఎస్సీ-2024 ద్వారా ఎంపికైన కొత్త ఉపాధ్యాయులకు ఈనెల 28వ తేదీ నుంచి శిక్షణ ఇవ్వాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ సంచాలకులు, సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ ఈవి నరసింహారెడ్డి శనివారం సవరణ ఉత్తర్వులను విడుదల చేశారు. ప్రాథమిక ఉపాధ్యాయులకు ఈనెల 28, వచ్చేనెల ఒకటి, మూడు తేదీల్లో మూడు రోజులపాటు శిక్షణ ఉంటుందని తెలిపారు. ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్, లాంగ్వేజ్ పండితులకు వచ్చేనెల నాలుగు నుంచి ఆరో తేదీ వరకు శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లకు వచ్చేనెల పది నుంచి 12 వరకు శిక్షణ ఉంటుందని తెలిపారు.

సీఎస్ఆర్ నిధులు సమీకరించుకోండి

- పోలీస్‌శాఖ బలోపేతానికి వినియోగించుకోండి : హోంశాఖ ప్రీ బడ్జెట్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల్ని (సీఎస్ఆర్ ఫండ్స్) సమీకరించుకొని, పోలీస్ శాఖను బలోపేతం చేసుకోవాలని డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్‌శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు. నేర నియంత్రణ, కట్టడిలో తెలంగాణ పోలీస్‌కు దేశంలో మంచి పేరు ఉందనీ, ప్రజలకు సురక్షితమైన జీవనం, భరోసా ఇవ్వడంలో ఆ శాఖ సమర్థవంతంగా పనిచేస్తుందని తెలిపారు. శనివారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో హోం శాఖ ప్రీ బడ్జెట్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పోలీసు ఉన్నతాధికారులతో పలు అంశాలపై చర్చించారు. హైదరాబాదులో ప్రస్తుతం ఉన్న మూడు నగరాలకు తోడు నాల్గవ నగరం ఫ్యూచర్ సిటీ కూడా సిద్ధమవుతున్నదనీ, రీజినల్ రింగ్ రోడ్డు పనులు వేగవంతం అవుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని ఆర్థిక వనరులు, వాతావరణం, ఉపాధి అవకాశాల నేపథ్యంలో పెద్దఎత్తున హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ఇతర పట్టణాలకూ వలసలు పెరుగుతున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో భద్రత విషయంలో హోంశాఖ మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర సరిహద్దుల్లో ఉండే సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించి పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఆయన పోలీసు ఉన్నతాధికారులకు భరోసా ఇచ్చారు. పోలీసు అధికారులు, సిబ్బంది నివాసం కోసం పోలీస్ క్వార్టర్స్ నిర్మాణం కోసం వెంటనే ప్రతిపాదనలు పంపాలని కోరారు.

గత ఏడాది కాలంలో పోలీస్ శాఖలో భర్తీ చేసిన ఉద్యోగాల సంఖ్య, ప్రస్తుతం ఉన్న ఖాళీలను ఆయన సమీక్షించారు. గ్రేహౌండ్స్, నార్కోటిక్స్, ఇంటలిజెన్స్, ఫైర్, ఎక్స్‌సర్వీస్‌మెన్ సహా మొత్తం ఎనిమిది విభాగాల ఉన్నతాధికారులు వారి బడ్జెట్ అవసరాలపై సమావేశంలో నివేదికలు సమర్పించారు. డీజీపీ జితేందర్ మొత్తం శాఖాపరంగా అవసరమైన బడ్జెట్ ప్రతిపాదనలు చేశారు. వీటిని పరిశీలించి, రానున్న రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం తెలిపారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రవిగుప్తా, డీజీ అభిలాష్ బిస్త్, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ అడిషనల్ డీజీ స్టీఫెన్ రవీంద్ర, హైదరాబాద్ సిటీ కమిషనర్ సీవీ ఆనంద్, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు, సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రికి మూడువేల ప్రత్యేక బస్సులు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్రంలోని 43 ప్రముఖ శైవ క్షేత్రాలకు మూడువేల ప్రత్యేక బస్సుల్ని నడపాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) నిర్ణయించింది. ఈ మేరకు యాజమాన్యం శనివారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేసింది. శ్రీశైలంకు 800, వేములవాడకు 714, ఏడుపాయలకు 444, కీసరగుట్టకు 270, వేలాలకు 171, కాళేశ్వరానికి 80, కొమురవెల్లికి 51 బస్సులతో పాటు ఆలంపూర్, ఉమామహేశ్వరం, పాలకుర్తి, రామప్ప తదితర ఆలయాలకు ప్రత్యేక సర్వీసులు నడపనున్నారు. ఈ బస్సుల్లో 50 శాతం అదనపు చార్జీలను వసూలు చేస్తారు. ఈ నెల 26న మహాశివరాత్రి పర్వదినం కాగా, 24 నుంచి 28వ తేదీ వరకు ఈ ప్రత్యేక బస్సులను సంస్థ నడపుతుంది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్, ఐఎస్ సదన్, కేపీహెచ్‌బీ, బీహెచ్‌ఈఎల్ నుంచి శ్రీశైలంకు ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన తాత్కాలిక బస్టాండ్లలో షామియానాలు, కుర్చీలు, తాగునీరుతో పాటు పబ్లిక్ అడ్రస్ సిస్టంను ఏర్పాటు చేస్తున్నారు. గత ఏడాది మహాశివరాత్రి కంటే ఈసారి 809 బస్సులను అదనంగా నడుపుతున్నట్టు యాజమాన్యం తెలిపింది.

అమల్లోనే మహాలక్ష్మి

మహాశివరాత్రి స్పెషల్ బస్సుల్లో రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహాలక్ష్మి- మహిళలకు ఉచిత బస్సు రవాణా సదుపాయం అమల్లో ఉంటుందని టీజీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ తెలిపారు. ప్రయాణ సమయంలో మహిళలు విధిగా జీరో టికెట్లను తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ నుంచి శ్రీశైలం, వేములవాడకు వెళ్లే ప్రత్యేక బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ సదుపాయాన్ని కల్పించామన్నారు. టికెట్ల బుకింగ్‌కు సంస్థ వెబ్‌సైట్ www.tgsrtcbus.in సంప్రదించాలనీ, ఇతర వివరాలకు కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు.

నగరంలో చికెన్, గుడ్ల మేళా

నవతెలంగాణ-హైదరాబాద్

పౌల్ట్రీ బ్రీడర్స్ కోఆర్డినేషన్ అసోసియేషన్, జాతీయ కోడిగుడ్ల సమన్వయ సమితి ఆధ్వర్యంలో శనివారం నగరంలో చికెన్, గుడ్ల మేళా నిర్వహించారు. ఓల్డ్ అల్వాల్, బోయిన్‌పల్లి, నాంపల్లి, అత్తాపూర్, సరూర్‌నగర్, హయత్‌నగర్, మన్సూరా బాద్, కామారెడ్డిలో రామాయణ్ పేట్, వరంగల్‌లో హన్మకొండ, నర్సాపూర్‌లో ప్రగతి నగర్, కల్వకుర్తి మార్కెట్ ఏరియా, ఆర్మూర్‌లో కమరపల్లి మెయిన్ రోడ్, నల్లగొండలో రామగిరి రోడ్, సిరిసిల్ల అంబేద్కర్ స్టాచ్యూ జహీరాబాద్ మార్కెట్ ఏరియా, గజ్వేల్ ఆర్టీసీ బస్టాండ్, పరిగి బాహర్‌పేట, చేవెళ్ళ మొయినాబాద్ ప్రాంతాల్లో ఈ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా చికెన్‌పై ప్రజల్లో నెలకొన్న అనుమానాలను కొట్టిపారేస్తూ వండిన చికెన్, కోడి గుడ్లను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ 70 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత వద్ద బర్డ్ ఫ్లూ వైరస్ చనిపోతుందని వెల్లడించారు. మన భారతదేశంలో 100 డిగ్రీల సెంటీగ్రేడ్ కంటే ఎక్కువ వేడిలోనే వండుతారు కనుక ఎలాంటి ప్రమాదం ఉండదని తెలిపారు. ప్రజలు ఏవిధమైన అపోహలకు గురికాకుండా అత్యంత ప్రొటీన్స్ ఉండే గుడ్డు, చికెన్‌ను నిస్సందేహంగా తినాలని నిర్వాహకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ మేళాలో పెద్ద ఎత్తున మహిళలు, పిల్లలు, పెద్దలు పాల్గొన్నారు

రైతు నేతలతో కేంద్రం చర్చలు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రైతు నేతలతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపింది. శనివారం చండీగఢ్‌లోని మహాత్మా గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ భవన్‌లో జరిగిన ఈ చర్చల్లో కేంద్ర ప్రభుత్వం తరఫున కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్, వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, వినియోగదారుల వ్యవహారాల, ఆహార పంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి పాల్గొన్నారు. పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం తరఫున రాష్ట్ర ఆర్థిక మంత్రి హర్పాల్ సింగ్ చీమా, వ్యవసాయ శాఖ మంత్రి గుర్మీత్ ఖుడియన్, ఆహార, వినియోగదారుల వ్యవహారాల మంత్రి లాల్ చంద్ కటారుచక్‌లు సమావేశానికి హాజరయ్యారు. రైతు నేత జగ్జిత్ దల్లేవాల్, సర్వాన్ సింగ్ పాంధర్ పాల్గొన్నారు. పంటలపై కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) కోసం చట్టపరమైన హామీతో పాటు రైతులకు రుణ మాఫీ, రైతులు, వ్యవసాయ కార్మికులకు పెన్షన్ ఇవ్వాలనీ, విద్యుత్ ఛార్జీల పెంపుదల ఉండకూడదనీ, పోలీసు కేసులను ఉపసంహరించుకోవాలనీ, 2021 లఖింపూర్ ఖేరీ హింస బాధితులకు న్యాయం చేయాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. 2013 భూసేకరణ చట్టాన్ని పునరుద్ధరించడం, రైతు ఉద్యమంలో మరణించిన రైతుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని డిమాండ్ వినిపిస్తున్నారు.

టన్నెల్ ప్రమాదంపై ఎన్‌డీఎస్‌ఏ స్పందించాలి

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంపై ఎన్‌డీఎస్‌ఏ స్పందించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కోరారు. ఈ మేరకు శనివారం ఆమె ఎక్స్‌లో స్పందించారు. పనులు మొదలు పెట్టిన వెంటనే ప్రమాదం ఎలా జరిగింది? అని ప్రశ్నించారు. ఎస్ఎల్బీసీ టన్నెల్‌పై కప్పు కూలి కూలీలు గాయపడటం అత్యంత దురదష్టకరమని విచారం వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో పది కిలోమీటర్ల మేర టన్నెల్ తవ్వినా.. ఏ ఒక్క రోజూ ఇలాంటి ప్రమాదం జరగలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగు రోజుల కిందనే పనులు మొదలు పెట్టిందనీ, అంతలోనే ఈ పెను ప్రమాదం ఎలా జరిగింది? దీనికి ఎవరు బాధ్యులు? నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) ఈ ప్రమాదంపై స్పందించాలని పేర్కొన్నారు. ఇంకా 9 కిలోమీటర్లకు పైగా టన్నెల్ తవ్వాల్సి ఉన్నందున భవిష్యత్‌లో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

డప్పు కొట్టకపోతే దామోదర మాదిగ కాదా?

- 30 ఏండ్లలో ఆయన్ను ఎన్నిసార్లు కలిశారో
- మాల, మాదిగలను అడ్డంపెట్టుకుని వర్గీకరణను అడ్డుకుంటారా? : మందకృష్ణకు సతీష్ మాదిగ హెచ్చరిక

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మంత్రి దామోదర రాజనర్సింహ డప్పు కొట్టకపోతే మాదిగ కాదా? అని కాంగ్రెస్ సీనియర్ నేత దేవని సతీష్ మాదిగ మందకృష్ణను ప్రశ్నించారు. 'నీ ఇద్దరు కొడుకులకు, అల్లుడికి డప్పుకొట్టడం వచ్చా?' అని నిలదీశారు. తెలంగాణలోని ఎంత మంది మాదిగలకు డప్పు కొట్టడం వచ్చో చెప్పగలవా? అని ప్రశ్నించారు. బీజేపీ సిద్ధాంతం ప్రకారం మంద ఏలీయా (కృష్ణ మాదిగ) క్రిస్టియన్ బీసీ-సీ గ్రూప్ అనీ, ఆయన మాదిగల సమస్యల్లో తలదూర్చకూడదని తెలిపారు. మాల, మాదిగలను అడ్డం పెట్టుకుని ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటారా? అని ప్రశ్నించారు. మాదిగలకు అన్యాయం చేయొద్దని ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఎంఆర్‌పీఎస్ ఇచ్చిన లక్ష డప్పులు హైదరాబాద్‌లో మ్రోగలేదన్న బాధలో ఉన్న ఆయన...తన మనస్సులో వర్గీకరణ ఇప్పుడు జరగవద్దని భావిస్తున్నారని ఎద్దేవా చేశారు. వర్గీకరణలో అనేక లోపాలున్నాయని చెప్పడమంటే, దాన్ని అడ్డుకోవడమేనని స్పష్టం చేశారు. మాదిగ, మాల నేతల ఉచ్చులోంచి మందకృష్ణ బయట పడాలని సూచించారు.

కేసు పెట్టిన రెండేండ్లకు.. బీబీసీ ఇండియాపై ఈడీ జరిమానా

న్యూఢిల్లీ : విదేశీ మారకద్రవ్య ఉల్లంఘనలకు సంబంధించి ఫెమా కింద కేసు నమోదు చేసిన రెండు సంవత్సరాలకు బీబీసీ ఇండియాకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రూ.3.44 కోట్ల జరిమానా విధించింది. అంతేకాక ముగ్గురు బీబీసీ డైరెక్టర్లపై కూడా రూ.1.14 కోట్ల చొప్పున జరిమానా వేసింది. నిబంధనల ఉల్లంఘన ఆరోపణలపై 2023 ఫిబ్రవరిలో న్యూఢిల్లీ, ముంబయిలోని బీబీసీ కార్యాలయాలపై ఆదాయపన్ను శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఆ తర్వాత ఈడీ కేసులు నమోదు చేసింది. కాగా తాజా పరిణామాలపై బీబీసీ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ తాము ఏ దేశంలో కార్యకలాపాలు నిర్వహించినా ఆ దేశ నిబంధనలకు లోబడి పనిచేస్తామని చెప్పారు. ఇప్పటి వరకూ ఈడీ నుండి బీబీసీ వరల్డ్ సర్వీస్ ఇండియా, దాని డైరెక్టర్లకు ఎలాంటి ఆదేశాలు అందలేదని ఆయన తెలిపారు. ఆదేశాలు అందగానే వాటిని నిశితంగా పరిశీలిస్తామని, తదుపరి చర్యలు చేపడతామని అన్నారు. 'బీబీసీ వరల్డ్ సర్వీస్‌పై రూ.3,44,48,850 జరిమానా విధించడంతో పాటు దాని డైరెక్టర్లు అయిన గిల్స్ ఆంటోనీ హంట్, ఇందూ శేఖర్ సిన్హా, పాల్ మైకెల్ గిబ్బన్స్‌కు 2021 అక్టోబర్ 15వ తేదీ నుండి రోజుకు ఐదు వేల రూపాయల చొప్పున జరిమానా విధించాము. అంటే ఒక్కొక్కరు రూ.1,14,82,950 చెల్లించాల్సి ఉంటుంది' అని ఓ అధికారి తెలిపారు. బీబీసీ వరల్డ్ సర్వీస్, దాని డైరెక్టర్లు, ఫైనాన్స్ విభాగం అధిపతికి 2023 ఆగస్ట్ 4న షోకాజ్ నోటీసు జారీ చేశామని, ఇప్పుడు తాజాగా జరిమానాలు విధించడం జరిగిందని వివరించారు.

గుజరాత్ డాక్యుమెంటరీ తర్వాతే దాడులు

బీబీసీపై ఆదాయపన్ను అధికారులు దాడి చేయడానికి దారితీసిన పరిణామాలను గమనిస్తే...2023 జనవరి 17న బీబీసీ ఓ డాక్యుమెంటరీని విడుదల చేసింది. 2002లో జరిగిన గుజరాత్ అల్లర్లపై 'ఇండియా : ది మోడీ క్వశ్చన్' పేరిట దీనిని విడుదల చేశారు.

నెలన్నరలో బంగారం రూ.9500 పెరుగుదల

ముంబయి : వాణిజ్య యుద్ధ భయాలు, భౌగోళిక ఆందోళనలకు తోడు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనిశ్చిత్తి ఆర్థిక విధానాలు బంగారం ధరలను ఎగిసి పడేలా చేస్తోన్నాయి. గ్లోబల్ మార్కెట్‌లో గడిచిన ఏడు వారాల్లోనే పసిడి ధర రూ.9,500 పెరిగింది. గడిచిన ఏడు వారాల్లో భారత ఎంసిఎక్స్‌లో 10 గ్రాములు బంగారం ధర రూ.76,544 నుంచి రూ.86,020కు పెరిగింది. శుక్రవారం ముగింపు నాటికి రూ.86,020గా నమోదయ్యింది. అంతర్జాతీయంగా ఒక్క ఔన్స్ ధర రూ.2,954.94 డాలర్లుగా పలికింది.



కుప్పకూలిన టన్నెల్

(మొదటిపేజీ తరువాయి)

సీఎం దిగ్భ్రాంతి

దోమలపెంట ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్ సొరంగ ప్రమాదంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాద సమాచారం తెలిసిన వెంటనే అధికారులను, మంత్రులను అప్రమత్తం చేశారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో సంఘటన స్థలానికి వెళ్లిన మంత్రులు జూపల్లి, ఉత్తమ్‌కుమార్ రెడ్డి సహాయక కార్య క్రమాలను పర్యవేక్షిస్తున్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

సంఘటన జరగడం దురదృష్టకరం : మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు

ఎస్ఎల్‌బిసి టన్నెల్‌లో ఈ తరహా సంఘటన చోటు చేసుకోవడం దురదృష్టకరమని రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు అన్నారు. సంఘటనా స్థలిని పరిశీలించిన అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాబిన్ సంస్థకు చెందిన లెన్ మైనార్డ్ కూడా హాజరయ్యారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. సొరంగంలో చిక్కుకున్న మిగిలిన ఎనిమిది మందిని సురక్షితంగా కాపాడడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సర్వశక్తులు ఒడ్డి పని చేస్తుందన్నారు. అందుకోసం ఇప్పటికే సింగరేణి రెస్క్యూ టీంలు రంగంలోకి దిగాయని, భారత ఆర్మీకి చెందిన రెస్క్యూ టీంలతో తాను, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడామని, ఈ రాత్రి వరకు ఆ టీం ఇక్కడికి చేరుకుంటుందని ఆయన వెల్లడించారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఈ తరహా సంఘటన చోటు చేసుకున్నప్పుడు రంగంలోకి దిగి ప్రాణాపాయం లేకుండా కాపాడిన టీం ను కుడా రంగంలోకి దింపనున్నట్టు ఆయన తెలిపారు. నీటిపారుదల శాఖాధికారులు పరిస్థితులను ఎప్పటికప్పుడూ సమీక్షిస్తూ వారిని కాపాడేందుకు చేపడుతున్న చర్యలను పర్యవేక్షిస్తున్నామన్నారు. టన్నెల్ తవ్వకంలో రాబిన్ సంస్థ ప్రపంచ స్థాయిలో పేరెన్నికగన్నదన్నారు. ప్రమాదంలో చిక్కుకున్న ఆ ఎనిమిది మందిలో ప్రాజెక్ట్ ఇంజినీర్, సైట్ ఇంజినీర్‌తో పాటు ఇద్దరు మిషన్ ఆపరేటర్లు, నలుగురు వర్కర్లు ఉన్నారని ఆయన వివరించారు

అకస్మాత్తుగా లోపలికి నీరు...

టన్నెల్ తవ్వకాలు మొదలు పెట్టిన ఏజెన్సీ నిర్వాహకులు చెప్పే కథనం ప్రకారం అకస్మాత్తుగా లోపలికి నీరు, మట్టి 8 కిలోమీటర్ల మేర రావడంతో ఈ ప్రమాదం జరిగిందని భావించాల్సి ఉందని మంత్రి ఉత్తమకుమార్‌రెడ్డి తెలిపారు. రోజువారీగా పని మొదలు పెట్టినట్టే శనివారం ఉదయం 8 గంటలకు పని మొదలు పెట్టిన 30 నిమిషాలలోనే ఈ సంఘటన ఉత్పన్నమౌడంతో వెంటనే నిర్వాహకులు పనిని నిలిపి వేసి బయటకు రావడంతో పాటు వీలున్నంత వరకు సిబ్బందిని బయటకు తీసుకొచ్చారన్నారు.

వారు మాత్రమే బయటకు..

ఏదైతే టన్నెల్ బోర్ మిషన్ వద్ద పని మొదలు పెట్టారో అక్కడికి నీరు, మట్టి చేరుతుండడంతో పాటు ఒక్కసారిగా పెద్ద శబ్దం రావడంతో మిషన్ మీద ఉన్న వారు, వెనుక భాగంలో ఉన్న వారు బయటకు రాగలిగారని మంత్రి తెలిపారు. మిషన్ ముందు భాగంలో ఉన్న వారు అందులో చిక్కుకున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

జూన్ 2026లోగా పనుల పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

నల్లగొండ జిల్లాకు సాగు, తాగు నీరు అందించేందుకు శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగం ప్రాజెక్టును రూపొందించారు. 2005లో అప్పటి ప్రభుత్వం ప్రాజెక్టు పనులను ప్రారంభించింది. 60 నెలల్లో పనులు పూర్తి చేయాలని నిర్దేశించారు. శ్రీశైలం నుంచి నల్లగొండ జిల్లాకు 30 టీఎంసీల కృష్ణా జలాలను తరలించాలన్నది ఈ ప్రాజెక్టు ఉద్దేశం. అయితే టన్నెల్ బోరింగ్ మిషన్‌తో సొరంగం తవ్వకం చేపట్టగా సాంకేతిక సమస్యలు, వరద సమస్యలతో పనులు ఆగుతూ సాగుతున్నాయి. కాగా, మొత్తం ఇన్ లెట్, అవుట్ లెట్ సొరంగాలు కలిపి 44 కిలోమీటర్లు తవ్వాల్సి ఉండగా.. 9.559 కిలోమీటర్ల తవ్వకం పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 2026 జూన్ వరకు పనులు పూర్తిచేయాలని నిర్దేశించింది. ప్రాజెక్టు అంచనాలను రూ.4,637 కోట్లకు పెంచారు. ఇప్పటిదాకా రూ.2646 కోట్లు ఖర్చుచేశారు. నల్లగొండలోని ఉదయ సముద్రం ప్రాజెక్టు కూడా ఈ ప్రాజెక్టులో అంతర్భాగం. కాగా, సొరంగం పనులు పూర్తి చేస్తే జిల్లాలో 3.41 లక్షల ఎకరాలకు సాగునీరు, 200 గ్రామాలకు తాగునీరు అందనుంది.

జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే ప్రమాదం
వర్ధం పర్వతాలు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి
నాగర్‌కర్నూల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణాలకు పూనుకోవడం స్వాగతిస్తున్నాం. అయితే, పనులు జరుగుతున్న ప్రదేశాల్లో సరైన జాగ్రత్తలు తీసుకోవడం లేదు. గతంలో ఎడమగట్టు విద్యుత్ ప్లాంట్‌లో చెలరేగిన మంటల వల్ల 9 మంది కార్మికులు చనిపోయారు. ఆ ప్రమాదం నుంచి అధికారులు, కాంట్రాక్టర్లు గుణపాఠం తీసుకుని మెరుగైన నిర్మాణాలు చేపట్టాలి. ఈ దిశగా చర్యలు తీసుకోకపోవడం వల్లే తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి.

కార్మికులకు ఆదుకోవాలి సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మల్లేష్

దోమలపెంట ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో గల్లంతైన కార్మికులకు ఆదుకోవాలి. ఒక్కొక్కరికి రూ.50లక్షలు నష్టపరిహారం ఇవ్వాలి. ఘటన స్థలాన్ని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు ఎండి.సయ్యద్, బి.రాములు, డి.శివకుమార్, ఏ.నిర్మల, ఎం.శంకర్ నాయక్ సందర్శించారు.



కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఉద్యమించాలి

- వ్యకాస రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-క్లాక్‌టవర్

కేంద్ర బడ్జెట్‌లో రైతులను, పేదలను, కార్మికులను విస్మరించారని, బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఉద్యమించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమరయ్య భవన్లో శనివారం సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్‌పై రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు పెద్దపీట వేస్తూ గ్రామీణ రైతు, కార్మికులను నిండా ముంచిందన్నారు. ఉపాధి హామీ చట్టానికి గతేడాది కేటాయించిందే రూ.86 వేల కోట్లు.. అందులోనూ 63 వేల కోట్లే ఖర్చు పెట్టిందన్నారు. రెండున్నర లక్షల కోట్లు అవసరం ఉండగా నామమాత్రపు కేటాయింపులు చేసి వ్యవసాయ కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. ఈసారి కూడా గత బడ్జెట్లో కేటాయించిన కేటాయింపు తప్ప అదనంగా పెంచలేదన్నారు. సంవత్సరానికి 200 పని దినాలు పెంచుతూ రోజు కూలి రూ.600 ఇవ్వాలని దేశవ్యాప్త పోరాటాలు చేస్తున్నప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పట్టణ ప్రాంతాల్లో కూడా పేదలు పెరుగుతున్నారని , పట్టణ ఉపాధి హామీ చట్టాన్ని ప్రారంభించాలని అనేకసార్లు సూచించాము కానీ ఆ ప్రస్తావనే తేలేదన్నారు. రైతుల సమస్యలు, కనీస మద్దతు ధరపై ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు పోరాటం చేస్తున్నా పట్టించుకోలేదన్నారు. అయినా ప్రధాని.. ఇది పేదల బడ్జెట్ అని చెప్పటం ఎంత మోసపూరితమైన కుట్రనో అర్థమవుతోందన్నారు. హైదరాబాద్ నుంచి విజయవాడకు డబుల్ ట్రాక్ రైల్వేలైన్ ఏర్పాటు చేయాలని తెలుగు ప్రజలు కోరుతున్నా ఆ ఊసే బడ్జెట్‌లో ఎత్తలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ ఎంపీలు, మంత్రులు ఏం చేస్తున్నారో.. ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. ఇది పేదల బడ్జెట్ ఎట్లా అవుతుంది ? అని ప్రశ్నించారు. ఈ బడ్జెట్ బీజేపీ రాజకీయ ప్రయోజన కోసం పెట్టిన బడ్జెట్ అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారి ఐలయ్య, రైతు సంఘం నాయకులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, బండా శ్రీశైలం, కందాల ప్రమీల, సీఐటీయూ నాయకులు దబ్బికారు మల్లేష్, ఎండి సలీం, దండంపల్లి సత్తయ్య, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు దండంపల్లి సరోజ, కంబాలపల్లి ఆనంద్, కత్తుల లింగస్వామి పాల్గొన్నారు.

సలీమాను ఆదుకోవాలి

అధికారులకు సీఎం ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాలిన గాయాలతో లేవలేని స్థితిలో మంచానికే పరిమితమైన సలీమాను ఆదుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తక్షణమే ఆమెకు తగిన వైద్య సహాయం అందించడంతో పాటు వికలాంగుల పింఛను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇల్లు కూడా ఇవ్వాలని సీఎం అధికారులకు సూచించారు. వంట చేసుకుని తినే పరిస్థితి లేకపోవడంతో ఆమెకు భోజన సదుపాయం కల్పించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సూర్యాపేట జిల్లా నూతనకల్ మండలం గుండ్ల సింగారం గ్రామానికి చెందిన సలీమా దీన స్థితిపై పత్రికల్లో వచ్చిన కథనంపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు సూర్యాపేట జిల్లా కలెక్టర్‌తో మాట్లాడారు. కాలిన గాయాల కారణంగా సలీమా నరాలు దెబ్బతినడం తో మంచానికే పరిమితమయ్యారు. దీంతో సలీమా పదేండ్ల కుమార్తె రిజ్వాన తల్లికి సపర్యలు చేస్తోంది. ఒక వైపు తల్లి బాధ్యతలు చూసుకుంటూనే ఆ అమ్మాయి బడికి వెళ్లి చదువుకోవడం విశేషం.

ఉద్యోగుల్లో అశాంతి

పెండింగ్ బిల్లులు, డీఏలను చెల్లించాలి

ఆర్థికేతర సమస్యలను వెంటనే పరిష్కరించాలి

మార్చి 12న ఉద్యోగ జేఏసీ విస్తృత సమావేశం

ప్రభుత్వం స్పందించకుంటే కార్యాచరణ ప్రకటిస్తాం : టీజీవో అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోవడంతో వారిలో తీవ్ర అశాంతి, అసహనం ఉందని టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు అన్నారు. ఉద్యోగులు కోరి తెచ్చుకున్న ప్రభుత్వంలో కూడా సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు, నాలుగు డీఏలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆర్థికేతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. వచ్చేనెల 12న హైదరాబాద్‌లో ఉద్యోగ జేఏసీ విస్తృ తస్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. లేదంటే కార్యాచరణను ప్రకటిస్తామని హెచ్చరించారు. శనివారం హైదరాబా ద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో టీజీవో రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల్లో అసంతృప్తి రోజురోజుకూ పెరుగుతున్నదని చెప్పారు. ఉద్యోగులు ప్రభుత్వాన్ని అర్థం చేసుకున్నారనీ, ప్రభుత్వం మాత్రం ఉద్యోగులను అర్థం చేసుకోవడం లేదన్నారు. పెండింగ్ బిల్లులు సుమారు రూ.ఎనిమిది వేల కోట్లు, సీపీఎస్ ఉద్యోగులకు రూ.2,200 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. పిల్లల పెండ్లి, ఆస్పత్రి ఖర్చులు, కుటుంబ అవసరాలు వంటి వాటి కోసం ఉద్యోగులు, ఉద్యోగ విరమణ పొందిన వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పెండింగ్ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పీఆర్సీ గడువు ముగిసి 19 నెలలైందన్నారు. ప్రభుత్వం ఎప్పుడు చెప్తే అప్పుడు నివేదికను ఇస్తామంటూ పీఆర్సీ కమిటీ చైర్మెన్ శివశంకర్ అన్నారని గుర్తు చేశారు. నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. వెంటనే రెండు డీఏలను విడుదల చేయాలనీ, మిగిలిన రెండు డీఏలను పీఆర్సీలో కలపాలని సూచించారు. ఏ రాష్ట్రంలోనూ నాలుగు డీఏలు పెండింగ్‌లో లేవని అన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్లు కూడా మంజూరు చేయడం లేదన్నారు. ఉద్యోగుల వాటా రూ.500 ఇస్తామన్నా ప్రభుత్వం ఇంకా ఆరోగ్య కార్డులపై తుది నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రివర్గ ఉపసంఘం నియమించారనీ, డి శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ సభ్యులుగా ఉన్నారనీ, ప్రభుత్వ సలహాదారులు కె కేశవరావు కూడా అందులో ఉన్నారని గుర్తు చేశారు. ఆర్థికేతర సమస్యలను కూడా పరిష్కరించడం లేదని అన్నారు. ఉద్యోగుల పదోన్నతుల కోసం డీపీసీలు కూడా ఏర్పాటు చేయడం లేదన్నారు. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌ను వెంటనే నియమించాలని కోరారు. కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాలు ఏర్పడినా కొత్త ఉద్యోగులను మంజూరు చేయలేదని వివరించారు. ఉన్న వారినే సర్దుబాటు చేశారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని కోరారు. ఏటా ఉద్యోగుల సాధారణ బదిలీలను చేపట్టాలని సూచించారు. 317 జీవో బాధిత ఉద్యోగులకు న్యాయం చేయాలని చెప్పారు. ఉద్యోగ విరమణ పొందిన అధికారుల సర్వీసును పొడిగించొద్దని కోరారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మరోసారి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామనీ, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరతామని చెప్పారు. టీజీవో ప్రధాన కార్యదర్శి ఎ సత్యనారాయణ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న బిల్లులు, డీఏలను వెంటనే విడుదల చేయాలంటూ తీర్మానం చేశామని కోరారు. వచ్చేనెల 12న ఉద్యోగ జేఏసీ సమావేశంలో చర్చించి కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీజీవో అసోసియేట్ అధ్యక్షులు బి శ్యామ్, కోశాధికారి ఎం ఉపేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ఎ జగన్మోహన్‌రావు, బి సహదేవ్, ఎం రామకృష్ణగౌడ్, ఎస్ నరహరిరావు, మల్లేశం, మహిళా ప్రతినిధి దీపారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ భవనంపై నుంచి దూకిన విద్యార్థి

నవతెలంగాణ-ఉప్పల్

టీచర్ మందలించాడని స్కూల్ భవనంపై నుంచి దూకి విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్‌లో జరిగింది. ఉప్పల్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బోడుప్పల్ ద్వారకా నగర్‌కు చెందిన ధర్మారెడ్డి -సంగీత దంపతులు. వారి రెండో కుమారుడు ఎం.సంగారెడ్డి ఉప్పల్ సాగర్ గ్రామర్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. శనివారం ఉదయం స్కూల్లో సీసీ కెమెరాను అతను మార్చాడని తోటి విద్యార్థుల ముందు పీఈటీ ఉపాధ్యాయుడు మందలించాడు. దాంతో మనస్తాపం చెందిన బాలుడు వాష్ రూమ్‌కని చెప్పి వెళ్లి స్కూల్ భవనంపైకి ఎక్కి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పాఠశాలకు చేరుకుని ఆందోళన నిర్వహించారు. తమ కుమారుడు మృతికి ఉపాధ్యాయుల వేధింపులే కారణమంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

యాజమాన్యం బాధ్యత వహించాలి : ఎస్ఎఫ్ఐ

విద్యార్థి ఆత్మహత్య ఘటనకు స్కూల్ యాజమాన్యం బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అవినాష్ మాట్లాడుతూ.. ఈ ఘటనకు పీఈటీ టీచర్, మేనేజ్‌మెంట్ బాధ్యత వహించాలన్నారు. విద్యార్థిని నిరంతరం వేధించడమే కాకుండా, పరీక్ష హాల్ టికెట్ కూడా ఇవ్వకుండా ఆపేశారని తెలిపారు. ఈ క్రమంలో తీవ్ర ఒత్తిడికి గురైన విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడని చెప్పారు. ఆ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. డీఐఓ, ఎంఈఓ వెంటనే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసనలో ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి కె.శ్యామ్‌రావు, జిల్లా కమిటీ సభ్యులు జె.శ్రీమాన్, జి.రాజేష్, అరుణ్, ప్రశాంత్, రాకేష్, ఆకాష్, శేఖర్, శ్యామ్ తదితరులు ఉన్నారు.

సాగర్ గ్రామర్ ఉన్నత పాఠశాల సీజ్

ఉప్పల్ న్యూ భరత్‌నగర్‌లో ఉన్న సాగర్ గ్రామర్ ఉన్నత పాఠశాలను సీజ్ చేసినట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా విద్యాధికారి ఐ.విజయకుమారి తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థి ఆత్మహత్య ఘటనపై ఎంఈఓ ద్వారా విచారణ చేపట్టి.. అనంతరం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్కూల్‌ను సీజ్ చేసినట్టు డీఈఓ తెలిపారు.

రాష్ట్ర అప్పులపై సీఎం చెప్పినవన్నీ అబద్ధాలే

స్టేట్ స్టాటిస్టికల్ అట్లాస్ నివేదికే నిదర్శనం : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర అప్పులపై సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నవన్నీ పచ్చి అబద్ధాలేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై వాస్తవాలతో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క విడుదల చేసిన నివేదికే అందుకు నిదర్శనమని తెలిపారు. వాస్తవాలు తెలిపిన భట్టి పదవి ఉంటుందో, ఊడుతుందో అని అనుమానం వ్యక్తం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. తల్లిలాంటి రాష్ట్రాన్ని క్యాన్సర్ వ్యాధితో పోల్చిన దుర్మార్గుడు సీఎం రేవంత్ రెడ్డి అనీ, కృష్ణా జలాల్లో న్యాయమైన వాటా కోసం కేంద్రాన్ని గట్టిగా ప్రశ్నిస్తే తన పదవి పోతుందనే భయంలో ఉన్నారని తెలిపారు. మోడీ తలకిందులుగా తపస్సు చేసినా, రాహుల్ గాంధీ వంద జోడో యాత్రలు చేసినా మాజీ సీఎం కేసీఆర్ తీరుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేరని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సాధికారికంగా విడుదల చేసిన నివేదిక గత 15 నెలలుగా సీఎం, మంత్రులు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని కొట్టిపారేసిందన్నారు. ఈ నివేదికతో కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందని నివేదికను వెబ్‌సైట్ నుంచి తొలగించారని ఆరోపించారు. తలసరి ఆదాయంలో 2014లో రాష్ట్రం భారతదేశంలో 10వ స్థానంలో ఉంటే, 2023 నాటికి



మొదటి స్థానానికి చేరిందని తెలిపారు. 2014-15లో దేశ తలసరి ఆదాయం సగటు రూ.86,000 ఉంటే తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,000 ఉండేదన్నారు. ఈ నివేదిక ప్రకారం భారతదేశం మొత్తం సగటు కంటే రెండు రెట్లు ఎక్కువగా తెలంగాణ తలసరి ఆదాయం సగటు ఉందని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణలో సంపద ఎలా పెరిగింది ? ఎలా అభివృద్ధిలో పురోగమించింది? ఎలా దేశానికి ఆదర్శంగా మారిందో ఈ నివేదిక స్పష్టం చేసిందని తెలిపారు. 2013-14లో భారతదేశ జీడీపీలో తెలంగాణ వాటా 4 శాతంగా ఉంటే, కేసీఆర్ ముఖ్యమంత్రిగా దిగిపోయే సమయానికి అది పెరిగి 5.1 శాతంగా ఉందని చెప్పారు. ఆర్బీఐ నివేదిక ప్రకారం బీఆర్ఎస్ పాలించిన పదేండ్లలో స్టేట్ ఓన్డ్ ట్యాక్స్ రెవెన్యూలో భారతదేశంలోనే 88 శాతం సొంత ఆదాయ వనరులతో కేంద్రం మీద ఆధారపడకుండా తెలంగాణ అగ్ర భాగాన నిలబడిందన్నారు. 2014లో జీఎస్డీపీలో రూ.5 లక్షల కోట్లు కాగా, పదేండ్ల తర్వాత రూ.15 లక్షల కోట్లని చెప్పారు. కాళేశ్వరం, మిషన్ కాకతీయ తదితర సాగునీటి, సంక్షేమ పథకాలతో సంపద పెరిగిందని తెలిపారు. 2014లో 34 లక్షల ఎకరాల్లో 68 లక్షల టన్నుల వరి దిగుబడి ఉండగా, పదేండ్ల తర్వాత కోటి 18 లక్షల ఎకరాల్లో రెండు కోట్లా 60 లక్షల టన్నుల వరి దిగుబడి వచ్చిందని చెప్పారు. రాష్ట్ర ఆవిర్భావం నాటికి ఐటీ ఎగుమ తులు రూ.57 వేల కోట్లు ఉంటే, 2023 నాటికి రూ.2 లక్షలా 41 వేల కోట్లకు, ఉద్యోగులు 3,23,000 నుంచి 10 లక్షలకు పెరిగారని తెలిపారు. 2014లో పర్ క్యాపిటా ఎనర్జీ వినియోగం 1,356 యూనిట్లు ఉంటే, 2023 నాటికి 2,349 యూనిట్లకు పెరిగిందన్నారు. దేశ జనా భాలో 2.8 శాతంగా ఉన్న తెలంగాణ 5.1 శాతం సంపదను దేశానికి అందిస్తుందంటే అది కేసీఆర్ ప్రభుత్వం చేసిన అద్భుతమైన పనితీరుకు నిదర్శనమని కేటీఆర్ తెలిపారు.

వడ్డీలు ఎవరి ఖాతాల్లోకి వెళుతున్నాయి?

2014లో తెలంగాణ ఆదాయంలో వడ్డీల శాతం 21.64 శాతం ఉంటే 2023 నాటికి 17.19 శాతానికి తగ్గించినట్టు కేటీఆర్ తెలిపారు. గత 10 నెలల కాలంలో వడ్డీల కోసం కాంగ్రెస్ సర్కారు రూ.26 వేలా 56 కోట్లను కట్టిందనీ, ఉన్నదాని కంటే ఎక్కువ చెబుతున్న సీఎం రేవంత్ రెడ్డి ఆ వడ్డీలు ఎవరి ఖాతాల్లోకి వెళుతున్నాయో చెప్పాలని ప్రశ్నించారు. దమ్ముంటే రేవంత్ రెడ్డి పాలనపై అసెంబ్లీలో చర్చ పెట్టాలని సవాల్ చేశారు. హామీలు అమలు చేసిన దగ్గరే ఓట్లడగాలని డిమాండ్ చేశారు.

మోడీ ఆరోపించినా చర్యలెందుకు లేవు?

సీఎం రేవంత్‌రెడ్డి ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని పీఎం మోడీ ఆరోపించినా కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. అమృత్ స్కాం తదితర స్కాంలపై కేంద్రానికి ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ సీఎం రేవంత్ రెడ్డికి రక్షణ కవచంగా నిలిచారని విమర్శించారు.

లక్ష రేషన్ కార్డులను తొలగించిన కాంగ్రెస్

బీఆర్ఎస్ హయాంలో 90 లక్షల రేషన్ కార్డులుంటే కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చాక లక్ష రేషన్ కార్డులను తొలగించిందని కేటీఆర్ ఆరోపించారు. హైడ్రా లాంటి దిక్కుమాలిన విధానాలతో రూ.లక్షా 40 వేల కోట్ల అప్పు చేసి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్‌లో రూ.18 వేల కోట్లు వస్తాయని అంచనా ఉంటే రూ.5 వేల కోట్లు కూడా రాలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఆదాయం పెరుగుతుంటే రాష్ట్ర ఆదాయం తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

యాదాద్రిభువనగిరి జిల్లాలో బర్డ్‌ఫ్లూ కేసు నమోదు

- జిల్లా పశువైద్యాధికారి జానయ్య వెల్లడి



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం నేలపట్ల గ్రామంలో పది రోజులు కింద కోళ్లు మృత్యువా తపడ్డాయి. వాటిని హైదరాబాద్‌లో ల్యాబ్‌లో పరీక్షలు నిర్వహించారు. బర్డ్‌ఫ్లూగా నిర్ధారణ అయ్యిందని జిల్లా పశువైద్యాధికారి జానయ్య శనివారం తెలిపారు. లోకల్ కోళ్లు, అలాగే బాయిలర్ కోళ్లు చాలా తక్కువగా ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో శనివారం సాయంత్రం కిలోమీటర్ పరిధిలోని కోళ్లన్నింటినీ చంపేస్తున్నారని చెప్పారు. ఈ ప్రాంతం పరిధిలో పది కిలోమీటర్ల మేర సర్వలేన్ జోన్‌గా ప్రకటిం చామని తెలిపారు. కోళ్లన్నంటినీ పరీక్షించి.. పరీక్షల నిమిత్తం హైదరా బాద్‌కు పంపిస్తా మన్నారు. గ్రామంలో పోలీస్ పికెటింగ్, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. నేలపట్ల పరిధిలో మొత్తం కిలోమీటర్ పరిధిలో ఐదు కోళ్ల ఫామ్స్ ఉన్నాయని చెప్పారు. ఆయా ఫామ్స్‌లోని కోళ్లను హైదరా బాద్‌కు పరీక్షలకు పంపిస్తామన్నారు. అయితే, చికెన్, గుడ్లు తినడం వల్ల ఎలాంటి హానీ జరగదన్నారు. సరిగా బాయిల్డ్ చేయాలని సూచించారు.

లిఫ్ట్‌లో ఇరుక్కున్న బాలుడు మృతి

ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి..



నవతెలంగాణ-మెహిదీపట్నం

ప్రమాదవశాత్తు అపార్ట్ మెంట్ లిఫ్ట్, గోడకు మధ్య ఇరుక్కుని తీవ్రంగా గాయపడిన ఆరేండ్ల బాలుడు పరిస్థితి విషమించి మృతిచెందాడు. వివరాల్లోకెళ్తే.. శుక్రవారం మాసబ్‌ట్యాంక్ శాంతినగర్‌లోని మఫర్ కంఫర్ట్ అపార్ట్‌మెంట్ లిఫ్ట్‌లో మూడో ఫ్లోర్ నుంచి కిందకు దిగే క్రమంలో లిఫ్ట్-స్లాబ్ మధ్య అర్నవ్ (6) ఇరుక్కుపోయాడు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు, డీఆర్ఎఫ్ సిబ్బంది ఎంతో కష్టపడి బాలుడిని బయటకు తీసి నీలోఫర్ ఆస్పత్రికి తరలించారు. దాదాపు 2 గంటల పాటు లిఫ్ట్‌లో ఇరుక్కుపోవడంతో బాలుడు పొత్తికడుపు నలిగిపోయిందని, అంతర్గత రక్తస్రావం అవుతున్నట్టు గుర్తించిన డాక్టర్లు ఆపరేషన్ చేశారు. వెంటిలేటర్‌పై కృత్రిమ శ్వాస అందించి ప్రాణాన్ని నిలిపేందుకు ప్రయత్నించారు. కానీ శనివారం మధ్యాహ్నం పరిస్థితి విషమించడంతో బాలుడు మృతిచెందాడు. మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు.



గుజరాత్‌కు రుణ సాయం నిలిపేసిన ప్రపంచబ్యాంక్

వ్యర్థాల నుండి విద్యుదుత్పత్తిపై వ్యతిరేకతతో నిర్ణయం

అహ్మదాబాద్ : గుజరాత్‌లో వ్యర్థాల నుండి విద్యుదుత్పత్తి చేసేందుకు ఉద్దేశించిన ప్లాంట్ల ఏర్పాటుకు ఆర్థిక సాయం అందించేందుకు ప్రపంచబ్యాంక్ నిరాకరించింది. రాజ్‌కోట్, వడోదర, అహ్మదాబాద్, జామ్‌నగర్‌లో నాలుగు ప్లాంట్ల ఏర్పాటుకు ప్రతిపాదించారు. అందుకు 40 మిలియన్ డాలర్లు ఖర్చవుతుందని అంచనా వేశారు. ప్లాంట్ల ఏర్పాటుకు అహ్మదాబాద్‌కు చెందిన అబెల్లన్ క్లీన్ ఎనర్జీ లిమిటెడ్ అనే కంపెనీకి రుణాన్ని అందించాలని తొలుత ప్రపంచబ్యాంక్ నిర్ణయించింది. అయితే ప్రజలు, పర్యావరణవేత్తలు, పౌర సమాజ గ్రూపుల నుండి వ్యతిరేకత రావడంతో వెనక్కి తగ్గింది. రుణ సాయం చేయబోనని ఎట్టకేలకు ప్రకటించింది. ఈ మేరకు ప్రపంచబ్యాంక్‌కు చెందిన ఇంటర్నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఎఫ్‌సీ) నుండి తనకు సమాచారం అందిందని "అలయన్స్ ఫర్ ఇన్సినరేటర్ ఫ్రీ గుజరాత్' అనే పౌర సమాజ గ్రూప్ తెలిపింది. ప్రాజెక్ట్‌పై ఐఎఫ్‌సీ ఇప్పటికే రెండుసార్లు తన నిర్ణయాన్ని వాయిదా వేసింది. గత సంవత్సరం జూలైలో, తిరిగి సెప్టెంబరులో తర్జనభర్జనలు పడింది. అయినా ఓ నిర్ణయానికి రాలేకపోయింది. వ్యర్థాల నుండి విద్యుదుత్పత్తి చేసే ప్లాంట్లు ఏర్పాటు చేస్తే పర్యావరణం, ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడుతుం దంటూ ఐఎఫ్‌సీకి పలు ఫిర్యాదులు అందాయి. ఈ ప్లాంట్లలో ప్రతి రోజూ 3,750 టన్నుల మున్సిపల్ ఘన వ్యర్థాలను దహనం చేస్తున్నారు. అయితే దీనివల్ల ప్లాంట్ల నుండి కాలుష్యం వెలువడుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు పలు పౌర సమాజ సంస్థలు కూడా ప్రపంచబ్యాంక్‌కు లేఖలు రాశాయి. 18,75,000 కార్లు ఏ మేరకు కార్బన్‌డయాక్సైడ్ ఉద్గారాలను విడుదల చేస్తాయో ఈ ప్లాంట్లు కూడా అదే స్థాయిలో ఉద్గారాలను విడుదల చేస్తాయని అందులో తెలిపాయి. ఈ ప్లాంట్లు ఐఎఫ్‌సీ ప్రమాణాలతో పాటు భారతీయ చట్టాలను కూడా ఉల్లంఘిస్తున్నాయని, కాబట్టి వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశాయి.

ప్లాంట్లు ఎలా పనిచేస్తాయి?

ముందుగా వ్యర్థాలను ప్లాంటుకు రవాణా చేసి, వాటి నుండి రీసైక్లింగ్ చేయదగిన వాటిని తొలగిస్తారు. అనంతరం మిగిలిన వ్యర్థాలను అధిక ఉష్ణోగ్రత వద్ద ఫర్నేస్‌లో తగలబెడతారు. దాని నుండి వచ్చే వేడిమి కారణంగా ఆవిరి బయటికి వస్తుంది. అది జనరేటర్ బ్లేడ్లను తిప్పుతుంది. అంతిమంగా దాని నుండి విద్యుత్ ఉత్పత్తి అవుతుంది.



అటవీ నిధులతో ఐఫోన్లు, ల్యాప్‌టాప్‌ల కొనుగోలు

ఉత్తరాఖండ్ అధికారుల నిర్వాకంపై కాగ్ అక్షింతలు

డెహ్రాడూన్ : ఉత్తరాఖండ్‌లో అటవీ సంరక్షణ కోసం ఉద్దేశించిన నిధులతో అధికారులు ఐఫోన్లు, ల్యాప్‌టాప్‌లు కొనుగోలు చేసి పెద్ద ఎత్తున ఆర్థిక అవకతవకలకు పాల్పడ్డారని కాగ్ నిర్ధారించింది. అటవీ, ఆరోగ్య శాఖలు, కార్మికుల సంక్షేమ బోర్డు కలిసి ప్రజాధనాన్ని ఎలాంటి ప్రణాళికలు, అనుమతులు లేకుండా ఖర్చు పెట్టాయని 2021-22 సంవత్సరానికి సంబంధించిన కాగ్ నివేదిక ఎత్తిచూపింది. ఉత్తరాఖండ్ శాసనసభ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఈ నివేదికను శుక్రవారం సభ ముందు ఉంచారు. సుమారు రూ.14 కోట్ల నిధులను అధికారులు ఇతర కార్యకలాపాల కోసం దారి మళ్లించారని కాగ్ గుర్తించింది. ఈ నిధులతో ఐఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ఫ్రిడ్జిలు, కూలర్ల కొనుగోలుతో పాటు భవనాల ఆధునీకరణకు, కోర్టు కేసులకు ఖర్చు చేశారు. అటవీ భూముల బదిలీ నిబంధనలను బేఖాతరు చేశారని, రోడ్లు, విద్యుత్ లైన్లు, నీటి సరఫరా లైన్లు, రైల్వేలు వంటి అటవీ యేతర పనులు చేపట్టడానికి కేంద్రం అనుమతి ఇచ్చిందని కాగ్ తేల్చింది. డివిజనల్ ఫారెస్ట్ అధికారి అనుమతి లేకుండానే 2014-2022 మధ్య కాలంలో 52 పనులు చేపట్టారని చెప్పింది. అటవీ ప్రాంతంలో నాటిన మొక్కలను సరిగా సంరక్షించలేకపోయారని, దీంతో అవి చాలా వరకూ చనిపోయాయని వివరించింది. కాగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాలం చెల్లిన మందులు పంపిణీ చేశారని కాగ్ గుర్తించింది. కనీసం మూడు ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాలం చెల్లిన 34 మందులు నిల్వ ఉన్నాయని, వీటిలో కొన్నింటికి రెండు సంవత్సరాల క్రితమే కాలం చెల్లిందని తెలిపింది.

నవతెలంగాణ కథనానికి స్పందన

ఫుట్‌పాత్ ఆక్రమణల కూల్చివేత



నవతెలంగాణ-హయత్‌నగర్

ఫుట్‌పాత్‌లను ఆక్రమించి పాదచారులకు ఇబ్బందులు కల్గించిన వారిపై అధికారులు కొరడా ఝులిపించారు. నవతెలంగాణ తెలుగు దినపత్రికలో "పాదచారులు నడిచేదెల..?" అనే కథనానికి ఎల్బీనగర్ ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులు స్పందించారు. ఈ మేరకు శనివారం కామినేని వద్ద రోడ్డును ఆక్రమించిన నిర్మాణాలను కూల్చివేశారు. అదేవిధంగా కామినేని నుండి సహారా చివరి వరకు కూడా రోడ్ విస్తరణలో భాగంగా పనులు ప్రారంభించిన్నట్లు అధికారులు తెలిపారు.



కమ్యూనిటీ హాల్ అందుబాటులోకి తేవాలి

కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్ రెడ్డి



నవతెలంగాణ-చంపాపేట్

ప్రజల అవసరాలకు అనుగుణంగా కమ్యూనిటీ హాల్‌ల నిర్మాణం జరగాలని సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్ రెడ్డి అన్నారు. సైదాబాద్ ఎల్‌సిహెచ్ చిన్న కాలనీలో నిర్మాణం జరుగుతున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను శనివారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికుల విజ్ఞప్తి మేరకు నిర్మాణానికి సంబంధించి కాంట్రాక్టర్‌కు కొన్ని సూచనలు చేశారు. నిర్మాణానికి అడ్డుగా ఉన్న కరెంట్ పోల్ వైర్లను ఎవరికి ఇబ్బంది కలగకుండా పక్కకు జరపాలని ఎలక్ట్రిసిటీ లైన్ మెన్ లక్ష్మీ నారాయణను కోరారు. కార్పొరేటర్ వెంట స్థానికులు అనిల్, శశి తదితరులు ఉన్నారు.

ఇరు వర్గాల సమ్మతితోనే సమస్య పరిష్కారం

ప్రత్యేకాధికారి పి.శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్‌లో నాలా సమస్య పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని, ఇందులో ఇరు వర్గాల సమ్మతితోనే సమస్య పరిష్కారం అవుతుందని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి శ్రీనివాస్ అన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి అసిస్టెంట్ కమిషనర్ శ్యాం సుందర్, టి.పి.ఓ.లాలప్పలతో కలసి అసంపూర్తిగా ఉన్న ఎస్ఎన్‌డిపి నాలాను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2 సంవత్సరాల కిందట ఎస్ఎన్‌డిపి నాలా నిర్మాణం కోసం నిధులు మంజూరు అయినప్పటికీ పెద్దబావి లక్ష్మమ్మ ఫంక్షన్ హాల్ వద్ద భూ యజమానుల వద్ద సమస్య ఏర్పడటంతో నాలా నిర్మాణం పనులు పూర్తి చేయకపోవటంతో పై నుండి వచ్చే వరద నీరు వర్ష కాలంలో బడంగ్ పేట్ నుండి నాదర్ గుల్ వెళ్లే ప్రధాన రహదారి పైకి రావటంతో పాటు నాలా పై భాగంలో ఉన్న కాలనీలన్నీ వరద నీటితో పాటు డ్రైనేజీ నీరు శివసాయి నగర్ కాలనీలో నివాసం ఇండ్లలకు చేరుకొని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వివరించారు. ఈ విషయాన్ని స్థానిక కార్పొరేటర్, కమిషనర్, తహశీల్దార్ కార్యాలయంలో ఇరిగేషన్ అధికారులకు తెలియజేసినప్పటికీ ఎవ్వరు పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆరోపించారు. ఈ



విషయం చిలికి చిలికి గాలి వానలా మారి నేటికీ సమస్య పరిష్కారం కాకపోవటంతో భాదాకరమన్నారు. ఈ సమస్యను పరిష్కారం చేయటం కోసం ఇరువర్గాలు భూ యజమానులు కలసి చర్చించి, నాలా నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట మాజీ కార్పొరేటర్లు పెద్దబావి ఆనంద్ రెడ్డి, వంగేటి ప్రభాకర్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మాజీ వైస్ చైర్మెన్ చిగిరింత నర్సింహారెడ్డి, నాయకులు చిత్రం శ్రీనివాస్ కాలనీ వాసులు మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యల్లేని డివిజన్‌గా ఆర్కేపురాన్ని తీర్చిదిద్దుతా



కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-దిల్‌సుఖ్‌నగర్

సమస్యలు లేని డివిజన్‌గా ఆర్కేపురాన్ని తీర్చిదిద్దడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి, పీసీసీ సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నేత దేప భాస్కర్ రెడ్డిలను శనివారం చిలుక ఉపేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని పలు సంక్షేమ సంఘం నేతలు, కాంగ్రెస్ పార్టీ నేతలు, స్థానిక పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ మౌలిక సదుపాయాలు తాగునీరు, రోడ్లు, భూగర్భ డ్రైనేజీ, విద్యుత్ విస్తరణ వీధి దీపాలు ఏర్పాటు, పారిశుద్య నిర్వహణ, పార్కుల అభివృద్ధి పనులను పరిష్కరించాలని కోరారు. ఇంకా కాలనీల్లో సీసీ కెమెరాలు, మహిళా సంఘాలకు భవనాలు, సీనియర్ సిటిజన్స్‌కు ప్రత్యేక భవనాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అనంతరం కిచ్చేన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా ఆర్కేపురం డివిజన్ సమాగ్రాభివృద్ధికి సహకరిస్తానని పీసీసీ సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నేత దేప భాస్కర్ రెడ్డి అన్నారు. ఈ సమావేశంలో ఖిల్లా మైసమ్మ దేవాలయం చైర్మెన్ కుంచారపు సురేంద్ర కుమార్, యాదవ్ రెడ్డి, పెద్దపూర సైదులు, కాలనీ సంఘాల ప్రతినిధులు సంజీవ్ రెడ్డి, రామారావు, వంశీ, శ్రీనివాస్, విజయలక్ష్మి, సుబ్బారావు, మధు, కృష్ణయ్య, సైదయ్య, కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లు, అనుపమ గోపాల్, శ్యామలాదేవి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

లో వోల్టేజ్ సమస్యకు పరిష్కారం



నవతెలంగాణ-హయత్ నగర్

33/11 కేవీ ఆటోనగర్ ఉపకేంద్రం, 33/11 కేవీ హనుమాన్ నగర్ ఉప కేంద్రం పరిధిలో గల కాలనీలు అయినా మన్సూరాబాద్, సెంట్రల్ బ్యాంక్ కాలనీ, సూర్యోదయ కాలనీ, మధురానగర్, హిమపురి కాలనీ, ఆటోనగర్ కాలనీలలో లో వోల్టేజ్ సమస్యకు పరిష్కారంగా కొత్త ఫీడర్లు ఏర్పాటు చేసినట్లు సరూర్నగర్ విద్యుత్ ఎస్ఇ సి. మాధవరెడ్డి తెలిపారు. హనుమాన్ నగర్ 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన 11 కేవీ శివాలయం ఫీడర్ శనివారం ఎస్ ఈ సి. మాధవరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మధుసూదన్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నర్సిరెడ్డి, విద్యుత్ అధికారులు డీఈలు కే.కే. రామకృష్ణ, తిరుపతయ్య, ఏడీఈలు మధు కిరణ్, విజయ్ భాస్కర్ ఏఈలు నిఖిల, శంకర్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టంతో చదవాలి : కార్పొరేటర్



నవతెలంగాణ -నాగోల్

విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివినప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని నాగోలు డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేంద్రనాథ్ యాదవ్ అన్నారు. శనివారం నాగోలు డివిజన్ పరిధిలోని శ్రీ చైతన్య స్కూలులో నిర్వహించిన విజ్ఞాన మేళ కార్యక్రమానికి కార్పొరేటర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ఇష్టపడి చదివి మీ తల్లిదండ్రులకు, మీ ఉపాధ్యాయులకు మంచిపేరు తీసుకొని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎంఈఓ రామారావు, స్కూల్ అడ్వైజర్ చక్రపాణి, వైస్ ప్రిన్సిపాల్ మమత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

● ఇన్‌స్పెక్టర్ నాగరాజు

నవతెలంగాణ-హయత్ నగర్

ప్రతి పాఠశాలలో విద్యార్థులకు చదువుతోపాటు ఆట, పాటలు, క్రీడల్లో రాణించేలా విద్యాబోధన చేస్తేనే చదువులో రాణిస్తారని హయత్ నగర్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు అన్నారు. శనివారం హయత్ నగర్‌లో గాబ్రీయల్ స్కూల్ వార్షికోత్సవ సందర్భంగా ఆయనతో పాటుగా పాఠశాల కరస్పాండెంట్ సింగిరెడ్డి మురళీధర్ రెడ్డి పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పారంద రమేష్, ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, శిరీష రెడ్డి, సంధ్యా రాణి, పార్వతి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.





అనాథ పెండ్లికి అండగా ఉప్పల

నవతెలంగాణ - నాగోల్

తల్లిదండ్రులను కోల్పోయిన ఓ అమ్మాయి వివాహానికి ఉప్పల ఫౌండేషన్ అండగా నిలిచింది. ఉప్పల్ ప్రాంతంలోని బీరప్ప గడ్డకు చెందిన తల్లిదండ్రులు లేని శ్రీవాణి.. నాగోలు డివిజన్లోని కో ఆపరేటివ్ బ్యాంక్ కాలనీలో గల టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్య నిర్వాక అధ్యక్షుడు, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస గుప్తను శనివారం ఆయన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తర్వాత తన వివాహానికి సహాయం చేయాలని కోరింది. దీంతో స్పందించిన శ్రీనివాస గుప్తా వెంటనే ఆయన సతీమణి ఐవీ ఎఫ్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్నతో కలిసి మంగళసూత్రం, మెట్టెలు, చీర, గాజులను అందించి అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఫౌండేషన్ ద్వారా కుల, మత భేదాలకు అతీతంగా 8 వేల మందికి పైగా అనేక పేద, అగ్రవర్ణ పేదల అమ్మాయిల వివాహానికి పూస్తే మట్టెలు, చీర, గాజులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ రఘుపతి రెడ్డి, శ్యామ్ పాల్గొన్నారు.

ప్రోటోకాల్ పాటించని కార్పొరేటర్ వంగ



- బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-చంపాపేట్

కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి ప్రోటోకాల్ పాటించడం లేదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లో శనివారం బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముడుపు రాజ్ కుమార్ రెడ్డి, ఎల్బీనగర్ యూత్ అధ్యక్షులు రవి ముదిరాజ్ పలువురు నాయకులతో కలిసి మాట్లాడుతూ..డివిజన్‌లో కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి ప్రోటోకాల్ పాటించకుండా అభివృద్ధి పనులకు, ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయడం సబబు కాదని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి సమాచారం ఇవ్వకుండా ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు నిర్వహించడాన్ని తీవ్రంగా ఖండించినట్టు పేర్కొన్నారు. డివిజన్లో కోట్లాది రూపాయలు వెచ్చించి ఎమ్మెల్యే రహదారులు, నాలాల, యూజీడీ నిర్మాణ పనులు చేపట్టిన్నట్టు పేర్కొన్నారు. కార్పొరేటర్ మాత్రం అంతా తానే అయినట్లు ప్రారంభోత్సవాలు చేస్తున్నారని విమర్శించారు. ఇకనుంచి ప్రోటోకాల్ పాటించకుండా కార్పొరేటర్ ముందుకు వెళ్లితే తగిన గుణపాఠం చెప్పనున్నట్లు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎల్బీనగర్ బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు రవి ముదిరాజ్, నాయకులు సదానంద రెడ్డి, ఉమామహేశ్వర్ అంజిరెడ్డి, రోజారెడ్డి, రమాదేవి, వసంత, జంగయ్య ప్రభాకర్, ఆంజనేయ, శేఖర్ రెడ్డి, మల్లేష్ గౌడ్ పాల్గొన్నారు.

టీజీసీటీఏ డైరీ-2025 ఆవిష్కరణ



నవతెలంగాణ-హయత్ నగర్

ప్రభుత్వ డిగ్రీ అధ్యాపకుల సంఘం (టీజీసీటీఏ) డైరీ- 2025ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్‌లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేశ్ సమక్షంలో ప్రధాన కార్యదర్శి డా.బ్రిజేష్, ఉస్మానియా యూనివర్సిటీ సెక్రెటరీ డా. చింతల రాకేష్ భవానిలు శనివారం ఆవిష్కరించారు. తర్వాత ఇటీవల జరిగిన సంఘ ఎన్నికల్లో గెలుపొందిన ప్రధాన కార్యదర్శి డా.బ్రిజేష్, ఉస్మానియా యూనివర్సిటీ సెక్రెటరీగా ఎన్నికైన డాక్టర్ చింతల రాకేశ్ భవానిలను ప్రిన్సిపాల్, సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ బ్రిజేష్, డా.చింతల రాకేశ్ భవానిలు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ సార్ లాంటి ఎందరో మేధావులు సేవలందించిన గొప్ప సంఘం టీజీసీటీఏ అని అన్నారు. ఇటువంటి సంఘానికి బాధ్యత వహించడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు డా. డీ.శ్రీపతి నాయుడు, యూనిట్ అధ్యక్షులు డా.శేఖర్, కార్యదర్శి డా.నరసింహ, కోశాధికారి డా.మక్ష, సంఘ ప్రాథమిక సభ్యులు డాక్టర్ శశిధర్, డా.రమాదేవి, డా.బాల నరసింహ, డా.యాదగిరి, డా.వెంకటేశ్వర్లు, డా.మధులు పాల్గొన్నారు.

సామాజిక కార్యక్రమాల్లో 'మాస్టర్ మైండ్స్'



నవతెలంగాణ-హయత్‌నగర్

పిల్లలకు విద్యతో పాటు సామాజిక కార్యక్రమాల్లో ది మాస్టర్ మైండ్స్ స్కూల్ ముందు ఉండడం అభినందనీయమని వనస్థలిపురం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ బి.గట్టుమల్లు అన్నారు. హయత్ నగర్ మాస్టర్ మైండ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ కోట్ల సంధ్యారాణి ఆధ్వర్యంలో శనివారం పాఠశాల ఆవరణలో ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దు అనే అంశంపై సోషల్ అవేర్ నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దు అనే బ్యానర్ ను పట్టుకుని విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ మైండ్స్ యాజమాన్యాన్ని అభినందించారు. భవిష్యత్‌లో ఇలాంటి కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ మైండ్స్ స్కూల్ హయత్ నగర్ బ్రాంచ్ అకౌంటెంట్ బొల్లి రమ్యశ్రీ, స్కూల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే



నవతెలంగాణ-కొత్తపేట

కొత్తపేట డివిజన్ బచ్చన్ ప్లే స్కూల్ ఆధ్వర్యంలో న్యూ మారుతి నగర్ కమ్యూనిటీ హాల్లో యూకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయి కోటి పవన్ కుమార్ హాజరయ్యారు. అనంతరం కారొరేటర్ మరియు స్కూల్ ప్రిన్సిపల్ గుర్రం జితేంద్ర దేవి చేతుల మీదుగా విద్యార్థులకు మోడల్స్, పట్టాలు అందజేశారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు



ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, పెద్ద అంబర్‌పేటలోని ఇందిరా గార్డెన్‌లో తహసీల్దార్ సుదర్శన్ రెడ్డి అధ్యక్షత కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ధిదారుల ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేయడంతో పాటు అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేస్తుందన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు 145 మందికి కల్యాణలక్ష్మి, 18 మందికి షాది ముబారక్ చెక్కులు పంపిణీ చేసినట్టు పేర్కొన్నారు. మొత్తం 163 మందికి గాను రూ.1,63,18,908 (ఒక కోటి అరవై మూడు లక్షల పద్దెనిమిది వేల తొమ్మిదివందల ఎనిమిది రూపాయలు) చెక్కులను అందజేసినట్టు వివరించారు. త్వరలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామన్నారు.

అలాగే కొత్త పింఛన్లను ఇస్తామన్నారు. దశల వారీగా ప్రభుత్వం పథకాలు ప్రజలకు చేరువయ్యేలా కృషి చేస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం పండ్ల మార్కెట్ చైర్మెన్ చిలుక మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ తాజా మాజీ చైర్ పర్సన్ పండుగుల జయశ్రీ రాజు, మాజీ జెడ్పిటీసీ బింగి దాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్స్ సిద్దంకి కృష్ణ రెడ్డి, పసుల రాజేందర్, మాజీ సర్పంచ్, కరిమెల వెంకటేష్, మాజీ ఎంపీటీసీ కేశెట్టి వెంకటేష్, డైరెక్టర్ కొత్తపల్లి జైపాల్ రెడ్డి, నాయకులు కృష్ణ రెడ్డి, విజేందర్ రెడ్డి, దండెం రాజశేఖర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

వంట సామాగ్రిని అందజేసిన మాజీ కార్పొరేటర్





నవతెలంగాణ - మీర్‌పేట్

మధ్యాహ్న భోజన కార్మికులకు తన సొంత ఖర్చుతో మధ్యాహ్న భోజనం చేయడానికి కావాల్సిన వంట సామాగ్రిని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దిన్ దయాల్ నగర్ ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలో మధ్యాహ్నం భోజనం చేయడానికి వంట సామాగ్రి పాత్రలు కావాలని కార్మికులు కోరిన వెంటనే కొని ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలందరు పేద పిల్లలని, వారికి వంట చేయడానికి వంట పాత్రలు కొనిచ్చే అవకాశం నాకు రావడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. పేద పిల్లలకు, పేద ప్రజలకు సహాయం చేయటంలో ముందుంటానని పేర్కొన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన కార్మికులు మాజీ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి టెంపుల్ మాజీ డైరెక్టర్ మేకల యాదగిరి, దీనదయాల్ నగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల, ఉపాధ్యాయురాలు శశికళ, వింధ్య, పాశ్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రం ఉపాధ్యాయురాలు రూప ఆయాలు మంజుల, పార్వతి, స్థానిక మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ సుజాత నాయక్‌కు సత్కారం



నవతెలంగాణ-హస్తినాపురం

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్‌ను విశ్వేశ రయ్య ఇంజనీర్స్ కాలనీ ప్రతినిధులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.

తర్వాత కార్పొరేటర్‌ను శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం కాలనీలో నెలకొన్న రోడ్లు మరియు డ్రైనేజీల సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని వారు వినతి పత్రం అందజేశారు. స్పందించిన కార్పొరేటర్ మాట్లాడుతూ ఆయా కాలనీలో ఎక్కడెక్కడ సమస్యలున్నాయో తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డివిజన్ అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేయడంలో ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అమరనాథ్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, కోశాధికారి రాహుల్, సాగర్, కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, కాలనీవాసులు లాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణ, ఐలేష్ గౌడ్ వేమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, వీరేందర్ రెడ్డి, లట్టుపల్లి రాజశేఖర్ రెడ్డి, రాజు మహేశ్వర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

నాగార్జున మాంటిస్సోరి స్కూల్ 34వ వార్షికోత్సవం



నవతెలంగాణ - హస్తినాపురం

నాగార్జున మాంటిస్సోరి, ఐఐటీ ఒలంపియాడ్ స్కూల్ 34వ వార్షికోత్సవ వేడుకలను శనివారం హస్తినాపురం డివిజన్ పరిధిలోని బి.డ్డిరెడ్డి గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించారు. గత రెండేళ్లలో జీపీఎలో 10కి 10 పాయింట్లు సాధించిన 35 మంది విద్యార్థులకు పదివేల రూపాయల బహుమతి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నాగార్జున విద్యాసంస్థల చైర్మెన్ గుమ్మకొండ విఠల్ రెడ్డి మాట్లాడుతూ.. తమ విద్యాసంస్థల్లో మార్కులకు సమాధానాలు రాసే విధానంతో పాటు విద్యలో నాణ్యతా ప్రమాణాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. తమ పాఠశాలకు చెందిన పలువురు పూర్వ విద్యార్థులు జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ప్రతిష్టాత్మకమైన యూనివర్సిటీల్లో ఐఐటీ, మెడిసిన్ సీట్లు సాధించారని పేర్కొన్నారు. పిల్లల కోసం తల్లిదండ్రులు తగిన సమయం కేటాయించాలని కోరారు. పిల్లలకు వారి కుటుంబ విషయాలతోపాటు సమాజంపై అవగాహన కల్పించాలని, మొబైల్ ఫోన్లు, జంక్ ఫుడ్ వంటి పరికరాలకు పిల్లలను దూరంగా ఉంచాలని సూచించారు. మేడ్చల్ కొంపల్లిలో అంతర్జాతీయ ప్రమాణాలతో సీబీఎస్ఈ సిలబస్‌తో కూడిన నార్త్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. నాగార్జున విద్యా సంస్థల వైస్ చైర్ పర్సన్ జి.రజిని విఠల్ రెడ్డి, సిఎఒ ఎ.శేషారావు, అకాడమిక్ డీన్ ఎస్.రాజశేఖర్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్స్ ఎ.లక్ష్మి, శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

కట్ట మైసమ్మ ఆలయ కమ్మిటీ చైర్మెన్‌గా హనుమంత్ గౌడ్



నవతెలంగాణ - హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీ సమీపంలో ఉన్న సుభేదార్ మార్గ్ కట్ట మైసమ్మ ఆలయ కమ్మిటీ చైర్మెన్‌గా మేడిపల్లి హనుమంత్ గౌడ్‌ను శనివారం కాలనీ ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా హనుమంత్ గౌడ్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి పాటు పడతానని హామీ ఇచ్చారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానని చెప్పారు. ఈ కార్యక్రమం లో వైస్ చైర్మెన్ మంద జయన్న బత్తిన సుధాకర్, కార్యదర్శి జైపాల్, నర్సింహా కమిటీ సభ్యులు మంద నరసింహ, బలరాం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
8
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
ఆదివారం | ఫిబ్రవరి 23, 2025 | www.navatelangana.com

కీసరగుట్ట బ్రహ్మోత్సవాలకు రావాలని పట్నం మహేందర్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత



నవతెలంగాణ-కీసర

ఈనెల 24 నుండి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ ఎమ్మెల్సీ, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డికి కీసరగుట్ట ఆలయ చైర్మెన్ తటాకం నారాయణ శర్మ, ఈవో సుధాకర్ రెడ్డిలు, ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు రెడ్డ బోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ ,నల్ల మధుసూదన్ రెడ్డి, మొరుగు ముత్యాలు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.

శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని ఎమ్మెల్యే మల్లారెడ్డికి ఆహ్వానం



నవతెలంగాణ -శామీర్‌పేట

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శామీర్ పేట మండలం బొమ్మరాసిపేటలో జరిగే శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు రావాలని శనివారం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి శామీర్ పేట యువ నాయకులు వంగ వెంకట్ రెడ్డి, శ్రీ రామలింగేశ్వర దేవస్థానం ధర్మకర్తలు శ్రీనివాస్ రామరాజు, శ్రీహర్ష రామరాజు తదితరులు ఆహ్వాన పత్రికను అందజేశారు.

ఆర్టీసీ అభ్యున్నతికి ఉద్యోగులు కృషి చేయాలి

- ఆర్టీసీ గ్రేటర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం రాజశేఖర్



నవతెలంగాణ-బోడుప్పల్

ఆర్టీసీ సంస్థను మరింత బలోపేతం చేసి ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని అందించేందుకు ఉద్యోగులు నిరంతరం కృషి చేయాలని ఆర్టీసీ గ్రేటర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.రాజశేఖర్ తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో కండక్టర్, డ్రైవర్‌లకు నిర్వహించిన పవర్ శిక్షణ శిబిరాన్ని శనివారం సందర్శించి ఉద్యోగులకు పలు సూచనలు చేశారు. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు సిబ్బందికి వారం రోజులపాటు పవర్ శిక్షణాతరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. చెంగిచెర్ల డిపోలో పీక్ పెర్ఫార్మెన్స్ త్రో ఓనర్ షిప్ విత్ ఎంపతి అండ్ రిసాల్వ్ అనే అంశాలపై నిర్వహించిన శిక్షణ తరగతులను ఆయన పరిశీలించారు. శిక్షణా తరగతుల ఆవశ్యకత, టీం వర్క్ ప్రాధాన్యతను సిబ్బందికి వివరిస్తూ టీంతో పని చేయాలని సూచించారు. ప్రయాణికులతో ఎలా నడుచుకోవాలి, ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్లు భీమ్‌రెడ్డి, చౌహాన్ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే.కవిత, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) చంద్రమౌళి, అసిస్టెంట్ మేనేజర్ (మెకానిక్) సాయి సుబ్రహ్మణ్యం, సిబ్బంది, తదితరులున్నారు.

1073 టీడీపీ సభ్యత్వాలు చేసిన నీరుకొండ సతీష్



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర స్థాయి సర్వసభ్య సమావేశం తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎన్టీఆర్ భవనంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 1073 పార్టీ సభ్యత్వాలు చేసిన రాష్ట్ర కార్యదర్శి ఉప్పల్ అడ్‌హక్ కమిటీ మెంబర్ నీరుకొండ సతీష్ బాబు కు మాజీ ఎమ్మెల్యే జాతీయ ప్రధాన కార్యదర్శి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కిని నర్సింహులు, పొలిట్ బ్యూరో సభ్యుడు ఎం.అరవింద్ కుమార్ గౌడ్, టీ టీడీపీ క్రమశిక్షణ సంఘం నాయకులు బంటు వెంకటేశ్వర్లు, పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు టీజీకే మూర్తి, జీవీజీ నాయుడు, కూరపాటి వెంకటేశ్వర్లు మెమెంటో అందజేశారు. సభ్యత్వ నమోదుకు సహకరించిన ఎం. పవర్ ఇన్ఫ్రా టెక్ యం.డీ, జీనియా హాస్పటల్ చైర్మెన్ మన్నె సుబ్రమణ్యంకు జిల్లా మాజీ అధ్యక్షుడు ఉప్పల్ అడ హక్ కమిటీ కన్వీనర్ అశోక్ కుమార్ గౌడ్‌కు, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు టీజీకే మూర్తికి, మాజీ కౌన్సిలర్ గడ్డమీది రాములు యాదవ్‌కు, వాసిరెడ్డి శివ ప్రసాద్‌కు, పోలేపల్లి కొండలరావుకు, యస్. పి.బోస్‌కు, వీర శేఖర్‌కు, ఎస్ఆర్.శ్రీనివాసరావుకు, శేషుకు, బాలాజీ శ్రీనుకు, ఉప్పలపాటి రఘు, మధు, వాసు, మిత్రులందరికీ నీరుకొండ సతీష్‌బాబు ధన్యవాదాలు తెలిపారు.

ఫుట్‌బాల్ క్రీడాకారులకు బహుమతులు అందజేత



నవతెలంగాణ-కాప్రా

కాప్రా డివిజన్‌లోని వల్వాల్ నగర్ ఫుట్ బాల్ గ్రౌండ్‌లో నిర్వహించిన రంగారెడ్డి డిస్ట్రిక్ట్ ఫుట్‌బాల్ చాంపియన్ షిప్ మెరిట్ సర్టిఫికెట్ ప్రదానం కార్యక్రమానికి కాంగ్రెస్ ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి ముఖ్యతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు, సీనియర్స్ మేన్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ చాంపియన్ షిప్ విజేతలకు, రంగా రెడ్డి డిస్ట్రిక్ట్ సీనియర్స్ ఉమెన్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ చాంపియన్ షిప్ విజేతలకు, సబ్ జూనియర్ గర్ల్స్ ఇంటర్ డిస్ట్రిక్ట్ చాంపియన్ షిప్ విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను బహూకరించారు. అనంతరం పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. కందిగూడ, వల్వల్ నగర్, నిర్మల్ నగర్, యాప్రాల్ ప్రాంతాలలో ఫుట్‌బాల్ క్రీడకు ప్రాధాన్యత ఉన్నదని తెలిపారు. ఈ ప్రాంతాల నుండి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు మన దేశం తరపున ఫుట్ బాల్ క్రీడలో పాల్గొన్నారని తెలిపారు. యువతకు శారీరక , మానసిక ధృఢత్వానికి ఫుట్‌బాల్ క్రీడ దోహదపడుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఫుట్‌బాల్ క్రీడాకారులని చెప్పారు. వారు పలు సందర్భాల్లో ఇదే క్రీడామైదానంలో పాల్గొని క్రీడాకారులతో సరదాగా ఫుట్ బాల్ గేమ్ ఆడారని గుర్తుచేశారు. ఫుట్ బాల్ క్రీడాకారులకు, క్రీడా మైదానాల అభివృద్ధి , సౌకర్యాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ సర్వీస్‌మెన్ డిపార్ట్మెంట్ రంగారెడ్డి జిల్లా చైర్మెన్, మాజీ కౌన్సిలర్ రాజేంద్రన్, కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి, అంతర్జాతీయ మాజీ ఫుట్ బాల్ క్రీడాకారులు విక్టర్ అమల్ రాజ్, షబ్బీర్ అలీ, ప్రతాప్ శీలన్ , అలీం ఖాన్ , తెలంగాణ ఫుట్ బాల్ సెక్రటరీ శ్యామ్ కుమార్, ఆనంద్ కుమార్, విన్సన్ట్ పాల్, కోచ్ బి లైసెన్స్ స్టాలిన్, డా.పీ రాము, శివకుమార్, రాజన్, నాగ శేషు, విఠల్ నాయక్, మల్లారెడ్డి, తదితరులున్నారు.

కీసరగుట్ట జాతరలో తైబజార్ వేలం



నవతెలంగాణ-కీసర

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా దమ్మాయిగూడ పురపాలక సంఘం పరిధిలోని కీసరగుట్ట శ్రీరామలింగేశ్వర స్వామి జాతర సందర్భంగా ఈనెల 24 నుండి ఫిబ్రవరి 1 వరకు కీసరగుట్ట వద్ద ఏర్పాటు చేసే దుకాణాదారుల నుండి తైంబజార్ వేలం కమిషనర్ నాగమణి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. వేలంలో ఆరుగురు పాల్గొనగా ఎస్.కృష్ణ రావు మొదటి స్థానంలో రూ. 4లక్షలకు పాట దక్కించుకున్నారు. ద్వితీయ స్థానంలో రావుల సత్య కుమార్ రూ.3.65 లక్షలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రభు, వార్డు ఆఫీసర్స్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మీతో పాటు తులం బంగారం ఇవ్వాలి : బండారి



నవతెలంగాణ-ఉప్పల్

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేదింటి అమ్మాయిలకు కల్యాణలక్ష్మితో పాటు, తులం బంగారం ఇస్తామన్న హామీలను అమలు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం ఉప్పల్ మున్సిపల్ కార్యాలయం మండలానికి చెందిన 116మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను కార్పొరేటర్లు బన్నాల గీత, కక్కిరేణి చేతన, బండారు శ్రీదేవిలతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇచ్చిన హామీ ప్రకారం లబ్దిదారులకు తులం బంగారం కూడా ఇస్తే పేదింటి ఆడపిల్లలకు ఎంతో లాభం చేసినట్లు ఉంటుందన్నారు. వచ్చే లబ్దిదారులకు తులం బంగారం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు, తదితరులున్నారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంచాలి

- మేడ్చల్ డీఈవో విజయ కుమారి
- సాయి సిద్ధార్థ స్కూల్‌లో విజ్ఞాన ప్రదర్శన ప్రారంభం



నవతెలంగాణ - జవహర్ నగర్

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించాలని మేడ్చల్ జిల్లా విద్యాధికారి విజయ కుమారి అన్నారు. శనివారం దమ్మాయిగూడలోని సాయి సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న విజ్ఞాన ప్రదర్శనకు హాజరై, సైంటిస్ట్ శంకర్ ప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని, పిల్లల్లోని సృజనాత్మకతను వెలికి తీసి ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నారు. నిరంతరం పుస్తకాలతో కుస్తీ కాకుండా ఆనందవేదిక... నో బ్యాగ్ డేలను ప్రోత్సహించాలన్నారు. విద్యార్థి ఆలోచనకు గుర్తింపు తేవాలంటే ఉపాధ్యాయుల ప్రోత్సాహం తప్పనిసరి అన్నారు. ఉపాధ్యాయుల ప్రేరణ తోడయితే సరికొత్త ఆవిష్కరణలు రూపొందిస్తారన్నారు. విద్యార్థులు విద్యార్థులు ఏర్పాటు చేసిన విజ్ఞాన ప్రదర్శనలు ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార సూచనలుగా ఉన్నాయని ప్రశంసించారు. సాంకేతిక రంగాలతోనే సమాజం అభివృద్ధి సాధిస్తుందన్నారు. అన్ని రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆలోచనా విధానం కూడా మారాలని సూచించారు.



విద్యార్థి దశలోనే ఆవిష్కరణలు మొదలు కావాలి

-సాయి సిద్ధార్థ స్కూల్ కరస్పాండెంట్ కల్లూరి సత్య.

ఆవిష్కరణలు విద్యార్థి దశలోనే మొదలు కావాలని సాయి సిద్ధార్థ స్కూల్ కరస్పాండెంట్ కల్లూరి సత్య అన్నారు. విద్యార్థులు తమ ఆలోచనల కు పదును పెడితేనే అద్భుతాలు సాధ్యమవుతాయని, కొత్త ఆలోచనలతో ఎలాంటి సమస్యనైనా పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థుల సృజనాత్మక శక్తి విజ్ఞాన ప్రదర్శనల ద్వారా వ్యక్తమవుతుందన్నారు. ప్రతి విద్యార్థి విజ్ఞాన ప్రదర్శనలో పాల్గొనేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు.

బాల మేధావులు భళా...

విద్యార్థులు తయారు చేసిన ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన రోబో, పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ, రోడ్డు ప్రమాదాల నివారణ, విద్యుత్, నీటి ఆదా, రైతుల కష్టాలు, తదితర ప్రదర్శనలు తయారు చేశారు. భావితర శాస్త్రవేత్తలుగా నమూనాలను తయారు చేసి ఆలోచింపజేశారు. పాఠశాలకు చెందిన 500పైగా విద్యార్థులు పాల్గొని ప్రయోగాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో కాప్రా విద్యాధికారి బాపు రెడ్డి, దమ్మాయిగూడ మాజీ చైర్మెన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్ శ్రీలత రామారావు, పాఠశాల యాజమాన్యం, పాల్గొన్నారు.



సమగ్ర కులగణన సర్వేను వినియోగించుకోవాలి

- రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ బాల లక్ష్మీ



నవతెలంగాణ-కీసర

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కులగణన సర్వేలో పాల్గొనని కుటుంబాలకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించినందున ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్క కుటుంబం వినియోగించుకోవాలని రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ బాల లక్ష్మీ అన్నారు. శనివారం నాగారం మున్సిపాలిటీలో ఎన్యూమరేటర్స్‌తో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే చేపట్టిందన్నారు. ఇంకా కొన్ని కుటుంబాలు సర్వేలో మిగిలిపోయినందున బీసీ కమిషన్ తరవున వారికి అవగాహన కల్పించి పార్టీలకు అతీతంగా అన్ని రాజకీయ పార్టీలు, అన్ని కుల సంఘాలు పాల్గొని సర్వే పూర్తి చేయుటకు పర్యటిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశం అనంతరం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటరెడ్డి నగర్ కాలనీలో సర్వేలో వివరాలు ఇవ్వటానికి నిరాకరించిన కుటుంబం ఇంటికి వెళ్లి సర్వేపై వారికి ఉన్న అనుమానాలు వివరించి వారి నుండి సర్వే వివరాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ చంద్రశేఖర్ , మాజీ వైస్ చైర్మెన్ బండారి మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, సూర్వి శ్రీనివాస్ గౌడ్, అన్నం రాజు సురేష్, ఎన్యుమరేటర్స్ పాల్గొన్నారు.

గొల్ల కురుమలు రాజకీయంగా ఎదగాలి



- జీఎంపీఎస్ డైరీ ఆవిష్కరణలో తోటకూర వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-బోడుప్పల్

గొల్ల కురుమలు ఆర్థికంగా, రాజకీయంగా విద్యావంతులుగా అన్ని రంగాలలో ముందుండా లని మేడ్చల్ నియోజకవర్గం ఇన్చార్జి తోటకూర జంగయ్య యాదవ్ అన్నారు. శనివారం బోడుప్పల్ తన నివాసంలో గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం (జీఎంపీఎస్) 2025 నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మేకల కుమార్ ఎక్కలదేవి కొమురయ్యలతో పాటు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమలను విస్మరించకుండా ప్రోత్సాహం అందిస్తూ గొల్ల కురుమలు ఆర్థికంగా రాజకీయంగా విద్యావంతులుగా ఎదిగేందుకు కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమలు ఉద్యోగ వ్యాపార రంగాలతోపాటు రాజకీయంగా కూడా చాలా వెనుకబడి ఉన్నారని, రానున్న రోజుల్లో గొల్ల కురుమలు అన్ని రంగాలతో పాటు రాజకీ యంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో జిల్లా సహాయ కార్యదర్శి భావన వెంకటేష్ నీలం దామోదర్ ఎర్రోళ్ల అశోక్ మామిండ్ల బలేష్ మామిండ్ల ఆనంద్ ఎక్కల దేవి శ్రీశైలం మామిళ్ళ మల్లేష్ మామిళ్ళ శ్రీశైలం ఎర్రోళ్ల ఐలేని మంచ మల్లేష్ మామిండ్ల వెంకటేష్ పాల్గొన్నారు.

సంస్కృతి గ్లోబల్ ప్రీ స్కూల్ 6వ వార్షికోత్సవం గ్రాడ్యుయేషన్ డే

- పాల్గొన్న స్కూల్ కరస్పాండెంట్ చంద్రకాంత్ రెడ్డి, ప్రిన్సిపాల్ అర్చనా రెడ్డి

నవతెలంగాణ-బోడుప్పల్

ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే అనేది పిల్లల విద్యా ప్రమాణంలో ఒక కీలకమైన మైలురాయిని సూచిస్తుందని సంస్కృతి గ్లోబల్ ప్రీ స్కూల్ కరస్పాండెంట్ చంద్రకాంత్ రెడ్డి అన్నారు. శనివారం సంస్కృతి గ్లోబల్ ప్రీ స్కూల్ 6వ వార్షికోత్సవం సందర్భంగా పిల్లల గ్రాడ్యుయేషన్ డేను యాజమాన్యం స్కూల్ ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులను, పిల్లలను ఉద్దేశించి చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్ వేడుక అనేది ఒక వేడుక, ఇది పిల్లలు నేర్చుకొని బాధ్యతను స్వీకరించే సామర్థ్యాన్ని సూచిస్తుందని తెలిపారు. గత సంవత్సరంలో పిల్లలు ఏమి నేర్చుకున్నారో వ్యక్తపరిచే కార్యక్రమం అని అన్నారు. చిన్ననాటి నుండే స్టేజిపై మాట్లాడే అలవాటును అలవర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ అర్చనా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ కవిత రెడ్డి,టీచర్లు లావణ్య, రజిని, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



కెమికల్, పెట్రో కెమికల్ పరిశ్రమల్లో ప్రమాదాలు తగ్గింపునకు చర్యలు



- డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రాజగోపాలరావు
- చర్లపల్లి సిపెట్‌లో భద్రతపై రెండు రోజులు శిక్షణ తరగతులు

నవతెలంగాణ - చర్లపల్లి

కెమికల్, పెట్రో కెమికల్ పరిశ్రమలలో ప్రమాదాలను నివారించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయని రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ బి.రాజగోపాల రావు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ డిపార్ట్మెంట్ ఆఫ్ కెమికల్ పెట్రో కెమికల్ ఆధ్వర్యంలో చర్లపల్లి పారిశ్రామికవాడలోని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సెంట్రల్ ఇనిస్టిట్యూషన్ ఆఫ్ పెట్రో కెమికల్ ఇంజనీరింగ్ టెక్నాలజీ (సిపెట్)లో పరిశ్రమల భద్రతపై శుక్రవారం, శనివారం రెండు రోజుల సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల్క్ (డ్రగ్స్) అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రోజరాణి, సిపెట్ హెడ్ ఆఫీస్ డైరెక్టర్ విశాల్ వర్మలతో కలిసి రాజగోపాలరావు పాల్గొని ప్రసంగించారు. కెమికల్, పెట్రో కెమికల్ మేజర్ పరిశ్రమలలో ప్రమాదాలను తగ్గించేందుకు దేశవ్యాప్తంగా ఐదేండ్లలో 48 భద్రత సెమినార్లు నిర్వహిస్తునట్టు తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహించిన భద్రత సెమినార్‌లో బీఏసీటీ, ఎన్ఎఫ్సీ, హెచ్‌సీయూ, టీజీపీ సీబీ, అరబిందో ఫార్మా హెటెరో గ్రూప్ వంటి 64 మేజర్ పరిశ్రమలకు చెందిన 134 మంది ప్రతినిదులు పాల్గొన్నారు. ప్రమాదాలను తగ్గించేందుకు నిపుణులైన ప్రొఫెసర్లు వివరించారు. ఈకార్యక్రమంలో సిపెట్ మ్యానేజర్ కిరణ్ కుమార్, బిజయ కుమార్ సిపెట్ సిబ్బంది, వివిధ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

అనురాగ్ విశ్వవిద్యాలయంలో 'త్రీడీ ప్రింటింగ్' హ్యాండ్-ఆన్ వర్క్‌షాప్



నవతెలంగాణ - పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలో శనివారం వెంకటాపూర్‌లో ఉన్న అనురాగ్ విశ్వవిద్యాలయంలోని మెకానికల్ విభాగంలో సెంటర్ ఫర్ రీసెర్చ్ ఇన్ డిజిటల్ మానుఫ్యాక్చరింగ్‌లోని డిజిటల్ మానుఫ్యాక్చరింగ్ క్లబ్ ఆధ్వర్యంలో "త్రీడీ ప్రింటింగ్" పై ఒకరోజు ప్రాక్టికల్ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో వివిధ ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన 100 మంది విద్యార్థులు పాల్గొని వారి త్రీడీ ప్రింటింగ్ ప్రాక్టికల్ నైపుణ్యాలను పెంచుకున్నారు. అధ్యాపకులు పలు రకాలైన త్రీడి ప్రింటర్ల పనితీరును వివరించి, వాటిని ఉపయోగించి వివిధ ప్రొడక్ట్‌లను విద్యార్థులతో తయారు చేయించారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా.సికిందర్ బాబా, సి. ఆర్. డి. యమ్ హెడ్ డా. యస్. మదన్ మోహన్ రెడ్డి, కోఆర్డినేటర్లు డా. యస్. జష్ కుమార్, కె. శ్రీనివాసులు, అధ్యాపకులు కె. శ్రావణ్ కుమార్, జి. అరుణ్ రెడ్డి, ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్లబ్ విద్యార్థులు ఈ అవకాశం కల్పించిన డీన్ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ డా. వి . విజయ కుమార్, మెకానికల్ విభాగ అధిపతి డా. కె. శ్రీనివాస చలపతిలకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రాపర్టీ టాక్స్ సమస్యలు పరిష్కారం



నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్ జీహెచ్‌ఎంసీ మున్సిపల్ కార్యాలయంలో ప్రతి శనివారం ప్రాపర్టీ టాక్స్‌పై ఏమైనా ఇబ్బందులు ఉంటే పరిష్కారం పొందవచ్చని అధికారులు తెలిపారు. మార్చి 2, 9, 16, 23, 30 తేదీలలో, అంటే ప్రతి శనివారం, అధికారులు కార్యాలయంలో అందుబాటులో ఉంటారని, పౌరులు తమ సమస్యలపై పరిష్కారం పొందవచ్చ ని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, సూపర్డెంట్ స్వామి, నారాయణ మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రెడ్డబోయిన ప్రవీణ్ కుమార్‌కు సన్మానం



నవతెలంగాణ-కీసర

కీసరగుట్ట ఆలయ ట్రస్ట్ బోర్డు మెంబెర్ రెడ్డ బోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్‌ను, కీసర గ్రామస్తులు పండుగ రాజలింగం ముదిరాజ్, ఆనబోయిన కృష్ణ ముదిరాజ్, రగుల సత్య కుమార్ ముదిరాజ్ , రగుల రమేష్ ముదిరాజ్‌లు శనివారం శాలువాతో ఘనంగా సన్మానించారు.

పదవి కాదు..అభివృద్ధే లక్ష్యం



నవతెలంగాణ-ఘట్కేసర్

తనకు పదవులు ముఖ్యం కాదని, అభివృద్ధే లక్ష్యంగా రెండో వార్డులో పని చేస్తున్నట్టు మాజీ కౌన్సిలర్ కొమ్మగొని రమాదేవి మహేందర్ గౌడ్ అన్నారు. శనివారం ఘట్కేసర్ మున్సిపాలిటీ ఎన్ఎఫ్‌సీ నగర్ రెండో వార్డు కేవీ స్కూల్ సమీపంలో రూ.10 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవిలో ఉన్నా.. లేకున్నా వార్డు ప్రజల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

మెడికల్ క్యాంపు సద్వినియోగం చేసుకోండి

- జన విజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా కోశాధికారి జెన్నీ

నవతెలంగాణ - చర్లపల్లి

జన విజ్ఞాన వేదిక కాప్రా, మల్కాజిగిరి, కీసర మండల కమిటీల ఆధ్వర్యంలో 102వ నెల బీపీ, షుగర్ మెడికల్ క్యాంపును చర్లపల్లి డివిజన్‌లోని చక్రిపురం క్రాస్ రోడ్డులోని శ్రీ చక్రి విద్యానికేతన్ హైస్కూల్‌లో 24వ తేదీ ఆదివారం ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు నిర్వహిస్తున్నాయని జన విజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా కమిటీ కోశాధికారి జెన్నీ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎనిమిదేండ్లుగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామన్నారు. బీపీ, షుగర్ పేషెంట్లకు పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఈ అవకాశాన్ని చక్రిపురం, కుషాయిగూడ, చెర్లపల్లి, నాగారం, దమ్మాయిగూడ, రాంపల్లి ప్రాంతాల వారు ఉపయోగించుకోవాలని వారు కోరారు ఇతర వివరాల కోసం కింది ఫోన్ నెంబర్స్: 9989925997, 9700616679, 9959536083 సంప్రదించాలని సూచించారు.

కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ - చర్లపల్లి

నాచారం డివిజన్‌కు చెందిన పలువురు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్దిదారులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ చెక్కులను పంపిణీ చేశారు.

ఎమ్మెల్యే దంపతులకు శుభాకాంక్షలు..



నవతెలంగాణ-కూకట్‌పల్లి

నియోజకవర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ, ఎమ్మెల్యేగా అభివృద్ధి పనులే కాదు, నా అన్న వారికి ఎవరు లేకున్నా, నేనున్నా అంటూ భరోసా ఇస్తున్నా.. కూకట్‌పల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు లక్ష్మీబాయి దంపతులకు, వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు బీఆర్ఎస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ సతీష్ అరోరా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తూముకుంట మున్సిపల్ మాజీ చైర్మెన్ కారంగుల రాజేశ్వరరావు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కంచనపల్లి నాగరాజు తదితరులున్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్‌లో శనివారం ది ఇంగ్లీష్ స్కాలర్ స్కూల్ యాజమాన్యం వారు సైన్స్ ఫెయిర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్‌ను సందర్శించారు. విద్యార్థులు తయారుచేసిన సైన్స్ పరికరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మెన్ మిద్దెల బాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు విష్ణువర్ధన్ రెడ్డి, మహేందర్ యాదవ్, సీనియర్ నాయకులు ఆకుల బాబు, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-దుండిగల్

విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జీడిమెట్ల సబ్ స్టేషన్ పరిధిలోని 5వ దశ పారిశ్రామిక ప్రాంతానికి ఈరోజు 11కేవీ ఎన్ఆర్ఎస్ఎ ఫీడర్ జీడిమెట్ల సబ్ స్టేషన్ 2 నుండి ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ కృష్ణ తెలిపారు. 11కేవీ జగదంబా ఫీడర్ జీడిమెట్ల సబ్ స్టేషన్ 5 నుండి మధ్యాహ్నం 1.30 నుండి 2.00 గంటలు వరకు సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రోగ్రాంలో భాగంగా.. మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. కావున వినియోగదారులందరూ విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

వంట గ్యాస్ లీక్.. తప్పిన ప్రమాదం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, సూరారంలో పెను ప్రమాదం తప్పింది. రోడ్డు పక్కన చెట్టును తొలగిస్తుండగా పైప్‌లైన్ పగిలి ఒక్కసారిగా వంట గ్యాస్ ఆ ప్రాంతమంతా వ్యాపించింది.

వివరాల్లోకి వెళితే... సూరారంలోని మల్లారెడ్డి నారాయణ ఆస్పత్రి సమీపంలోని బాలానగర్ - నర్సాపూర్ ప్రధాన రహదారి ముందు ఓ చెట్టు మొదలును తొలగించేందుకు తవ్వకాలు చేపట్టారు. ఈ క్రమంలో భాగ్యలక్ష్మీ గ్యాస్ లిమిటెడ్ సంస్థకు చెందిన వంట గ్యాస్ పైపులైన్‌కు చిల్లుపడింది. పైప్ లైన్‌కు రంధ్రం పడటంతో పెద్ద ఎత్తున గ్యాస్ లీకై ఆ ప్రాంతమంతా వ్యాపించింది. దీంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఏం జరుగుతుందోనని భయపడిపోయారు. వంట గ్యాస్ పైప్ లైన్ పగిలిందన్న సమాచారం తెలియగానే భాగ్య లక్ష్మీ గ్యాస్ లిమిటెడ్‌కు చెందిన కంపెనీ సిబ్బంది హుటా హుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. వెంటనే మరమ్మతు పనులు చేపట్టారు. వీలైనంత తక్కువ సమయంలోనే లీకేజీని అరికట్టారు. దీంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే.. సూరారం కాలనీ పరిసర ప్రాంతాల్లో తరచూ భాగ్యలక్ష్మీ గ్యాస్ లిమిటెడ్ కంపెనీ నుంచి గ్యాస్ లీకవ్వడం పరిపాటిగా మారిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. భూగర్భంలో గ్యాస్ పైప్‌లైన్ ఏర్పాటు చేసినప్పుడు గుర్తింపు చిహ్నాలు పెడితే ఇలాంటి ఘటనలు జరిగేవి కావని అంటున్నారు.

పీహెచ్‌సీలో ఆకస్మిక తనిఖీలు..



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

షాపూర్ నగర్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా క్షయ వ్యాధి నిర్మూలన శాఖ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా పీఓ డాక్టర్ శ్రీదేవి రికార్డులను పరిశీలించారు. గర్భిణీ స్త్రీల పరీక్షలు, ప్రసవాలు, ల్యాబ్ సేవలు, రోగ నిర్ధారణ, ఫార్మసీ స్టాక్‌లు టీకాలు, మందుల నిల్వలను సమీక్షించారు. పాజిటివ్ వచ్చిన కేసులను ప్రత్యేకంగా చూడాలని వారికి సూచించారు. వైద్య అధికారులు, సిబ్బంది సమయపాలన కచ్చితంగా పాటించవలసిందిగా ఆదేశించారు. అలాగే మందుల నిల్వలను పర్యవేక్షించి జిల్లా డ్రగ్స్ స్టోర్ నుంచి అవసరమైన మందులను సేకరించవలసిందిగా ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ తరపున ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా అందించే అన్ని ప్రయోజనాలు ప్రజలకు చేరేలా చూడాలని ఏదైనా నిర్లక్ష్యం కనబడితే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఎస్ఎస్‌డీ గ్రామర్ హై స్కూల్లో లాంగ్వేజ్ ఎక్స్‌పో



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ప్రస్తుత పోటీ తత్వాన్ని తట్టుకునే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యమని ఎస్ఎస్‌డి స్కూల్ కరస్పాండెంట్ సురభి రవీందర్ రావు అన్నారు. కాగా అందులో భాగంగానే విద్యార్థులకు లాంగ్వేజ్ ఎక్స్పో ఓపెన్ హౌస్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రస్తుత సమాజంలో పోటీ తత్వానికి అనుగుణంగా, సమాజంలో ఎలా మాట్లాడాలో విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో కథలు, నేటి తరానికి అనుగుణంగా ఇంగ్లీష్ ఎలా మాట్లాడాలో, విద్యార్థులు ఎంతో చక్కగా వివరించారు. ప్రస్తుత పోటీ తత్వానికి తట్టుకునే విధంగా, విద్యార్థులలో డిబేట్ ఏలా మాట్లాడాలో విద్యార్థులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో స్కూల్ ఫౌండర్ రవీందర్ రావు, వారి సతీమణి సురభి దుర్గా వాణి, డైరెక్టర్ చెన్నమనేని స్రవంతి, ప్రిన్సిపల్ సురభి తేజస్విని, అకాడమిక్ డీన్ మ్రినాలినీ, వైస్ ప్రిన్సిపల్ జయశ్రీ, ఇన్‌చార్జి ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

సభ ప్రాంగణంలో ఏర్పాట్లు పరిశీలన



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలని డివిజన్‌కు రాష్ట్ర గవర్నర్ రాబోతున్నందున సభ ప్రాంగణంలో ఏర్పాట్లను స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. 24 వ తేదీ సోమవారం రోజున, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని, ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్‌లో, అక్షయ విద్య ఫౌండేషన్ వారి భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి, తెలంగాణా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ రానున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అక్షయ విద్య ఫౌండేషన్ భవనం ప్రారంభోత్సవానికి, విచేస్తున్న గవర్నర్‌కి, మంత్రులకు, ప్రముఖులందరికి, తమ తరపునుండి, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ తరపునుంచి కూడా సాదరంగా ఆహ్వానం పలుతున్నామని తెలియచేసారు. సభా ప్రాంగణంలో ఏర్పాట్లన్నీ ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని, సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోశెట్టిగౌడ్, యాదగిరి, ఫౌండేషన్ ఫౌండర్ వరప్రసాద్, యూబీడీ సూపర్‌వైజర్ నాగరాణి, జీహెచ్ఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెండు రోజులు ఉచిత క్రికెట్ శిక్షణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

క్రిమ్సన్ స్పోర్ట్స్ అకాడమీ, క్రికింగ్‌డమ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న రెండు రోజుల ఉచిత క్రికెట్ శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ శిబిరంలో అంతర్జాతీయ విజయాలకు మార్గనిర్దేశం చేసిన లెజెండరీ క్రికెటర్, ప్రముఖ అంతర్జాతీయ కోచ్ డేవ్ వాట్‌మోర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం యువ క్రికెటర్లకు నైపుణ్యాలను మెరుగుపర్చడానికి అనూహ్య అవకాశాన్ని అందిస్తోంది. ఈ శిబిరం యువ క్రికెటర్లను ప్రోత్సహిస్తూ, నైపుణ్యాలను పెంపొందించేందుకు నిపుణుల శిక్షణను అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. శనివారం క్రికింగ్‌డమ్ రెగ్యులర్ విద్యార్థులకు శిక్షణ ఉదయం 8 నుంచి 10 గంటల వరకు సెయింట్ మైఖేల్ స్కూల్ (సుచిత్ర)లో జరిగింది. అనంతరం, ఇతర స్కూళ్ల విద్యార్థులకు 10:30 నుంచి 12:30 వరకు శిక్షణ ఇచ్చారు. సాయంత్రం 3 గంటల నుంచి సెయింట్ ఆండ్రూస్ స్కూల్ (కీసర)లో క్రికింగ్‌డమ్ విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. మొత్తం 350 మంది విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొన్నారు. నేడు సెయింట్ ఆండ్రూస్ హై స్కూల్ (సుచిత్ర క్యాంపస్)లో శిక్షణ కొనసాగుతుంది. ఉదయం 7:30 నుంచి 9:30 వరకు క్రికింగ్‌డమ్ విద్యార్థులకు, తర్వాత 10 నుంచి 12 గంటల వరకు ఇతర స్కూళ్ల విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నారు. డేవ్ వాట్‌మోర్ యువ క్రికెటర్లకు బ్యాటింగ్, బౌలింగ్ పద్ధతులను నేర్పించారు. ఆటలో మెరుగుపర్చడానికి అవసరమైన సాంకేతిక, ప్రాక్టికల్ సూచనలు ఇచ్చారు. బాల్యం నుంచే సరైన పద్ధతులు అవలంభించడం ఎంతో అవసరమనీ, సరైన గ్రిప్, నిలిచే భంగిమ, ఫుట్‌వర్క్ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని యువ ఆటగాళ్లకు సూచించారు. ఆటను ఆనందించాలనీ, ధైర్యంగా ఆడాలనీ, నిరంతరం ప్రాక్టీస్ చేయాలని సూచించారు.

కొత్త కార్డులకు మోక్షం లభించేనా..?

- మీసేవా కేంద్రాల్లో దరఖాస్తుల స్వీకరణ
- కులగణన, ప్రజాపాలన అర్జీలపై స్పష్టత కరువు
- రేషన్ కార్డుల కోసం మరోసారి దరఖాస్తు





నవతెలంగాణ-సిటీబ్యూరో

రేషన్ కార్డుల కోసం దరఖాస్తు ప్రక్రియ మరోసారి కొనసాగుతోంది. మీసేవా కేంద్రాల్లో అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఇటీవల నిర్వహించిన ఇంటింటి సర్వేలో 34,719 దరఖాస్తులు రాగా, గత నెలలో నాలుగు పథకాల అమలులో భాగంగా నిర్వహించిన గ్రామ సభల్లో 33,435 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరికి ఎలాంటి రశీదు ఇవ్వకపోగా.. ఆ దరఖాస్తులను ఇప్పటి వరకు ఆన్‌లైన్‌లో పూర్తిగా నమోదు చేయలేదు. ఈ విషయంలో ఎలాంటి స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో ఈ దరఖాస్తుదారులంతా మళ్లీ దరఖాస్తు చేసుకునేందుకు మీసేవా కేంద్రాలకు పరుగులు పెడుతున్నారు.

పేర్ల తొలగింపుపై సందిగ్ధం..

నాలుగేండ్ల తర్వాత ప్రభుత్వం మీసేవా కేంద్రాల ద్వారా దరఖాస్తులకు అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఉన్న కార్డుల్లోనూ మార్పులు, చేర్పులకు వెసులుబాటు కల్పించింది. అయితే 2014 నుంచి కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిలిచిపోవడంతో, ఉమ్మడి కుటుంబాల నుంచి వేరుపడిన వారి పేర్లు అలాగే ఉన్నాయి. కొత్తగా పెళ్లయిన వారు, ఈ కాలంలో జన్మించిన పిల్లల పేర్లను చేర్చలేదు. కేవలం చనిపోయిన వారి పేర్లను మాత్రమే తొలగించారు. 2021 జూన్‌లో అప్పటి ప్రభుత్వం రేషన్ కార్డుల జారీకి దరఖాస్తులను స్వీకరించి, మంజూరు చేయకుండానే అర్ధాంతరంగా నిలిపేయడంతో నాటి నుంచి దరఖాస్తుదారులు నిరీక్షిస్తూ వస్తున్నారు. అయితే ప్రస్తుతం మీ సేవా కేంద్రాల్లో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకుందామంటే, కార్డుల నుంచి పేర్లు తొలగించాల్సి వస్తోంది. దీంతో యూనిట్ల నమోదుకు సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. తహశీల్దార్, డీఎస్ఓల లాగిన్‌లో పెండింగ్‌లో ఉన్న యూనిట్ల నమోదు దరఖాస్తులను కమిషనర్ లాగిన్‌కు చేరవేసే ప్రక్రియను మాత్రమే పూర్తి చేసినట్టు సమాచారం.

2021లో వేల దరఖాస్తులు

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా 2021లో కొత్తకార్డులు, పాత కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు చేర్చడం కోసం పౌర సరఫరాలశాఖకు వేలల్లో దరఖాస్తులు రాగా, కొన్నింటిని మాత్రమే ధ్రువీకరించారు. మిగిలిన దఖాస్తులను వివిధ కారణాలతో తిరస్కరించారు. రెవెన్యూ అధికారులు వాటిని పరిశీలించి డీఎస్ఓ కార్యాలయానికి పంపించారు. ఇక్కడి నుంచి పౌరసరఫరాలశాఖ కమిషనర్‌కు చేర వేశారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు పచ్చజెండా ఊపాల్సి ఉంటుంది. ఇది వరకు కార్డులేని వారు, గతంలో మీ సేవలో నమోదు చేసుకోని వారు మాత్రం మీసేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు చెబుతున్నారు.

క్షేత్రస్థాయి పరిశీలన తర్వాతే...

రేషన్ కార్డుల కోసం ప్రజలు ఒకటికి రెండు సార్లు దరఖాస్తు చేసుకున్నారు. ఎన్నికల కోడ్ అమలులోని లేని జిల్లాల్లో రేషన్ కార్డులు జారీ చేయాలనే స్వయంగా సీఎం చెప్పడంతో క్షేత్రస్థాయి లో దరఖాస్తుదారుల ఆధార్ నంబర్ ఆధారంగా పరిశీలన చేపట్ట నున్నారు. అర్హుల దరఖాస్తులను తహశీల్దార్ లాగిన్‌కు, ఆపై డీఎస్ఓ లాగిన్‌కు చేరవేయనున్నారు. 360 డిగ్రీస్ సాఫ్ట్‌వేర్‌లో వడబోసి లబ్దిదారులను ఎంపిక చేసే ప్రక్రియను చేపట్టాలని నిర్ణయించారు. మౌఖిక ఆదేశాల మేరకు దరఖాస్తుల పరిశీలన బాధ్యతలను రెవెన్యూ పరిశీలకులకు అప్పగించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణ ప్రాంతాల్లో వార్డు అధికారులు, గ్రామాల్లో కార్యదర్శులకు అప్పగించే అవకాశం ఉన్నట్టు సమాచారం.

స్ట్రోమ్ వాటర్ పైప్ లైన్ పనులు పరిశీలన



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కేపీహెచ్‌బీ డివిజన్ కాలనీలోని ఇండస్ విల్లాస్ స్థానికుల ఫిర్యాదు మేరకు.. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, అధికారులతో కలిసి పరిశీలించారు. డివిజన్‌లోని ఇందు విల్లాస్ వద్ద స్ట్రోమ్ వాటర్‌కి సంబంధించి నూతన పైప్ లైన్ నిర్మాణంలోని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మౌలిక సదుపాయాలు విషయమై ఎటువంటి ఇబ్బంది ఉన్న తమను సంప్రదించాలని తెలిపారు. అభివృద్ధికి ఎక్కడా కూడా రాజీ పడకుండా ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తామన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, రాజేష్, అధికారులు డిఈ.శంకర్, ఏఈ.సాయి ప్రసాద్, మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

"నేటి బాలలే రేపటి పౌరులు"

- కార్పొరేటర్ శిరీష బాబురావు



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

"నేటి బాలలే రేపటి పౌరులు" అని స్థానిక కార్పొరేటర్ "పగుడాల శిరీష బాబురావు" అన్నారు. అదే విధంగా పిల్లలందరూ రేపటి భావితరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని ఆంజనేయ నగర్‌లో "సభ్యత ది స్కూల్" ప్రి-ప్రైమరీ అన్యువల్ డే, గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ "శ్రీమతి లక్ష్మి " ఆహ్వానం మేరకు.. ముసాపేట్ ఎస్.ఆర్.సి గార్డెన్స్‌లో నిర్వ హించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ "పగుడాల శిరీష బాబురావు" హాజరయ్యారు. చిన్న పిల్లలు ఎంతో చక్కగా ప్రదర్శించిన ఆట పాటలను తిల కించి వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. చక్కటి విద్యను అందిస్తూ భవిష్యత్తుకు దృఢ పునాదులు వేస్తున్నారన్నారు. చదువుతో పాటు పిల్లలు ఆహ్లాదకరంగా ఉండేందుకు ఆటపాటలతో వారిని ప్రోత్సహిస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. గురువులకు, తల్లిదండ్రులకు, సమాజానికి గొప్ప పేరు తెచ్చే వారీగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపుల్ రాధ, కో ఆర్డినేటర్ శ్వేత, పరుశురాం, టీచర్స్, పేరెంట్స్ పాల్గొన్నారు.

జూడాలు దుందుడుకు చర్యలు మానుకోవాలి



- జగద్గిరిగుట్ట ధన్వంతరి అనుభవ వైద్యుల సంఘు సభ్యులు
- ఎమ్మెల్సీప్రొఫెసర్ కోదండరాం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జూనియర్ డాక్టర్లు ఆర్.ఎం.పి వైద్యులపై దుందుడుకు చర్యలు మానుకోవాలని జగద్గిరిగుట్ట ధన్వంతరి అనుభవ వైద్యుల సంఘ సభ్యులు డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమ రథసారథి, జేఏసీ చైర్మెన్,టీజేఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదం డరాం దిష్టిబొమ్మను జూనియర్ డాక్టర్లు (జూడాలు) తగల బెట్టగా.. వారి దాష్టికానికి వైఖరి అసంబద్ధ నిర్ణయాలకు జగద్గిరిగుట్ట సికింద్రాబాద్‌ల ధన్వంతరి అను భవ వైద్యుల సంఘం నిరసన తెలుపుతూ తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు జగద్గిరిగుట్ట ఆర్ఎంపీ అనుభవ వైద్యుల సంఘ అధ్యక్షులు వంగరి విష్ణు నేతృత్వంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగదిరిగుట్ట చివరి బస్ స్టాప్ తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఆర్ఎంపీ వైద్యుల బృందం కొదండరాం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వారు మాట్లాడుతూ జూడాలు ఇలాంటి అనైతిక చర్యలను మానుకోవాలని హితువు పలికారు. తమ పరిధిలో తాము ప్రాథమిక వైద్యం పేద ప్రజలకు అందిస్తూ జీవనో పాధి పొందుతున్నామన్నారు. మా వ్యవస్థకు మద్దతు తెలుపుతున్న నాయకుల దిష్టిబొమ్మను తగలబెట్టడం హేయమైన చర్య అని అభివర్ణించారు. తాము కూడా మీ తోటి వారిమని గుర్తించాలని సంఘ అధ్యక్షులు వంగరి విష్ణు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శికొమ్ము రాము, కోశాధికారి ఉప్పల రవికుమార్, సంఘ కన్వీనర్ హరికృష్ణ, కో కన్వీనర్ నరేందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు శోభన్ బాబు, మెడికల్ అడ్వైజర్ ఆంజనేయ చారి, వైద్య మిత్రులు పాల్గొన్నారు.

సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు..



నవతెలంగాణ-దుండిగల్

దూలపల్లిలోని సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డేని ఘనంగా నిర్వహించారు. సీనియర్ విద్యార్థులు నూతనంగా కళాశాలలో ప్రవేశించిన జూనియర్ విద్యార్థులకు ఆహ్వానం తెలుపుతూ ఫ్రెషర్స్ డే పార్టీని ఏర్పాటు చేశారు. ఈ వేడుకలలో సీనియర్లు జూనియర్ విద్యార్థులతో సరదాగా ఆట, పాటలతో ఫుట్ ట్యాపింగ్ మ్యూజిక్‌తో చక్కగా ఆహ్లాదకర వాతావరణంలో నిర్వహించారు. జూనియర్లు, సీనియర్లకి శుభాకాంక్షలు తెలుపుతూ డ్యాన్స్‌తో కళాశాల ప్రాంగణం ఫ్రెషర్‌లతో సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ ఎం.లక్ష్మణ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.చంద్రశేఖర్ యాదవ్, ప్రొఫెసర్ గ్రూప్ డైరెక్టర్ డా.పి.సంతోష్ కుమార్ పాత్ర, కళాశాల ఫ్యాకల్టీ విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రయాగ్ రాజ్ మహా కుంభమేళాలో శనివారం తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో కలిసి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించారు. కాగా కూన శ్రీశైలం గౌడ్ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయు రారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రజల సంక్షేమం కోసం పాటుపడేందుకు మరింత శక్తిని ప్రసా దించాలని ఆ దేవుడిని కోరుకున్నారు.
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రాంతా నికి చెందిన కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తమ కుటుంబ సభ్యులతో పుణ్యస్నానం చేశా రు. ప్రయాగ్ రాజ్ మహాకుంభమేళాలో త్రివేణి సంగమంలో శనివారం తమ కుటుంబ సభ్యులతో పుణ్య స్నానం చేస్తూ మహాశివునికి సూర్య నమస్కా రం చేశారు. దేశం, తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని కోరుకున్నారు.

ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కార్యవర్గం



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శనివారం కార్యవర్గ సభ్యులు, స్థానిక బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్, నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కె.విజయ బాబు, ప్రధాన కార్యదర్శి గిరిబాబు, కోశాధికారి జి.దినకర్‌ను షాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ పాస్టర్స్ ఫెలోషిప్ అడ్వైజర్ కమిటీ సభ్యులు ఎన్వి రత్నం, క్రిస్టోఫర్, స్టాన్లీ సంఘం సభ్యులు డానియల్, కె.రాజు, జయప్రసాద్, కిషోర్, జెరమయ్య, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి బీసీ సంక్షేమంపై చర్చలో కార్పొరేటర్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు.. బీసీల సంక్షేమం కోసం టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో, బీసీల సంక్షేమం కోసం చర్చించడానికి.. ప్రజాభవన్‌లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, బీసీ సంఘాల ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరయ్యారు.

కార్ఖానా పోలీస్ స్టేషన్‌లో హెల్త్ క్యాంప్



నవతెలంగాణ-కంటోన్మెంట్

కార్ఖానా పోలీసులు శనివారం ఆస్ట్రా ప్రేమ్ ఆస్పత్రి వారితో కలిసి పోలీస్ స్టేషన్‌లో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. సీఐ రమేష్ కుమార్ అధ్యక్షతన నిర్వహించబడ్డ శిబిరంలో రక్తపోటు, షుగర్, బ్రెస్ట్ క్యాన్సర్, దంతాలు, స్మార్ట్ విజన్ కంటి చికిత్స, ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. పోలీస్ సిబ్బంది పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి

- మేయర్ గద్వాల విజయలక్ష్మి



నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి తెలిపారు. శనివారం బంజారాహిల్స్ డివిజన్ పరిధిలోని భోల నగర్‌లో రూ.25 లక్షల వ్యయంతో సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీసీ ప్రశాంతి, ఈఈ విజయ్ కుమార్ స్థానిక ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

పేదల వైద్య సేవలకు సహకారం : ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఓయూ

నిరుపేదలు నాణ్యమైన వైద్య సేవలను పొందేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. చిలకలగుడాకు చెందిన బాలామణి, మంజుల వైద్య సహాయానికి రూ.3.50 లక్షల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి నిధుల మంజూరు పత్రాలను (ఎల్‌ఓసీ) లను ఎమ్మెల్యే శనివారం సితాఫలమండీలోని తమ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలు అత్యవసర సందర్భాల్లో సితాఫలమండీలోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని పేర్కొన్నారు. వైద్య సేవలకు అధిక ప్రాముఖ్యతను కల్పిస్తున్నాని పేర్కొన్నారు.

హిల్స్ ప్రాంతాల్లోనే ఉంటాం...

ఏండ్ల తరబడి ఇక్కడే ఉంటున్న అధికారులు
ట్రాన్స్‌ఫర్ ఆర్డర్లు వచ్చిన గంటల్లోనే పోస్టింగ్‌లు రద్దు చేసుకొని మరి తిష్ట వేసుకుంటున్నారని విమర్శలు
పోస్టింగ్‌పై ఉన్న శ్రద్ధ అక్రమ నిర్మాణలపై ఎందుకు లేదని ప్రశ్నిస్తున్న స్థానికులు

నవతెలంగాణ-బంజారాహిల్స్

నగరంలోని హిల్స్ ప్రాంతాల్లో ఉంటున్న అధికారులు తీరు విస్మయానికి గురిచేస్తోంది. వారికి ట్రాన్స్‌ఫర్ ఆర్డర్లు వచ్చినా తాము ఆ ప్రాంతాలకు వెళ్లబోమని రాజకీయ పలుకుబడి వినియోగించుకొని పోస్టింగ్‌లు క్యాన్సల్ చేసుకొని మరీ హిల్స్ ప్రాంతాల్లోనే అధికారులు తీష్ట వేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. వీరి తీరు పెద్దలకు అప్పన్న హస్తంగా ఉంటే,పేదలకు మాత్రం శాపంగా మారింది. ఖైరతాబాద్ నియోజకవర్గంలోని హిల్స్ ప్రాంతాల్లో పేదల సమస్యలు నానాటికి పెరిగిపోతున్నాయి.

హిల్స్ ప్రాంతాలు అధికారుల అడ్డా...

హిల్స్ ప్రాంతాల్లో వివిధ అధికారులు ఒక్కసారి వచ్చారంటే ఏండ్ల తరబడి ఇక్కడే ఉంటూ స్థిరనివాసం ఏర్పాటు చేసుకుని రాజకీయ నాయకుల మెప్పు పొంది వారి ఆజ్ఞను తూచా తప్పకుండా పాటిస్తూ వారి ఆశీస్సులతో ట్రాన్స్‌ఫర్ ఆర్డర్లను సైతం బేఖాతరు చేయిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. పేదలకు రావలసిన అనేక సంక్షేమ పథకాల నుంచి మొదలుకొని మౌలిక సదుపాయాల కల్పన వరకు ప్రతిదీ వారి కనుసన్నల్లో జరుగుతుంది. మంచినీటి ట్యాంకర్ నుంచి మొదలుకుంటే మురుగునీటి ఆపే వరకు, భవన నిర్మాణ పర్మిషన్ ఇచ్చే నుంచి మొదలుకొని ఆక్యుపేషన్ సర్టిఫికేట్ అందజేసే వరకు, ఎవరి బంగ్లాను కూల్చాలి.. అక్రమమైన సక్రమంగా అనుమతులు ఇచ్చేవరకు అన్ని వారే అయి పెద్దన్న పాత్ర పోషిస్తూ అధికార ప్రతిపక్ష అనే విషయాన్ని సైతం ప్రజలకు స్పష్టంగా అర్థమయ్యేలా చేస్తూ విధులు నిర్వహిస్తుంటారు. అధికార పార్టీ వారు వస్తే ఆ రోజే



లేదా ఆ మాసంలోనే పనులు పూర్తి అవుతాయి... ప్రతిపక్షం వారు వస్తే నెలల తరబడి తిరిగిన పనులు జరగవు అని కూడా విమర్శలు ఉన్నాయి. ఇది అర్థం చేసుకునే ప్రజలు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. కొందరు బహిరంగంగా విమర్శలు గుప్పిస్తున్నారు. రోడ్డు వెయ్యాలన్నా తీయాలన్నా ఆ అధికారి అనుకుంటే క్షణాల్లో జరిగిపోతుంది. హిల్స్ ప్రాంతాల్లో అధికారులంటే అంత పవర్‌ఫుల్. ప్రజలకు మౌలిక సదుపాయాలు మొదలుకొని వివిధ రకాల ప్రభుత్వ పనులను కొనసాగించే కాంట్రాక్టర్లకు బిల్లులు రావాలన్నా ఆ అధికారుల అండదండలే కావాలి.

ఏ పని కావాలన్నా వారి కనుసైగ చాలు...

నాలాలను కబ్జాలు చేసి నిర్మించినా... కొండలను పిండి చేసి నిర్మించినా.. వర్షాకాలంలో నాలాల్లో సామాగ్రితో పాటు నివాసం కొట్టుకుపోయి లబ్ధి చేకూరాలంటే అధికారి గ్రీన్ సిగ్నల్ రావాలి. అప్పుడే నష్టపరిహారం అందుతుంది. ఇన్ని జరుగుతున్న పాలకులకు తెలియడం లేదా అంటే? అన్నీ తెలుసు వారు చెప్పిందే అధికారులు అమలు చేస్తున్నారనేది ప్రధానంగా ప్రజలు ఆరోపిస్తున్నారు. మార్పు కోసం ప్రజా పాలన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్న ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం గుర్తించి ఇకనైనా మౌలిక సదుపాయాల కల్పన ప్రజలకు అందించేలా సరైన రీతిలో వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు.

అలాగే హిల్స్ ప్రాంతాల అధికారుల తీరుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలంటున్నారు.

పేదలకు సంక్షేమ ఫలాలు అందించే తీరులో లోపాలు

- సీపీఐ(ఎం) నియోజకవర్గ కార్యదర్శి గోపాస్ కిరణ్



ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ముఖ్యంగా జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ప్రజలకు అనేక సంక్షేమ ఫలాలను అందించే తీరులో లోపాలు నానాటికి పెరుగుతున్నాయని సీపీఐ(ఎం) నియోజకవర్గ కార్యదర్శి గోపాస్ కిరణ్ అభిప్రాయాన్ని వ్యక్తపరచారు. నియోజకవర్గంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో స్థానిక ఎమ్మెల్యే కార్పొరేటర్ల మధ్య సఖ్యత లేకపోవడం వల్ల అనేక పనులు పెండింగ్ పడిపోయాయని అన్నారు. వీటి కారణంగా సకాలంలో గుడిసెల్లో, బస్తీల్లో నివాసం ఉండే ప్రజలకు సదుపాయాలు లభించక కార్యాలయాలు చుట్టు తిరుగుతూ కాలాన్నంత వృధా చేసుకుంటున్నారని, వారి ఆకలి కేకలను గుర్తించి కూలీ నాలి చేసుకునే కార్మికులకు అండగా ఉండాలని తెలిపారు. ప్రతిరోజు పనిచేసి బతికే ఆ కార్మికుల పొట్ట గొటొద్దన్నారు. పిల్లల చదువుల కోసం కనీస సదుపాయాలు కల్పించలేక వారిని కూడా కూలీలకు తీసుకువెళ్లి రేషన్ బియ్యంతో జీవించే ఆ అభాగ్యులపై రాజకీయాలు మానుకోలని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన డబుల్ బెడ్రూంలో మొట్టమొదట ఖైరతాబాద్ నియోజకవర్గ అంబేద్కర్ నగర్‌లో ప్రారంభించిన కొన్ని కారణాలవల్ల అవి పూర్తి కాకపోవడం శోచనీయమన్నారు. తదినంతరం ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్లల్లో నియోజకవర్గం పరిధిలో సుమారు వేయి పైచిలుకు డబుల్ బెడ్ రూమ్ లకు అర్హత సాధించిన వారు సిటీ బయట వెళ్లలేక కొందరు అమ్ముకుంటే మరికొందరు తప్పని పరిస్థితిలో వెళ్లిపోయారని వారికి అక్కడ ఉపాధి లేక తిరిగి వలసలు వెళ్లే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి పక్కాగా ఇందిరమ్మ ఇల్లు వారు ఉంటున్న స్థలంలోనే ఇచ్చేలా లేదా ప్రభుత్వ స్థానంలో నిర్మించి ఇచ్చేలా చర్యలు చేపట్టి జీహెచ్ఎంసీ అధికారులు పటిష్టమైన సర్వే చేసి వారందరినీ ఏ లబ్ధి పొందని చిట్టచివరి వ్యక్తులుగా గుర్తించి ప్రభుత్వాలకు వారి జాబితాను సరైన తీరులో అందించి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఖైరతాబాద్ నియోజకవర్గంలో బడా బాబులకు వత్తాసు పలుకుతూ అధికారులు చేస్తున్న కొన్ని పనుల కారణంగా పేదలకు రావలసిన అనేక సంక్షేమ పథకాలకు తూర్పు పడుతు న్నాయని అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ముఖ్యంగా హిల్స్ ప్రాంతా ల్లో నిర్మాణాలు అక్రమ కట్టడాలు అడ్డదిడ్డంగా కొనసాగుతున్నాయని ఫిర్యాదులు వచ్చిన అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఇకనైనా అధికా రులు.. రాజకీయ నాయకుల మెప్పు పొందడానికి పనులు చేయడం మానుకొని, దేశంలోని సివిల్ సర్వెంట్లు చేసే తీరుకు కోర్టులు ఇస్తున్న తీర్పులను పరిగ ణంలోకి తీసుకొని తమ విధులను నిస్వార్థంగా నిర్వహిస్తేనే పేదరికంలో మగ్గు తున్న నిరుపేదలకు లబ్ది చేకూరుతుందన్నారు. అప్పటివరకు వారికి న్యాయం చేయలేమని అధికారులు వారి సీటు కాపాడుకునే పనిలో ఎంత శ్రద్ధ వహిస్తారో పేదలకు న్యాయం చేసే పనిలో కూడా అంతే శ్రద్ధ వహించాలని ఆరోపించారు.

తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి



- హెల్మెట్ ప్రాణం పోకుండా కాపాడుతుంది
- వెస్ట్ జోన్ ట్రాఫిక్ డీసీపీ హెగ్డే

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ద్విచక్ర వాహనం నడిపే వారు, వెనుక కూర్చున్న వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ఉంటే ప్రాణం కాపాడుతుందని, ట్రాఫిక్ వెస్ట్ జోన్ డీసీపీ హెగ్డే, ఏసీపీ హరి ప్రసాద్ వాహనదారులను హెచ్చరించారు. శనివారం రహమత్ నగర్ లైబ్రరీ సెంటర్‌లో బేగంపేటలోని ఎంగ్ ఇండియా ఆర్గనైజర్ వారి ఆధ్వర్యంలో హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారిని గుర్తించి, ఎస్సార్‌నగర్ ట్రాఫిక్ పోలీసుల సహకారంతో వారి వాహనాలను పరిశీలించి, వాహన యజమానులకు సుమారు 150 హెల్మెట్‌లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రహమత్ నగర్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ సీఎస్ రెడ్డి ట్రాఫిక్ అవగాహనలో పాల్గొన్నారు. అనంతరం వెస్ట్ జోన్ డీసీపీ హెగ్డే మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎన్ని అవగాహనా కార్యక్రమాలు నిర్వహించినప్పటికీ వాహనదారులు హెల్మెట్ ధరించట్లేదని, ప్రమాదాలలో హెల్మెట్ లేని వారు మాత్రమే చనిపోతున్నారు. హెల్మెట్ ధరించిన వారు ప్రాణాలు పోకుండా కోలుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా రహ్మత్ నగర్ చౌరస్తాలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను సీఎస్ రెడ్డి కోరారు. పార్కింగ్ సమస్యతో జంక్షన్ ఇరుకుగా, కాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో యంగ్ ఇండియా ఆర్గనైజేషన్ నిర్వాహకులు పూర్ణిమ, సీమ, ఎస్సార్ నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సైదులు, ట్రాఫిక్ ఎస్సైలు నాగరాజు, కాజా మియా, 10 మంది ట్రాఫిక్ కానిస్టేబుల్ సిబ్బంది పాల్గొన్నారు.

సామాజిక వెనుకబాటు ఆధారంగానే దళిత రిజర్వేషన్



నవతెలంగాణ-బంజారాహిల్స్

సామాజిక వెనుకబాటు ఆధారంగానే దళిత రిజర్వేషన్‌లో పరిష్కారం చూపాలని సామాజిక న్యాయ వేదిక ప్రతినిధులు అభిప్రాయాలను వ్యక్తపరిచారు. శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో వేమన, కోలాటి పెద్దిరాజు, డా. పట్టా వెంకటేశ్వర్లు మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వాలు అమలు చేసిన రిజర్వేషన్ల ఎంపిక ప్రక్రియ కారణంగా అల్ప సంఖ్యాకులైన ఎస్సీలోని 87 ఉపకులాలు కనీసం విద్య, ఉద్యోగాలకు దరఖాస్తు చేసే అర్హతను కూడా కోల్పోయారన్నారు. వ్యక్తి లేదా వర్గం వెనుకబాటుతనం ఆధారంగానే రిజర్వేషన్లు అమలు చేసే ఎంపిక పద్ధతి ఉండాలని వారు కోరారు. సమావేశంలో వేదిక ప్రతినిధులు పూలే అంబేద్కర్ పెరియార్, బడుగు బాస్కర్ జోగేష్, భూపతిరావు, కాగిత రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీఆర్‌పీఎస్ డైరీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-బేగంపేట్

తెలంగాణా ఎస్సీ హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీని సనత్‌నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆవిష్కరించారు. శనివారం వెస్ట్ మారేడుపల్లిలోని తన కార్యాలయంలో కమిటీ ప్రతినిధులతో కలిసి డైరీని ఆవిష్కరించారు. అ తర్వాత అయన మాట్లాడుతూ.. మహనీయుల జీవిత చరిత్రలు, వివిధ చట్టాలు, ప్రభుత్వ ఉత్తర్వులు, ప్రభుత్వ ఉన్నతాధికారుల ఫోన్ నెంబర్లు తదితర వివరాలతో ఎంతోమందికి ఉపయోగపడే విధంగా చాలా చక్కగా ఎస్సీఆర్‌పీఎస్-2025లో పొందు పరిచారని ఆయన సంఘం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీఆర్‌పీఎస్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డి. సుదర్శన్ బాబు, నగర ఉపాధ్యక్షులు కుర్మ మహేందర్, సనత్ నగర్ నియోజకవర్గం



అధ్యక్షులు రాపాక అశోక్, సనత్ నగర్ మాదిగ జేఏసీ నాయకులు త్రిషడల్ శ్రీకాంత్, మహిళా విభాగం నగర ప్రధాన కార్యదర్శి గోకెరా కవిత, అమీర్‌పేట్ మండల్ అధ్యక్షులు కోదూరు శ్రీనివాస్, కోదూరు పుష్పలత, దుంపల సందీప్, బి. మధుసూదన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రేమ్ కుమార్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

రోగికి వెన్నుపూస ఉద్దీపన వ్యవస్థ



- ప్రవేశపెట్టిన నిమ్స్ న్యూరోసర్జరీ విభాగం

నవతెలంగాణ-సిటీబ్యూరో

పంజాగుట్ట నిమ్స్‌లో సిబ్బందిగా ఉన్న ఒక రోగికి రెండున్నరేండ్ల కిందట ప్రమాదానికి గురై వెన్నుపూసకు గాయమైంది. ఆ తర్వాత డిపార్ట్‌మెంట్‌లో ఆపరేషన్ చేశారు. న్యూరోసర్జరీ, విరిగిన వెన్నెముకను రాడ్లు, స్క్రూలతో కలిపారు. అయితే రోగి పక్షవాతంతో వీల్‌చైర్‌కే పరిమితమయ్యాడు, ఫిజియోథెరపీతో చికిత్స పొందుతున్నా ఎలాంటి ఉపయోగం కలగలేదు. వెన్నుపూస స్టిమ్యులేటర్ నొప్పిని మెరుగుపరుస్తుందనీ, కండరాల కార్యకలాపాలను మెరుగుపరుస్తుందనీ, చలన శీలత పునరావాసంలో సహాయపడుతుందని భావించి ఈ శస్త్రచికిత్సకు ప్రొఫెసర్ సుచంద భట్టాచార్జీ, డాక్టర్ రాంనాధ రెడ్డి, బందం, ప్రొఫెసర్ శ్రీలత, డాక్టర్ స్వప్న, డాక్టర్ అవినాష్‌తో కూడిన అనస్థీషియా బందం నాయకత్వం వహించి ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ శస్త్రచికిత్సలో వాడిన పరికరం చాలా ఖరీదైనదైనప్పటికీ న్యూరోసర్జరీ విభాగంలో జరుగుతున్న విధానాల జాబితాకు ఇది కొత్త మైలురాయిని తెస్తుంది. వెన్నుపూస ఉద్దీపన ప్రక్రియ క్యాన్సర్ దీర్ఘకాలిక తట్టుకోలేని నొప్పి, విఫలమైన శస్త్రచికిత్సలు, మరెన్నో సూచనలకు గొప్ప నొప్పి నివారణ సామర్థ్యాన్ని కలిగిస్తుంది. రాష్ట్రంలోని ప్రభుత్వాస్పత్రిలో మొదటి సారి ఇలాంటి అరుదైన, క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన వైద్యులను నిమ్స్ సంచాలకులు ప్రొఫెసరి నగరి భీరప్ప, సీనియర్ వైద్యులను అభినందించారు.

ఓయూ రిజిస్ట్రార్ కార్యాలయంలో విద్యార్థుల ధర్నా..



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ 2018 బ్యాచ్‌కు చెందిన పీహెచ్డీ కాలపరిమితిని ఒక ఏడాది పొడిగించాలని పరిశోధక విద్యార్థులు డిమాండ్ చేశారు. శనివారం పరిశోధక విద్యార్థులు యూనివర్సిటీ రిజిస్ట్రార్ కార్యాలయంలో ధర్నాకు బైఠాయించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ.. 2018 ఆగస్టు నుంచి 2019 వరకు రెండు విడతలుగా అడ్మిషన్ పొందిన తాము కరోనా వల్ల రెండేండ్ల సమయాన్ని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. యూజీసీ నిబంధనల మేరకు వృథా అయిన కరోనా కాలాన్ని పొడిగించాలని డిమాండ్ చేశారు. వీసీ వచ్చి తమకు హామీ ఇచ్చే వరకు ధర్నా విరమించేది లేదని స్పష్టం చేశారు. పేద మధ్య తరగతి కుటుంబాల నుండి వచ్చి పీహెచ్డీ పూర్తి చేయడానికి అనేక ఆటంకాలు ఎదుర్కొన్నామని అవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు పరిశోధన విద్యార్థులకు ఎటువంటి ఫెల్లోషిప్స్ ఇవ్వకుండా, పరిశోధన కుంటుపడేవిధంగా, ఉన్నత విద్యవైపు రాకుండా కుట్ర చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ సందర్భంగా విద్యార్థుల విజ్ఞప్తి మేరకు యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్.నరేష్ రెడ్డి, ఓఎస్డీ జితేందర్ నాయక్ పలు సార్లు వీసీతో ఫోన్‌లో మాట్లాడారు. ఈ నెల 28 లోపు వీసీ నాయకత్వంలో స్టాండింగ్ కమిటీ సమావేశాన్ని నిర్వహించి 2018 పరిశోధక విద్యార్థుల గడువును పొడిగించేలా చూస్తామని హామీ ఇవ్వడంతో పరిశోధక విద్యార్థులు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో పరిశోధక విద్యార్థులు కొమ్ము శేఖర్ మాదిగ, జీడి అనీల్ కుమార్, జంగిలి దర్శన్, వలిగొండ నరసింహ, క్రాంతి నాయక్, ఆదివాసీ అరుణ్, మెడి కార్తీక్, క్రాంతిరాజు,పెద్దమ్మ రమేష్, నాగరాజు, తప్పెట్ల ప్రవీణ్, సూర్యం, మేకల రవి, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సబ్మిషన్ గడువు పొడిగించాలి

- ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-ఓయూ

పీహెచ్డీ 2018వ సంవత్సరం విద్యార్థుల సబ్మిషన్ గడువును ఏడాదికాలం పొడిగించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందని రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్. మూర్తి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పీహెచ్డీ రిజిస్ట్రేషన్ ప్రక్రియ 2018 నుంచి 2019 వరకు కొనసాగడం. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగిసిన తరువాత కరోనా రావడంతో రెండేండ్లు కోల్పోయారని, దాన్ని దృష్టిలో పెట్టుకొని కరోనా కాలానికి యూజీసీ రెండేండ్ల గడువు ఇచ్చిందని ఆ పొడిగింపు రూల్స్‌ని అన్ని యూనివర్సిటీలు పాటిస్తున్నాయి, ఓయూలో కూడా పాటించాలి కోరారు. నేషనల్ ఫెలోషిప్, స్టేట్ యూనివర్సిటీలో ఫెలోషిప్‌లు అందకపోవడంతో విద్యార్థులు పరిశోధనను పూర్తిచేయడం ఇబ్బందిగా మారిందని తెలిపారు. దీనితో విద్యార్థులు సరైన టైమ్‌లో చేయలేని పరిస్థితి నెలకొన్నది. పరిశోధనలు చేస్తున్నది మొదటి తరం గ్రామీణ ప్రాంత ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ నిరుపేద విద్యార్థులే, ఈ పరిస్థితుల దృష్ట్యా విద్యార్థులకు ఒక ఏడాది గడువు పెంచాలని కోరారు.

పాదచారుల వంతెనకు కృషి



- డా.కోట నీలిమ

నవతెలంగాణ-బేగంపేట్

ఐక్యత, సాంస్కృతిక గౌరవాన్ని ప్రతిబింబించే హృదయపూర్వక చర్యగా, సనత్‌నగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి డా. కోట నీలిమ పారడైస్ ఫ్లైఓవర్ సమీపంలోని ప్రముఖ శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ జేఏసీ అర్చక అధ్యక్షులు బద్రినాథ్ నీలిమకు సంప్రదాయ స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. తెలంగాణ ప్రజల ఆరోగ్యం, ఐశ్వర్యం, సమృద్ధి కోసం ప్రార్థించినట్టు, ప్రజాసమస్యలపై దృష్టిసారించి వాటి పరిష్కారానికై కృషిచేయడమే తన ధ్యేయమని ఆమె మీడియాతో అన్నారు. నగర ప్రధాన ప్రాంతంలో ఆలయం ఉన్నందున, నిరంతర ట్రాఫిక్ సమస్యలతో భక్తులు రహదారి దాటేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, వాటిని నివారించేందుకు పాదచారుల వంతెన నిర్మాణాన్ని చేపట్టాలని బద్రినాథ్ నీలిమను కోరారు. ఈ అంశాన్ని సంబంధిత అధికారులకు చేరవేసి, పాదచారుల వంతెనకై కృషిచేస్తానని ఆమె తెలిపారు.

కుబేర సినిమా టైటిల్‌పై వివాదం



- నవతెలంగాణ-బంజారాహిల్స్

కుబేర సినిమా టైటిల్‌పై వివాదం మొదలైంది. ఆ టైటిల్ తమదేనంటూ త్రిశక్తి ఎంటర్‌ప్రైజెస్ నిర్మాత నరేందర్ తెలిపారు. శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో న్యాయవాది రాజేష్, కో ప్రొడ్యూసర్లు రజనీకాంత్, మల్లేష్‌లతో కలిసి మాట్లాడారు. అన్ని అనుమతులు పొందిన కుబేర టైటిల్‌ను కాపీ చేసి ఇప్పుడు కుబేర టైటిల్‌కు ముందు శేఖర్ కమ్ముల అని పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఇది తమకు తీవ్రంగా నష్టం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయమై తాము ఫిలిం ఛాంబర్‌లో ఫిర్యాదు చేసిన ప్రయోజనం లేకపోగా తిరిగి తమనే బెదిరిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. తాము చట్ట ప్రకారం కుబేర టైటిల్ విషయంలో కోర్టును ఆశ్రయించామని చెప్పారు. తమ కుబేర టైటిల్‌ని కాపీ చేసిన ప్రొడ్యూసర్లు, డైరెక్టర్లు స్పందించాలని డిమాండ్ చేశారు. మూవీ టీం టైటిల్‌ని మార్చాలి.. టైటిల్‌ను వాడితే వాటాను చెల్లించాలని, చట్ట ప్రకారం నష్ట పరిహారాన్ని చెల్లించి కుబేర టైటిల్ ఫాంటును వాడుకోవాలని డిమాండ్ చేశారు. స్పందించకపోతే న్యాయపోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు.

యశోద హాస్పిటల్స్‌లో అంతర్జాతీయ సదస్సు



నవతెలంగాణ-బేగంపేట్

బ్లడ్ క్యాన్సర్ నిర్ధారణ, చికిత్స, పేషెంట్ కేర్‌లో వచ్చిన తాజా పురోగతులపై చర్చించడానికి యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీలో 200 మందికిపైగా జాతీయ, 10 మందికిపైగా అంతర్జాతీయ ఆంకాలజీ, హెమటో-ఆంకాలజీ వైద్య నిపుణులతో 'డెక్కన్ హెమటోలింక్ 2.0' రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ రెండు రోజుల సదస్సులో భాగంగా మొదటి రోజు ముఖ్య అతిధిగా, యశోద గ్రూప్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్. జి. యస్. రావు సదస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా యశోద గ్రూప్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ.. బ్లడ్ క్యాన్సర్‌తో పోరాడడం అంటే కేవలం వైద్య చికిత్సకు సంబంధించినది మాత్రమే కాదని, దీనికి మానసిక బలం, ఆర్థిక మద్దతు, సమాజ అవగాహన కూడా అవసరం అన్నారు. భారతదేశంలో బ్లడ్ క్యాన్సర్ల భారం భారతదేశంలో ఏటా దాదాపు 1.3 మిలియన్ల కొత్త క్యాన్సర్ కేసులు నమోదవుతున్నాయని, అందులో రక్త క్యాన్సర్లు గణనీయమైన నిష్పత్తిలో ఉంటున్నాయని తెలిపారు. లుకేమియా, లింఫోమా అండ్ మైలోమాతో సహా బ్లడ్ క్యాన్సర్‌లు భారతదేశంలో పెరుగుతూనే ఉన్నాయి, క్యాన్సర్ ఇటు రోగులకు, అటు వైద్య నిపుణులకు ఒకే విధంగా ముఖ్యమైన సవాళ్లను విసురుతున్నాయి. అయినప్పటికీ, క్యాన్సర్ చికిత్సలో ఇప్పుడు అందుబాటులోకి వచ్చిన పురోగతులు ఎముక మజ్జ మార్పిడి నుండి సీఎఆర్‌టీ సెల్ థెరపీ వంటి అత్యాధునిక ఇమ్యునోథెరపీల వరకు క్యాన్సర్ చికిత్సలో వచ్చిన విప్లవాత్మక మార్పులు క్యాన్సర్ రోగులకు కొత్త ఆశలను అందిస్తున్నాయని ఆయన తెలియజేసారు. యశోద హాస్పిటల్స్ సీనియర్ హెమటాలజిస్ట్, డా. గణేష్ జైషేత్వర్ మాట్లాడుతూ.. యశోద హాస్పిటల్స్ గత 12 ఏండ్లుగా 500కి పైగా విజయవంతమైన ఎముక మజ్జ మార్పిడిని, వేలాది మంది రక్త క్యాన్సర్ రోగులకు చికిత్సను అందించి వారికి కొత్త జీవితాన్ని అందించినట్టు సగర్వంగా ప్రకటించారు. లుకేమియా, లింఫోమా, మైలోమా, తలసేమియా, ఇమ్యునో డిఫిషియెన్సీ డిజార్డర్స్, జెనెటిక్ వ్యాధులు, అప్లాస్టిక్ అనీమియా కోసం బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ బీఎంటీ ఒక క్లిష్టమైన చికిత్స అని పేర్కొన్నారు.

రిపబ్లిక్ ఆఫ్ కజకిస్తాన్ కాన్సుల్ జనరల్ పదవీ కాలం పొడిగింపు



నవతెలంగాణ-బంజారా హిల్స్

కజకిస్తాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ హైదరాబాద్‌లోని రిపబ్లిక్ ఆఫ్ కజకిస్తాన్ కాన్సుల్ జనరల్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ పదవీ కాలాన్ని ఐదేండ్లు పొడిగించిందనీ దీంతో 2030 వరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో కజకిస్తాన్ దేశానికి ప్రాతినిధ్యం వహిస్తారు. ఈ పొడిగింపు భారత్ - కజకిస్తాన్ సంబంధాల బలోపేతంలో ఆయన చేసిన విశేష కృషికి గుర్తింపుగా వచ్చింది. వాణిజ్యం, పెట్టుబడులు, విద్య, పర్యాటకం, సాంస్కృతిక మార్పిడి తదితర రంగాల్లో ఆయన రెండు దేశాల మధ్య పరస్పర సహకారం, ఆర్థిక అభివృద్ధికి దోహదపడ్డారు. తనపై ఉంచిన నమ్మకానికి కజకిస్తాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖకు, భారత్‌లోని కజకిస్తాన్ రాయబారి నుర్లాన్ జల్గస్బాయేవ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

స్వచ్ఛందంగా సేవలందించడమే లక్ష్యం



● సదానందం...

నవతెలంగాణ-బంజారాహిల్స్

స్వచ్ఛందంగా సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తనని తెలంగాణ రాష్ట్ర లవ కుశ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన ఏ, సదానందం అన్నారు. శనివారం సోమాజిగూడా ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో లవ కుశ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ వ్యవస్థాపకులు చంద్ర శేఖర్ చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర నుంచి అధ్యక్షులుగా విజయ శ్రీ, అధ్యక్ష ప్రధాన కార్యదర్శిగా అనవేన సదానందంలను నియమిస్తూ నియమాక పత్రాలను అందజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మండల ప్రసాద్ రావుకు ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు ప్రకటించారు.



హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు రాంరెడ్డి నగర్‌లో శనివారం నల్లపోచమ్మ దేవాలయం మొదటి వార్షికోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అందరిని చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీసభ్యులు, స్థానికులు, ప్రజలు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు. నవతెలంగాణ-ఓయూ

చిన్ననాటి జ్ఞపకాలను గుర్తు చేశాయి

● ఇన్‌స్పెక్టర్ నర్సింగరావు

నవతెలంగాణ-బేగంపేట్

భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ తన చిన్ననాటి జ్ఞపకాలను గుర్తు చేశాయని రాంగోపాల్‌పేట్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ నర్సింగరావు అన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకుల జయంతి సందర్భంగా థింకింగ్‌డే (ఆలోచనా దినోత్సవాన్ని) జరుపుకుంటారు. అందులో భాగంగా శనివారం సికింద్రాబాద్ సర్దార్ పటేల్ రోడ్డులోని భారత్ స్కౌట్స్ ఆండ్ గైడ్స్ సికింద్రాబాద్ జిల్లా కార్యలయంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై బెడెన్ పొవెల్, లేడి బెడెన్ పొవెల్ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణలో చిన్ననాటి నుండి క్రమశిక్షణను అలవరచడం ఏంతో అభినందనీయమని, చిన్ననాటి నుండి క్రమశిక్షణతో ఉంటే భవిష్యత్తులో పెద్దవారైన తరువాత మంచిగా ఉంటూ పోలీసులకు పని తక్కువ చేసిన వారవుతారని, ఇలాంటి వాటిలో తమ పిల్లలను చేర్చి వారిని మరింత మంచి పౌరులుగా మారే విదంగా తల్లిదండ్రులు చూడాలని ఆకాంక్షించారు. అంతకు ముందు జిల్లా అధ్యక్షులు మాధవరావు మాట్లాడుతూ.. స్కౌట్ వ్యవస్థాపకులు చూపిన మార్గంలో, స్కౌట్ మాస్టర్లు, గైడ్ క్యాప్టెన్లు, తల్లిదండ్రుల దిశా నిర్దేశంలో పయనించి స్కౌట్స్, గైడ్స్ భవిష్యత్తులో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరంస్కౌట్స్ గైడ్స్ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఉదయం నుంచి విద్యార్థులకు నిర్వహించిన వివిధ రకాల పోటీలలో విజేతలకు, ఇటీవల



తమిళనాడు తిరిచిరాపల్లిలో నిర్వహించిన డైమండ్ జూబ్లి జాంబోరీలో జిల్లా నుంచి పాల్గొని తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించిన స్కౌట్స్, గైడ్స్, రోవర్స్, రేంజర్లను అభినందిస్తూ ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమలో ఏఎస్సై సాంబ నాయక్, డాక్టర్ గీతా, దక్షిణ మధ్య రైల్వే పీఆర్‌ఓ రాజేష్, జిల్లా ఛీఫ్ కమీషనర్ కేవి దేవ్ థత్, జిల్లా కార్యదర్శి రమేష్ చందర్, కోశాధికారి రాజశేఖర్ రేడ్డి ఉపాధ్యక్షులు మనోజ్కుమార్, ట్రైనింగ్ కమీషనర్ విజయ భాస్కర్, ఆర్గనైజింగ్ కమీషనర్లు గౌరీనాథ్ సంగీతా పాం డే. కమీషనర్లు డాక్టర్ ఎంహెచ్ భతేనా. రాజేశ్వరి, విష్ణు ప్రసాద్. పలువురు స్కౌట్ మాస్టర్లు, గైడ్ క్యాప్టెన్లు, స్కౌట్స్, గైడ్స్, రోవర్స్, రేంజర్స్ పాల్గొన్నారు.

దవాఖానా నిర్మాణం వెంటనే చేపట్టాలి

● ఆవాజ్ జిల్లా కార్యదర్శి అబ్దుల్ సత్తార్

నవతెలంగాణ-ధూల్‌పేట్



పాతబస్తీ దూద్ బౌలిలోని పాలెం దవాఖానా నిర్మాణం పనులు వెంటనే చేపట్టాలని ఆవాజ్ జిల్లా కమిటీ కార్యదర్శి అబ్దుల్ సత్తార్ డిమాండ్ చేశారు. ఆవాజ్ చార్మినార్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో జోన్ నాయకులు దూద్ బౌలి ప్రాంతంలో పాలెం దవాఖానాను సందర్శించారు. అక్కడ పరిస్థితిని, స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇక్కడ గతంలో నిజాం కాలం నాటి పాలెం దవాఖాన ప్రజలకు అందుబాటులో ఉండేదన్నారు. స్థానిక.ప్రజలకు అందుబాటులో వైద్య చికిత్సలు అందించేదన్నారు. ఆ దవాఖాన శిథిలావస్థకు చేరడంతో కూల్చి, కొత్త భావన నిర్మాణం పనులు ప్రారంభించారని పేర్కొన్నారు. ఆ పనులు ప్రారంభమై అరు నెలలు గడిచిన నేటికీ పునాదులు వేయలేదన్నారు. దీంతో స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఆ పనులు ప్రారంభమై పూర్తి కావడానికి ఎన్నెళ్ళ సమయం పడుతుందో తెలియడం లేదని స్థానికులు వాపోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజల వైద్య అవసరాల్ని గుర్తించి తక్షణమే ఈ దవాఖాన నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అవాజ్ నాయకులు గులాం నసీర్. ఆమీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల పెండింగ్ బిల్లులు క్లియర్ చేయాలి


● తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం

నవతెలంగాణ-ఓయూ



ఉద్యోగుల పెండింగ్ బిల్లులు క్లియరెన్స్, 4 డీఏలు వెంటనే ప్రకటించాలని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘ నేతలు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఓయూలో ఈసీఈ ఆడిటోరియంలో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. సత్యనారాయణ సమావేశాన్ని ప్రారంభించగా ఈ సమావేశంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘ కార్యవర్గం, తెలంగాణ 33 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, హైదరాబాద్ సిటీ అధ్యక్ష కార్యదర్శులతో పాటు తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం 106 శాఖల ఫోరమ్స్ అధ్యక్ష కార్యదర్శులు మహిళా విభాగం కార్యవర్గం పాల్గొన్నారు. పలు ముఖ్యమైన విషయాలపై విస్తృతమైన చర్చ అనంతరం పలు తీర్మానాలను సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించారు. ఆర్థిక శాఖ (ఈ-కుబేర్)లో పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులను వెంటనే చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు 4 డీఏలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం, ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ సమాన నిష్పత్తిలో చేసి ఉద్యోగుల ఆరోగ్య పథకం ఇహెచ్ఎస్‌ను వెంటనే అమలు చేయాలన్నారు. ట్రస్ట్‌లో ఉద్యోగులకు సమాన భాగస్వామ్యం ఉండాలని, రాష్ట్రంలో కాంట్రిబ్యూషన్ పెన్షన్ రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్ పునరుద్ధరణ చేయాలని తీర్మానం చేశారు. ఉద్యోగ సంఘాలకు రికగ్నైజేషన్ పునరుద్ధరించి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌ను, ఆఫీసర్స్ కమిటీని ఏర్పాటు చేసి, రికగ్నైజ్ సంఘాలకు ఆన్ డ్యూటీ ఫెసిలిటీని రెగ్యులర్ బేసిస్‌లో పునరుద్ధరించాలని కోరారు. డీపీసీని సెప్టెంబర్ మాసంలోనే అన్ని శాఖలలో నిర్వహించి ఉద్యోగులకు వెంటనే పదోన్నతి కల్పించాలని సూచించారు. పీఆర్సీ రిపోర్ట్‌ను వెంటనే తెప్పించుకొని ఉద్యోగులకు తెలంగాణ రెండవ పీఆర్‌సీని వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న అద్దె వాహనాల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, అద్దె వాహనాలకు ప్రస్తుతం చెల్లిస్తున్న రూ.34 వేలను 2012లో నిర్ధారించిన విధంగా ఇప్పటికి చెల్లిస్తున్నారు. పెరిగిన డీజిల్ ధరలకు అనుగుణంగా కనీసం రూ.50 వేలకు పెంచాలని కోరారు. పైన పేర్కొన్న తీర్మానాలను కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించనైనది. ఈ సమావేశంలో తీర్మానాల వినతి పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మంత్రివర్గ ఉప సంఘానికి త్రిసభ్య కమిటీకి కలిసి అంద చేశారు. ఈ కార్యవర్గ సమావేశంలో అసోసియేట్ అధ్యక్షులు బి.శ్యామ్, కోశాధికారి ఎం. ఉపేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఏ.జగన్మోహన్ రావు, బి. సహదేవ్, ఎం. రామకృష్ణ గౌడ్, ఎస్.నరహరి రావు, ప్రొ.మల్లేశం, మహిళా ప్రతినిధి దీపారెడ్డి సెక్రెటరీస్ ఏ.పరమేశ్వర్ రెడ్డి, శిరీష, కె. శ్రీనివాస్ రెడ్డి, డా.టి.హరికృష్ణ, పి శ్రీధర్, సుజాత, ఆర్గనైజింగ్ సెక్రెటరీస్ కె. కిరణ్ కుమార్, వి. సురేశ్, పబ్లిసిటీ సెక్రెటరీస్ అస్నాల శ్రీనివాస్, సంతోష్ కుమార్, ఆఫీస్ సెక్రెటరీస్ శ్రీనివాస్ మూర్తి, ప్రసాద్, కిరణ్మయి, కల్చరల్ సెక్రెటరీస్ కోటాజీ, రాజేష్ కుమార్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ సెక్రెటరీస్ బట్టు గోపి, గంప శ్రీనివాస్, కార్యనిర్వాహక సభ్యులు పి.యాదగిరి, పూనమ్, నవీన్ జ్యోతి, మోహియుద్దీన్, బక్క శ్రీనివాస్, రఘురాం టి. లక్ష్మణ్ గౌడ్, 33 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు డిపార్ట్‌మెంట్స్ ఫోరమ్స్ అధ్యక్ష కార్యదర్శులు, మహిళా విభాగాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఓయూలో పరిశోధన నైపుణ్యాలపై ఉచిత శిక్షణ ముగింపు



నవతెలంగాణ-ఓయూ

హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్ (హెచ్‌సీడీసీ) ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 14 నుంచి 21 వరకు ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిశోధన నైపుణ్యాలు (ఓయూఆర్ఎస్) పరిశోధనా పద్ధతులపై ఉచిత ఏడు రోజుల శిక్షణా కార్యక్రమం" ముగిసింది. సీఎఫ్ఆర్‌డీ భవనంలోని హెచ్‌సీడీసీ కార్యాలయంలోని ఈ-క్లాస్‌రూమ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో డీన్, వాణిజ్య విభాగం డీన్ ప్రొ. కృష్ణ చైతన్య, ఓయూ ప్రధాన అతిథిగా హాజరయ్యారు. డా. ఆర్. రోహిణి, అసిస్టెంట్ ప్రొఫెసర్, కెమిస్ట్రీ, విద్యా జ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రోహిణి వక్తగా పాల్గొన్నారు. ఓయూ హెచ్‌సీడీసీ డైరెక్టర్ ప్రొ. సి.వి. రంజని, కోఆర్డినేటర్ డా. పి. మురళీధర్ రెడ్డి, పరిశోధకులు, పాఠశాలలు, అనుబంధ కళాశాలల అధ్యాపకులు హాజరయ్యారు. ఈ వర్క్‌షాప్ పరిశోధకులను నైపుణ్యాలతో సమృద్ధిగా తీర్చిదిద్దడం, వారి పరిశోధనను సక్రమంగా నిర్వహించేందుకు అవసరమైన సామర్థ్యాలను అందించడం, వారి పరిశోధనలను నాణ్యత గల ప్రసిద్ధి సాధించగలిగే రీతిలో వ్యాసాలు, పత్రాలు, పుస్తక రూపంలో ప్రచురించేందుకు ప్రోత్సహించడం వర్క్ షాప్ ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. ఏడు రోజుల పాటు జరిగిన ఈ శిక్షణలో పరిశోధనకు పరిచయం, పరిశోధన, ప్రతిపాదనలు, థీసిస్ రచన, సాహిత్య సమీక్ష నైపుణ్యాలు, వన్ నేషన్-వన్ సబ్‌స్క్రిప్షన్ (ఈ-వనరులు), గణాంక విశ్లేషణ పద్ధతులు, రీసెర్చ్ ఐడి సృష్టి , సైటేషన్ సూచిక ప్రాముఖ్యత, పరిశోధనలో ఏఐ పరికరాల ఉపయోగం, మౌలికత, వ్యాసాలలో నైతిక ప్రమాణాలు, యూజీసీ కేర్, స్కోపస్ జర్నల్స్ గుర్తింపు, పరిశోధన ప్రచురణా వేదికల అవలోకనం వంటి అంశాలపై నిపుణులు ప్రసంగించారు. ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ప్రొ. కె. కృష్ణ చైతన్య పరిశోధన వ్యాస రచనలో నైతిక ప్రమాణాల ప్రాముఖ్యతను వివరించారు. పరిశోధనలో తప్పులు చేయకూడదని, ముఖ్యంగా మౌలికత ఉల్లంఘన (ప్లాగియారిజం) లాంటి సమస్యలు విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తాయని చెప్పారు. సైబర్ ప్లాగియారిజం సహా వివిధ రకాల మౌలికత ఉల్లంఘనపై వివరించారు. ప్రొ. సి.వి. రంజని, డైరెక్టర్, డా. పి.మురళీధర్ రెడ్డి, కోఆర్డినేటర్, హెచ్‌సీడీసీ ఓయూ ఈ శిక్షణలో ఆసక్తితో పాల్గొన్న పరిశోధకులకు అభినందనలు తెలిపారు. ఈ శిక్షణ ద్వారా వారు తమ పరిశోధనలను సమర్థంగా పూర్తిచేసేందుకు, సరైన దిశలో ముందుకు సాగేందుకు వీలుగా ఉపయోగించుకోవాలని సూచించారు. పరిశోధకులు ఈ కార్యక్రమంపై ప్రోత్సాహకరమైన అభిప్రాయాలను వెల్లడించారు. అనంతరం సర్టిఫికేట్లు పంపిణీ చేసి, ధన్యవాదాలతో కార్యక్రమాన్ని ముగించారు.

IN THE COURT OF THE HON'BLE CHAIRMAN MACT CUM IX ADDL CHIEF JUDGE CITY CIVIL COURT AT: HYDERABAD
MVOP. NO.1248 OF 2023

Between:
Nagu Srinivas ...Petitioner
And
K.Santhosh Kumar and Others. ....Respondents

To,
1. K.Santhosh Kumar,S/o.Laxman kaparthi ,Occ:Business ,Oner Of Car Bearing No.AP 09 CQ 7617, R/o.H.No.7-1-304/2/32,Ne Balaya Nagar,B.K.Guda,S,R Nagar Hyderabad.

Please take Notice that the above named Petitioner filed above O P against you and other for Compensation Praying that the Hon'ble court for grant of compensation in favor of the petitioner. The Hon'ble Court posted the above case on 24-2-2025 .at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)
M/s.P.CHANDRA MOULI
SMT. ARUNDATHI
ADVOCATES,
H.NO. 8-1-58/5, BANGARU ENCLAVE, JYOTHINAGAR, KARMANGHAT, HYDERABAD

IN THE COURT OF THE HONBLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT, AT: RAJENDRA NAGAR
O.S. No. 78 OF 2025

Between:-
1.Anusha Umesh
2.Sukesh Umesh
3.Sarvesh Umesh ...Plaintiffs
AND
The Tahsildar, Rajendra nagar Mandal, R.R. Dist. & Another ...Defendants

To,
All Concerned ...Defendant No.2

Please take notice that, the above named Plaintiffs have filed the above suit for declaration to declare the plaintiffs are the only Legal heirs and successors of Late Umesh Sadasivam, S/o U Sadasivam, was died on 01-12-2024. The above suit is posted on 18.03.2025. if any person or persons having any objection/ interest in respect of the claims made by the plaintiffs may appear before the said Hon'ble Court at 10.30 A.M. by person or through an advocate, failing which the matter will be decided on merits.

// BY ORDER OF THE HON'BLE COURT//
A.PURNA CHANDER REDDY
E.SRIPAL REDDY
ADVOCATE
FLAT NO.202, 2 ND FLOOR PDR COMPLEX UPPERPALLY, RAJENDRANAGAR, RANGA REDDY, HYDERABAD-48. Cell No.7207128507.
(Counsel for the Plaintiffs)

మహారాజశ్రీ అద్దంకి పట్టణ బాపట్ల జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 180/2012

Between:
యనమల నాగేశ్వరరావు (Died) - ....వాది
Vs
యనమల వెంకయ్య (Died)
L.R.S యనమల గోవిందయ్య వగైరాలు .... ప్రతివాద్లు

To,
R10 గుంజి శ్రీలత W/o శ్రీనివాసరావు D/o లేట్ యనమల నాగేశ్వరరావు
అంకమ్మ తల్లి గుడి వెనుక రామచంద్రాపురం బి.హెచ్.ఇ.యల్ హైదరాబాద్-తెలంగాణా రాష్ట్రం.
(10 రెస్పాండెంటు)

పై నెంబరు దావాను వాది దావా పరిహారములు పొందు నిమిత్తం దాఖలు చేసి యున్నారు. సదరు దావాలో వాదిగా చూపబడిన యనమల నాగేశ్వరరావు దావా పెండింగులో వుండగ చని పోయినందున అతనిని కుమార్తె వారసురాలగు మిమ్ములను మిగత వారసులతో పాటు I.A.No. 501/2020 నంబరు or, 22 R3. C.P.C ప్రకారం చనిపోయిన వాదికి వారసురాలిగా చేర్చమని దాఖలు చేసిన ఈ నంబరు పిటిషనులో 10వ రెస్పాండెంటుగా చూపబడిన మీరు, అటులనే , I.A.No. 501/2020 నంబరు order 22 Rule 9 C.P.C ప్రకారం చనిపోయిన వాదికి వారసులను ఈ దావాలో పార్టీలుగా చేర్చుటకు జరిగిన కాలయాపనకు సంబంధించి ఎబేట్ మెంట్ ఆర్డరను సెట్ - అసైడ్ చేయునిటకోరుచూ వాది తరుపున దాఖలు చేసిన పిటిషనులోను 10 వ రెస్పాండెంటుగా చూపబడిన నెంబరు I.A.No. 499/2020 నంబరు సెక్షన్ 5లిమిటేషన్ ప్రకారం ఎబేట్ మెంట్ ఆర్డర్‌ను సెట్- ఎసైడ్ చేయమని కోరుచు దాఖలు చేయవలసిన పిటీషనులో జరిగిన ఆలస్యంను మన్నించమని కోరుచూ వాది తరుపున దాఖలు చేసిన ఈనంబరు పిటీషనులో 10వ రెస్పాండెంటుగా చూపబడిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ తీసుకొనక కాల యాపనచేయుచున్నందున ఈ పత్రిక ప్రకటనద్వారా నోటీసులు మీకు జారి చేయ వలసినదిగా శ్రీ కోర్టువారు. ఉత్తర్వులు ఇచ్చి ఉన్నారు. ఇందు నిమిత్తమైమీకు ఏమైనా అభ్యంతరములు ఉన్నా మెదల 27-02 2025 వతేది ఉదయం 10.30 ని.లకు వాయిదావేసి యున్నందున పై కోర్టు వారి మెదుట స్వయముగాగానీ, వకీల్ ద్వారాగానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుప వలెను. లేని యెడల మీ పరోక్ష మందు విచారించి తీర్మానించ బడునని ఇందు మూలంగా మీకు తెలియజేయడమైనది.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

అద్దంకి ఇట్లు
21-2-2025 పంచాగ్నుల రమేష్
అడ్వకేటు/అద్దంకి
బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం
సెల్ నెంబర్: 9948788290

IN THE COURT OF THE HONBLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT, AT: RAJENDRA NAGAR
O.S.No.78 OF 2025

Between:-
1.Anusha Umesh
2.Sukesh Umesh
3.Sarvesh Umesh ...Plaintiffs
AND
The Tahsildar, Rajendra nagar Mandal, R.R. Dist. & Another ...Defendants

To,
All Concerned ...Defendant No.2

Please take notice that, the above named Plaintiffs have filed the above suit for declaration to declare the plaintiffs are the only Legal heirs and successors of Late Umesh Sadasivam, S/o U Sadasivam, was died on 01-12-2024. The above suit is posted on 18.03.2025. if any person or persons having any objection/ interest in respect of the claims made by the plaintiffs may appear before the said Hon'ble Court at 10.30 A.M. by person or through an advocate, failing which the matter will be decided on merits.

// BY ORDER OF THE HON'BLE COURT//
A.PURNA CHAMDER REDDY
E.SRIPAL REDDY
ADVOCATE
FLAT NO.202, 2 ND FLOOR PDR COMPLEX UPPERPALLY, RAJENDRANAGAR, RANGA REDDY, HYDERABAD-48. Cell No.7207128507.
(Counsel for the Plaintiffs)

IN THE COURT OF HON`BLE V ADDL. JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT : AT L.B.NAGAR
E.P.No. 3 OF 2023
IN
O.S.No.1569 OF 2021

BETWEEN:-
Smt.S. Annapurna, ...Decree-Holder/Plaintiff
AND
1.M/s A.R. Fashions,
Rep. by its Partner,
Sri.K. Ramesh,
2. Sri.K. Ramesh, ...Judgment-Debtors/Defendants

PROCLAMATION OF PUBLIC AUCTION

That in the above E.P., Movable items i.e. like Clothes, Office Tables, Chairs, etc. as per the Inventory annexed to this Publication belonging to the Judgment-Debtor are to be public auction to be held on 28.02.2025 between 11.00 A.M. to 12 Noon at the E.P. Scheduled Premises i.e. Mulgi/Shop under the name and style ofM/s A.R. Fashions, consisting of one Big Room situated in House bearing No.17-2 (New No: 13-17-2), Sri Krishna Nagar, Near Sai Baba Temple, Dilsukhnagar, Saroornagar Revenue Mandal & G.H.M.C., L.B.Nagar Circle, R.R. District, Hyderabad,through Court Bailiff. Any Interested Parties are to be participated in the Public Auction by depositing the Total auction amount to the Credit of the above E.P. No. 3 of 2023 immediately. Minimum bidding amount is Rs.5000/-. If any Objections with regard to Public auction may approach the Hon`ble Court on or before 28.02.2025.

Movables items in Public auction as follows:-

1. Iron shelf/ grills total 10 size 8.5 feet (big)/ 1.5 feet
2. Iron shells/ grills small 2 size 6 feet / 1.5 feet
3. One cushion wheelchair
4. One plastic statue of male
5. Glass shelves (loose glasses) small size 2.5 feet/ 1.5 feet total 36
6. Glass shelves (small) total 10 size 1.5 feet
7. Glass self (loose) Big 12 size 5 feet/ 1.5 feet
8. Peppy jeans (London) drawers empty box 2
9. Empty drawers box 3
10.V. Star drawer box empty 4
11.Macho banyan box empty 3
12.Auto style brief drawer Mt one
13.V. Star bunions empty box 3
14.V.Star banians 6 pieces 85 size
15.Pepe Jeans empty Box -1
16.Pepe Jeans empty Box Median size-9
17.Two iron counters size 4ft. /2feet empty box Dixcy scott-2 (Size: 4feet/2feet)
18.Empty Box Dixcy Scott-2
19.Empty Box (Dollar) -1
20.Wooden Counter-1 (Size 3.5 Feet/1.5 feet)
21.Plastic Tables (broken) sitting - 4
22.Plastic Chair (broken) sitting -1
23.Mud water Pot with stand-1
24.Two empty Glasses (steel)-2
25.Steel Plate-1
26.One Mirror (Size: 5.3 feet/2.3 feet) -1
27.Invertor Battery Gowel Hipower-1 GBIT-2000.
28.Genex Drawer 100 Cent mtrs. - 7 pieces
29.V.StarDrawyer XL- 4 Pieces
30.V.StarDrawyer L-Size-2 pieces
31.Macho Drawer (Sixe-95) - 5 pieces
32.Venus Drawer (size-95) - 8 pieces
33.V. Star Drawer (M-Size) - 5 pieces
34.ONN premier Wear - 4 pieces
35.OTTO Under-wear (size 100 CM - 5 pieces (size 105 CM - 6 pieces
36.CRITO underwear size 100 CM - 10 Pieces
37.Dixcy Scott underear (90 CM) - 4 Pieces
38.Macho underwear (size 100 CM) - 3 Pieces
39.Lux Gozi (size 95 CM) - 2 Pieces
40.TLM Cooltex banian (size-85) - 5 pieces
41.Rupa Jon Banians (size - 85) - 4 pieces
42.Essa Cool banian (size 95 CM)- 5 Pieces
43.Villian Banian (size -100) - 6 pieces
44.Pacer banian (size 100) - 2 pieces
45.Dollar Banians (size -100) - 6 pieces
46.Macho Banian (size-90) - 10 pieces
47.One Glass Mirror -1 (Size 5 feet/1.5 feet)
48.Rain Jakets (size -100) - 2
49.Winter Jackets -4 (Monstar company)
50.Black Lungees- 58 With border in colours Blue, green, white.
51.Winter Jackets - 4+1+2 (Virgin Company)
52.Groce club shirts (size-38) - 2
53.Grace club shirts (size - 40) -2
54.Ashiyana Shirts (L-size) - 2
55.Venga Shirts (L-size) - 2+2
56.Venga Shirts (M.Size) -3+7
57.Nivon shirts (M-Size) 3+4 -do- L-size - 2+7
58.Four Rank shirts - 5 (L- size)
58.Jack walk shirts (M-size) - 2
59.Danbil shirts (M-size) - 3
60.District London shirts -2 (L-size)
61.Break point shirts (T-shirts) -5
62.Nivon shirts (XL Size) - 14
63.Imperial Fashion shirts (8-lim fit) - 4
64.Club Lenin Shirts - 1+3
65.Brown leaf shirts (Mediam size) - 2
66.Funny world - XL shirts -1
67.Imperial Fashion shirts - 1 (XL)
68.DV Pulse shirt-1
69.CE Bulb (led) Samson Company - 6
70.Style shirts - 2
71.Walk-in-shirts - 28
72.London Jeans
Size-34 - 4 Size-36 - 4
Size-38 - 4 Size-40 - 4 = Total 16
73.High-5 Jeans:
Size-30 - 4 Size-34 - 6
Size-36 - 7 Size-38 - 2
Size-40 -9 = Total 28
74.Luck shirt (XL) - 30
75.Jack N Joe Pants Size - 34 - 5
Size - 36-3 Size- 40 -1
Size - 32 - 2 =Total 11
76.Design (Size-30) - 1
77. VS Polo Size-32 - 2 Size-30 - 4
Size-40 - 2 Size-36 - 7 = Total 15
78. Jeans Bank - 1
79. Peter Tony Blak shirts Size-38 2
80. Calvin Klein Jeans Pants: Size - 28 - 2
Size-30 - 3 Size-34 - 7 Size-40 - 1 = Total 13
81. Star Raw Wintex Coats - 6
82. Jacket Size-40 - 1
83. Audi Pants Jeans: Size -28 - 1
84. Denin Jems : Size -28 - 1
85. MR One Jeans - 6 Size - 30
86. DJ-2 Jeans (Size-32) - 5
87. VRS Jeans (Size-30) - 3
88. DJ Jeans(Size -30) - 4
89. Doke Gabhana Jeans (Size-32) - 1
90. Buccati Jeans (Size-28) - 1
91. Buccati Jeans (Size-30) - 4
92. Smoke Jeans (size - 28) - 4
93. Heels Cotton Pants:
Size-30 ... 3 Size -32 .. 2 = Total-5
94. Diesel Jeans : Size-30 4
Size-34 ... 4 = Total -8
95. Strap XXL shirts -8
96. T-shirt CK -1
97. Zeengier Jeans (size-32) - 4
98. Star Guys (size -30) - 4
99. Trip Jeans (size -30) - 3
100.G-20 Trendz (sixe-32) - 3
101.Kayros Leg wear (size-34)-4
102.CP Colar Plus Jeans (size-30) - 4
103.Zara Cotton Jeans (size-30 - 5
104.Spydar Jeans (size-32) - 7
105.Lirock G. Cotton Pans (size-28)- 7
106.VS Polo Pants (size-40) - 4
107.Terorgold Cotton Jeans (size-34) - 4
108.H2 -- H Jeans (size-30) - 5
109.Wooden Counter (size 7.5 fts./2.1 ft.-1
110.Wooden Counter (Size-5 ft. /1.5 ft.) -1 With Lockers
111.Wrangler Cotton Pants (size-28) - 3
112.Konupt Cotton Pants (size-30) - 5
113.Denin Jeans : Size-30 ... 2 Size-36 ...3
Size-32 ...1 Size-30 ... 2 = Total - 8
114.80 Polo Cotton Pants (size-28- 3
Size-30 2
115.Rox Tra shirts (size-XL) - 2
116.Ceiling Fans (small) - 3
117.Ceiling Lights ...13
118.Carpet ... 1
119.Kaezri Tin Belts ... 2
120.Display Glass - 1 Size 6-1/2 ft. & 2-1/2ft.
121.Belts Local Company - 8
122.Mask Lock (face-mask) - 50
123.Bill books used - 20
124.Bill Books un-used 1
125.Kazeri Belt... 1
126.Display stand...1
127.Empty Belt Box... 2
128.Hanging Clips... 2 Box
129.Use and throw Mask... 2 Pockets
130.Sanitizer......2 Bottles
131.Tourch (Emergency light)...1
132.Phone PC- Segnner-1
133.Ceazer - 1
134.Hammer...1
135.-do- 1
136.Spanner (size-14) ...1
137.Belt cutting Pillar (Holes)...1
138.Iron Chair ... 1
139.3 Bal Pens...
140.Clips (Iron) 104
141.Calculator ... 1
142.Audio Recorder in damaged condition- 1
143.Iron Rods (Small)-....3
144.X - Blade- 1
145.Name Board (Fame) damaged outside-1

// BY ORDER OF THE COURT //

Sd/-
M/s Machiraju Gopala Rao
Cell: 9440836112
G. RAVINDER GOUD,
Cell:9948440168
ADVOCATES
H.No.11-8-117(New), Plot No.9, Ratna Machala, Vikas Nagar, Kranthi Nagar, SRNR, HYD-35.
COUNSEL FOR DECREE-H0LDER/PLAINTIFF

IN THE COURT OF THE HON'BLE CHAIRMAN, TELANGANA WAKF TRIBUNAL , AT: HYDERABAD
I.A.No.598 Of 2024
IN
O.S.No.21 Of 2022

Between:
Syed Arshad ...Petitioner/Plaintiff
AND
Shivala Madhavi & 2 others ...Respondents/Defendants

NOTICE

To,
1.Shivala Madhavi, W/o. Not Known, Aged: Major, Occ. House Hold, R/o.H.No.1-59/39/42/1, Prajaram Colony, Miyapur, Ranga Reddy District, Telangana State.
2.Ravinder Rao, S/o.Not Known, Aged: Major, Occ. Business, R/o.H.No.1-59/39/42/1, Prajaram Colony, Miyapur, Ranga Reddy District, Telangana State.
...Respondents / Defendant No.1 & 2

Take notice that the petitioner/plaintiff filed the above suit for Perpetual Injunction with respect to suit schedule property against the defendants herein. Further the petitioner/plaintiff filed I.A.No.598 of 2024 and the same is posted on 24-02-2025 for your appearance.

You are hereby directed to appear in this court in persons or by a pleader/s duly instructed on the 24-02-2025 at 10-30 O'clock, failing which the said I.A. will be decided as per law.

// BY ORDER OF THE COURT //
Syed Naseeb Faheem,
Advocate,
D.No.50/B, HIG, New Santosh Nagar, Hyderabad -59, T.S.
Cell No.9618165997

IN THE COURT OF THE XIV ADDITIONAL CHIEF JUDGE: CITY CIVIL COURTS :: AT:: HYDERABAD.
I.A.NO. 1264 OF 2024
IN
O.S.NO. 69 OF 2016.

Between:
M/s.My Home Industries Private Limited ...Petitioner/Plaintiff.
And
M/s,Tempus Infra Projects Private Limited & anr. ...Respondents/Defendants

1) M/s,Tempus Infra Projects Private Limited,Rep. by its Managing Director,Mr.Yereddi Maheedhar Reddy,# Plot No.165/A, Road No.13/A,Jubilee Hills,Hyd-33.
2) Mr.Yereddi Maheedhar Reddy, Managing Director of M/s,Tempus Infra ProjectsPrivate Limited, # Plot No.165/A, Road No.13/A, Jubilee Hills, Hyderabad-33.
...Respondents/Defendants.

Please take notice that the Plaintiff herein has filed the above I.A.No.1264/2024 seeking to receive documents in the above suit and the matter stands posted to **12-03-2025** for your appearance. You are, therefore hereby directed to appear before this Hon'ble Court on the above date either in person or through your Counsel at 10:30 A.M and take necessary stand, failing which the matter will be decided in your absence as per law.

// BY ORDER OF THE HON"BLE COURT//
P. KISHORE KUMAR
P.SRINIVASA KUMARI
Advocates
Flat No.202, 2 nd Floor, Suseela Sadan, 6-3-628/10, Near S.B.I., Anandnagar Colony, Khairatabad, Hyderabad-500004.
Cell No: 9440040799

IN THE HONOURABLE HIGH COURT FOR THE STATE OF TELANAGANA AT: HYDERABAD
O.S.No.987 OF 2024

Between:
1.Vishnubhatla Vijaya Lakshmi, W/o Late Sri V.V. Satyanarayana, Aged 48 years, occ: House wife, R/o H.No. 30-266/3/8/6/1, 5th Street, Deendayal Nagar, Old Safilguda, Ramakrishnapuram, Hyderabad.
2.Vishnubhatla Subramanya Srikar, S/o Late Sri V.V.Satyanarayana, Aged 16 years, occ: Student, R/o H.No. 30-266/3/8/6/1, 5th Street, Deendayal Nagar, Old Safilguda, Ramakrishnapuram, Hyderabad. Being minor represented by his mother, Vishnubhatla Vijaya Lakshmi. ...PLAINTIFFS
Vs.
1.The Tahsildar, Malkajgiri Tahsil, Medchal-Malkajgiri District, Hyderabad.
2.The General Public To whomsoever it may concern. ...DEFENDANTS

The above-named Plaintiffs have filed Original Suit, vide O.S.No.987 of 2024 on the file of I Additional Junior Civil Judge at Malkajgiri, dated 03.10.2024 against the defendants herein. The said OS is filed for "DECLARATION OF STATUS OF THE PLAINTIFFS AS CLASS-I LEGAL HEIR OF THEIR DECEASED HUSBAND & FATHER LATE. SRI VISHNUBHATLA VENKATA SATYA NARAYANA". Therefore, the above-named defendants are hereby intimated through this paper publication about the above OS, and same is listed for the appearance of the Defendants herein on 05.03.2025. Hence, this intimation.

P. RAMA SHARANA SHARMA
ADVOCATE
Flat No. 201, KAVYA DELUX APARTMENT, Opp: Metro Pillar No.1484 Madhura Nagar, Hyderabad:
Cell. 9247433137
COUNSEL FOR THE PETITIONER

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, VIKARABAD
E.P. NO. 4 OF 2024
IN
O.S.NO. 32 OF 2022

BETWEEN
GUJJA BAL REDDY ...DECREE HOLDER/PLAINTIFF
A N D
NALAVONI SUJATHA .. JUDGMENT DEBTOR/ DEFENDANT

To,
NALAVONI SUJATHA, W/o Late N.Ramesh Babu, Aged about 32 years, Occ: Housewife, R/o H.No.8-3-228/1124, Rahmath nagar, Near Sai Baba Temple, Yousufguda, Hydearabad-500 045.

NOTICE

The Decree Holder filed the above E.P. against you pursuant to the Judgment and Decree Dated 15.09.2022 in O.S.No.32 of 2022 directing you to execute the Registered Sale Deed in his favour failing which the Hon'ble Court may be execute the same on behalf of Judgment Debtor in respect of Agriculture Land admeasuring Ac.3.06 Gts in Sy.No.58, situated at Khammam Nacharam Village, Doma Mandal, Vikarabad District and bounded on North: Land belongs to Mallappa, South: Land belongs to Boini Ramesh, East: Land belongs to Lyinath Khan and West: Land belongs to Alkali Srinu & Alkali Anjilaiah. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearance in the above EP and the matter is posted to **21.03.2025** at 10.30 a.m. and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
K.SURESH,
Advocate,
H.No.1-6-343/1, Near Kosagundla Lakshmi Narsimha Swamy Temple, Chaitanyapuri, Hyderabad-500 060
Cell No.9866435803

హజ్ యాత్రికులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

- హజ్ కమిటీ చైర్మెన్ ఖుస్రో పాషా



నవతెలంగాణ - ధూల్‌పేట్

తెలంగాణ నుంచి హజ్‌కు వెళ్లిన యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని హజ్ కమిటీ చైర్మెన్ ఖుస్రో పాషా అన్నారు. హజ్ కమిటీ కార్యాలయంలో హజ్ ఇన్‌స్పెక్టర్ల(హజ్ వాలింటర్)ఇంటర్వ్యూలు జరిగాయి. ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఏడాది హజ్ ఇన్‌స్పెక్టర్ల (హజ్ వాలింటర్) ఎన్నిక లక్కీ డ్రాతో చేసేవారన్నారు. ఈ ఏడాది 174 మంది దరఖాస్తు చేసుకోగా వారిని ఇంటర్వ్యూ చేసి 46 మందిని సెలెక్ట్ చేశామని తెలిపారు. వారి కి హజ్ యాత్రికులకు ఎలా సేవలు చేయాలో శిక్షణ ఇస్తామన్నారు. హజ్ కమిటీ సభ్యులు మొహమ్మద్ లాయిక్, జాఫర్ హుస్సేన్ మేరాజ్, అజమ తుల్లా హుస్సేని ,మొహమ్మద్ ముజీబ్, మొహమ్మద్ అజహర్, మైనారిటీ కార్పొరేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ తసవీర్ ఇక్బాల్, తదితరులు పాల్గొన్నారు.

'దుస్తుల తయారీ రంగంలో అగ్రగామి షాహి'

- షాహి ఎక్స్‌పోర్ట్స్ ఎండీ హరీష్ అహుజా

నవతెలంగాణ-హిమాయత్ నగర్

దేశంలోని దుస్తుల తయారీదారి రంగంలో 'షాహి ఎక్స్‌పోర్ట్స్' అగ్రగామిగా నిలుస్తుందని, భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'విజన్ 2047' ప్రాముఖ్యతను గుర్తించిందని షాహి ఎక్స్‌పోర్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్ హరీష్ అహుజా శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఆవిష్కరణాత్మక దష్టి దేశాన్ని ప్రపంచంలోని అతిపెద్ద వస్త్ర శక్తి కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా 600 బిలియన్ డాలర్ల వస్త్ర ఎగుమతులను సాధించడానికి మార్గం సుగమం చేస్తుందన్నారు. ఈ లక్ష్యాన్ని సమర్థవంతంగా మద్దతు ఇవ్వడానికి షాహి ఎక్స్‌పోర్ట్స్ స్థిరమైన తయారీ విధానాలు, ఆవిష్కరణ ఆధారిత అభివద్ధి, శ్రామిక శక్తి సమర్థతను పెంపొందించడానికి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు.భారతదేశపు వస్త్ర పరిశ్రమ భవిష్యత్తు సహకారం, ఆవిష్కరణ, స్థిరతపై దష్టి సారించాల్సిన అవసరం ఉందని, భారత్ టెక్స్ వంటి వేదికలు పరిశ్రమ నిపుణులు, విధాన నిర్ణేతల మధ్య భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు విలువైన అవకాశాలను అందిస్తుందని, భాగస్వామ్య దృష్టిని ముందుకు తీసుకెళ్లడానికి తాము నిబద్ధతతో ఉన్నామన్నారు.

ఏఐ ఆధారిత
కొత్త విధానంతో ప్రక్రియ వేగవంతం



- పారదర్శకంగా భవన అనుమతులు
- ఆర్కిటెక్ట్‌లు, ఇంజినీర్‌లకు 'బిల్డ్ నౌ' డీ.సీఆర్‌పై శిక్షణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ ప్రభుత్వం ఫాస్ట్ డ్రాయింగ్ స్క్రూటినీ సిస్టమ్ కోసం అధునాతన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికతతో కూడిన యూనిఫైడ్ సింగిల్ విండో సిస్టమ్‌ను అమలుకు బిల్డ్‌నౌ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఆధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో రూపొందించిన ఫాస్ట్ డ్రాయింగ్ స్క్రూటిని సిస్టం ద్వారా భవన నిర్మాణ అనుమతుల పరిశీలన ప్రక్రియను వేగవంతం కానుంది. ఇది అన్ని భవనాల అనుమతుల కోసం ఒక రాష్ట్రం ఒకే ఇంటర్ ఫేస్ సిస్టాన్ని కలిగి ఉంటుంది. ఏఐ ఆధారిత కొత్త విధానం వేగంగా, పారదర్శకంగా భవన అనుమతుల ప్రక్రియకు తోడ్పడుతుంది. బిల్డ్ నౌ అప్లికేషన్ ప్రాసెసింగ్ సమయాన్ని తగ్గించే అధునాతన సాంకేతికత గల అత్యంత వేగవంతమైన డ్రాయింగ్ స్క్రూటిని సిస్టంలో ఒకటిగా రూపొందించబడింది. శనివారం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో బిల్డ్ నౌ డీ.సీఆర్‌పై లైసెన్స్ గల ఆర్కిటెక్ట్‌లు, ఇంజినీర్‌లకు హ్యాండ్స్ ఆన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో బిల్డ్ నౌ డీసీఆర్ వ్యవస్థ పై ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వడంతో పాటు భవన అనుమతుల ప్రక్రియలో క్రియేషన్ ఆఫ్ టెంప్లేట్స్, లేయర్లు, వివిధ ఎంటిటీలను రూపొందించడంపై అవగాహన కల్పించారు. ఇది ఆర్కిటెక్‌లు, ఇంజనీర్లకు తమ ప్రాజెక్టులను నిబంధనల మేరకు రూపొందించేందుకు ఉపయుక్తంగా ఉంటుంది. ఈ శిక్షణ కార్యక్రమంలో డీసీఆర్ వ్యవస్థతోపాటు డీసీఆర్ పోర్టల్, డ్రాయింగ్ తయారీ ఇలా పలు అంశాలపై నివృత్తి చేశారు. ఈ సందర్భంగా టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్, స్టేట్ నోడల్ ఆఫీసర్ ఎస్.దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇట్టి శిక్షణ కార్యక్రమం భవనాల రూపకల్పన, అనుమతుల ప్రక్రియలో పారదర్శకతను పెంచేందుకు దోహదపడుతుందని అన్నారు. ప్రామాణిక నిర్మాణ నిబంధనల మేరకు ప్రాజెక్ట్‌లు, డ్రాయింగ్ లను ప్రణాళిక బద్ధంగా రూపొందించేందుకు ఆర్కిటెక్ట్ లు, ఇంజనీర్లకు ఇట్టి శిక్షణా ఉపయుక్తమవుతుందన్నారు.

చీఫ్ సిటీ ప్లానర్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఫాస్ట్ డ్రాయింగ్, స్క్రూటిని సిస్టం కోసం అధునాతన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతిక విధానం ద్వారా భవన నిర్మాణ అనుమతులు వేగవంతంగా పూర్తవుతాయని తెలిపారు. ఇట్టి శిక్షణను పూర్తిగా అవగాహన చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ అడిషనల్ సీసీపీలు, సీపీలు, ఇంజనీర్లు, ఆర్కిటెక్ట్ లు, బిల్డ్ నౌ అప్లికేషన్ బందం తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు
అడ్డాగా అండర్ గ్రౌండ్ బ్రిడ్జి





- మందుబాబులకు, వైట్‌నర్లకు నిలయంగా ఉప్పుగూడ అండర్ గ్రౌండ్ బ్రిడ్జి
- దుర్గంధంగా మారిన వైనం
- ఇబ్బందులు పడుతున్న మహిళలు, విద్యార్థులు
- మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలి : స్థానికులు

నవతెలంగాణ-చాంద్రాయణగుట్ట

ఉప్పుగూడ అండర్ గ్రౌండ్ బ్రిడ్జ్ వైట్‌నర్లకు, మందుబాబులకు అడ్డాగా మారింది. స్టేషన్ నుంచి వెళ్లే దారిలో ఉన్న ఈ అండర్ గ్రౌండ్ బ్రిడ్జి కింద పాడైపోయిన ఫర్నిచర్, సోఫాలు, మంచాలు, పరుపులు దర్శనమిస్తున్నాయి. పరిసర ప్రాంతాల వాసులు తీసుకొచ్చి అక్కడ పడవేస్తున్నారు. దాంతో అక్కడ ఉన్న యాచకులు వైట్‌నర్ గాంజా ప్రియులు మందుబాబులు వాటిపై సేద తీరుతున్నారు. రోడ్డుకి ఇరువైపులా బ్రిడ్జి కింద వాళ్ల దినచర్యగా రోజూ అక్కడే ఉంటూ అక్కడి మలవిసర్జన చేస్తూ. వచ్చిపోయే పాదచారులను భయాందోళనకు గురి చేస్తున్నారు. ముఖ్యంగా మహిళలు, స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు అటువైపు నుంచి నడుచుకుంటూ వచ్చేవాళ్ళు వాళ్లను చూసి భయపడుతున్నారు. పక్కనే బార్ అండ్ వైన్ షాప్స్ ఉన్నందువల్ల మందుబాబులకు అడ్డాగా మారింది. రోజూ మునిసిపల్ సిబ్బంది రోడ్డుకు అటు వైపులా ఉన్న చెత్తను తీసుకొని వెళ్తారు కానీ వృధాగా పడవేసిన ఆ పరుపులు మంచాలను తీసుకెళ్లరు. ఆ పరుపుల పై పడుకొని ఉన్న గాంజాప్రియులు యాచకులు భయాందోళనకు గురిచేస్తున్నారు.

రోడ్డుకిరువైపులా వృధాగా బడవేసిన బట్టలు చెత్త దుమ్ము తో నిండి దుర్గంధ మయంగా మారింది. ప్రతి గురువారం అదే ప్రాంతంలో కూరగాయల మార్కెట్ పడుతుంది. ఆ సమయంలో అటువైపు బస్తీవాసులు కూరగాయలకు వెళ్లాలన్నా, విద్యార్థులు అటు నుంచి ఇటు రావాలన్న తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. స్కూల్ విద్యార్థులు మాత్రం ఒకొక్కరుగా రావడానికి జంకుతున్నారు. ఒకేసారి గుంపుగా అక్కడ నుంచి బయలుదేరి బిక్కుబిక్కుమంటూ వెళ్తున్నారు. ఈ అండర్ గ్రౌండ్ బ్రిడ్జిని కట్టి దాదాపు నాలుగు సంవత్సరాలవుతోంది. ఆ సమయంలో అండర్ గ్రౌండ్ పైన కిందా విద్యుత్ దీపాలు అమర్చారు. వాటిని ఇప్పుడు పూర్తిగా మందుబాబులు ధ్వంసం చేసి అక్కడ చీకటి ఉండేలా వాళ్లకు అనుకూలంగా ఉండే విధంగా చేసుకున్నారని విమర్శలు ఉన్నాయి. రాత్రి వేళ ఇండ్ల ముందు ఉన్న కార్లపై దుమ్ము పడకుం డా వేసిన కవర్లను తీసుకెళ్లిపోయి కప్పుకోవడానికి వాడుకుం టున్నారని కూడా బస్తీ వాసులు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు వీళ్లపై చర్యలు తీసుకొని ఇక్కడ యాచకులను గాని మందుబాబులను కానీ ఎవరినీ ఉండకుండా చేసి అండర్ గ్రౌండ్ బ్రిడ్జిని పరిశుభ్రంగా ఉంచి విద్యుత్ దీపాలను అమర్చి పారిశుధ్యంగా ఉంచాలని బస్తీవాసులు కోరుతున్నారు.

కొందరు ఇక్కడే మందు తాగుతున్నారు



నేను అలియాబాద్ స్కూల్లో చదువుకుంటాను. నేను ట్యూషన్ నుంచి వచ్చేటప్పుడు లేటవుతుంది. కొంచెం సాయంకాలం అయితే ఇక్కడ కొందరు మందు తాగుతూ ఉంటారు. తాగి పడేసిన బాటిల్స్ ముక్కలు రోడ్డుపై చెల్లాచెదురుగా ఉంటాయి. అవి కాళ్లకు గుచ్చుకుంటాయని భయంగా ఉంటుంది. అయినా వేరే దారి లేక ఇక్కడి నుంచి నడుచుకుంటూ వెళ్తుంటాం

-శృతి, విద్యార్థినీ

వాళ్లను చూస్తుంటే భయమేస్తోంది



నేను లాల్ దర్వాజా ప్రభుత్వ పాఠశాలలో చదువుకుం టున్నాను. రోజూ ఈ అండర్ గ్రౌండ్ కింద నుంచి ఉదయం ఒక్కదాన్నే నడుచుకుంటూ వెళ్తుంటాను. వారు అలాగే కూర్చొని చూస్తూ ఉంటారు. నాకు భయమే స్తుంది. ఒక్కోసారి ఎవరినైనా సహాయం తీసుకొని వాళ్లతో కలిసి తో ఈ అండర్ గ్రౌండ్ దాటి బయటికి వెళ్తాను. వీళ్ళు లేకుంటే బాగుంటుంది ఇక్కడ.

-రోహిణి, విద్యార్థినీ

వేరే దారి లేక ఇలాగే వెళ్తున్నాం



నేను లాల్ దర్వాజాలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాను. ప్రతిరోజు ఇటువైపు నుంచి వస్తూపోతూ ఉంటాం. ఇక్కడ మేము వచ్చేటప్పుడు అంకుల్ వాళ్లు మూత్ర విసర్జనలు చేస్తుంటారు. సిగరెట్లు బీడీలు తాగుతూ ఉంటారు. అవి చూస్తే మాకు భయమేస్తుంది. పోవడానికి వేరే దారి లేదు. కాబట్టి ఇటు నుంచే భయపడుతూ వెళ్తాం.

-త్రివేణి, విద్యార్థినీ

వాళ్లందరినీ ఇక్కడి నుంచి పంపించాలి



ప్రతి గురువారం ఇక్కడ వెజిటేబుల్ మార్కెట్ పడుతుంది. మేము కూరగాయలు తీసుకోవడానికి వెళ్లాలంటే వీళ్ళని చూస్తేనే భయమేస్తుంది. ఒకడు తాగుతూ ఉంటారు కొందరు సిగరెట్లు బీడీలు తాగుతూ ఉంటారు. 24 గంటలు ఇక్కడే ఉంటారు. టాయిలెట్స్ కూడా ఇక్కడే పోతారు. అంతా దుర్గంధం గా తయారైపోయింది. ఈ అండర్ గ్రౌండ్ నుంచి నడిచి వెళ్లాలంటేనే ఒక నరకయతనలా ఉంది. వీళ్ళందర్నీ ఇక్కడి నుంచి పంపించాలి. ఇంతకుముందులాగా లైట్లు పెట్టాలి. ఇక్కడ అండర్ గ్రౌండ్‌లో కలర్లు వేశారు. రంగురంగులతో చార్మినార్ గోల్కొండ టూరీమ్స్ లాంటి మంచి మంచి చిత్రాలు గీశారు. చూడడానికి ముచ్చటగా ఉన్నాయి. కానీ సరైన మెయింటెనెన్స్ లేదు. చేస్తే బాగుంటుందని మున్సిపల్ అధికారులను కోరుతున్నాం.

-శోభారాణి

ఘనంగా కేంబ్రిడ్జి స్కూల్ స్పోర్ట్స్ డే వార్షికోత్సవం



నవతెలంగాణ-అంబర్‌పేట

గోల్నాకలోని కేంబ్రిడ్జి స్కూల్ స్పోర్ట్స్ డే వార్షికోత్సవం శనివారం అంబర్‌పేట మున్సిపల్ మైదానంలో ఘనంగా నిర్వహించారు. స్కూల్ నిర్వాహకుడు, కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా కమిటీ డిప్యూటీ చైర్మెన్ మహ్మద్ యాసిన్ షరీఫ్ అతిథులను ఆహ్వానించగా ముఖ్యఅతిథిగా మాజీ రాజ్యసభ సభ్యుడు వి హనుమంతరావు హాజరై దివంగత ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించి స్పోర్ట్స్ డే జెండా ఆవిష్కరణ చేసి స్పోర్ట్స్ డేను ప్రారంభించాడు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యార్థులు చదువుతో పాటు ఆటలలో రాణించాలని అందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం అన్ని విధాలుగా అవకాశాలను కల్పిస్తుందని తెలిపారు. విద్యార్థులు అన్ని రంగాలలో ముందుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థుల ఆటల పోటీలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మన్మోహన్ సింగ్ వేషధారణతో కూడిన చిన్నారుల లఘునాటికలు, నత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నయి. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి ఆర్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తొలుపునూరి కష్ణ గౌడ్, బీజేపీ ఓబీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు గంధమాల ఆనంద్ గౌడ్, శ్రీమంత్ గిరి తదితరులు పాల్గొన్నారు. అతిథులను మహమ్మద్ యాసిన్ షరీఫ్, స్కూల్ ప్రిన్సిపాల్ సయ్యద్ అబదుల్ల సత్కరించారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేసి మన్మోహన్ సింగ్ వేషధారణలో ఉన్న విద్యార్థిని ప్రత్యేకంగా అభినందించారు అతిథులు. కార్యక్రమంలో స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ అసిమా అంతుల్ల, కోఆర్డినేటర్ మోహిన్ అహ్మద్. షేక్ అబూ బాకర్ తదితరులు పాల్గొన్నారు.

'మాదిగలు ఆర్థికంగా ఎదిగినప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది'



నవతెలంగాణ - ముషీరాబాద్

మాదిగలు ఆర్థికంగా ఎదిగినప్పుడే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఎకనామిక్ టైమ్స్ మహా డెవలప్మెంట్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎమ్. డేవిడ్ రాజు అన్నారు. ఎకానమిక్ టైమ్స్ మహా డెవలప్మెంట్ ఆధ్వర్యంలో శనివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో మాదిగల వివాహ వేదిక అవగాహన సదస్సు జరిగింది. శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ మాజీ వీసీ పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్, వ్యవస్థాపక అధ్యక్షుడు ఎమ్. డేవిడ్ రాజు హాజరై మాట్లాడారు. ప్రపంచ దేశాల్లో మన భారతీయ వివాహాలకు మంచి పేరుందన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో ప్రధానాంశమైన వివాహ సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్తు తరాలకు చాటి చెప్పాలని కోరారు. ఈ సంస్థ ద్వారా మాదిగ జాతికి వివాహ వేదిక అవగాహన నిర్వహిస్తూ వారి అభివద్ధికి తోడ్పడుతున్నామన్నారు. ఇందుకు ఎటువంటి రుసుము లేదని ఉచిత సేవలు అందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆచార్య కొలకలూరి ఇనాక్‌ను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎకానమిక్ టైమ్స్ మహా డెవలప్మెంట్ , భాస్కర్‌రావు, డేవిడ్ నోబుల్, కోటేశ్వరావు, భాగ్యరాజ్, రవి కుమార్, రాజేంద్ర ప్రసాద్, రజని తదితరులు పాల్గొన్నారు.

కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రిలో సాధారణ ప్రసవాలకే ప్రాధాన్యత



- ప్రసూతి వైద్య నిపుణులు, గైనిక్ హెచ్‌ఓడీ డాక్టర్ సూర్యశ్రీ

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రిలోని మతా శిశు ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని గైనిక్ హెచ్.ఓ.డి డాక్టర్ సూర్యశ్రీ తెలిపారు. శనివారం గైనిక్ హెచ్‌ఓడీ చాంబర్‌లో ఆమె మాట్లాడారు. హైదరాబాద్ జిల్లా కింగ్ కోఠి మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్ ఆధ్వర్యంలో గర్భిణులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఎక్కువగా సాధారణ ప్రసవాలు చేయడానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గర్భిణులకు సుఖ ప్రసవాలు చేసి బాలింతకు, నవజాత శిశువుకు ఆరోగ్యంగా ఇంటికి పంపించడమే తమ లక్ష్యంగా విధులు నిర్వహిస్తున్నామన్నారు. మొదట గర్భిణి స్త్రీ మొదటి త్రైమాసికంలో రెండు టీటీ ఇంజక్షన్ లు, రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అల్ట్రా సౌండ్ స్కానింగ్ నిర్వహిస్తామన్నారు. గర్భిణీకి అందించవలసిన మాత్రలు ఇస్తామన్నారు. యూఎస్‌జీ స్కాన్ చేస్తామన్నారు. దీనివలన డెలివరీ తేదీ తెలుస్తుందన్నారు. బిడ్డ ఆరోగ్య పరిస్థితి తెలుసుకుంటామన్నారు. ఏఎంసీ ప్రొఫైల్ కార్డు గర్భిణీ స్త్రీకి ఇస్తామన్నారు అందులో గర్భిణీ స్త్రీ పూర్తి వివరాలు నమోదు చేసి ఎప్పటికప్పుడు ఆరోగ్య పరిస్థితిని అందులో నమోదు చేస్తామని, డెలివరీ అయ్యే వరకు ఆ కార్డు ఎంతో ముఖ్యమన్నారు. ఆస్పత్రిలో టీపా స్కానింగ్, రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు.గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. సాధారణ ప్రసవం కావడానికి అనుగుణంగా వారికి కనీస వ్యాయామం ఆస్పత్రిలోని వ్యాయామ విభాగంలో మిడ్ వైఫ్ నర్సుల చేత చేయించడం జరుగుతుందన్నారు.అదేవిధంగా ఆరోగ్య నియమావళిని అనుసరించి పూర్తి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. మొదటి కాన్పుకు ఆస్పత్రికి వచ్చిన గర్భిణులకు నాణ్యమైన వైద్య సేవలు అందించి, సాధారణ ప్రసవాలూ చేయడంలో ప్రభుత్వ లక్ష్యం మేరకు సఫలీకతం అవుతున్నామని చెప్పారు. తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే శస్త్ర చికిత్సతో ప్రసవాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ జ్యోతిర్మయి, డాక్టర్ మమత, డాక్టర్ శ్వేత, డాక్టర్ ఝాన్సీ, డాక్టర్ సరిత, డాక్టర్ గీత, డాక్టర్ మాధవి, స్టాఫ్ నర్స్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ సీనియర్ నేత గోల్నాక శ్యామ్ మృతి



నవతెలంగాణ-అంబర్‌పేట

బీఆర్‌ఎస్ నల్లకుంట డివిజన్ సీనియర్ నాయకుడు కె. శ్యామ్ (గోల్నాక శ్యామ్)(59) అనారోగ్యంతో బాధపడుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. మాజీ ఎంపీ వి. హనుమంతరావు శిష్యుడైన శ్యామ్ కొన్నేండ్లుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీల కార్యకర్తగా పనిచేశారు. ఆ తర్వాత బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన శ్యామ్.. డివిజన్ స్థాయిలో పలు పదవులను నిర్వహించారు. గత కొంతకాలంగా కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయన శనివారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో తుది శ్వాస విడిచారు. ఆయనకు భార్య భాగ్య, కూతురు సరళ, కుమారుడు దుర్గాప్రసాద్ ఉన్నారు. బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు దూసరి శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గరిగంటి రమేష్, కోటం అనిల్ కుమార్, రావుల సుధాకర్, బీజేపీ నాయకులు కేజె బాబు, ఆనంద్ కుమార్, సీనియర్ పాత్రికేయులు వర్కాల కష్ణ, సతీష్ ముదిరాజ్‌లు దివంగత శ్యామ్ మృతదేహానికి నివాళులర్పించారు. ఆదివారం ఉదయం 11 గంటలకు హర్రస్‌పెంట హిందూ స్మశాన వాటికలో అంత్యక్రియలను నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఎస్సీ వర్గీకరణను జాతీయ ఎస్సీ కమిషన్ అడ్డుకోవాలి

- తెలంగాణ నేతకాని/మహర్ కుల సంఘం అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

రేవంత్ రెడ్డి సర్కార్ చేపట్టిన ఎస్సీ వర్గీకరణను జాతీయ ఎస్సీ కమిషన్ అడ్డుకోవాలని తెలంగాణ నేతకాని/మహర్ కుల సంఘం అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ డిమాండ్ చేశారు. శనివారం హిమాయత్ నగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాల మహానాడు జాతీయ కమిటీ గౌరవ అధ్యక్షులు వడ్డమూరి కష్ణ స్వరూప్‌తో కలిసి ఆయన మాట్లాడారు. వర్గీకరణ వల్ల నేతకాని/మహర్ కులాలకు తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ మేరకు జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మెన్ (న్యూఢిల్లీ), జాతీయ ఎస్సీ కమిషన్ ప్రాంతీయ డైరెక్టర్ (హైదరాబాద్)లకు వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్-338, క్లాస్-9 ప్రకారం జాతీయ ఎస్సీ కమిషన్‌ను సంప్రదించకుండా తెలంగాణలో వర్గీకరణ పేరుతో మాదిగ కులాలకు ఎక్కువ రిజర్వేషన్ అవకాశాలు కల్పించి, ఓటు బ్యాంకు రాజకీయాలకు కాంగ్రెస్ సర్కార్ పాల్పడుతుందని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ కోసం మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కేబినెట్ సబ్ కమిటీ నియమించిన జస్టిస్ షమీర్ అక్తర్ ఏక సభ్య కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా విభజన గ్రూప్-3లోని 26 కులాలతో పాటు నేతకాని/మహర్ కులాన్ని చేర్చారన్నారు.మొత్తం 26 కులాలకు కేవలం 5 శాతం రిజర్వేషన్ కేటాయించి, నేతకాని/మహర్ లకు అన్యాయం చేశారన్నారు.వర్గీకరణను వెంటనే ఉపసహరించికోవాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో ఎస్సీ జాబితాలోని మెజార్టీ జనాభా కలిగిన 26 కులాలకు అన్యాయం చేసే విధంగా ఉండే వర్గీకరణ బిల్లు, చట్టంపై కోర్టుల్లో సవాల్ చేస్తామని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు జె.ఎన్.రావు, డీబీపీ గ్రేటర్ అధ్యక్షులు మద్దెల ప్రవీణ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులు ఆటపాటల్లోనూ రాణించాలి

- యూరో కిడ్స్ స్కూల్స్ కరస్పాండెంట్ థామస్

నవతెలంగాణ - ముషీరాబాద్

విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటలు రాణించినప్పుడే చురుకుగా ఉంటారని యూరో కిడ్స్ స్కూల్స్ కరస్పాండెడ్ థామస్, ప్రిన్సిపాల్ విద్యావతి అన్నారు. శనివారం బగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బర్కత్‌పుర బ్రాంచ్ యూరో కిడ్స్ స్కూల్స్ మొదటి వార్షికోత్సవం ఘనంగా జరిగింది. చిన్నారులు తమ ఆటపాటలతో ఎంతగానో ఆకట్టుకున్నారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ థామస్, ప్రిన్సిపాల్ విద్యావతి మాట్లాడుతూ. విద్యార్థులు ఆటపాటలతో పాటు అనేక రంగాలలో వారికి నైపుణ్యత పెరగాలని, అలాంటప్పుడే విద్యార్థులు చురుకుగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ నిర్మల, టీచర్స్ ,హేమలత, అనిలా, పద్మావతి ,ఆర్తి ,తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ మండపంలో మహా శివ రాత్రి జాగరణకు ఏర్పాట్లు



నవతెలంగాణ - ధూల్‌పేట్

పురాణాపూల్ రహీంపురా శ్రీ శంకరజీ హనుమాన్ జి కల్యాణ మండపంలో మహా శివ రాత్రి పండుగను పురస్కరించుకొని శ్రీ మహా శివ రాత్రి జాగరణ భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు శ్రీ మహా శివ రాత్రి జాగరణ సేవా సమితి అధ్యక్షులు మడిశెట్టి సదానందం గుప్తా, దేవాలయ ఎగ్జిక్యూటివ్ అధికారి బి. పూర్ణచందర్ రావు లు అన్నారు. ఈ మేరకు శనివారం గోషామహల్ ఎమ్మెల్యే టీ. రాజసింగ్ ను కలిసి మహోత్సవ వాల్ పోస్టర్ ను వారి ఆధ్వర్యంలో విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. పండుగ రోజున దేవాలయం లో పూర్తిగా విద్యుత్ దీపాలు, పువ్వులు, పచ్చ తోరణాలతో అలంకరణ, పరిసర పరిశుభ్రతా, వానర సేనా విగ్రహాలు తోపాటు కల్యాణ మండపలో రాత్రి కి వేదికపై సకల దేవతల దర్బార్, మహా ఏనుగుల విగ్రహాలు, పార్వతి పరమేశ్వరుల విగ్రహాలు, యూపి వందావన, శివ పార్వతుల, పంచముఖ అంజనీయ, తిరుమల వెంకటేశ్వర స్వామి తదితర వేశాధారణలు, నత్యలు, మా విష్ణో దేవి జాగరణ మండల్ ద్వారా భజనలు జాగరణలో ప్రత్యేక ఆకర్షణ గా నిలుస్తాయిన్నారు. ఈ కార్యక్రమం లోసేవ సమితి ప్రధాన కార్యదర్శి ఎస్. రాజన్ కుమార్, అదనపు కోశాధికారి సచిన్ రాజ్ సింగ్, యదా శ్రీనివాస్ గుప్తా, గోపాల్ సింగ్, వ్యాఖ్యత వి. మల్లేష్ యాదవ్, జంగంపాండు, చుక్క నవీన్, ఏ. శ్రీనివాస్ గుప్తా ,సందీప్ గుప్తా, రవి కుమార్, హరినాథ్,సురేష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

డా.రాజ్ నారాయణ్ ముదిరాజ్‌కు ఘన సన్మానం



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

40 సంవత్సరాలుగా సమాజ సేవ చేస్తున్న డా.రాజ్ నారాయణ్ ముదిరాజ్ సేవలు మరవరానివని, నేటి యువత విద్యార్థులు డాక్టర్ రాజ్ నారాయణను ఆదర్శంగా తీసుకొని సమాజాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలని అంతర్జాతీయ సంస్థ యునోస్కో క్లబ్స్ ఇన్ సౌత్ ఇండియా రీజినల్ కోఆర్డినేటర్ శ్రీ రామనాథం పరమేశ్వరరావు అన్నారు. శనివారం హైదరాబాదులో శ్రీ పరమేశ్వర ఆధ్వర్యంలో డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ ఇటీవల యూనివర్సిటీ ఆఫ్ నాట్ ఎక్సెస్ అమెరికా నుంచి అవార్డు పొందిన సందర్భంగా ఆయనకును ఘనంగా అభినందించారు.

బీఆర్‌ఎస్‌లో చేరిన యువ నాయకులు





నవతెలంగాణ -సుల్తాన్ బజార్

కాంగ్రెస్, బీజేపీలకు చెందిన పలువురు యువ నాయకులు శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా వారికి బీఆర్ఎస్ గోషామహల్ నియోజకవర్గం నాయకులు ఆశిష్ కుమార్ యాదవ్ శుక్రవారం గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు బీఆర్ఎస్ పార్టీ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రానున్న జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

గిన్నె మాడిందా..

బంగాళదుంపతో ఏమి చేసినా.. అందరూ ఎంజాయ్ చేస్తారు. బంగాళదుంప టేస్ట్‌లోనే కాదు.. పోషక విలువల్లోనూ సూపర్ అనాల్సిందే. వీటిలో కార్బోహైడ్రేట్లు, పిండి పదార్థాలు, పీచు, కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. ఇందులో థయామిన్, రైబోఫ్లావిన్, నియాసిన్, విటమిన్ బీ6, విటమిన్-సి వుంటాయి. కాల్షియం, ఇనుము, మెగ్నీషియం, ఫాస్ఫరస్, పొటాషియం, సోడియం వంటి ఖనిజాలు ఉన్నాయి. బంగాళ దుంప చర్మ సౌందర్యానికీ.. మేలు చేస్తుంది. అందాన్ని, ఆరోగ్యాన్ని అందించడమే కాదు.. మన వంట పాత్రలు, వెండి వస్తువుల్లో పేరుకున్న మురికిని వదిలిస్తుంది, బట్టలపై మరకలను పోగొడుతుంది..

గిన్నె తళతళ..

చాలా సార్లు వంట చేసేప్పుడు... కూరలు అడుగంటుతాయి. వాటిని వదిలించడానికి



చాలా కష్టపడాల్సి వస్తుంది. దీన్ని వదిలించాలంటే.. బంగాలదుంపను ముక్క కోసి.. దాన్ని నిమ్మరసంలో ముంచి, మాడిన ప్రాంతంలో రుద్దాలి. ఆ తర్వాత దాన్ని ఓ అరగంట పాటు అలాగే వదిలేయాలి. ఇప్పుడు సబ్బు నీటితో నెమ్మదిగా రుద్ది కడిగేస్తే మాడిన గిన్నె తిరిగి మిళమిళ మెరిసిపోతుంది.

తుప్పు వదిలిస్తుంది..

కొన్నిసార్లు ఐరన్, స్టీలు పాత్రలు తుప్పు పడుతుంటాయి. అయితే దీన్ని వదిలించడానికి స్టీల్ స్క్రబ్బర్‌తో రుద్ది..రుద్ది చేతులు పడిపోతుంటాయి. ఆ పాత్రలు త్వరగా పాతబడిపోతుంది.. మెరుపూ తగ్గిపోతుంది. స్టీల్ స్క్రబ్బర్‌కు బదులు బంగాళాదుంపను వాడితే.. చిటికెలో తుప్పు వదులుతుంది. బంగాళదుంపను మందపాటి స్లైసుల్లా కట్ చేసుకోవాలి. ఒక స్లైస్‌ను గిన్నెలు తోమే సోప్ లిక్విడ్‌లో ముంచి లేదంటే బేకింగ్ సోడాలో అద్ది.. తుప్పు ఉన్న చోట నెమ్మదిగా రుద్దాలి. అలాచేస్తే తుప్పు వదిలిపోతుంది. ఆ తర్వాత సబ్బుతో తోమండి. ఇక తుప్పు పట్టిన వంటింటి కత్తులపై బంగాళాదుంప ముక్కతో రుద్ది ఓ ఐదు నిమిషాల పాటు పక్కన పెట్టేయాలి. ఆ తర్వాత సాధారణ నీటితో కడిగి పొడిగా తుడిచేస్తే ఫలితం ఉంటుంది.

వెండి మిలమిల..

గాలి తగిలి వెండి ఆభరణాలు నల్లగా మారుతుంటాయి. ఇలాంటప్పుడు వాటిని మరిగే నీటిలో వేసి కడుగుతుంటాం. అయితే దీని వల్ల అవి శుభ్రపడడమేమో గానీ వాటి మెరుపును కోల్పోతాయి. ఇలాంటప్పుడు బంగాళాదుంపలు మరిగించిన నీళ్లతో వెండి వస్తువుల్ని శుభ్రం చేయడం మంచిది. గోరు వెచ్చని బంగాళదుంప నీటిలో వెండి వస్తువులను వేసి.. గంటపాటు వదిలేయండి. ఆ తర్వాత బ్రష్‌తో శుభ్రం చేయాలి. బంగాళదుంపలోని స్టార్చ్ కారణంగా.. వెండి వస్తువులు, ఆభరణాలు మెరుస్తాయి.



వన్ ఫిల్మ్ వన్ వండర్ భాగ్యశ్రీ

'మల్లికవా.. రంగ వల్లివా.. వారాలు చిందే అక్షర కన్నెవ.. ఓ పావురమా.. ఏ.. హే...' ఈ పాటలు విన్న వెంటనే మనకు గుర్తొచ్చే నటి భాగ్యశ్రీ. నటించింది అతి తక్కువ చిత్రాలే అయినా ప్రేక్షకుల హృదయాల్లో చెరిగిపోని ముద్ర వేసుకున్నారు. ఓ లతలా అందరి మనసులను అల్లేసుకున్నారు. తన మొదటి చిత్రానికే ఉత్తమ నటిగా ఫిలిం ఫేర్ అవార్డు అందుకున్న గొప్ప నటి. వివాహం తరువాత కుటుంబ జీవితానికే పరిమితం అయ్యారు. చాలా ఏండ్ల తర్వాత ప్రభాస్‌కు తల్లిగా తిరిగి తన నట జీవితం ప్రాభిం చారు. ఒకే ఒక్క చిత్రంతో వన్ ఫిల్మ్ వన్ వండర్‌గా ప్రేక్షకుల హృదయాల్లో అలా నిలిచిపోయిన ఆమె పుట్టిన రోజు ఈరోజు. ఈ సందర్భంగా ఆమె సినీ ప్రస్థానం...



భాగ్యశ్రీ మహారాష్ట్రలోని సాంగ్లీ మరాఠీ రాజ కుటుంబంలో 1969, ఫిబ్రవరి 23న పుట్టారు. ఈమె భారతదేశంలోని బ్రిటీస్ రాజ్ సమయంలో సాంగ్లీ సంస్థానానికి చెందిన చివరి పాలక రాజు చింతమన్రావ్ ధుండీరావు పట్వర్ధన్ మనవరాలు. తండ్రి విజయ్ సింగ్రావ్ మాధవరావు పట్వర్ధన్, సాంగ్లీకి రాజా. ముగ్గురు ఆడపిల్లలో భాగ్యశ్రీ పెద్దది. మధువంతి, పూర్ణిమ ఈమె చెల్లెళ్లు.



నటనా జీవితం

భాగ్యశ్రీ తన నటనా జీవితాన్ని 1987లో టెలివిజన్ సీరియల్ కచ్చి ధూప్‌తో ప్రారంభించారు. ఇది లూయిసా మే ఆల్కాట్ రాసిన లిటిల్ ఉమెన్ ఆధారంగా రూపొందించారు. ప్రఖ్యాత నటుడు, దర్శకుడు అమోల్ పాలేకర్ ఆమెను ఈ సీరియల్‌లో నటించేందుకు అడిగాడు. ఇందులో నటించాల్సిన నటి ఈ పాత్రను వదులుకోవడంతో ఆ అవకాశం ఈమెకు వచ్చింది. సాధారణంగా ఏ నటీనటులైనా తొలి చిత్రమే సూపర్ హిట్ అయ్యిందంటే వచ్చిన ప్రతి అవకాశాన్ని ఉపయోగించుకొని సినీ రంగంలో దూసుకుపోతారు. కానీ భాగ్యశ్రీ మాత్రం ఇందుకు పూర్తిగా విరుద్ధం. ఏరి కోరి వివాహం చేసుకున్న హిమాయే దాసానితో వైవాహిక జీవితం ప్రారంభించారు. పెండ్లి తర్వాత ఈమె పెద్దగా చిత్రాల్లో నటించలేదు. కొన్ని నటించినా చిన్న చిన్న పాత్రలకే పరిమితమయ్యారు. ఇద్దరు బిడ్డలకు తల్లిగా వారి బాగోగులు చూసుకుంటూ కుటుంబానికే పరిమితమయ్యారు.



ఉత్తమ కథానాయికగా...

36 ఏండ్ల కిందట 'మేనే ప్యార్ కియా' అనే హిందీ సినిమా ఒక సాధారణ ప్రేమ కథా చిత్రం. 1989లో విడుదలై బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకున్న చిత్రం. సల్మాన్ ఖాన్ హీరోగా నటించిన తొలి చిత్రం ఇదే. భాగ్యశ్రీకి కూడా ఇదే తొలి చిత్రం. ఇదే చిత్రాన్ని తెలుగులో 'ప్రేమ పావురాలుగా' విడుదల చేశారు. తెలుగు రాష్ట్రాల్లో ఇది 200 రోజులకు పైగా ఆడి బ్లాక్ బస్టర్ హిట్‌ను అందుకుంది. తొలిచిత్రానికే భాగ్యశ్రీ ఉత్తమ కథానాయక ఫిల్మ్ ఫేర్ అవార్డు అందుకున్నారు. ఇదే చిత్రం తమిళంలో, మలయాళంలో కూడా విడుదలైంది. ఈ చిత్రాన్ని మన భారతీయ భాషల్లోనే కాక స్పానిష్‌లోకి కూడా డబ్ చేశారు. రెండు కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా సుమారు 30 కోట్లని వసూలు చేసి డబ్బుల వర్షం కురిపించింది.

సల్మాన్‌పై గౌరవంతో...

ఈ చిత్రంలోని కథలోకి వెళ్తే మొదట స్నేహితులుగా ఉన్న వీరిద్దరూ తర్వాత ప్రేమలో పడతారు. వీరి ప్రేమతో కుటుంబాల్లో విభేదాలు వస్తాయి. కానీ వాటిని అధిగమించి తమ ప్రేమను గెలిపించుకుంటారు సల్మాన్, భాగ్యశ్రీ. ఈ చిత్రంలో ఒక డైలాగు 'స్నేహంలో థాంక్స్ సారీలు ఉండవు మేడమ్' అనే డైలాగ్ ఆ రోజుల్లో చాలా పాపులర్ అయింది. సినిమా చిత్రీకరణ ప్రారంభమైన రోజుల్లో ఆమె వయసు 18 ఏండ్లు. అప్పటికే భాగ్యశ్రీ తను ప్రేమించిన హిమాయే దాసానిని పెండ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. సినిమాలోని ఓ సన్నివేశం కోసం సల్మాన్‌ఖాన్‌ని కౌగిలించుకోవాల్సి వస్తుంది. ఆ షాట్ చేయడానికి ఆమె చాలా ఇబ్బంది పడ్డారు. అప్పుడు సల్మాన్ ఖాన్ ఆమె దగ్గరికి వెళ్లి ఇది సినిమా మాత్రమే, సినిమా కోసం నటించండి అని అడిగారు. ఆయన మాటకు గౌరవించి సరే అన్నారు.

ఇతర చిత్రాలు

జనవరి 19, 1990లో ఈమె వివాహం జరిగింది. తర్వాత ఆమె మూడు చిత్రాలలో నటించారు. పీపట్ నటించిన ఖైద్ మై హూ బుల్బుల్, కె.సి.బోకాడియా నటించిన త్యాగి, మహేంద్ర షా నటించిన పాయల్. ఇవన్నీ ఆమె 1992లో తన భర్తతో కలిసి నటించారు. 1993లో ఆమె ఘర్ ఆయా మేరా పరదేశి చిత్రంలో కూడా నటించారు. 1998లో యువరత్న రాణ ద్వారా తెలుగు చిత్ర పరిశ్రమలోకి అరంగేట్రం చేశారు. అలాగే టెలివిజన్ సిరీస్ సీఐడీ, కభీ కభీ లో కూడా కనిపించారు. అలాగే డ్యాన్స్ రియాలిటీ షో డిఐడి సూపర్ మామ్స్‌కు ఈమె న్యాయనిర్ణేతగా వ్యవహరించారు.

సామాజిక కార్యక్రమాల్లో...

భాగ్యశ్రీకి అభిమన్యు, అవంతిక అనే పిల్లలు ఉన్నారు. తర్వాత కాలంలో భాగ్యశ్రీ ఒక నటిగానే కాదు అనేక టీవీ షోల్లో కూడా జడ్జ్‌గా వ్యవహరించారు. అంతేకాదు ఆమె అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా పాల్గొంటున్నారు. 2015 మార్చిలో మహారాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన భాగ్యశ్రీ పథకానికి ఆమె బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నారు. ఈ పథకం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలలోని ఆడపిల్లలకు మద్దతు ఇస్తుంది. అలాగే గుండె జబ్బులకు సంబంధించి కూడా ఆమె ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. తన కుమారుడు అభిమన్యు దాసానిని కూడా 2018లో చిత్ర రంగానికి పరిచయం చేసారు. 2019లోలో మార్డ్ కో దర్ద్ హెూతాలో అనే చిత్రానికి కాను ఇతను ఫిలింఫేర్ ఉత్తమ నటుడిగా అవార్డును గెలుచుకున్నాడు. కుమార్తె వెబ్ సిరీస్‌లో నటిస్తున్నారు. ఏది ఏమైనా ఒక అందాల తారను తిరిగి సినీ పరిశ్రమలో చూడబోతున్నందుకు చాలా ఆనందంగా ఉంది.

- పాలపర్తి సంధ్యారాణి

సొరంగ ప్రమాద ఘటనపై విచారించాలి

బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట ప్రాంతంలోని శ్రీశైలం ఎస్‌ఎల్‌బీసీ సొరంగ పనుల్లో భాగంగా బోరింగ్ మిషన్ పనులు మొదలు పెట్టగానే ప్రకంపనలు వచ్చి టన్నెల్ పైభాగం కుప్పకూలిపోయి ఎనిమిది మంది అందులో చిక్కుకున్నారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ తెలిపారు. ఈ సొరంగ ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ జరపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత వారం రోజులుగా నీరు లీకేజీ అవుతున్నా అప్రమత్తంగా ఉండాల్సిన ప్రభుత్వం టన్నెల్ పనుల్లో ఎలాంటి రక్షణ చర్యలు లేకుండానే పనులు చేపట్టిందని విమర్శించారు. ఈ ఘటన పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సొరంగ ప్రమాదంలో చిక్కుకు పోయిన బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియాతోపాటు వారిని అన్ని విధాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. టన్నెల్‌లో చిక్కుకున్న వారందరినీ సురక్షితంగా బయటకు తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

ప్రమాదానికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే : కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదానికి పూర్తి బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సుంకిశాలలో రిటైనింగ్ వాల్ కుప్పకూలిన ఘటన మరువకముందే రాష్ట్రంలో మరో దుర్ఘటన జరగడం కాంగ్రెస్ సర్కారు వైఫల్యానికి నిదర్శనమని తెలిపారు. కాంట్రాక్టర్లతో కుమ్మక్కై, కమీషన్ల వేటలో పర్యవేక్షణను గాలికొదిలేయడం, నాణ్యతా ప్రమాణాల విషయంలో పూర్తిగా రాజీపడి పోవడం వల్లే ఇలాంటి వరుస సంఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. పైకప్పు కూలిన ఈ ఘటనలో లోపల ఎవరైనా చిక్కుకుని ఉంటే వారిని క్షేమంగా బయటకు తీసుకువచ్చేందుకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించి వారి ప్రాణాలు కాపాడాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కమీషన్లకు కక్కుర్తి పడకుండా నిబంధనల మేరకు పనులు జరిగేలా చూడాలని సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఒక బ్యారేజీలో కేవలం పిల్లర్ కుంగితే నానా హంగామా చేసిన కాంగ్రెస్ నేతలు తమ ప్రభుత్వ హయాంలో జరుగుతున్న ఈ వరుస వైఫల్యాలపై ఇప్పుడేమంటారు..? అని ప్రశ్నించారు. సుంకిశాల ప్రమాదంలో కాంట్రాక్టర్‌ను కాపాడేందుకు వాస్తవాలు దాచిపెట్టిన ప్రభుత్వం, కనీసం ఎస్‌ఎల్‌బీసీ సంఘటన పైనైనా పారదర్శకంగా దర్యాప్తు జరిపి ప్రమాదానికి గల కారణాలను బయట పెట్టాలని డిమాండ్ చేశారు.

ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న వారిని కాపాడాలి

రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో చిక్కుకున్న వారిని కాపాడాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. సాగర్ ప్రభుత్వాన్ని కోరారు. ఎలాంటి రక్షణ చర్యలు చేపట్టకుండానే టన్నెల్ పనులు ప్రారంభించారని ఒక ప్రకటనలో ఆయన విమర్శించారు. ఇప్పుడు ప్రమాదం జరిగిన తర్వాత రిస్క్ సిబ్బందిని ఉత్తరాఖండ్ నుంచి పిలవాలని ఆదేశించడం మన లోపాన్ని ఎత్తిచూపుతున్నదని తెలిపారు. నూతన టెక్నాలజీ వచ్చినప్పటికీ దానికి అందుబాటులో పెట్టుకోకపోవడం, ప్రకృతిపై భారం వేసి పని చేయడంతో ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాద నివారణకు ముందుగానే పైకప్పులు కూలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బాధ్యులైన కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. కూలిన ప్రాంతం నుంచి పైపుల ద్వారాగాలిని పంపించి వారిని బతికించే ప్రయత్నం చేయాలని కోరారు. కూలిన మట్టిపెళ్లలను వెంటనే తొలగించి వారి ప్రాణాలను కాపాడాలనీ, అందుకు సత్వర చర్యలు సాంకేతికంగా చేపట్టాలని డిమాండ్ చేశారు. టన్నెల్ పూర్తి అయ్యేవరకు రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.

ఉపాధ్యాయ అధ్యాపక గొంతుకగా అవకాశమివ్వండి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉపాధ్యాయ అధ్యాపక గొంతుకగా తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్సీ అభ్యర్థి, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. ఎమ్మెల్సీ ప్రచారంలో భాగంగా శనివారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని ప్రయివేటు, ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి ఓటును అభ్యర్థించారు. అనంతరం యూటీఎఫ్ భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ పోలింగ్‌లో సీరియల్ నెంబర్ 4లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీగా ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసినట్టు చెప్పారు. ప్రమోషన్స్‌కు టెట్ సమస్య ప్రధాన అడ్డంకిగా ఉన్న స్థితిలో ఢిల్లీకి వెళ్లి ఎన్‌సీటీఈ చైర్మెన్, సెక్రెటరీతో మాట్లాడి పరిష్కరించినట్టు తెలిపారు. ముఖ్యమంత్రితో మాట్లాడటం వల్లే బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ వేగంగా పూర్తి చేశామని, గిరిజన సంక్షేమ పాఠశాల ఉపాధ్యాయుల బదిలీలు, ఉద్యోగోన్నతులు చేయించానని వివరించారు. మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులకు 2020 పీఆర్‌సీ, సెలవులు మంజూరు, బదిలీల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేశానని, ఐదు రకాల గురుకులాల్లో బదిలీలు, ప్రమోషన్స్ షెడ్యూల్ జారీ చేయించి పూర్తి చేయించినట్టు చెప్పారు. జూనియర్, డిగ్రీ, పాలిటెక్నిక్ లెక్చరర్స్ బదిలీలు, కాంట్రాక్ట్ లెక్చరర్ల సమస్యల పరిష్కారంలో తమ వంతు పాత్ర పోషించినట్టు తెలిపారు. సీపీఎస్ రద్దు కోసం శాసనమండలిలో మాట్లాడానని, బయట కూడా అనేక పోరాటాలు చేశానని వివరించారు. మరోసారి ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు. 2023 డీఎస్సీ ఉపాధ్యాయులు సహా సెప్టెంబర్ 2004 నుంచి ఉద్యోగాల్లోకి వచ్చిన ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఉద్యోగులకు సీపీఎస్ రద్దు చేయించి ఓపీఎస్ అమలు చేసేలా కృషి చేస్తానన్నారు. మండల, ఉప విద్యాధికారులు డైట్, జూనియర్ లెక్చరర్ పోస్టుల్లో ప్రమోషన్స్ అమలు చేయాలని, ఐదు రకాల గురుకులాల సమయం మార్పిడి, హెల్త్ కార్డులు, డిప్యూటీ వార్డెన్ పోస్టుల మంజూరీ, 010 ద్వారా జీతాల చెల్లింపు సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న పండిట్ పీఈడీ పోస్టుల అప్ గ్రేడేషన్, సీఆర్టీలకు మినిమం బేసిక్ పే, కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలలకు పోస్టులు మంజూరు చేయాలన్నారు. జూనియర్ కళాశాలలకు నిర్వహణ గ్రాంట్ మంజూరు, ఇతర సమస్యల పరిష్కారానికి శాసనమండలిలో పోరాడుతానన్నారు. ప్రయివేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులకు పీఫ్ అమలు, హెల్త్ స్కీము రిటైర్మెంట్ సందర్భంలో ఎక్స్‌గ్రేషియా చెల్లింపు, అర్హులైన వారికి ప్రభుత్వ గృహ నిర్మాణంలో అవకాశం కల్పించేందుకు తమ వంతు పాత్ర పోషిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నాగమణి, జిల్లా అధ్యక్షులు బక్కా శ్రీనివాసచారి, సీనియర్ నాయకులు గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఏ.కరుణాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు మోర్తల శ్రీనివాసరెడ్డి, చిన్న వెంకన్న, గుండా వేదశ్రీ, దాసరి ప్రభాకర్ వేములపల్లి అధ్యక్ష కార్యదర్శులు బైరం బాలరాజు, మాలోతు నాగేష్‌నాయక్, మిర్యాలగూడ టౌన్ అధ్యక్ష కార్యదర్శులు కోడిరెక్క జయరాజు, సాజిద్ అలీ, మండల ప్రధాన కార్యదర్శి పులి సత్యనారాయణ, సీనియర్ నాయకులు డి.వెంకట్‌రెడ్డి, దామరచర్ల అధ్యక్ష కార్యదర్శులు భూక్య శ్రీనివాసరావు, చెల్మపల్లి శ్యామ్ కుమార్, నిడమనూరు ప్రధాన కార్యదర్శి లింగంపల్లి అంజయ్య, త్రిపురారం అధ్యక్షులు కట్ల మధుసూదన్ పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్‌తో రేవంత్ సమీక్ష

సీఎంకు మోడీ ఫోన్

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

ఎస్‌ఎల్‌బీసీ ప్రమాద ఘటన, ప్రస్తుత పరిస్థితిపై ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సమీక్షించారు. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సాగునీటిపారుదల శాఖ సలహాదారు ఆధిత్యనాథ్‌దాస్, సలహాదారు వేం నరేందర్‌రెడ్డి ఇందులో పాల్గొన్నారు. ముఖ్యమంత్రికి ప్రమాదం జరిగిన తీరు, కార్మికుల పరిస్థితిపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరణ ఇచ్చారు. సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులను కాపాడేందుకు సహాయక చర్యల్లో మరింత వేగం పెంచాలని సీఎం అడిగి తెలుసుకున్నారు. గాయపడ్డ వారి పరిస్థితిపై సైతం సీఎం ఆరా తీశారు. వారికి మెరుగైన వైద్య సాయం అందించాలని చెప్పారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందనే భరోసాను కల్పించాలని సూచించారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్ఆర్డీఎఫ్ బందాలు ప్రమాద స్థలికి చేరుకోనున్నాయని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సీఎంకు వివరించారు. సహాయక చర్యలు చేపట్టే విషయంలో అన్ని విభాగాల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీఎం అధికారులను ఆదేశించారు.

సీఎంకు ప్రధాని ఫోన్

నాగర్‌కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాదంపై ప్రధాని నరేంద్రమోడీ సీఎం రేవంత్‌కు కాల్ చేశారు. జరిగిన ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను మోడీకి సీఎం వివరించారు. సొరంగంలో ఎనిమిది మంది కార్మికులు చిక్కుకున్నారనీ, వారిని కాపాడేందుకు అవసరమైన సహాయక చర్యలు చేపట్టామని సీఎం తెలియజేశారు. సహాయక చర్యలను మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కష్ణారావు దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. సహాయక చర్యల కోసం వెంటనే ఎన్‌డీఆర్ఎఫ్ బృందాన్ని పంపిస్తామని సీఎంకు ప్రధాని మోడీ చెప్పారు. పూర్తిస్థాయి సహకారం అందించేందుకు కేంద్రప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు.

కాంక్రీట్ స్లిప్ అవడమే ప్రమాదానికి కారణం

శ్రీశైలం నుంచి దేవరకొండ వైపు వెళ్లే టన్నెల్ 14 కిలోమీటర్ ఇన్లేట్ వద్ద (దోమలపెంట దగ్గర) సీపేజీని పూడ్చివేసిన కాంక్రీట్ సెగ్మెంట్ స్లిప్ అవడంవల్లే ప్రమాదం జరిగిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టన్నెల్ వద్ద పైకప్పు కూలి పలువురికి గాయాలైన సమాచారం అందిన వెంటనే సంబంధిత శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో మాట్లాడి అధికారులను అప్రమత్తం చేసినట్టు తెలిపారు.

రేపు పీఎం కిసాన్ 19వ విడత నగదు విడుదల

(మొదటిపేజీ తరువాయి)

ఒకే క్లిక్‌తో ప్రధాని మోడీ బదిలీ చేస్తారని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. మొత్తం 9.8 కోట్ల మంది రైతులకు రూ.22 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేస్తామని చెప్పారు. 2019 ఫిబ్రవరి 24న ప్రారంభించిన ఈ పథకం అర్హత కలిగిన రైతు కుటుంబానికి ఏడాదికి రూ.6,000 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. ఇప్పటి వరకు 18 విడతల ద్వారా రైతు కుటుంబాలకు రూ.3.46 లక్షల కోట్లకు పైగా నగదు ఇచ్చామని వివరించారు.

ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై సీఐటీయూ దిగ్భ్రాంతి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

శ్రీశైలం ఎడమ గట్టు కాలువ(ఎస్‌ఎల్‌బీసీ) టన్నెల్‌లో ప్రమాదంపై సీఐటీయూ రాష్ట్ర కమిటీ దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. 8 మంది టన్నెల్‌లో చిక్కుకుపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేసింది. అందులో చిక్కుకున్న నలుగురు కార్మికులను, నలుగురు ఇంజినీర్లను సురక్షితంగా బయటకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్కరాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో చిక్కుకున్న వారిలో యూపీ, జార్ఖండ్, కాశ్మీర్, పంజాబ్ రాష్ట్రాలకు చెందిన వారున్నారని తెఇపారు. పదిరోజుల కింద అమర్చిన సెగ్మెంట్ రింగ్‌లు ఒక్కసారిగా ఊడిపోయి నట్టు తమకు సమాచారం ఉందని పేర్కొన్నారు. ఈ ఘటనలో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తోందన్నారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

కులగణన ఇష్టంలేకే బీజేపీ తప్పుడు ప్రచారం

(మొదటిపేజీ తరువాయి)

జరుగుతుందనే నెపంతో కులగణనపై కుట్రలు చేస్తున్నారు. కేసీఆర్ సర్వే ప్రకారం బీసీలు 51 శాతం మాత్రమే. కానీ తాము చేసిన కులగణన ప్రకారం 56.33 శాతంగా ఉన్నారు. కులగణనలో వారి లెక్క తగ్గిందో, పెరిగిందో బీసీ సామాజికవర్గం ఆలోచించాలి. తమ సర్కార్ చిత్తశుద్ధితో అమలు చేయాలని కులగణనను చేపట్టింది. దీన్ని పట్టాలెక్కించి గమ్యం చేర్చే వరకు ముందుకు తీసుకెళ్లే బాధ్యత మీదే' అని సీఎం పేర్కొన్నారు. భవిష్యత్‌లో దేశంలో బీసీ రిజర్వేషన్ల గురించి చర్చించాలంటే తెలంగాణ గురించి, చర్చించుకునే పరిస్థితి ఉంటుందని సీఎం చెప్పారు. ఈ అవకాశాన్ని జారవిడుచుకుంటే చరిత్ర క్షమించదని అభిప్రాయపడ్డారు. మోడీ రాజకీయ ంగా వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుందనే ఈ ప్రక్రియను తప్పుబడుతున్నారని విమర్శించారు. కిషన్‌రెడ్డి, బండి సంజయ్ తమ ఉద్యోగాలు పోతాయనే భయంతో దీనిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆక్షేపించారు. దీన్ని రాష్ట్రంలోని అన్ని బీసీ సామాజిక వర్గాలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. జనగణనలో కులగణన చేర్చాలని సామాజికవర్గాలవారీగా సమావేశాలు నిర్వహించి మార్చి 10లోగా తీర్మానాలు చేయాలని సీఎం వారిని కోరారు.

అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి గ్రీన్‌సిగ్నల్

(మొదటిపేజీ తరువాయి)

కొలువుల భర్తీ ప్రక్రియను ఆపినట్టు తెలిపింది. ఎమ్మెల్సీ ఎన్నికలు అయిపోగానే అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల ఖాళీల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్ వెలువడనున్నది. మొత్తం 6399 అంగన్‌వాడీ టీచర్లు, 7837 హెల్పర్ల పోస్టుల భర్తీ జరుగనున్నది. జిల్లాల వారీగా ఆయా కలెక్టర్లు నోటిఫికేషన్లను జారీ చేయనున్నారు. తెలంగాణలో ఈ స్థాయిలో అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల కొలువులను భర్తీ చేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఖాళీల భర్తీ ప్రక్రియతో అంగన్వాడీ కేంద్రాలు మరింత బలోపేతం కానున్నాయి.

తాగొచ్చి వేధిస్తున్నాడని తండ్రిని చంపిన కొడుకు

(మొదటిపేజీ తరువాయి)

తండ్రి మొగిలి మద్యం సేవించినట్టు సమాచారం అందుకున్న సాయికుమార్ కోపంతో అతని కోసం వెతికాడు. ఈసీఐఎల్ బస్టాండ్ వద్ద తండ్రి ఉన్నాడని తెలుసుకొని అక్కడి వెళ్లాడు. అతన్ని చూడగానే విచక్షణ కోల్పోయిన కుమారుడు.. కత్తితో పలుమార్లు తండ్రి కడుపులో పొడిచాడు. తీవ్రంగా గాయపడిన మొగిలి అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానికులు మొగిలిని ఈసీఐఎల్ శ్రీకర్, రాఘవేంద్ర ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందాడు. సాయికుమార్ సోదరుడు అరెల్లి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ఇన్‌స్పెక్టర్ బాస్కర్‌రెడ్డి అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్టు తెలిసింది.

ప్రతిష్టాత్మకంగా కులగణన

అన్ని సంఘాలూ సహకరించాలి

విలేకర్ల సమావేశంలో బీసీ కమిషన్ చైర్మెన్ నిరంజన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీసీ కులగణను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని బీసీ కమిషన్ చైర్మెన్ జి నిరంజన్ తెలిపారు. శనివారం హైదరాబాద్‌లోని కమిషన్ కార్యాలయంలో నిర్వహించన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 50రోజుల పాటు నిర్వహించిన కులగణనలో తమ సమాచారాన్ని నమోదు చేసుకోని వారి కోసం మరో మారు ప్రభుత్వం అవకాశం కల్పించిందని గుర్తు చేశారు. జీహెచ్ఎంసీ పరిధిలో కమిషన్ చైర్మెన్‌తో పాటు సభ్యులందరూ వివిధ ప్రాంతాల్లో పర్యటించారనీ, ప్రతి చోటా సానుకూల వాతావరణమే ఉందని తెలిపారు. సుమారు రూ. 160 కోట్లు ప్రభుత్వం కేటాయించి ఈ ప్రక్రియను చేపట్టిందని గుర్తు చేశారు. సంఘాలు, పార్టీలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఆ తర్వాత విమర్శ చేసేదానికంటే ఎన్యుమరేషన్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. విలేకర్ల సమావేశంలో కమిషన్ సభ్యులు జయప్రకాశ్,ప్రత్యేక అధికారి సతీష్, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.



ఇరు దేశాల అభిమానులతో పాటు ప్రపంచ క్రికెట్ సైతం ఎంతగానో ఎదురుచూస్తున్న ముఖాముఖి సమరం భారత్, పాకిస్థాన్ ఢీ. ఇటు అభిమానులు, అటు ప్రసారదారుతో పాటు మార్కెట్ వర్గాలను అలరించేందుకు దాయాది దేశాలు సమరానికి సై అంటున్నాయి.

భావోద్వేగాలు, ఆకాశాన్నంటే అంచనాలు, విపరీత ఒత్తిడితో కూడిన భారత్, పాకిస్థాన్ పోరుకు.. మరో సమీకరణం తోడై రణాన్ని మరింత రక్తికట్టిస్తోంది. నేడు పాక్‌పై గెలుపు భారత్‌కు సెమీస్ బెర్త్ లాంఛనం చేయనుండగా.. టీమ్ ఇండియా చేతిలో ఓడితే పాకిస్థాన్ టోర్నమెంట్ నుంచి నిష్క్రమించే ప్రమాదంలో పడింది.

ఐసీసీ టోర్నమెంట్ ఆతిథ్యానికి మూడు దశాబ్దాలు నిరీక్షించిన పాకిస్థాన్..సొంతింట పండుగకు ఆరంభంలోనే దూరమయ్యే ప్రమాదం పొంచి ఉండగా.. సూపర్ ఫామ్, రెట్టించిన ఉత్సాహంతో సవాల్‌కు భారత్ ఎదురుచూస్తుంది. దుబాయ్‌లో నేడు భారత్, పాకిస్థాన్ చాంపియన్స్ ట్రోఫీ పోరు.

భారత్, పాకిస్థాన్ ఢీ నేడు

పాక్‌ను సాగనంపుతారా?

- జోరుమీదున్న టీమ్ ఇండియా
- పాకిస్థాన్‌కు నేడు చావోరేవో

మధ్యాహ్నం 2.30 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..



నవతెలంగాణ-దుబాయ్

ప్రపంచ క్రికెట్‌లో అనిశ్చితి మారుపేరు పాకిస్థాన్. కానీ, ఆ జట్టుకు నిజంగా ఓ అద్భుతం అవసరమైన సమయం ఇది మాత్రమే!. 150 కోట్ల అభిమానుల అంచనాల భారం మోస్తూ నిలకడగా రాణించే జట్టు భారత్. 2017 చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో పరాజయానికి ప్రతీకారం తీర్చుకునేందుకు టీమ్ ఇండియాకు ఇంతకుమించిన అవకాశం రాబోదు. ఓ జట్టు గెలుపే ధ్యేయంగా, మరో జట్టు ఓటమి నుంచి తప్పించుకునేందుకు ప్రణాళికలు రచిస్తుండగా.. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో భారత్, పాకిస్థాన్ నేడు తలపడనున్నాయి. భారత్ ఎటువంటి మార్పులు లేకుండా బరిలోకి దిగుతుండగా.. పాకిస్థాన్ తుది జట్టులో పలు మార్పులు ఉండే అవకాశం కనిపిస్తోంది.

విరాట్‌పైనే ఫోకస్

భారత క్రికెటర్లు జోరుమీదున్నారు. బ్యాటింగ్‌లో యువ ఆటగాళ్లు అదరగొడుతున్నారు. బౌలింగ్‌లో స్పిన్నర్లు మాయ చేస్తున్నారు. పేస్ దళపతి జస్‌ప్రీత్ బుమ్రా లేని లోటును కనిపించకుండా మహ్మద్ షమి బంగ్లాదేశ్‌పై నిప్పులు చెరిగాడు. ఆల్‌రౌండర్లు సైతం అవసరమైన వేళ అదరగొడుతున్నారు. అయినా, టీమ్ ఇండియాలో ఏదో వెలితి. అదే.. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి పేలవ ఫామ్. చివరి ఐదు వన్డేల్లో కోహ్లి లెగ్ స్పిన్నర్లకు వికెట్ కోల్పోయాడు. లెగ్ స్పిన్‌పై 46 బంతుల్లో 21 పరుగులే చేసి ఐదు సార్లు అవుటయ్యాడు. పాకిస్థాన్‌లో లెగ్ స్పిన్నర్ లేదు. కానీ అబ్రార్ అహ్మద్ బంతిని ఇరువైపులా టర్న్ చేయగలడు. మందకోడి దుబాయ్ పిచ్‌పై భారీ షాట్లు ఆడటం రిస్క్. స్ట్రయిక్‌రొటేట్ చేస్తూ భారీ స్కోరు బాదవచ్చు. ఈ అంశంలో విరాట్ కోహ్లి మాస్టర్. అచ్చొచ్చిన మార్గంలో పరుగుల వేట సాగించేందుకు విరాట్ కోహ్లికి ఇది మరో అవకాశం. ఒత్తిడితో కూడిన మ్యాచుల్లో గొప్ప ప్రదర్శన చేయటం కోహ్లికి అలవాటు. కోహ్లి నుంచి తనదైన ఇన్నింగ్స్‌ను అభిమానులు, జట్టు మేనేజ్‌మెంట్ ఆశిస్తోంది. కెప్టెన్ రోహిత్ శర్మ 2023 వన్డే వరల్డ్‌కప్‌లో పోషించిన పాత్రను పునరావృతం చేస్తున్నాడు. పవర్‌ప్లేలో విధ్వంసం సృష్టిస్తూ పరుగుల వేట సాగిస్తున్నాడు. శుభ్‌మన్ గిల్ కెరీర్ భీకర ఫామ్‌లో ఉన్నాడు. గిల్‌ను నిలువరించటం పాక్ బౌలర్లకు సవాలే. శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్ మిడిల్ ఓవర్లలో దూకుడు తగ్గించి.. స్ట్రయిక్ రొటేషన్‌పై దృష్టి నిలపాలి. రవీంద్ర జడేజా, హార్దిక్ పాండ్య అవసరం నేడు జట్టుకు రావచ్చు. మహ్మద్ షమి, హర్షిత్ రానాలు పేస్ బాధ్యతలు పంచుకోనుండగా.. కుల్దీప్ యాదవ్‌తో కలిసి అక్షర్, జడేజాలు మాయ చేయనున్నారు.

బాబర్‌పైనే ఆశలు

పాకిస్థాన్ ప్రధాన బ్యాటర్ బాబర్ ఆజామ్. ఇటీవల బాబర్ స్థాయికి తగ్గ ప్రదర్శన చేయటం లేదు. బౌలర్లపై ఆశించిన ఆధిపత్యం చూపించటంలో తేలిపోతున్నాడు. ఎదురుదాడి చేయటంలో బాబర్ తేలిపోతున్నాడు. ఇక స్పిన్నర్లను ఆడాలంటే ముందే చేతులెత్తేస్తున్నాడు. ఆరంభ మ్యాచ్‌లో కివీస్ చేతిలో ఓటమికి సైతం బాబర్ మందకోడి ఇన్నింగ్సే కారణం. స్ట్రయిక్ రొటేట్ చేయటంలో బాబర్ విఫలమవుతున్నాడు. భారత్‌కు బాబర్‌కు మంచి రికార్డుంది. దుబాయ్ పిచ్‌లపై ఆడిన అనుభవం సొంతం. కానీ భారత్‌లో నాణ్యమైన ముగ్గురు స్పిన్నర్లను ఎదుర్కొవటం కఠిన సవాలే. యువ బ్యాటర్ సల్మాన్ ఆఘా మ్యాచ్‌లో ఎక్స్ ఫ్యాక్టర్‌గా నిలువనున్నాడు. దుబాయ్ పిచ్‌పై మిడిల్ ఓవర్లలో పరుగులు చేయటం కష్టం. 2024 నుంచి మిడిల్ ఓవర్లలో 88.07 స్ట్రయిక్‌రేట్, 65 సగటుతో రాణిస్తున్న బ్యాటర్ సల్మాన్. కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్, సయిద్ షకీల్‌లు సైతం పాక్‌కు కీలకం కానున్నారు. హరీశ్ రవూఫ్, నసీం షా, షహీన్ షా అఫ్రిదిలు గతంలోనూ భారత్‌కు సవాల్ విసిరారు. నేడూ ఆరంభ ఓవర్లలో పిచ్ నుంచి సీమ్ రాబట్టి భారత బ్యాటర్లను ఇరకాటంలో పడేసేందుకు ఎదురుచూస్తున్నారు. అన్నింటికి మించి.. ఐసీసీ టోర్నమెంట్ ఆతిథ్యం కోసం 30 ఏండ్ల ఎదురుచూసిన పాకిస్థాన్ నేడు భారత్ చేతిలో ఓడితే గ్రూప్ దశ నుంచే నిష్క్రమించనుంది. అప్పుడు స్వదేశంలో ఐసీసీ క్రికెట్ పండుగ కొనసాగినా.. అందులో పాకిస్థాన్ రేసులో ఉండదు. దీంతో పాక్ క్రికెటర్లు నేడు చావోరేవో తేల్చుకునేందుకు సిద్ధమై బరిలోకి దిగనున్నారు.

పిచ్, వాతావరణం

దుబాయ్‌లో నేడు భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌కు పాత పిచ్‌ను వాడనున్నారు. ఇక్కడి పాత పిచ్‌లు మందకోడిగా ఉంటాయి. మిడిల్ ఓవర్లలో పరుగుల వేట గగనం. రాత్రి వేళ మంచు ప్రభావం లేకపోవటంతో టాస్ నెగ్గిన జట్టు తొలుత బ్యాటింగ్ చేసేందుకు మొగ్గుచూపనుంది. మ్యాచ్ సాగుతున్న కొద్ది బ్యాటర్లకు పిచ్ మరింత సవాల్ విసురుతోంది. పవర్‌ప్లేలో ఇరు జట్లు ధనాధన్ షోకు సిద్ధం అవనున్నాయి. టాస్ నెగ్గిన జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకునే వీలుండగా.. నేటి మ్యాచ్‌కు ఎటువంటి వర్షం సూచనలు లేవు.

తుది జట్లు (అంచనా) :

భారత్ : రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, హర్షిత్ రానా, మహ్మద్ షమి, కుల్దీప్ యాదవ్.

పాకిస్థాన్ : ఇమామ్ ఉల్ హక్, బాబర్ ఆజామ్, సయిద్ షకీల్, మహ్మద్ రిజ్వాన్ (కెప్టెన్, వికెట్ కీపర్), సల్మాన్ ఆఘా, తయ్యబ్ తాహిర్, ఖుష్దిల్ షా, షహీన్ షా అఫ్రిది, నసీం షా, హరీశ్ రవూఫ్, అబ్రార్ అహ్మద్.

9/11 మెగా ఈవెంట్లలో పాకిస్థాన్‌పై భారత్‌కు తిరుగులేని రికార్డుంది. ఐసీసీ వరల్డ్‌కప్, చాంపియన్స్ ట్రోఫీ సహా ఆసియా కప్‌లో భారత్, పాక్ తలపడిన చివరి 11 వన్డేల్లో టీమ్ ఇండియా తొమ్మిదింట విజయాలు సాధించింది.

3/5 ఐసీసీ ప్రపంచకప్‌లో దాయాది పాక్‌పై భారత్‌కు అదిరే గణాంకాలు ఉన్నాయి. కానీ చాంపియన్స్ ట్రోఫీలో అనూహ్యంగా పాకిస్థాన్ పైచేయి సాధించింది. చాంపియన్స్ ట్రోఫీలో దాయాది జట్లు తలపడిన చివరి ఐదు వన్డేల్లో ఏకంగా మూడింట పాకిస్థాన్ గెలుపొందింది. 2017 చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ సైతం అందులో ఒకటి.

15 14000 పరుగుల మైలురాయి అందుకునేందుకు విరాట్ కోహ్లి చేయాల్సిన పరుగులు 15. నేడు పాక్‌పై 15 పరుగులు చేస్తే ప్రపంచ క్రికెట్‌లో 14 వేల పరుగులు సాధించిన మూడో క్రికెటర్‌గా కోహ్లి చరిత్ర సృష్టించనున్నాడు. సచిన్ (18426), సంగక్కర (14234) ఇప్పటికే ఈ క్లబ్‌లో ఉన్నారు.

గుర్వీర్ సింగ్ రికార్డు

5000మీ ఇండోర్ రేసు



న్యూఢిల్లీ : భారత యువ స్ప్రింటర్, ఆర్మీ రన్నర్ గుల్వీర్ సింగ్ మరో రికార్డు సాధించాడు. బోస్టన్‌లో జరుగుతున్న బియు డిఎంఆర్ చాలెంజ్‌లో 5000 మీటర్ల ఇండోర్ రేసులో గుల్వీర్ సింగ్ భారత స్ప్రింటర్ల 13 నిమిషాల అడ్డుగోడను దాటేశాడు. రేసును 12.59.77 సెకండ్లలోనే పూర్తి చేసి నాల్గో స్థానంలో నిలిచాడు. కోలె హెకర్ (12.57.82), కూపర్ టియరె (12.57.97), జాక్ రేనర్ (12.59.43)లు వరుసగా పసిడి, రజత, కాంస్య పతకాలు సాధించారు. గుల్వీర్ సింగ్ నాల్గో స్థానంలో నిలిచి మెడల్‌కు దూరమైనా.. 5000 మీటర్ల ఇండోర్ రేసులో ఆసియా రికార్డును నెలకొల్పాడు. ఇటీవల 13.08.41 సెకండ్లలో రేసు పూర్తి చేసిన గుల్వీర్ థాయ్‌లాండ్ స్ప్రింటర్ రికార్డును అధిగమించాడు. కానీ తాజా రేసులో గుల్వీర్ సింగ్ స్వీయ రికార్డును బద్దలు కొట్టాడు. దీంతో ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్స్‌కు గుల్వీర్ సింగ్ నేరుగా అర్హత సాధించనున్నాడు. 13.01.00 సెకండ్లను ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్స్‌కు అర్హత ప్రమాణికంగా నిర్ణయించారు. 5000 మీటర్ల అవుట్‌డోర్ రేసు రికార్డు సైతం గుల్వీర్ సింగ్ పేరిటే ఉంది. 13.11.82 సెకండ్లలో అవుట్‌డోర్ రేసును గుల్వీర్ సింగ్ ముగించారు. ఇండోర్ రేసులో మలుపులు ఎక్కువ దీంతో రేసు పూర్తి చేసే సమయం పెరుగుతుంది. కానీ అవుట్‌డోర్‌లో మలుపులు తక్కువ, వేగంగా రేసును పూర్తిచేయవచ్చు. 12 సెకండ్ల మెరుగైన టైమింగ్ సాధించినా.. అవుట్‌డోర్ జాతీయ రికార్డుగా తాజా గణాంకాలను పరిగణించరు. కేవలం ఇండోర్ రేసు రికార్డుగానే చూస్తారని జాతీయ అథ్లెటిక్స్ చీఫ్ కోచ్ రాధాకృష్ణన్ నాయర్ తెలిపారు.

టైటిల్ పోరుకు సౌరవ్ ఘోషల్

పీఎస్‌ఏ చాలెంజర్ టూర్ ఈవెంట్



సిడ్నీ (ఆస్ట్రేలియా): స్క్వాష్ ప్రపంచ మాజీ నం.10, భారత వెటరన్ ఆటగాడు సౌరవ్ ఘోషల్ (38) రిటైర్మెంట్ నిర్ణయం వెనక్కి తీసుకుని బరిలోకి దిగిన తొలి ఈవెంట్‌లోనే సత్తా చాటాడు. సిడ్నీలో జరుగుతున్న పిఎస్‌ఏ చాలెంజర్ టూర్ ఈవెంట్‌లో సౌరవ్ ఘోషల్ ఫైనల్‌కు చేరుకున్నాడు. ఆక్టేన్ సిడ్నీ క్లాసిక్‌లో వరల్డ్ నం.141 డోవ్లింగ్ (ఆస్ట్రేలియా)పై 3-1 (11-9, 5-11, 11-1, 11-2)తో సెమీఫైనల్లో సౌరవ్ ఘన విజయం సాధించాడు. అంతకుముందు క్వార్టర్‌ఫైనల్లో దక్షిణ కొరియా ఆటగాడిపై 3-0 (11-6, 11-6, 11-5)తో ఏకపక్ష విజయం నమోదు చేశాడు. నేడు టైటిల్ పోరులో టాప్ సీడ్ మలేషియా ఆటగాడు బ్రయాన్ లిమ్‌తో సౌరవ్ ఘోషల్ తలపడనున్నాడు.

మెస్సి ఆటోగ్రాఫ్ అడిగాడని..

మ్యాచ్ రిఫరీపై క్రమశిక్షణ చర్యలు



న్యూఢిల్లీ : ప్రపంచ ఫుట్‌బాల్ స్టార్ లియోనల్ మెస్సి ఆటోగ్రాఫ్ అడిగినందుకు మ్యాచ్ రిఫరీపై అమెరికా, కరీబియన్ ఫుట్‌బాల్ సమాఖ్య క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. కాన్‌కాఫ్ చాంపియన్స్ కప్‌లో భాగంగా ఇంటర్ మియామి, స్పోర్టింగ్ కాన్సాస్ సిటీ మ్యాచ్ శుక్రవారం జరిగింది. ఇంటర్ మియామి 1-0తో విజయం సాధించగా.. 56వ నిమిషంలో మెస్సి గెలుపు గోల్ కొట్టాడు. మ్యాచ్ అనంతరం రిఫరీ మార్కో ఆంటోనియో ఒర్టిజ్ నావ..ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న కుటుంబ సభ్యుడి కోసం మెస్సిని ఆటోగ్రాఫ్ అడిగాడు. రిఫరీ అభ్యర్థన మన్నించిన మెస్సి ఆటోగ్రాఫ్‌తో పాటు తన జెర్సీని సైతం అందజేశాడు. కానీ రిఫరీ అభ్యర్థన క్రమశిక్షణ నియమావళికి విరుద్ధంగా ఉండటంతో ఫుట్‌బాల్ సమాఖ్య అధికారులు అతడిపై చర్యలకు పూనుకున్నారు.

నవచిత్రం

ఆద్యంతం వినోదభరితం



సందీప్ కిషన్

సందీప్ కిషన్ నటించిన తన 30వ చిత్రం 'మజాకా'. త్రినాథరావు నక్కిన దర్శకత్వం వహించారు. ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మించారు. బాలాజీ గుత్తా సహ నిర్మాత.

రీతు వర్మ హీరోయిన్. 'మన్మథుడు' ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషించారు. శివరాత్రి కానుకగా ఈనెల 26న థియేటర్లలో గ్రాండ్‌గా ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో సందీప్ కిషన్ శనివారం మీడియాతో ముచ్చటించారు.

- గతంలో కూడా కామెడీ సినిమాలు చేశాను. 'బీరువా'లో నా క్యారెక్టర్‌కి ఫుల్ లెంత్ కామెడీ టింజ్ ఉంటుంది. 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్' కామెడీ సినిమానే కానీ అందులో నా క్యారెక్టర్ టెన్షన్‌లో ఉంటుంది. కానీ ఈ సినిమా మాత్రం నేను చేసిన ఫుల్ లెంత్ కామెడీ ఎంటర్టైనర్. క్యారెక్టర్ చాలా ఎనర్జిటిక్‌గా ఉంటుంది.
- ఇందులో నా క్యారెక్టర్ పేరు కృష్ణ. నేను, నాన్న ఒకే ఇంట్లో బ్యాచ్‌లర్స్‌గా బతుకుతుంటాం. మమల్ని ఎవరూ పండగలకి, పబ్బాలకి పిలవరు. తాగిపడిపోయే తండ్రీ కొడుకులుగా కనిపిస్తాం. సినిమాలో చాలా సర్‌ప్రైజ్‌లు ఉంటాయి. చాలా ఎంటర్ టైన్మెంట్ ఉంటుంది. ఒక్కమాటలో చెప్పాలంటే ఇదొక లాఫ్ రైడ్ సినిమా. ఇప్పటివరకూ రాని కాన్సెప్ట్ ఈ సినిమాలో ఉంది. ఇది ఆడియన్స్‌ని సర్‌ప్రైజ్ చేస్తుంది. అందరూ కలసి చూడదగ్గ సినిమా చేయాలనే ఉద్దేశంతో చేసిన సినిమా ఇది. రావు రమేష్‌తో వర్క్ చేయడం చాలా బాగా అనిపించింది. మా కెమిస్ట్రీ చాలా నేచురల్‌గా వర్క్ అవుట్ అయ్యింది. ఆయన చాలా మంచి సినిమాలు చేశారు. ఈ సినిమా కూడా నటుడిగా ఆయకి ఇంకా రెస్పెక్ట్‌ని తీసుకొస్తుందని నమ్ముతున్నాను.
- లియోన్ మ్యూజిక్ నాకు చాలా ఇష్టం. తన మ్యూజిక్ ఈ సినిమాకి ఫ్రెష్‌నెస్ తీసుకొచ్చింది. బ్లాక్ బస్టర్ ఆల్బమ్ కావాలని చెప్పాను. అయితే పాటల్ని జనాల్లోకి తీసుకెళ్ళే సమయం దొరకలేదు. అయినప్పటికీ 'బేబమ్మ, సోమ్మసిల్లి పోతున్నావే' పాటలు జనాల్లోకి ఫాస్ట్‌గా వెళుతున్నాయి. సినిమా రిలీజ్ తరువాత రీచ్ మరింతా పెరుగుతుందని ఆశిస్తున్నాను. దర్శకుడు త్రినాథ్‌కి సినిమా గ్రామర్ తెలుసు. సీన్‌ని ఎలా తీస్తే పండుతుందో తెలిసిన డైరెక్టర్. అందుకే వరుసగా బ్లాక్ బస్టర్స్ కొడుతున్నారని భావిస్తున్నాను. నిర్మాతలు రాజేష్, అనిల్ చాలా పాజిటివ్‌గా కలసి పని చేస్తారు.



నాని, ఆది పినిశెట్టి

చాలా సర్‌ప్రైజ్‌లు ఉన్నాయి

'వైశాలి'తో సూపర్‌హిట్‌ని అందించిన హీరో ఆది పినిశెట్టి, దర్శకుడు అరివళగన్‌లు రెండోసారి మరో ఇంట్రెస్టింగ్ సూపర్‌నేచురల్ క్రైమ్ థ్రిల్లర్ 'శబ్దం' కోసం చేతులు కలిపారు. 7జి ఫిల్మ్స్ శివ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సిమ్రాన్, లైలా, లక్ష్మీ మీనన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ఈ సినిమా ఈనెల 28న ఆంధ్రాలో ఎన్ సినిమాస్, నైజాంలో మైత్రి డిస్ట్రిబ్యూషన్ ద్వారా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.

ఈ వేడుకు ముఖ్య అతిథిగా హాజరైన హీరో నాని మాట్లాడుతూ,'ఆది ఈ సినిమాపై ఎందుకు అంత కాన్ఫిడెంట్‌గా ఉన్నాడో నాకు తెలుసు. ఈ సినిమా ఆల్రెడీ చూశాను. ఇది టెక్నికల్లీ టాప్ నాచ్ ఫిల్మ్. సినిమాలో సర్‌ప్రైజ్ చేసే విషయాలు చాలా ఉన్నాయి. సౌండ్ ఒక వెపన్ అని, ఒకరకమైన కొత్త యాంగిల్‌ని సినిమాలో చూపించారు. సౌండ్ మిక్సింగ్ టీం అందరికీ హ్యాట్సాఫ్. నాకు 'వైశాలి' పాటలు చాలా ఇష్టం. తమన్ టాప్ ఆల్బం అది. 'శబ్దం'లో పాటలు కూడా చాలా నచ్చాయి. సినిమాని చాలా గ్రిప్పింగ్‌గా తీశారు. హర్రర్ సినిమా చూసి కళ్ళల్లో నీళ్ళు తిరుగుతాయని ఎప్పుడూ అనుకోలేదు. మంచి కథ, ఎమోషన్ ఉన్న హర్రర్ సినిమా ఇది' అని తెలిపారు.

"శబ్దం' జర్నీ 16 ఏళ్ల క్రితం మొదలైంది. వైశాలి లేకపోతే 'శబ్దం' వుండేది కాదు. మా డైరెక్టర్ అరివళగన్‌కి థ్యాంక్స్. 'వైశాలి' నా కెరీర్‌లో స్పెషల్ మూవీ. అలాగే ఈ సినిమా కూడా స్పెషల్ మూవీ అవుతుందని కోరుకుంటున్నాను. తమన్ ఈ సినిమాకి ఇంపార్టెంట్ పర్సన్. విజువల్‌కి తగిన మ్యూజిక్ ఇచ్చారు. టెక్నికల్‌గా ఈ సినిమా చాలా అద్భుతంగా ఉంటుంది' అని హీరో ఆది పినిశెట్టి చెప్పారు. దర్శకుడు అరివళగన్ మాట్లాడుతూ,"వైశాలి' పెద్ద కమర్షియల్ హిట్ అయ్యింది. అది వాటర్ బ్యాక్ డ్రాప్‌లో ఉన్న కథ. ఆది, నేను మళ్ళీ సినిమా చేయాలని అనుకున్నప్పుడు సౌండ్‌ని హర్రర్ థీమ్‌గా తీసుకోవాలని అనుకున్నాం. సౌండ్‌ని విజువలైజ్ చేసి హర్రర్ క్రియేట్ చేయడం ఛాలెంజ్‌గా అనిపించింది. తమన్ నా బెస్ట్ ఫ్రెండ్. విజువల్ కంటే పదిరెట్లు ఎక్కువ ఇంపాక్ట్ ఉన్న మ్యూజిక్ ఇచ్చారు' అని అన్నారు.

ప్రతి మహిళ చూడాల్సిన సినిమా



ఆమని, వికాస్ వశిష్ఠ, మౌనిక రెడ్డి, ప్రగతి, సునయన, కేదార్ శంకర్, ప్రమోదినీ, తదితరులు కీలక పాత్రల్లో నటించిన సినిమా 'నారి'. సూర్య వంటిపల్లి దర్శకుడు. శశి వంటిపల్లి నిర్మాత. మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 7న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు ఈ సినిమా రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో శనివారం ఈ చిత్ర ట్రైలర్‌ను నిర్మాత దిల్ రాజు రిలీజ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,' మహిళల గురించి ఒక మంచి కథతో ఈ సినిమాను రూపొందించినట్లు ట్రైలర్‌తో తెలుస్తోంది. ట్రైలర్ చాలా బాగుంది. కొత్త ప్రొడ్యూసర్, డైరెక్టర్ ఇలాంటి మంచి ప్రయత్నం చేయడం సంతోషకరం. ఈ సినిమా గొప్ప విజయం సాధించాలని కోరుకుంటున్నా' అని తెలిపారు. 'మహిళల గొప్పదనం చెప్పేలా మా దర్శకుడు సూర్య వంటిపల్లి దీన్ని రూపొందించారు. ప్రతి మహిళ చూడాల్సిన చిత్రమిది. ఈరోజు సమాజంలో మహిళలకు జరుగుతున్న అన్యాయాల్ని ప్రశ్నిస్తుందీ మూవీ' అని నటి ఆమని చెప్పారు. దర్శకుడు సూర్య వంటిపల్లి మాట్లాడుతూ,'మహిళలకు రక్షణ కావాలి, మహిళల్ని గౌరవించాలి అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమాను రూపొందించాను. మా మూవీలో ఒక మహిళ జీవితాన్ని మూడు దశల్లో చూపిస్తున్నాం. 13-20 ఏళ్ల వయసున్న ఆడపిల్లలను వారి తల్లిదండ్రులు థియేటర్స్‌కు తీసుకెళ్లి మా మూవీ చూపించాలని కోరుతున్నా. 'నారి' లాంటి మూవీ చేశానని నా జీవితంలో గర్వంగా చెప్పుకోగలను' అని అన్నారు.

'మహిళల కోసం చేసిన మూవీ. అయితే ప్రేక్షకులంతా సకుటుంబంగా చూసేలా ఉంటుంది. మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 7న థియేటర్స్‌లో రిలీజ్ అవుతున్న మా సినిమాకు మీరు ఇచ్చే రెస్పాన్స్ కోసం వేచి చూస్తున్నాం' అని నిర్మాత శ్రీమతి శశి వంటిపల్లి చెప్పారు.

'జిగేల్' రిలీజ్‌కి రెడీ



త్రిగుణ్, మేఘా చౌదరి

త్రిగుణ్, మేఘా చౌదరి జంటగా మల్లి యేలూరి దర్శకత్వం వహిస్తున్న కామెడీ థ్రిల్లర్ 'జిగేల్'. ఈ చిత్రాన్ని డా.వై.జగన్ మోహన్, నాగార్జున అల్లం నిర్మిస్తున్నారు.

ఇటీవలే విడుదలైన ఈ మూవీ టీజర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పటికే సాంగ్స్‌కి వచ్చిన ట్రెమండస్ రెస్పాన్స్‌తో సినిమా మ్యూజికల్ హిట్ అయ్యింది. తాజాగా మేకర్స్ రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేశారు. మార్చి 7న సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది.

ప్రముఖ హాస్యనటులంతా ముఖ్య పాత్రల్లో రూపొందుతున్న ఈచిత్రం మాస్, క్లాస్ ప్రేక్షకులందర్నీ రెండున్నర గంటల ఎంజాయ్ చేసేలా ఉంటుంది. టాప్ ప్రొడక్షన్ వాల్యూస్‌తో ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించామని నిర్మాతలు డా.వై.జగన్ మోహన్, నాగార్జున అల్లం తెలిపారు. షియజి షిండే, పోసాని కృష్ణమురళి, రఘుబాబు, పృథ్వీ రాజ్, మధు నందన్, ముక్కు అవినాశ్, మేక రామకృష్ణ, నళిని, జయవాణి, అశోక్, గడ్డం నవీన్, చందన, రమేష్ నీల్, అబ్బా టీవీ డా. హరిప్రసాద్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి డైరెక్టర్: మల్లి యేలూరి, స్టోరీ- స్క్రీన్ ప్లే: నాగార్జున అల్లం, డీఓపీ : వాసు, డైలాగ్స్: రమేశ్ చెప్పాల, నాగార్జున అల్లం, మ్యూజిక్ డైరక్టర్: ఆనంద్ మంత్ర, ఎడిటింగ్ : కోటగిరి వెంకటేశ్వరరావు, డ్యాన్స్ : చంద్ర కిరణ్, ఫైట్స్ : డ్రాగన్ ప్రకాష్, మల్లి, లిరిక్స్ : భాస్కర భట్ల, ఆనంద్ మంత్ర.

భరతనాట్యం నేపథ్యంలో 'అందెల రవమిది'

ఇంద్రాని దవులూరి ప్రధాన పాత్రలో నటిస్తూ, దర్శకత్వం వహిస్తున్న సినిమా 'అందెల రవమిది'. శివ భట్టిప్రోలు సమర్పణలో నాట్యమార్గం ప్రొడక్షన్స్ పతాకంపై ఇంద్రాని దవులూరి నిర్మిస్తున్నారు.



ఇంద్రాని దవులూరి

విక్రమ్ కొల్లూరు, తనికెళ్ల భరణి, ఆదిత్య మీనన్, జయలలిత, ఆది లోకేష్, ఐడీపీఎల్ నిర్మల కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా విడుదలకు ముందే డీసీ సౌత్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో బెస్ట్ డెబ్యూ ఫిల్మ్, ఇండియా ఇండిపెండెంట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో బెస్ట్ ఉమెన్ మేడ్ ఫిల్మ్, గ్లోబల్ ఇండియా ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో బెస్ట్ డైరెక్టర్‌గా పలు పురస్కారాలు గెల్చుకోవడం విశేషం. ఈ సినిమా టీజర్‌ను దర్శకుడు హరీశ్ శంకర్ రిలీజ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'మన కళలు, సంస్కృతీ సంప్రదాయాల మీద ఇంద్రానికి ఎంతో మక్కువ. ఆ ఇష్టంతోనే యూఎస్‌లో పిల్లలకు క్లాసికల్ డ్యాన్స్‌లు నేర్పిస్తుంటారు. హద్దులు దాటుతున్న కమర్షియల్ ఎలిమెంట్స్‌తో సినిమాలు వస్తున్న ఈ ట్రెండ్‌లో ఎలాంటి లాభాపేక్ష లేకుండా మన కల్చర్‌ను తెలియజెప్పాలనే ప్రయత్నంతో ఈ చిత్రాన్ని రూపొందించారు' అని తెలిపారు.

"సాగరసంగమం, శంకరాభరణం' వంటి మూవీస్ వచ్చిన తర్వాత చాలామంది మన సంగీతం, నృత్యం నేర్చుకోవడం మొదలుపెట్టారు. అలాంటి ఇంపాక్ట్ కలిగించాయి ఆ సినిమాలు. భరతనాట్యం నేపథ్యంగా చేసిన సినిమా ఇది. మన కళల్ని తెలియజేసేందుకు ఇంత శ్రమకోర్చి ఈ సినిమా రూపొందించిన ఇంద్రానికి అభినందనలు' అని నటుడు తనికెళ్ల భరణి చెప్పారు. నటి, ప్రొడ్యూసర్, డైరెక్టర్ ఇంద్రాని దవులూరి మాట్లాడుతూ, 'భరతనాట్యం 2 వేల ఏళ్ల నాటి నృత్య కళ. ఈ కళను బతికించుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా మన కళల్ని తెలియజేయాలని ఉద్దేశ్యంతో ఈ సినిమాను రూపొందించాం' అని తెలిపారు.

పక్కా మాస్ బీట్‌తో 'రెడ్డి మామ..' సాంగ్

చంద్రహాస్ నటిస్తున్న కొత్త సినిమా 'బరాబర్ ప్రేమిస్తా'. సంపత్ రుద్ర దర్శకుడు. కాకర్ల సత్యనారాయణ సమర్పణలో సిసి క్రియేషన్స్, ఎవిఆర్ మూవీ వండర్స్ బ్యానర్లపై గెడా చందు, గాయత్రి చిన్ని, ఎవిఆర్ నిర్మిస్తున్నారు.

మిస్ ఇండియా ఫైనలిస్ట్ మేఘనా ముఖర్జీ హీరోయిన్‌గా నటిస్తోంది. అర్జున్ మహీ ("ఇష్టంగా" ఫేమ్) ప్రతి నాయకుడిగా నటిస్తున్నారు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఓ మాస్ బీట్ సాంగ్‌ను నిర్మాత దిల్ రాజు రిలీజ్ చేశారు.



'రెడ్డి మామ' అంటూ హుషారుగా సాగే ఈ పాటను సురేష్ గంగుల రచించారు. నకాష్ అజీజ్, సాహితి చాగంటి ఆలపించగా, ఆర్ఆర్ ధృవన్ మంచి ఊపున్న బీట్‌ను అందించారు. ఇన్‌స్టంట్ చార్ట్ బస్టర్‌గా ఈ పాట ఉందని దిల్ రాజు మెచ్చుకున్నారు.

త్వరలోనే రిలీజ్ కాబోతోన్న ఈ చిత్రంలో మురళీధర్ గౌడ్, లక్ష్మణ్ మీసాల, మధునందన్, అభయ్ నవీన్, రాజశేఖర అనింగి, డాక్టర్ భరణి, కీర్తిలతా గౌడ్, సునీత మనోహర్ తదితరులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి నిర్మాతలు : గెడా చందు, గాయత్రి చిన్ని, ఎవిఆర్, డైరెక్టర్ : సంపత్ రుద్ర, స్క్రీన్ ప్లే : సంపత్ రుద్ర, ఎంఏ తిరుపతి, కథ : ఎంఏ తిరుపతి, డైలాగ్స్: రమేష్ రాయ్, డీవోపీ : వైఆర్ శేఖర్, మ్యూజిక్ : ఆర్ఆర్ ధ్రువన్, ఎడిటర్ : బొంతల నాగేశ్వర రెడ్డి.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగాలు.. ఇద్దరి అరెస్ట్

- పరారీలో మరికొందరు



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

నకిలీ ధ్రువపత్రాలతో వ్యవసాయ శాఖలో ఉద్యోగాలు పొందిన ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశామని గద్వాల డీఎస్పీ మొగులయ్య తెలిపారు. ఫేక్ సర్టిఫికెట్లతో నరేశ్ కుమార్ అనే వ్యక్తి 2017లో గద్వాల జిల్లా మల్దకల్ వ్యవసాయ శాఖలో ఉద్యోగం పొందాడనే వ్యవహారం ఇటీవల బయటకు వచ్చింది. గద్వాల జిల్లా వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేయగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. నరేశ్‌కుమార్ తరహాలోనే పెరుమాల నాగరాజు కూడా నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగం పొందినట్టు తేలింది. మధ్యవర్తి బాలకృష్ణ ద్వారా వారు ఉద్యోగాలు పొందినట్టు తెలిసింది. దీంతో ఏఈవో నరేశ్‌కుమార్, నాగరాజును పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాలిలా ఉన్నాయి..నిందితులు ఒక్కొక్క ధ్రువపత్రానికి రూ.90వేల నుంచి రూ.1.20 లక్షల వరకు ఖర్చు చేశారని, యూపీలోని పలు యూనివర్సిటీల నుంచి అగ్రికల్చర్ డిప్లమా చేసినట్టు సర్టిఫికెట్లు సృష్టించారని పోలీసులు చెప్పారు. వీరికి ఉద్యోగం ఇప్పించిన మధ్యవర్తి బాలకృష్ణ పరారీలో ఉండటంతో పూర్తి సమాచారం బయటకు రాలేదని తెలిపారు. ఉత్తరప్రదేశ్‌లోని, పరిదాపూర్, హాజీపూర్ యూనివర్సిటీ అండి యూనివర్సిటీ నుంచి అగ్రికల్చర్ డిప్లమా పట్టాలు పొందినట్టు నిర్ధారణకు వచ్చారు. వ్యవసాయ శాఖలో కాట్రవత్ నరేష్ (తండ్రి లాల్యా) డిప్లమా చదువకుండా నకిలీ డిగ్రీ సర్టిఫికేట్స్ పొంది వాటి ద్వారా ఏఈఓగా ఉద్యోగం పొందాడు. అతని స్వగ్రామం నాగర్‌కర్నూల్ జిల్లా, అచ్చంపేట మండలం లింగోటంతండా. పెంచికలపాడు గ్రామంలో ఏడాది, మల్దకల్ మండలంలో ఏడాది విధులు నిర్వహించి ఆ తర్వాత డిప్యుటేషన్‌పై 2019 మార్చిలో లింగాల మండలం, కోమటికుంట గ్రామానికి బదిలీపై వెళ్లారు. అతను ఉద్యోగం కోసం ఉత్తరప్రదేశ్ రాష్ట్రం గాజీపూర్ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీలో డిప్లమా ఇన్ అగ్రికల్చర్ ఇంజినీరింగ్ చదివినట్టు నకిలీ సర్టిఫికెట్ అందజేశారు. నకిలీ సర్టిఫికెట్లతో నరేష్ 2017 జనవరి 28వ తేదీ నుంచి 2023 డిసెంబర్ 31 వరకు ఉద్యోగంలో ఉండి ప్రభుత్వాన్ని మోసం చేసి జీతం తీసుకున్నాడు. ఆయన 2024 జనవరి ఒకటో తేదీన ఉద్యోగానికి రాజీనామా చేశాడు. నకిలీ సర్టిఫికెట్లతో ఉద్యోగం పొందిన వ్యవహారంపై గద్వాల జిల్లా వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సంగీతలక్ష్మి గద్వాల టౌన్ పోలీసుస్టేషన్‌లో 2024 మార్చి 15న ఫిర్యాదు చేశారు. దాంతో పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. నరేష్‌తో పాటు జగదీష్, శివ శంకర్, రవీందర్, జెరూపుల డాక్య మరికొంత మంది మధ్యవర్తి బాలకృష్ణ (ప్రిన్సిపాల్ అని సమాచారం)కి డబ్బులు చెల్లించి డిప్లొమా చదువకుండా చదివినట్టు నకిలీ సర్టిఫికెట్స్ తీసుకుని వాటి ద్వారా ఉద్యోగాలు పొందినట్టు బయటపడింది. కొంత మంది వాటి ద్వారా ఎగ్జామ్స్ రాశారని తెలిసింది. పోలీసులు నరేష్‌ను, నాగరాజును అరెస్టు చేసి, నకిలీ సర్టిఫికెట్లను స్వాధీనం చేసుకున్నారు. మిగతా నిందితులను పట్టుకున్న తర్వాత పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు

- విద్యార్థినుల తల్లిదండ్రుల ఫిర్యాదుతో పోలీసుల విచారణ



నవతెలంగాణ-కొండపాక

విద్యాబుద్ధులు నేర్పి ఉన్నతులుగా తీర్చిదిద్దాల్సిన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ఓ ప్రబుద్ధుడు విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. సదరు ఉపాధ్యాయుడి వేధింపులు భరించలేని విద్యార్థినులు తల్లిదండ్రులకు, ప్రధానోపాధ్యాయునికి విషయాన్ని తెలిపారు. సదరు ఉపాధ్యాయునిపై పోక్సో కేసు నమోదైంది. వివరాల్లోకి వెళ్తే..

సిద్దిపేట జిల్లా కొండపాక మండలం ఖమ్మం పల్లి ఉన్నత పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుడు కొంతమంది విద్యార్థినులను ప్రాక్టికల్స్ పేరుతో సైన్స్ ల్యాబ్‌లోకి తీసుకెళ్లి అసభ్యకరంగా ప్రవర్తించాడు. ఈ తతంగం కొంతకాలంగా సాగుతోంది. సదరు ఉపాధ్యాయుని వేధింపులు భరించలేని కొంతమంది విద్యార్థినులు శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ప్రధానోపాధ్యాయులు శనివారం జిల్లా విద్యాశాఖ అధికారికి సమాచారం ఇచ్చారు. అలాగే, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాఠశాలకు చేరుకొని ఉపాధ్యాయులను నిలదీశారు. సమాచారం అందుకున్న త్రీటౌన్ సీఐ విద్యాసాగర్ పాఠశాలకు చేరుకొని ప్రాథమిక విచారణ చేశారు. మహిళా పోలీస్ స్టేషన్ సీఐ దుర్గా విద్యార్థినులతో ప్రత్యేకంగా మాట్లాడి సమాచారాన్ని సేకరించారు. ఈ సందర్భంగా సీఐ విద్యాసాగర్ మాట్లాడుతూ.. విద్యార్థినుల తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదు తీసుకున్నట్టు తెలిపారు. ఈ మేరకు పోక్సో కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు చెప్పారు. ఈ విషయం బయట పడటంతో సదరు ఉపాధ్యాయుడు మూడ్రోజుల నుంచి సెలవులో ఉన్నాడు.

డబ్బా పాలు వికటించి నాలుగు నెలల కవల పిల్లలు మృతి

- గొల్లపల్లి గ్రామంలో విషాదం



నవతెలంగాణ- గణపురం

అప్పటి వరకు తల్లి ఒడిలో కేరింతలు కొడుతూ ఆడుకున్న ఇద్దరు పసికందులు.. డబ్బా పాలు తాగిన కొద్ది సేపట్లోనే ప్రాణం కోల్పోయారు. ఈ ఘటన భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని గొల్లపల్లి గ్రామంలో శనివారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి.. మర్రి లాస్యశ్రీ -అశోక్ దంపతులకు రెండో సంతానంలో కవల పిల్లలుగా పాప, బాబు (4నెలలు) పుట్టారు. లాస్యశ్రీ డెలివరీ అయ్యాక పుట్టిల్లు నగరంపల్లి గ్రామానికి వచ్చి నాలుగు నెలలుగా అక్కడే ఉంటోంది. ఇద్దరు పిల్లలకు పాలు సరిపోకపోవడంతో డబ్బా పాలు తాగిస్తోంది. శనివారం గణపురం నుంచి డబ్బా పాల ప్యాకెట్‌ను తీసుకొచ్చారు. లాస్య వాటిని కలిపి ఇద్దరు పిల్లలకు తాగించి పడుకోబెట్టింది. అరగంట తర్వాత పాపలో ఎలాంటి కదలికలూ లేకపోవడంతో వెంటనే గ్రామంలోని ఆర్‌ఎంపీని పిలిపించి చూపించారు. ఆయన చూస్తుండగానే పాప ముక్కులో నుంచి పాలు బయటకు వచ్చాయి. అనంతరం ఉయ్యాలలో పడుకున్న బాబును పరిశీలించగా.. ఎలాంటి కదలిక లేకపోవడంతో వెంటనే ఇద్దరినీ భూపాలపల్లి ఆస్పత్రికి తరలించారు. అక్కడ పరిశీలించిన వైద్యులు ఇద్దరు పిల్లలు మృతి చెందినట్టు నిర్ధారించారు. అనంతరం పసికందుల మృతదేహాలను స్వగ్రామం గొల్లపల్లికి తీసుకొచ్చారు. దీంతో రెండు గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

7 వేల కోళ్లు మృత్యువాత

- కేతెపల్లి మండలం చెరుకుపల్లిలో ఘటన



నవతెలంగాణ-కేతపల్లి

నల్లగొండ జిల్లా కేతపల్లి మండలంలోని చెరుకుపల్లి గ్రామ శివారులో 7000 కోళ్లు శనివారం మృత్యువాతపడ్డాయి. ఫౌల్ట్రీఫామ్ యజమాని తెలిపిన వివరాల ప్రకారం.. చెరుకుపల్లి గ్రామానికి చెందిన బంటు మహేందర్ గ్రామ శివారులోని తన పౌల్ట్రీ ఫామ్ కోసం 13వేల కోళ్లను కంపెనీ వద్ద కొనుగోలు చేశారు. వాటిలో 7000 కోళ్లు చనిపోయాయి. వాటిని జేసీబీతో గుంత తవ్వి పూడ్చిపెట్టారు. మిగతా 5000 వేల కోళ్లను కంపెనీ తీసుకెళ్లింది. రూ.4 లక్షల వరకు నష్టం జరిగింది. ప్రభుత్వం తగిన నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని బాధితులు కోరారు. అయితే, ఇన్ని వేల కోళ్లు చనిపోవడంతో బర్డ్ ఫ్లూ అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

వికలాంగులకిచ్చిన హామీలు అమలు చేయాలి



- లేదంటే ఉద్యమం ఉధృతం
- స్థానిక సంస్థల్లో, నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్స్ సాధన కోసం పోరాటాలు : ఎన్పీఆర్డీ జెండా ఆవిష్కరణలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.అడివయ్య

నవతెలంగాణ-సంగారెడ్డి

వికలాంగులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం, స్థానిక సంస్థల్లో, నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్స్ సాధన కోసం పోరాటాలు తీవ్రం చేస్తామని ఎన్పీఆర్డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.అడివయ్య, కేంద్ర కమిటీ సభ్యులు సాయమ్మ చెప్పారు. ఎన్పీఆర్డీ 15వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం సంగారెడ్డి పట్టణంలోని జిల్లా కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. "జాలి, దయ, కరుణ మాకొద్దు.. మా హక్కులు మాకు కావాలి" అంటూ దేశ వ్యాప్తంగా వికలాంగులను ఐక్యం చేయడానికి 2010 ఫిబ్రవరి 21-22 తేదీల్లో కలకత్తా పట్టణంలో ఎన్పీఆర్డీ ఏర్పడిందన్నారు. అప్పటి నుంచి ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం వికలాంగులను సమీకరించి పోరాటాలు చేస్తున్నదన్నారు. పార్లమెంట్ వేదికగా వికలాంగుల సమస్యలపై చర్చించేలా, పరిష్కారం చేసేలా కృషి చేసిందన్నారు. 2016 ఆర్‌పిడి చట్టం సాధన, అంత్యోదయ రేషన్ కార్డ్స్, రైల్వేలో సౌకర్యాలు, సామూహిక ప్రాంతాలు అవరోధ రహితంగా మార్చడం, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ విలీనానికి వ్యతిరేకంగా పోరాటాలు చేసి విజయాలు సాధించిందన్నారు. మహిళా వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం సమరశీల పోరాటాలు చేసిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్ పెంపుతోపాటు స్థానిక సంస్థల్లో, నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్స్ సాధన కోసం పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు. కేంద్ర బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమానికి నిధులు కేటాయించలేదని, వెంటనే సవరించి 5శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ కోసం ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. ప్రయివేట్ పరిశ్రమల్లో వికలాంగులకు 5శాతం ఉద్యోగాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 21 నుంచి 27వరకు రాష్ట్ర వ్యాప్తంగా సంఘం ఆవిర్భావ దినోత్సవ వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ.మాణిక్ మాట్లాడుతూ.. వికలాంగులను ఐక్యం చేసి పోరాటాలు నిర్మించడంలో తమ సంఘం అగ్రభాగాన ఉందన్నారు. వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం చేస్తున్న పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్పీఆర్డీ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాంచందర్, జిల్లా కమిటీ సభ్యులు కృపవరం, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి.అశోక్, టీడబ్ల్యుజేఎఫ్ జిల్లా నాయకులు యం.కృష్ణ, నాయకులు దత్తు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్‌ఎస్ రెండూ ఒకటే

- ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డిని గెలిపించాలి : టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్‌రెడ్డి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

బీజేపీ, బీఆర్‌ఎస్ రెండూ ఒకటేనని, ఆ రెండు పార్టీలు నాణానికి బొమ్మా బొరుసు లాంటివని తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మెన్ పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ పర్యటనలో భాగంగా శనివారం కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికలో బీఆర్‌ఎస్ కాడి వదిలేసిందని, కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు బీజేపీతో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకుందని ఆరోపించారు. అభివృద్ధి అంటేనే కాంగ్రెస్ అని, తమ ప్రభుత్వంలోనే అభివృద్ధి జరిగిందని చెప్పారు. కాంగ్రెస్ బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డికే తమ మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఎవరూ చేయని విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఆరు గ్యారంటీ హామీలతోపాటు అనేక పథకాలను అమలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ తమ చిత్తశుద్ధిని చాటుకుంటోందన్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పనైపోయిందన్నారు. హరీశ్‌రావు, కేటీఆర్ అనవసరంగా కాంగ్రెస్‌పై లేని పోని ఆరోపణలు చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎందుకు పోటీ చేయడం లేదో సమాధానం చెప్పాలన్నారు. బీజేపీకి మేలు చేసేందుకే పక్కకి తప్పుకున్నదని ఆరోపించారు. బీజేపీది మత రాజకీయాలతో లబ్ది పొందే ప్రయత్నమని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఆదిలాబాద్ ప్రజలకు ప్రధాని మోడీ ఇచ్చిన హామీలేమయ్యాయని ప్రశ్నించారు. ఉద్యోగాల హామీ, కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్కడ అని ప్రశ్నించారు. సీసీఐ పునరుద్ధరణ, ఎయిర్‌పోర్ట్, టెక్స్‌టైల్ కారిడార్, ఆర్మూర్ రైల్వేలైన్ లాంటి హామీల అమలు మరిచిందన్నారు. ఆదిలాబాద్ అభివృద్ధి జరుగుతుందని నమ్మి ఓట్లేసి గెలిపించిన ఎంపీ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మొన్న బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని విమర్శించారు. ఇదంతా మేధావులైన పట్టభద్రులు గమనించాలని సూచించారు. 30 ఏండ్లుగా ప్రజా క్షేత్రంలో ఉంటూ విద్యాసంస్థల ద్వారా సేవలందిస్తున్న విద్యావేత్త నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సోయం బాపూరావు, డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, ఆత్రం సుగుణ, తలమడుగు మాజీ జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ జహీర్ రంజాని, మాజీ జెడ్పీటీసీలు కొండ గంగాధర్, బొల్లారం బాబన్న, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి రంగినేని శాంతన్‌రావు పాల్గొన్నారు.

చాలినంత సాగునీరున్నా.. తప్పని నీటి కష్టాలు

ఆదివాసీ రైతుల ఇబ్బందులు



నవతెలంగాణ-చర్ల

ఈ ఏడాది గ్రీష్మరుతువు ఆరంభంలోనే ఎండలు మండుతున్నాయి. ఒకవైపు భూగర్భ జలాలు అడుగంటి.. నీరు సరిపోక పంట పొలాలు ఎండుతున్నాయి. మరోవైపు చాలినంత సాగునీరున్నా అధికారుల నిర్లక్ష్యం వల్ల.. ఆదివాసీ రైతులకు మాత్రం నీటి కష్టాలు తప్పడం లేదు. మరికొద్ది రోజులైనా నీరందితే చేసిన కష్టానికి ఫలితం చేతికి వస్తుంది. కానీ, ఇప్పుడే నీరు వెనుక పట్టు పట్టింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల పరిధిలోని వద్దిపేట ఆదివాసీలకు అందుబాటులో ఉండే విధంగా రెండు ఎత్తిపోతల పథకాలను నాటి ఎమ్మెల్యే సున్నం రాజయ్య సమీపానగల తాలిపేరు నది వద్ద నిర్మింపజేశారు. ఎత్తిపోతల పథకం ఒకటి, రెండు స్కీముల ద్వారా సాగునీటిని ఆదివాసీ రైతులు పంట పొలాలకు మళ్లించుకుంటారు. అయితే, నెంబర్ -2 ఎత్తిపోతల పథకం కింద సుమారు 100 ఎకరాల ఆయకట్టు ఉంది. ఈ ఆయకట్టు కింద ఉన్న పంట పొలాల సమీపంలో ఐదేండ్ల కిందట మిషన్ భగీరథ పైప్‌లైన్ నిర్మాణం చేశారు. ఆ పనులు గజా కంపెనీ చేపట్టగా.. ఆ సమయంలో ఎత్తిపోతల పథకం పైప్‌లైన్ దెబ్బతిన్నది. దీంతో నాటి నుంచి సాగునీరు వృథాగా పోతోంది. ఇలాగైతే సాగు సాగేదెలా అని ఆదివాసీ రైతులు ఆందోళన చెందుతున్నారు.వరి పొలం నెర్రెలుబాసి మొత్తం ఎండిపోతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇరిగేషన్ అధికారులు అటువైపు చూడటం లేదని, సమస్య పరిష్కారం వైపు ఆలోచించట్లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుక్కులకు, మందులకు, నాటు ఖర్చులకు ఇప్పటివరకు ఎకరాకు రూ.15వేల వరకు అయిందని రైతులు వాపోతున్నారు. భద్రాచలం ఐటీడీఏ పీఓ, జిల్లా కలెక్టర్ దృష్టి సారించి సాగునీటి కష్టాలను తీర్చాలని గిరిజన రైతులు వేడుకుంటున్నారు.

సాగునీటి కష్టాలు తీర్చండి

పక్కనే చాలినంత సాగునీరు ఉన్నప్పటికీ మా వద్దిపేట ఆదివాసీ రైతులకు సాగు నీటి కష్టాలు వచ్చాయి. కలెక్టర్, ఐటీడీఏ పీవోలు దృష్టి సారించి సమస్యను తీర్చాలి. ఇప్పటివరకు ఎకరాకు రూ.15వేలు వరకు ఖర్చు అయింది. వద్దిపేట ఎత్తిపోతల పథకం- 2 పైపులైను సక్రమంగా లేకపోవడం వల్ల సగం సాగునీరు వృథాగా పోతోంది. ఐదు సంవత్సరాల నుంచి ఎన్నిమార్లు అధికారులకు చెప్పినా మరమ్మతులు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఉన్నతాధికారులు చర్యలు చేపట్టి సాగునీటి కష్టాలు తీర్చాలి.

- పుయిక నాగార్జున, వద్దిపేట గిరిజన రైతు

పసుపునకు బోనస్ ప్రకటించాలి

- బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్రానికి లేఖ రాసి కోర్టులో కేసు వేయాలి
- బోర్డుకు కేంద్రం చట్టబద్ధత కల్పించాలి : మార్కెట్ యార్డును సందర్శించిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత



నవతెలంగాణ-కంఠేశ్వర్

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టు పసుపునకు మద్దతు ధర ప్రకటించాలని, బోనస్ ఇవ్వాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. శనివారం నిజామాబాద్ మార్కెట్ యార్డులో పసుపు విక్రయాలను పరిశీలించారు. పసుపు రైతులతో మాట్లాడారు. అనంతరం విలేకరుల సమావేశంలో కవిత మాట్లాడారు. పేరుకే గెజిట్ జారీ చేసి కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు ఏర్పాటు చేసిందని, కానీ చట్టబద్ధత కల్పించలేదని అన్నారు. పసుపు ధరలు పడిపోయే పరిస్థితి ఏర్పడిందని, బోర్డుకు చట్టబద్ధత ఉంటే బయటి దేశాల నుంచి వచ్చే నాసిరకం పసుపు దిగుమతులు తగ్గుతాయని, దాని వల్ల స్థానికంగా పసుపునకు మంచి రేటు వస్తుందని వివరించారు. మార్కెట్ యార్డులో వ్యాపారులంతా సిండికేట్‌గా మారి పసుపు ధర తగ్గిస్తున్నారని, నాలుగైదు రోజులు వేచిచూసినా పసుపు కొనడం లేదని తెలిపారు. ఒక రకంగా రైతును బ్లాక్ మెయిల్ చేస్తున్న పరిస్థితి కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. పసుపునకు రూ.12 వేల కనీస ధర కల్పిస్తామని ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని, అంతకు తక్కువ ధర ఉంటే మిగతా డబ్బును బోనస్ రూపంలో ఇస్తామన్నారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు రూ.8 వేలకే పసుపును కొనుగోలు చేస్తున్నారని, అయినా ప్రభుత్వం బోనస్ ఊసే ఎత్తడం లేదని విమర్శించారు. తక్షణమే పసుపునకు బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. మార్చి 1లోపు పసుపునకు బోనస్ ప్రకటించకపోతే జిల్లా కలెక్టరేట్‌ను దిగ్బంధిస్తామని హెచ్చరించారు. పసుపు బోర్డుకు చట్టబద్ధత, కనీస మద్దతు ధర కోసం కేంద్రంపై తమ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని ప్రకటించారు.

గోదావరి నది నుంచి 200 టీఎంసీలను కృష్ణా, పెన్నా బేసిన్‌లకు తరలించడానికి ఏపీ ప్రభుత్వం ప్రాజెక్టు చేపడుతోందని, మన దగ్గరి నుంచి 200 టీఎంసీల నీటిని ఏపీ ఎత్తుకుపోతుంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చూస్తూ ఉన్నారని విమర్శించారు. చంద్రబాబు ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ కేంద్రానికి ఎందుకు లేఖ రాయడం లేదని, ప్రభుత్వం కోర్టుల్లో ఎందుకు కేసులు వేయడం లేదని ప్రశ్నించారు. తక్షణమే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని, అవసరమైతే కోర్టుకు వెళ్లి బనకచర్ల ప్రాజెక్టును ఆపాలని డిమాండ్ చేశారు. మరోవైపు, తనపై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఎమ్మెల్సీ కవిత ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసినా సీఎం రేవంత్ రెడ్డి తీరు మారలేదని, తనపై మాట్లాడొద్దని సుప్రీంకోర్టు చివాట్లు పెట్టినా కామెంట్ చేస్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుకు గురుదక్షిణగా కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ వాటాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్పిస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో నిజామాబాద్ మాజీ నగర మేయర్ దండు నీతూ కిరణ్, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

విద్యుద్ఘాతంతో ప్రభుత్వ ఉద్యోగి మృతి



నవతెలంగాణ -ధరూరు

విద్యుద్ఘాతంతో ప్రభుత్వ ఉద్యోగి మృతి చెందాడు. ఈ ఘటన జోగులాంబ గద్వాల జిల్లాలోని గట్టు మండలంలో శనివారం జరిగింది. బాధిత కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. గట్టు మండలం గంగిమలదొడ్డికి చెందిన తిరుమలేష్ ధరూర్ తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించేవాడు. ఆయన స్వగ్రామంలో ఇంటి నిర్మాణం చేపట్టాడు. శనివారం ఉదయం ఆ ఇంటికి నీళ్లు కొడుతుండగా (క్యూరింగ్) కరెంట్ షాక్‌కు గురై మృతి చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. తిరుమలేష్ కుటుంబాన్ని ఆదుకోవాలని, అతని భార్యకు ఉద్యోగం ఇవ్వాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు.

బిజినెస్

చితికిన చిన్న షేర్లు

- 400 స్టాక్స్ 53 శాతం మేర పతనం
- టారీఫ్ దెబ్బలకు విలవిల
- రిటైల్ ఇన్వెస్టర్లకు భారీ నష్టాలు



ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస పతనంతో చిన్న షేర్లు చితికి పోతున్నాయి. తక్కువ విలువ కలిగిన ఈ షేర్లలో అత్యధికంగా సాధారణ రిటైల్ మదుపర్లు ఎన్నో ఆశలతో పెట్టిన పెట్టుబడులు ఆవిరి అయిపోతున్నాయి. ఇటీవల నెలన్నర రోజులుగా వరుసగా పడిపోతున్న స్టాక్ మార్కెట్లు ఏ దశలోనూ కోలుకోకపోవడంతో ఇన్వెస్టర్లలో తీవ్ర నిరాశ నెలకొంది. కేవలం గడిచిన ఒక్క వారంలోనే 400 స్మాల్ క్యాప్ షేర్లు ప్రతికూల రిటర్న్‌లను ఇచ్చాయి. అందులో 23 షేర్లు రెండంకెల స్థాయిలో క్షీణించాయి. ఇందులో సూరత్‌వాలా బిజినెస్ గ్రూప్ షేర్ అత్యధికంగా 53 శాతం పతనమయ్యింది. ఇదే బాటలో బెస్ట్ అగ్రోలైఫ్ 31 శాతం, డీ డెవలప్‌మెంట్ ఇంజనీర్స్ 27 శాతం, పిటిసి ఇండస్ట్రీస్ 21 శాతం చొప్పున నష్టపోయాయి. కేవలం ఐదు సెషన్లలోనే ఈ స్థాయిలో షేర్లు పడిపోవడంతో అందులో పెట్టుబడులు పెట్టిన ఇన్వెస్టర్లు బోరుమంటున్నారు. బిఎస్ఇ-500 విభాగంలో దాదాపు 225 షేర్లు నేల చూపులు చూశాయి. మహీంద్రా లాజిస్టిక్స్, కర్బోరుండమ్ యూనివర్శల్, వక్రంగీ, క్రెడిట్ అక్సెస్ గ్రామీన్, నాట్కో ఫార్మా క్రిసిల్, మహీంద్రా అండ్ మహీంద్రా, జమ్నా ఆటో, ది ఇండియా సిమెంట్స్ షేర్లు అధిక పేలవ ప్రదర్శన కనబర్చిన వాటిలో ఉన్నాయి. నిఫ్టీ స్మాల్ క్యాప్ 100 ఇండెక్స్ బేర్ గుప్పిట్లో చిక్కుకున్నాయి. దాదాపు 27 స్మాల్ క్యాప్ మ్యూచువల్ ఫండ్స్ అన్నీ కూడా నష్టాలను చవి చూశాయి. ఎంతో ఆశగా చిన్న షేర్లు, మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు కలిగిన రిటైల్ మదుపర్లు ఊహించని నష్టాలతో కన్నీరుమున్నీరు అవుతోన్నారు. గడిచిన ఏడాది కాలం సిప్‌ల్లో ప్రతికూల రిటర్న్‌లు నమోదవుతున్నాయి. భారత్‌పై బరోబర్ సుంకాలు ఉంటాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటన భారత మార్కెట్లను ఉక్కిరిబిక్కిరి చేస్తోన్న విషయం తెలిసిందే.

రూ.1.12 లక్షల కోట్ల ఎఫ్ఐఐల విక్రయం



ముంబయి : భారత స్టాక్ మార్కెట్లలో నీలినీడలు కమ్ముకోవడంతో విదేశీ మదుపర్లు ఇక్కడి మార్కెట్ల నుంచి భారీగా నిష్క్రమిస్తున్నారు. దేశీయంగా గొప్ప ఆర్థిక వృద్ధి సంకేతాలు ఏవీ కానరాకపోవడంతో పాటు అమెరికా మార్కెట్లు ఆకర్షణీయంగా కనబడటంతో పెట్టుబడులను తరలించుకుపోతున్నారు. ప్రస్తుత ఏడాదిలో ఇప్పటి వరకు రూ.1,12,492 లక్షల కోట్ల విలువ చేసే ఈక్విటీలను విదేశీ మదుపర్లు విక్రయించారు. దీంతో ఆ మొత్తాన్ని భారత మార్కెట్ల నుంచి తరలించుకుపోయినట్లయ్యింది. ఎన్ఎస్‌డిఎల్ గణంకాల ప్రకారం.. జనవరిలో రూ.81,903 కోట్లు, ఫిబ్రవరిలో ఇప్పటి వరకు రూ.30,588 కోట్ల విలువ చేసే ఎఫ్ఐఐలు తరలిపోయాయి. గత కొన్ని నెలలుగా భారత మార్కెట్లు భారత నష్టాలను చవి చూస్తోన్న విషయం తెలిసిందే. భౌగోళిక అనిశ్చితి పరిస్థితులు, అమెరికాలో బాండ్ రాబడులు పెరగడంతో ఎఫ్ఐఐలు అక్కడికి వెళ్లిపోతున్నాయి. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ మరోసారి అధికార పగ్గాలు చేపట్టిన నేపథ్యంలో అక్కడి ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయగలరన్న విశ్వాసం వర్ధమాన మార్కెట్లను కుదేలు చేస్తున్నాయి. భారత ఆర్థిక వ్యవస్థలోనూ గొప్ప సానుకూలాంశాలు కానరాకపోవడం, దేశంలో వినిమయం తగ్గడంతో కార్పొరేట్ల కంపెనీల ఆదాయాల్లో ఒత్తిడి ఉండొచ్చనే అంచనాలు మార్కెట్లను ఒత్తిడికి గురి చేస్తోన్నాయి.

దిగుమతి ఉక్కుతో దేశీయ పరిశ్రమకు దెబ్బ

- టాటా స్టీల్ సిఇఒ నరేంద్రన్



న్యూఢిల్లీ : చౌక ధరల్లో దిగుమతి చేసుకుంటున్న ఉక్కు వల్ల దేశీయ పరిశ్రమ దెబ్బతింటుందని టాటా స్టీల్ సిఇఒ టివి నరేంద్రన్ పేర్కొన్నారు. మిగతా మార్కెట్లలో అవకాశాల్లేక పలు దేశాల నుంచి స్టీల్ భారత్‌కు వస్తోందన్నారు. దీనితో దేశీయంగా ధరలు పడిపోవడం ద్వారా ఇక్కడి ఉక్కు కంపెనీలు సమస్యలు ఎదుర్కొంటున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఇది భవిష్యత్తు ఉక్కు పరిశ్రమల పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం చూపొచ్చన్నారు. కేంద్రం తగు చర్యలు తీసుకుంటుందని పరిశ్రమ ఎదురు చూస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. గడిచిన ఏప్రిల్ నుంచి జనవరి కాలంలో ఉక్కు దిగుమతులు 20 శాతం పెరిగి 8.29 మిలియన్ టన్నులుగా నమోదయ్యాయి.



జెఎస్‌డబ్ల్యు చైర్మన్‌కు ఎఐఎంఎ అవార్డు

న్యూఢిల్లీ : జెఎస్‌డబ్ల్యు గ్రూప్ చైర్మన్ సజ్జన్ జిందాల్‌కు ప్రతిష్టాత్మక 15వ ఎఐఎంఎ మేనేజింగ్ ఇండియా అవార్డ్స్‌లో ఈ దశాబ్దపు బిజినెస్ లీడర్ అవార్డ్ దక్కింది. శనివారం జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డును సజ్జన్ జిందాల్‌కు కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రధాన్, జితిన్ ప్రసాద అందజేశారు. సజ్జన్ సారథ్యంలో జెఎస్‌డబ్ల్యు గ్రూప్ 24 బిలియన్ డాలర్ల రెవెన్యూను సాధించింది.

జియోటెలీ ఒఎస్‌తో థామ్సన్ టివిలు

హైదరాబాద్ : ఫ్రెంచ్ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల కంపెనీ థామ్సన్ భారత మార్కెట్లో జియోటెలీ ఒఎస్ఒ 43 అంగుళాల క్యూఎల్ఇడి టివిలను విడుదల చేసినట్లు ప్రకటించింది. వీటి ధరను రూ.18,999గా నిర్ణయించినట్లు వెల్లడించింది. జియోటెలీ ఓఎస్ ఆధారిత టివిలను విడుదల చేసేందుకు జియోతో వ్యూహాత్మక భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు పేర్కొంది. సాంకేతికత వినూత్నంగా ఉండటమే కాకుండా స్థానిక వినియోగదారుల అవసరాలను ఇవి తీర్చనున్నాయని థామ్సన్ లైసెన్స్‌దారు ఎస్‌పిపిఎల్ సిఇఒ అవనీత్ సింగ్ మార్వా పేర్కొన్నారు. ఈ టివిలతో జియోహాట్ స్టార్ మూడు నెలల ఉచిత సబ్‌స్క్రిప్షన్ పొందవచ్చన్నారు.

మోటో మోరిని సీమెజ్జో 650 ధరల తగ్గింపు



హైదరాబాద్ : ఆదీశ్వర్ ఆటో రైడ్ ఇండియా ఇటాలియన్ పనితీరును సాటిలేని విలువతో మరింత అందుబాటులోకి తెచ్చే ఉద్దేశ్యంతో మోటో మొరిని సీమెజ్జో 650 ధరలను తగ్గించినట్లు తెలిపింది. ఈ వ్యూహాత్మక తగ్గింపు ద్వారా మోటో వాల్ట్, మోటో మోరిని అమ్మకాలు 2025లో మరింత ఊపందుకుంటాయని భావిస్తోన్నట్లు పేర్కొంది. సీమెజ్జో 650 రెట్రో ఎక్స్‌షోరూం ధరను రూ.4.99 లక్షలకు తగ్గించినట్లు వెల్లడించింది. ఇంతక్రితం ధరలతో పోల్చితే రూ.2 లక్షలు తగ్గినట్లు పేర్కొంది. సీమెజ్జో650 స్క్రామ్‌బ్లర్‌పై రూ.1.9 లక్షలు తగ్గించి రూ.5.2 లక్షలుగా నిర్ణయించినట్లు ఎఎఆర్ఐ ఎండి వికాస్ బజాజ్ పేర్కొన్నారు. ఈ అసాధారణ మోటార్ సైకిళ్లను భారతీయ రైడర్లకు మరింత అందుబాటులోకి తీసుకురావడానికి తాము సంతోషిస్తున్నామన్నారు.